సంపుటము-IV
సమావేశము-III - 15వ శాసన సభ
సంచిక 5

వెల : రూ.18-00
12 డిసెంబరు, 2019
గురువారం (నాల్గవ రోజు)
(శక సంవత్సరము-1941
మార్గశిర - 16)

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

విషయ సూచిక

క్రమ సంఖ్య	విషయం		పేజీ నం.
1.	సభ ప్రారంభం (ఉ.గం.9.00 లకు)	....	01-01
2.	వాగ్రూప ప్రశ్నలు - సమాధానాలు	....	01-47
3.	వాయిదా తీర్మానం - తిరస్కరణ (అసెంబ్లీ ప్రత్యక్ష ప్రసారాలను ఈటీవీ 2, ఆంధ్రజ్యోతి, టీవీ 5, ఛానళ్ళ ద్వారా ప్రసారం చేయవద్దని నిషేధించడం మరియు ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెం. 2430 రద్దు చేయడం గురించి)	....	48-48
4.	ప్రభుత్వ బిల్లులపై చర్చ, ఆమోదం 1. The Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Second Amendment) Bill, 2019. 2. The Andhra Pradesh Excise (Amendment) Bill, 2019. 3. The Andhra Pradesh School Education Regulatory and Monitoring Commission (Amendment) Bill, 2019.	....	48-55
5.	స్వల్పవ్యవధి చర్చ (ఆంగ్ల మాధ్యమం ఆవశ్యకత, నాడు-నేడు)	....	55-121
6.	సభ వాయిదా(సాయంత్రం గం. 4.09 ని.లకు)	....	121-121

ఆంధ్రప్రదేశ్ శాసనసభ
ప్రధాన అధికారులు

గౌరవ సభాపతి	:	శ్రీ తమ్మినేని సీతారాం
గౌరవ ఉప సభాపతి	:	శ్రీ కోన రఘుపతి
కార్యదర్శి(ఇన్‌చార్జ్)	:	శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు
ఉప కార్యదర్శి	:	శ్రీ ఎం. విజయరాజు
సహాయ కార్యదర్శులు	:	శ్రీ పి.వి.సుబ్బారెడ్డి
		శ్రీ కె.రాజకుమార్
		శ్రీమతి ఆర్.వనితారాణి
		శ్రీమతి డా.వై.కామేశ్వరి
		శ్రీ కె.వెంకటేశ్వరరావు
		శ్రీ డి.జగన్‌మోహన్‌రావు
		శ్రీమతి కె. భారతి
		శ్రీమతి డి. విజయకుమారి
చీఫ్ రిపోర్టర్	:	శ్రీమతి ఆర్.ఎస్. శైలజ

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

గురువారం, డిసెంబర్ 12, 2019

* * *

(సభ ఉదయం 9.00 గంటలకు సమావేశమైనది. గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): క్వశ్చన్ అవర్.

రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల ధరలు

ప్రశ్న నెంబరు. 529(31)

సభ్యులు సర్వశ్రీ / శ్రీమతి ఆదిరెడ్డి భవాని, మంతెన రామరాజు, డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, అనగాని సత్యప్రసాద్, పి.జి.వి.ఆర్. నాయుడు , ఎం.ఎల్.ఏ.లు,

గౌరవనీయులైన వినియోగదారుల వ్యవహారాల, ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలో నిత్యావసర సరుకుల ధరలు పెరుగుతున్నాయనే విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా?

(ఆ) అయితే అందుకు సంబంధించిన వివరాలేమిటి?

(ఇ) ధరల నియంత్రణకు ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి ?

వినియోగదారు ల వ్యవహారాల, ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి (శ్రీ కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు):

(అ) అవునండి

(ఆ) కందిపప్పు, మినపపప్పు మరియు పెసరపప్పు ధరలు గత సంవత్సరం ధరలతో పోల్చినప్పుడు 10 శాతం కంటే ఎక్కువగా పెరిగాయి.

(ఇ) తెలుపు రంగు రేషన్ కార్డుదారులకు ప్రతి నెలా సబ్సిడీ రేటుతో ఒక్కొక్క కార్డుకు ఒక కిలో చొప్పున ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా కందిపప్పును పంపిణీ చేయడమవుతున్నది.

శ్రీమతి ఆదిరెడ్డి భవాని (SMT. ADIREDDY BHAVANI) (రాజమండ్రి నగరం): అధ్యక్షా, రాష్ట్రంలో మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి ప్రజలు ఏమీ కొనేటట్లు లేవు అన్న విధంగా తయారు అయింది. నిత్యావసర వస్తువుల ధరలన్నీ ఆకాశాన్ని అంటుతున్న పరిస్థితి కనిపిస్తోంది. పప్పులేమో నిప్పులు అయ్యాయి. నూనెలు, మిర్చి ధరలు మండుతున్నాయి. కూరగాయల ధరలు చుక్కలను అంటుతున్నాయి. పెట్రోల్, గ్యాస్, ఇసుక, సిమెంట్ ధరల పెరుగుదలతోబాటు చివరకు ఆర్‌టీసీ ఛార్జీలు కూడా కొత్త ప్రభుత్వం వచ్చిన తరవాత పెరుగుతూనే ఉన్నాయి. వీటికి తోడు అనారోగ్య సమస్యలు తలెత్తినప్పుడు పూర్తిగా అప్పుల పాలైపోయే పరిస్థితి మధ్య తరగతి, దిగువ మధ్య తరగతి ప్రజల్లో కనిపిస్తోంది. ఇప్పుడొచ్చే జబ్బులు కూడా అలాగే ఉన్నాయి. అధిక ధరలు, వచ్చే జబ్బులతో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని పక్కనబెట్టి ఎంతసేపు

చంద్రబాబునాయుడు గారిమీద, లోకేశ్ గారి మీద, మా నాయకుల మీద ఎక్కువ దృష్టి పెట్టి తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారు. అభివృద్ధిపై తక్కువ దృష్టి పెడుతున్నారు.

MR.SPEAKER: Please confine to your question.

శ్రీమతి ఆదిరెడ్డి భవాని (SMT. ADIREDDY BHAVANI): ప్రతి కుటుంబానికి నెలకు రూ.3500/- భారం పడుతుంది. వారు ప్రతి నెల బడ్జెట్ వేసుకుంటుంటారు వారికి నెలకు వెయ్యి రూపాయలు తేడా వచ్చినా కూడా జీవితాల్లో చాలా పెద్ద సమస్యగా ఉంటుంది. పట్టణాల్లో నెలకు 15000/- వచ్చినా కుటుంబానికి సరిపోదు. కొన్ని ధరలు మంత్రి గారి దృష్టికి తీసుకు వస్తాను గతంలో కందిపప్పు కిలో రూ.72.00 ఉండగా ప్రస్తుతం రూ.110.00 ఉంది. వేరుశనగ గుండ్లు గతంలో రూ.98.00 ఉంటే ప్రస్తుతం రూ.120.00 ఉంది. వేరుశనగ నూనె గతంలో రూ.104.00 ఉంటే ప్రస్తుతం రూ.130.00 అయింది. ఉల్లి రూ.40.00 నుండి రూ.120.00కు చేరింది. వెల్లుల్లి రూ.110.00 నుండి రూ.196.00కు పెరిగింది. గత ఆరు నెలల కిందట ఉండే ధరలకు ప్రస్తుత ధరలకు చాలా తేడా ఉంది. ఏవైతే ధరలు పెరుగుతాయో ముందుగా అంచనా వేసుకుని కొనుగోలు చేసుకుని ఇటువంటి కష్ట కాలంలో ఆ సరుకులను విడుదల చేస్తే బాగుంటుంది. ఏదైతే ధరల నియంత్రణ కోసం బడ్జెట్‌లో జరిగిన కేటాయింపుల నుండి ఎంత సొమ్ము విడుదల చేశారో అవన్నీ ప్రభుత్వం తరఫున మంత్రి గారు చెబితే బాగుంటుంది.

శ్రీ కొడాలి శ్రీ వెంకటేశ్వర రావు (నాని) (SRI KODALI SRI VENKATESWARA RAO)(NANI): అధ్యక్షా, ఈరోజు నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయి, తినలేకపోతున్నారని గౌరవ సభ్యులు చెప్పారు. అది వాస్తవం కాదు. సహజంగానే నిత్యావసర వస్తువుల ధరలు ప్రతి సంవత్సరం పెరుగుతుంటాయి. అది పెద్ద పెరుగుదల కింద పరిగణనలోకి తీసుకోరు. గౌరవ సభ్యులు కొన్ని రకాల పప్పు ధాన్యాల ధరల గురించి ప్రస్తావించారు. కందిపప్పు ధర మార్కెట్‌లో రూ.93/-లు ఉంది కాని గౌరవ సభ్యులు కిలో కందిపప్పు రూ.110/-లు ఉందని చెప్పారు. ఇవి కొత్త ప్రభుత్వం వచ్చిన తరువాత పెరిగిన ధరలు కావు దేశ వ్యాప్తంగా పెరిగాయి. గత ప్రభుత్వంలో 2015వ సంవత్సరంలో కిలో కందిపప్పు ధర రూ.170/-లు ఉంది. ప్రస్తుతం మినప్పప్పు ధర కిలో రూ.86/-లు ఉంది. 2015-16లో రూ.160/-లు ఉండేవి. పెసరపప్పు కిలో ధర ప్రసుత్తం రూ.91/-లు ఉండగా గతంలో రూ.123/-లు ఉండేది. కొన్ని పప్పు ధాన్యాల ధరలు పెరిగాయి, మరికొన్ని తగ్గాయి. రాష్ట్ర వ్యాప్తంగా వర్షాభావం, కరవు ఉన్న పరిస్థితుల్లో ధరలు పెరుగుదల, తగ్గుదల ఉంటాయి. కూరగాయల ధరల పెరుగుదలను మార్కెటింగ్ శాఖ మానిటర్ చేస్తుంటుంది. ఉల్లిగడ్డల ధరలు కిలో రూ.110, 130/- ఉన్నాయని చెప్పారు గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పారు మార్కెట్‌లో ఉల్లి ధరలు పెరిగినా కూడా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 101రైతు బజార్లలో కిలో ఉల్లి ధర రూ.25/-లు కు విక్రయించేలా చర్యలు తీసుకుని వినియోగదారులకు సరఫరా చెయ్యమన్నారు, చేస్తున్నాము. అవి చాలని సందర్భంలో మార్కెట్ యార్డ్‌ల

నుండి కూడా సరఫరా చేయాలని కూడా నిర్ణయం తీసుకున్నాము. ధరల పెరుగుదల నియంత్రణకు వ్యవసాయ, మార్కెటింగ్, పౌర సరఫరాల శాఖలతో ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయడం జరుగుతోంది. ధరల పెరుగుదల నియంత్రణ విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది. గౌరవ సభ్యులు సభ దృష్టికి తీసుకువచ్చిన ధరల పట్టికను కూడా పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను. గౌరవ సభ్యులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యులపై కేసులు నమోదు చేశామన్నారు అవి వాస్తవం కాదు. ఎటువంటి కేసులు నమోదు కాలేదు, పరిపాలన మీదనే మా ముఖ్యమంత్రి గారు దృష్టిసారించారు కానీ వారిపై కాదు. వారిని ప్రజలే చూసుకుంటారు.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): క్వశ్చన్ నెంబరు 674

పశు సంవర్ధక శాఖ కార్యాలయ భవనం కందుకూరు

ప్రశ్న నెంబరు : 674(32)

సభ్యులు శ్రీ మానుగుంట మహీధర్ రెడ్డి

గౌరవనీయులైన పశు సంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్యశాఖమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

(అ) కందుకూరులోని పశు సంవర్ధక శాఖ ఉపసంచాలకుని కార్యాలయ భవనం నిర్మితమైన స్థలంపై ప్రైవేటు వ్యక్తులు యాజమాన్యాన్ని క్లెయిమ్ చేస్తూ కోర్టులో కేసును దాఖలు చేసిన విషయం వాస్తవమేనా?

(ఆ) అయితే ఆ వివరాలేమిటి?

(ఇ) అయితే దానికి సంబంధించి ప్రభుత్వం ఏ శాఖకైనా ఆదేశాలు జారీ చేసిందా?

(ఈ) అయితే ఆ వివరాలేమిటి?

పశు సంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్యశాఖ మంత్రి (శ్రీ మోపిదేవి వెంకటరమణా రావు) :

అ) అవునండి

ఆ) షెడ్యూలు ఆస్తిలో ఏవేని నిర్మాణాలను చేపట్టకుండా పశు సంవర్ధక శాఖను నిరోధిస్తూ 05.06.2014 తేది గల 2013, ఎస్ఎంపి.నెం.2797/2012లోని ఎస్ఎ.నెం.981/2013లో గౌరవ ఉన్నత న్యాయస్థానం మధ్యంతర ఆదేశాలు ఇచ్చింది.

ఇ) అవునండి.

ఈ) సంబంధిత శాఖలు మరియు పిటీషనర్ల సమక్షంలో 865, 873 సర్వే నంబర్లకు సంబంధించి స్థలంపై సరిహద్దులను నిర్ణయించడానికి ప్రకాశం జిల్లా సర్వే అండ్ భూ రికార్డుల సహాయ డైరెక్టర్‌ను పురపాలక పరిపాలన శాఖ ఆదేశించింది.

శ్రీ మానుగుంట మహీధర రెడ్డి **(SRI MANUGUNTA MAHEEDHAR REDDY)** (కందుకూరు) : అధ్యక్షా, బహుశా ఈ పద్ధతి ఎక్కడా ఉండదేమో, ప్రభుత్వ భూమిని ప్రైవేట్ వ్యక్తులకు దఖలు పర్చడం కోసం గత ప్రభుత్వ హయాంలో ఒక పద్ధతి ప్రకారం దీనికి తెర తీశారు. అధ్యక్షా, ఈ భూమి 1960 సంవత్సరం నుండి పశు సంవర్ధక శాఖ వారి ఆధీనంలో ఉన్న భూమి. ఈ భూమి సుమారు రెండు ఎకరాలు. ఇందులో అప్పటి పురపాలక శాఖ వారి కోరిక మేరకు సుమారు 50 సెంట్ల భూమిని పశుసంవర్ధక శాఖ వారు ప్రజారోగ్య శాఖ వారికి అప్పగించడం జరిగింది. ఈ భూమి 1960 సంవత్సరంలో పశు సంవర్ధక శాఖకు దఖలు పరచబడింది. ఇది ప్రభుత్వ భూమి.. అయితే అధ్యక్షా, ఈ పిటీషనర్లు కొత్తగా 2000సంవత్సరంలో ఈ భూమి మాది అంటూ కందుకూరు సబ్‌కోర్టులో కేసు వేశారు. కందుకూరు సబ్ కోర్టులో ఈ కేసును కొట్టివేయడం జరిగింది. ప్రభుత్వ భూమి అని నిర్ధారించడం కూడా జరిగింది. దీనిపై 2008వ సంవత్సరంలో జిల్లా కోర్టుకు వారు అప్పీలుకు వెళ్లడం జరిగింది. పిటీషనర్లు హాజరు కానందున జిల్లా కోర్టులో ఆ కేసును కొట్టివేయడం జరిగింది.

ఉ.**9.10**

తర్వాత మళ్లీ కొద్దిరోజులు గడువు ఇచ్చి హైకోర్టుకు వేశారు. హైకోర్టులో కూడా వారు ఎక్కడైతే ఈ పిటిషన్‌లో భూమి మాది అని అన్నారో హైకోర్టు దీనిని ధృవీకరించేలోపల వాళ్లు పిటీషన్‌ను విత్‌డ్రా చేసుకున్నారు. తర్వాత మళ్లీ రీసెంట్‌గా తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్లీ దీనిని కోర్టుకు వేసి ఈ భూమిని మాకు దఖలుపరచాలని కోర్టులో వేయడం జరిగింది. కోర్టులో కేసు నడుస్తోంది. ఈ కేసు నడుస్తోన్న దరిమిలా తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకూ ఎటువంటి నిర్మాణాలు ఈ భూమిలో చేపట్టరాదని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. అక్కడ ఎలాంటి కన్‌స్ట్రక్షన్ అవసరం లేదు. అక్కడ ఆల్‌రెడీ వెటర్నరీ హాస్పిటల్ బిల్డింగ్ ఉంది, చుట్టూ కాంపౌండ్ వాల్ కట్టుకున్నారు. అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్, డిసీజెస్ డయాగ్నోస్టిక్ సెంటర్ కూడా అక్కడ ఉంది. డివిజనల్ స్థాయిలో ఆల్‌రెడీ అన్ని భవనాలు అక్కడ అయిపోయాయి. అయితే ఉన్నట్టుండి దీంట్లోకి మునిసిపల్ శాఖ కార్యదర్శి గారు ఎంటరయ్యారు. ఆయన ఇంట్రస్ట్ ఏమిటో నాకు తెలియదు గానీ, అప్పటి మునిసిపల్ శాఖ కార్యదర్శిగారు ఒక ఉత్తర్వులు జారీ చేశారు. మీరు ఈ భూమిని కొలతలు వేసి దఖలుపరచమని ఆదేశాలు జారీ చేశారు. పశుసంవర్ధక శాఖ వారి భూమి అయినప్పుడు మునిసిపల్‌శాఖ వారి ఆదేశాలను అమలుపరిచేందుకు ఎందుకు ముందుకొస్తున్నారనేది నా మొదటి ప్రశ్న.

రెండవ ప్రశ్న ఏమంటే, దీనికి, మునిసిపల్ శాఖకు ఎలాంటి సంబంధం లేనప్పుడు పశుసంవర్ధక శాఖే 50సెంట్ల స్థలాన్ని మునిసిపల్‌శాఖకు దఖలుపరచనప్పుడు వాళ్ల కోరిక మేరకు ఈ పిటిషనర్ తాలూక వకల్తా తీసుకుని ఆ ప్రైవేటు వ్యక్తులకు భూమిని చూపించేదానికి, హైకోర్టులో మధ్యంతర ఉత్తర్వులు ఉన్నప్పటికీ ఆ ఉత్తర్వులను ఉల్లంఘిస్తూ ప్రభుత్వం నుంచి జిల్లా కలెక్టరుకు ఏరకంగా ఆదేశాలు రావటం జరిగింది?

మూడవది, జిల్లా కలెక్టరుగారు మరియు ఏడి, ల్యాండ్ సర్వేయర్ వాళ్లు కొలతలు వేస్తామని ఎలా ముందుకు రావడం జరుగుతోంది? ఇది గౌరవ కోర్టు ఆదేశాలను ధిక్కరించినట్లు కాదా అని నేను మీద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ మోపిదేవి వెంకటరమణ రావు **(SRI MOPIDEVI VENKATA RAMANA RAO) :** అధ్యక్షా, ఇది కందుకూరు గ్రామపంచాయతీలో వెటర్నరీ హాస్పిటల్, దానికి సంబంధించిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను డెవలప్‌చేయడానికి 1960లోనే రెండు ఎకరాల గ్రామ కంఠాలకు సంబంధించిన భూమిని సంబంధిత వెటర్నరీ డిపార్ట్‌మెంట్‌కు హ్యాండోవర్ చేయడం జరిగింది. తదనంతరం ఆ వెటర్నరీ డిపార్ట్‌మెంట్‌కు హ్యాండోవర్ చేసిన ఆ రెండు ఎకరాలను హద్దులు చేసుకుని మధ్యలో పక్కనే ఒక ప్రైవేటు వ్యక్తి కొంత భూమిని కొనుగోలు చేసి, ఆ ప్రైవేటు వ్యక్తి కొనుగోలు చేసిన భూమి తాలూకా హద్దులు కూడా దక్షిణవైపు మీరు, పడమట వైపు ఈ డిపార్ట్‌మెంట్ అని క్లియర్‌గా వెటర్నరీ డిపార్ట్‌మెంట్ హద్దులను ఆయన మెన్షన్ చేయటం జరిగింది. ఈ దరిమిలా 1996లో అప్పుడున్న కలెక్టరుగారి ఆదేశానుసారం ఈ కందుకూరు మునిసిపాలిటీకి సంబంధించి తాగునీటి సదుపాయానికి అవసరమైన వాటర్ పంప్‌హౌస్ నిర్మాణం చేపట్టడానికి వెటర్నరీ డిపార్ట్‌మెంట్‌లో సర్‌ప్లస్‌గా ఉన్న ఆ రెండు ఎకరాల్లో ఒక 50సెంట్ల స్థలాన్ని మునిసిపాలిటీవారికి హ్యాండోవర్ చేయటం, ఆ ప్లేసులో వాళ్లు పంప్‌హౌస్ నిర్మాణం చేపట్టడం జరిగింది. ఇక్కడివరకు క్లియర్‌గా ఉంది. కానీ ఈ ప్రైవేటు వ్యక్తి ఎవరైతే ఈ వెటర్నరీ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి ఈ స్థలానికి హద్దుదారుగా ఉన్నారో, ఆ వ్యక్తి ఇందులో నాది కొంత స్థలం వెటర్నరీ డిపార్ట్‌మెంట్‌వాళ్ల ఆక్రమణలో ఉందని ఒక అబ్జెక్షన్ రెయిజ్ చేయటం, దానిమీద ఆయన సబ్‌కోర్టుకు వెళ్లడం, ఆ సబ్‌కోర్టులో కానివ్వండి, జిల్లాకోర్టులో కానివ్వండి, రెండుచోట్ల కూడా వెటర్నరీ డిపార్ట్‌మెంట్‌కే అనుకూలంగా జడ్జిమెంట్ రావడం జరిగింది. దరిమిలా ప్రైవేటు వ్యక్తి హైకోర్టుకు వెళ్లటం, హైకోర్టులో కూడా ఆ పిటిషన్‌ను డిస్మిస్ చేయటం జరిగింది. మధ్యలో ఈ 50సెంట్లు ఏదైతే కలెక్టరుగారి అభ్యర్థన మేరకు 1996వ సంవత్సరంలో వాటర్‌పంప్‌హౌస్ నిర్మాణం చేపట్టడానికి ఏదైతే కేటాయించారో దాని బౌండరీస్ అన్నీ క్లియర్‌గా ఉన్నాయి. కానీ క్లియర్‌గా ఆ బౌండరీస్ ఉన్నప్పటికీ మునిసిపల్‌శాఖవారు ఇన్వాల్వ్ అయి దీంట్లో కొంత ఆక్రమణలు జరిగాయని దానిమీద కొంత డిస్ట్రబెన్స్ చేయటం, వారు నోటీసులు సర్వ్ చేయటం, ఒకటి, రెండు పర్యాయాలు సర్వే చేయాలని నిర్ణయం తీసుకోవడం ఇవన్నీ జరిగాయి. ఇది వెటర్నరీ డిపార్ట్‌మెంట్, మునిసిపల్ డిపార్ట్‌మెంట్, ప్రైవేటు యాజమాన్యానికి సంబంధించి మధ్య ఉన్న చిన్న డిస్ప్యూట్. ఇది ప్రస్తుతం కోర్టులో పెండింగ్ ఉంది. కోర్టులో పెండింగ్ ఉన్న సమయంలో మునిసిపల్ శాఖకు సంబంధించిన వారు కానివ్వండి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్‌కు సంబంధించినవారు కానివ్వండి, దానిని సర్వే చేయాలనే నిర్ణయం తీసుకోవటం ఒకవిధంగా సరైంది కాదు. లేటెస్ట్ సమాచారం తెప్పించుకుని మునిసిపల్ శాఖతోను, పశుసంవర్ధక శాఖతోను, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖ ఈ మూడు శాఖాధికారులను కూర్చోబెట్టి, ప్రైవేటు వ్యక్తి కన్నా ముందు మునిసిపల్ శాఖ మంత్రిగారితో మరియు మా పశుసంవర్ధక

శాఖాధికారులను కూర్చోబెట్టి మాట్లాడి ఆ సమస్యను సాధ్యమైనంత త్వరగా సర్దుబాటు చేస్తామని తమరిద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ మానుగుంట మహీధర్ రెడ్డి (SRI MANUGUNTA MAHIDHAR REDDY): అధ్యక్షా, నేను సూటిగా అడుగుతున్న ప్రశ్న ఏమంటే, ఇది పశుసంవర్ధక శాఖకు సంబంధించిన భూమి, దీంట్లో మునిసిపల్ శాఖకు ఎలాంటి అధికారాలు దఖలుపరచి ఉన్నాయి? హైకోర్టులో మధ్యంతర ఉత్తర్వులు ఉన్నప్పటికీ వాటిని ఉల్లంఘిస్తూ భూమిని కొలతలు వేయమని ప్రైవేటు పార్టీకి అనుకూలంగా వారు ఏరకంగా ఆదేశాలు జారీ చేస్తున్నారు? దీని మీద పశుసంవర్ధక శాఖ అబ్జెక్షన్ రెయిజ్ చేయకుండా ఎందుకు మౌనంగా ఉంటుంది? మునిసిపల్ శాఖ కార్యదర్శి ఇచ్చిన ఆదేశాలను వారు ఎందుకు పాటించాలనే ఆలోచనలో ఉన్నారు? ప్రభుత్వ ఆస్తులను కాపాడవలసిన ప్రభుత్వ అధికారులు ప్రైవేటు వ్యక్తులతో కుమ్మక్కై విచ్చలవిడిగా ఆదేశాలను జారీ చేస్తుంటే మీరెందుకు చర్య తీసుకోరని తమరిద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ మోపిదేవి వెంకటరమణ రావు (SRI MOPIDEVI VENKATA RAMANA RAO) : అధ్యక్షా, సహజంగా ఈ రాష్ట్రంలో ఎక్కడ ప్రభుత్వానికి సంబంధించిన ఆస్తులు, ఏ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన ఆస్తులు అన్యాక్రాంతం అయినప్పటికీ గతంలో లాగా చూస్తూ ఊరుకోడానికో, లేక ప్రైవేటు వ్యక్తులకు మేలు జరిగేవిధంగా నిర్ణయాలు తీసుకోడానికో ఈ ప్రభుత్వం సిద్ధంగా లేదనేది మొట్టమొదటి పాయింట్.

ఈ సమస్య ప్రస్తుతం కోర్టులో పెండింగ్ ఉంది. కోర్టులో పెండింగ్ ఉన్నప్పుడు సంబంధిత మునిసిపల్ శాఖకు సంబంధించిన అధికారులు దీనిమీద సర్వే చేయాలని ప్రైవేటు వ్యక్తికి అనుకూలంగా నిర్ణయంతీసుకున్నారు. వారు తీసుకున్న నిర్ణయం ప్రైవేటు వ్యక్తికి మేలు జరుగుతుందని గౌరవ సభ్యులు చెప్పినట్లు ఇక్కడ ఏ వ్యక్తికి మేలు చేయటానికి సంబంధిత మునిసిపల్ శాఖాధికారులు కానివ్వండి, లేదంటే వెటర్నరీ డిపార్ట్‌మెంట్ కానివ్వండి ఎట్టి పరిస్థితిలో చేయడానికి వీలు లేదు.

రెండవది, మునిసిపల్ శాఖకు సంబంధించినంతవరకూ ప్రైవేటు వ్యక్తులకు పంపుహౌస్ నిర్మాణానికి కేటాయించింది 50సెంట్లు. అంతవరకూ క్లియర్‌గా ఉంది. ప్రైవేటు వ్యక్తికి అనుకూలంగా వెళ్లాల్సినంత అవసరం దీంట్లో లేదు. ఇదంతా ఆల్‌రెడీ కలెక్టరుగారి నోటీసులో ఉంది. వారు ఎగ్జామినేషన్ చేస్తున్నారు. సాధ్యమైనంత త్వరలో ఈ రెండు శాఖల సహకారంతో, ప్రాపర్టీ పశుసంవర్ధక శాఖది అయినప్పుడు ఆ శాఖకు సంబంధించిన అధికారులే ఇన్‌వాల్వ్ అవ్వాలి గానీ, మునిసిపల్ శాఖకు సంబంధించిన వాళ్లు అందులో ఎందుకు ఇన్వాల్వ్ అవుతున్నారు, ఇన్వాల్వ్ కావడానికి ఏవిధమైన అవకాశాలు లేవు. కాబట్టి సాధ్యమైనంత త్వరలో ఈ సమస్యను పరిష్కరించి గౌరవ సభ్యులకు సమాచారాన్ని తెలియజేస్తాము.

(అధికార పార్టీ సభ్యులు శ్రీ కరణం ధర్మశ్రీ మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాల్సిందిగా గౌరవ సభాపతిని కోరారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ఆయన నియోజకవర్గానికి సంబంధించి ఆయన అడిగారు. మీరు అడిగేది సేమ్ సబ్జెక్టు అయినా, మీరు మాట్లాడాలంటే వేరే క్వశ్చన్ ఫార్మ్‌లో రండి. ఆ సమస్యలు అందరికీ ఉన్నాయి. Question No.531

రాష్ట్రంలో టెలిమెడిసిన్ కేంద్రాలు

ప్రశ్న నెం. 531(33)

సర్వశ్రీ డా. డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, అశోక్ బెందాళం, మద్దాలి గిరిధరరావు, మంతెన రామరాజు, ఎం.ఎల్.ఏ.లు,

గౌరవనీయులైన ఉప ముఖ్య మంత్రి (ఆరోగ్య, వైద్య & కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య) శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలోని టెలిమెడిసిన్ కేంద్రాలు వాడుకలో లేని విషయాన్ని ప్రభుత్వం గుర్తించినదా;

ఆ) టెలిమెడిసిన్ కేంద్రాలలో సేవలు అందించడానికి వైద్యులను నమోదు చేయని విషయం కూడా ప్రభుత్వం గుర్తించినదా;

ఇ) అయితే, రాష్ట్రంలో ఏర్పాటు చేసిన టెలిమెడిసిన్ కేంద్రాల జిల్లా వారీ వివరాలేమిటి;

ఈ) టెలిమెడిసిన్ కేంద్రాల యొక్క సమర్థవంతమైన పనితీరు కోసం ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

గౌరవనీయులైన ఉప ముఖ్య మంత్రి (ఆరోగ్య, వైద్య & కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య) శాఖ మంత్రి (శ్రీ ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్ (ఆళ్ల నాని):

అ) లేదండీ.

ఆ) లేదండీ.

ఇ) ఆంధ్ర వైద్య కళాశాల, సిద్ధార్థ వైద్య కళాశాల మరియు శ్రీ వెంకటేశ్వర వైద్య కళాశాలలలో మూడు హబ్‌లను ఏర్పాటు చేయడమయింది. జిల్లాకు 50 చొప్పున ఆరు జిల్లాలలోని (విజయనగరం, విశాఖపట్టణం, కృష్ణ , గుంటూరు, చిత్తూరు మరియు అనంతపురం) 300 పిహెచ్‌సి లలో స్పోక్స్‌ను నెలకొల్పడమయినది.

అదేవిధంగా 2017 ఏప్రిల్ 7 నుండి పట్టణ ప్రాంతాలలోని 243 ఇయుపిహెచ్‌సిలలో టెలిమెడిసిన్ సమర్థవంతంగా పని చేస్తున్నది. అదేవిధంగా రూరల్ పిహెచ్‌సీలలో నవంబరు

నెలలో దానికి కేంద్రప్రభుత్వం నుండి అనుమతి వస్తే ఇప్పటికే సుమారుగా 650 సెంటర్లలో ఆ కార్యక్రమాన్ని మొదలుపెట్టడానికి డిసెంబరు నెలాఖరుకి మేము ప్రయత్నం చేస్తున్నాము.

ఈ)మొదటిగా డిసెంబర్ 15 నాటికి జిల్లాకు 50 చొప్పున అన్ని జిల్లాలకు మరియు జనవరి చివరి నాటికి అన్ని పిహెచ్‌సి లకు అనుసంధానంతో సేవలను విస్తరించడానికి ప్రయత్నం చేస్తున్నాము.

ఉ.9.20

మిస్టర్ స్పీకర్ (MR. SPEAKER): డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, శ్రీ బెందాళం అశోక్, శ్రీ మద్దాలి గిరిధర్ రావు, శ్రీ మంతెన రామరాజు.

(సభ్యులు సభలో అందుబాటులో లేరు)

(తాను మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని చింతల రామచంద్రా రెడ్డి గారు గౌరవ సభాపతి గారిని గారు కోరసాగారు)

శ్రీ చింతల రామచంద్రా రెడ్డి (SRI CHINTHALA RAMACHANDRA REDDY) (పీలేరు): అధ్యక్షా, చిత్తూరు జిల్లా అరగొండలో ఉన్న అపోలో ఆసుపత్రిలో టెలిమెడిసిన్ ద్వారా వైద్యం అందిస్తున్నారు. ఇది వైద్యరంగంలో విప్లవాత్మకమైన మార్పు. టెలిమెడిసిన్ ద్వారా సత్వరం వైద్యం అందించడానికి అవసరం అవుతుంది. ఎక్కడో ఉన్న హైదరాబాదు, మద్రాసులో ఉన్న వైద్య నిపుణులు టెలిమెడిసిన్ ద్వారా కుగ్రామాల్లో, మారుమూల ప్రాంతాల్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, ట్రైబల్ ఏరియాల్లో, మన్యం లాంటి అటవి ప్రాంతాల్లో సత్వరమే వైద్యం అందడానికి టెలిమెడిసిన్ అనేది చాలా అవసరం.

రాష్ట్రం అంతటా వైద్యం టెలిమెడిసిన్ ద్వారా అందించేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటే బాగుంటుందనేది నా ఉద్దేశం.

శ్రీ ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్ (ఆళ్ల నాని) (SRI ALLA KALI KRISHNA SRINIVAS)(ALLA NANI) : గౌరవ సభ్యులు చెప్పినవిధంగా, డిసెంబర్ 15వ తేదీ నాటికి జిల్లాకు 50 చొప్పున అన్ని జిల్లాలకు, రాష్ట్రంలో ఉన్న పీహెచ్‌సీలకు ఇప్పటికే టెలిమెడిసిన్‌ను అనుసంధానం చేశాం. మిగిలిన 495 పీహెచ్‌సీలకు కూడా టెలిమెడిసిన్ అనే సంజీవనీ కార్యక్రమాన్ని జనవరి చివరి నాటికి మిగిలిన అన్ని పీహెచ్‌సీలకు కూడా విస్తరింపచేస్తాం.

MR.SPEAKER: Question No.469.

NTPC-BHEL POWER PROJECT AT MANNAVARAM, CHITTOOR DISTRICT

LAQ NO. 469 (34)

SRI ANAM RAMANARAYANA REDDY, MLA

Will Minister for Industries & Commerce be pleased to state:

a) Whether it is a fact that foundation stone to NTPC-BHEL Power Projects Limited (NBPPL) was laid at Mannavaram in Chittoor District;
b) Whether it has been brought to the notice of Government that some of the manufacturing units are cancelled and some other works of the Project are not continuing; and
c) The steps taken by the Government to provide employment for unemployed youth in Venkatagiri and Srikalahasti Constituencies and also to ensure that the said project works will be run to its full capacity?

HON'BLE MINISTER FOR INDUSTRIES, COMMERCE, INFORMATION TECHNOLOGY (SRI MEKAPATI GOUTHAM REDDY):

a) Yes sir.
b) Yes sir.
c) A node has been planned to be developed at Srikalahasti-Yerpedu under VCIC corridor, which has potential to attract investments and provide employment opportunities.

దీనికి వివరంగా చెప్పాలంటే in 2009 NTPC and BHEL are both combinations of Public Sector Units. At that time, we had high economic growth. We are showing high numbers of growth levels but there was lack of demand for power projects in the country. In 2009, the Government and the Planning Commission decided that as the thermal projects were short gestation projects, వాళ్ల చాలా ప్రాజెక్టులు పిలిచారు. ఆరోజుల్లో దాదాపు 50,000 మెగావాట్స్, Ultra Megawatt projects చిన్న చిన్న ప్రాజెక్టులు పిలిచారు, to meet the power departments in the country. At that time, NTPC and BHEL were brought together to meet these demands of power projects to set up, to manufacture boilers, turbines and generators. Afterwards there was an increase in import of Chinese Turbines as they are much cheaper than the local manufacturing. The project became unviable. Subsequently, both these units have withdrawn from this project and have set up a fly ash manufacturing unit.

(ప్రతిపక్ష సభ్యులు సభలో ప్రవేశిస్తూ 'పత్రికా స్వేచ్ఛను హరిస్తున్న ప్రభుత్వం నశించాలి' అని పదే పదే నినాదాలు చేస్తూ పోడియం వద్దకు వచ్చి 'మేము సభలోకి రాకుండా చాలా దారుణంగా చీఫ్ మార్షల్ ప్రవర్తించారు, అతన్ని మీరు పిలిపించాలి అధ్యక్షా, మేము ఏం చేశాం, మమ్మల్ని గుండెలపై చేయి వేసి గెంటుతున్నారని అన్నారు.)

Secondly, in order to create employment, we have created lot of Corridors like Delhi-Mumbai Corridor. Today we have started Vizag-Chennai Corridor and Chennai-Bangalore Corridor. Through this both Kalahasti and Venkatagiri will be part of the corridor development కనుక రాబోయే రోజుల్లో తప్పనిసరిగా అక్కడ ఉండే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఉంటాయని తెలియజేస్తున్నాను.

(గుండెపై చేయి వేసి మ్యాన్‌హ్యాడ్లింగ్ చేశారు, మేము అవమానపడటానికి ఇక్కడికి రాలేదు సార్, చంద్రబాబు నాయుడు గారిని కూడా ఆపారు, మీరే ఆదేశించారని చీఫ్ మార్షల్ అంటున్నారు. మేము సిగ్గు చంపుకొని శాసనసభలో కూర్చోవాలా అధ్యక్షా' అని ప్రతిపక్ష సభ్యులు చెప్పారు)

(సభ గందరగోళ పరిస్థితుల్లో మంత్రి గారి సమాధానం కొనసాగింది)

మిస్టర్ స్పీకర్ (MR. SPEAKER): మీరు కూర్చోండి, express your opinion. అక్కడ ఏం జరిగిందో ముందు చెప్పండి. సీట్లల్లో వెళ్లి కూర్చోండి.

(ఆనాడు సభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గారిని కింద పడేసి కొట్టారు తుంటి ఎముక దెబ్బతినింది, గతంలో మీరు (ప్రతిపక్షం) ఎన్నో చేశారు, వాటన్నింటినీ మేము చెబుతాం అని పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీ వెంకటేశ్వర రావు (నాని) గారు అన్నారు)

మీరు డైరెక్ట్‌గా పోడియం దగ్గరకొచ్చి దానిపై మాట్లాడాలంటే ఎలా? మీరు కూర్చోని విషయం చెప్పండి నేను వింటాను.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

బయట ఏం జరిగిందో నాకు చెప్పండి.

(సభ్యులు శ్రీ అంబటి రాంబాబు తాను మాట్లాడడానికి అవకాశం ఇవ్వాల్సిందిగా గౌరవ సభాపతిని కోరసాగారు)

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU) (టెక్కలి): (మైక్ లేకుండా) మైక్ ఇవ్వండి అధ్యక్షా, నేను మాట్లాడుతాను.

మిస్టర్ స్పీకర్ (MR. SPEAKER): మీరు కూర్చోండి అచ్చెన్నాయుడు గారు. మీరు సీట్లల్లో వెళ్లి కూర్చోని మీ అభిప్రాయం చెప్పండి.

(పోడియం దగ్గర ఉన్న ప్రతిపక్ష సభ్యులు వారి వారి స్థానాలకు వెళ్లి కూర్చున్నారు)

శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి (SRI GADIKOTA SRIKANTH REDDY): (మైక్ లేకుండా) ఎప్పుడు పడితే అప్పుడు సభలోకి రావడం, మాట్లాడటానికి మైక్ ఇవ్వమనడం ఏంటధ్యక్షా ఇది.

(అంతరాయం కొనసాగింది)

శ్రీ అంబటి రాంబాబు (SRI AMBATI RAMBABU) (సత్తెనపల్లి): (మైక్ లేకుండా) అధ్యక్షా, ఇలా గందరగోళంగా సభలోకి ప్రవేశించి అరవడం వలన ఉపయోగం లేదు.

(ఇరుపక్షాల సభ్యుల మధ్య స్వల్ప వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి)

శ్రీ వెలగపూడి రామకృష్ణ బాబు (SRI VELAGAPUDI RAMAKRISHNA BABU) (విశాఖపట్నం తూర్పు): (మైక్ లేకుండా) ముందు మాకు మైక్ ఇవ్వండి అధ్యక్షా మాట్లాడతాం. మాకు అన్యాయం జరిగింది.

MR.SPEAKER: Why are you creating problem?

శ్రీ అంబటి రాంబాబు (SRI AMBATI RAMBABU): నేను ఒక మాట చెబుతాను అధ్యక్షా, వారికి (ప్రతిపక్షం) ఏదో అన్యాయం, ఘోరం జరిగిందనేది మాకు తెలియని అంశం. అన్యాయం జరిగిందని సభలోకి వచ్చారు. సభలో రావడం రావడం పోడియం దగ్గరకు వెళ్లి గందరగోళం సృష్టించడం కంటే, సభలో ఎవరికీ ఎటువంటి అన్యాయం జరిగినా కూడా సభాహక్కుల్ని కాపాడవలసిన బాధ్యత సభాపతి గారికి ఉంది, మీకు విన్నవించుకోవాల్సిన బాధ్యత మాపై ఉంది. మీ దగ్గరకు వచ్చి నిల్చునీ మీతో మాట్లాడే ధోరణి సమంజసంగా లేదనేది నా అభిప్రాయం. వారికి(ప్రతిపక్షం) బయట ఏం జరిగిందో మనకు తెలియదు, మనం చూడలేదు, అది సభలో జరిగిన అంశం కాదు. బయట ఏం జరిగిందన్న విషయాన్ని మీకు విన్నవించిన తరువాత, మీ స్పందన విన్న తరవాత నిరసన తెలిపితే అభ్యంతరం లేదు. ముందే ప్రీప్లాన్డ్‌గా నిరసన తెలిపే ధోరణితో రావడం అభ్యంతరకరమైన అంశమని నా అభిప్రాయం. మీకు అవకాశం ఇస్తారు మీరు (ప్రతిపక్షం) చెప్పండి. ఇలా దౌర్జన్యంగా మాట్లాడితే ఎలా? నిన్నటి నుంచి క్రాస్ టాక్ చేస్తున్నారు. ఇలా క్రాస్ టాక్ చేయడం సరైన పద్ధతి కాదు. నిన్నటి నుంచి చూస్తున్నాను, మీపై దౌర్జన్యం చేసే కార్యక్రమం చేస్తున్నారు, ఇది సరైన విధానం కాదు.

ఉ.9.30

(ప్రతిపక్ష సభ్యులు అభ్యంతరాలు వ్యక్తం చేయసాగారు)

మా సైడ్ నుంచి నేను ఒక్కడినే మాట్లాడుతున్నాను. మీరు నాకు అవకాశమిచ్చారు. నేను ముగించిన తరవాత వారికి మాట్లాడే అవకాశముంటుంది. కానీ వారు ఈ విధంగా మాట్లాడితే ఎలా. నేను గమనిస్తు న్నాను. నేను ఒక మాట చెప్పి కూర్చున్నాను. ఈ శాసనసభ జరిగినప్పుడు మొట్టమొదటి నుంచి వీరి ధోరణి భిన్నంగా ఉన్నది. వీరి ధోరణి గిల్లికజ్జాలు పెట్టుకొని ఏదోక విధంగా దౌర్జన్యపూరితమైన వాతావరణం సృష్టించి సానుభూతి పొందాలనే ధోరణితో చంద్రబాబునాయుడు గారు వ్యవహరిస్తున్నారు. ఇది సరైన విధానం కాదు. వారు ఏదైనా చెప్పాలనుకుంటే చెప్పమనండి నాకు అభ్యంతరం లేదు. మేము చెప్పింది విని మీరు మాకు న్యాయం చేయండి. మాకు ఏవిధమైన అభ్యంతరం లేదు.

(మాకేమి సంబంధం సార్ అని ప్రతిపక్షపార్టీ సభ్యులు అన్నారు)

(అది సభ్యుల హక్కులకు సంబంధించిన విషయమని సభ్యులు శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు)

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU) : అధ్యక్షా, ఈరోజు ప్రభుత్వం మీడియాపై ఆంక్షలు విధిస్తూ ...

(ఆ అంశంపైన మాట్లాడటం ఏమిటి సార్ అని శ్రీకాంత్‌రెడ్డిగారు అన్నారు)

నేను విషయం చెప్పాలి కదండి... శ్రీకాంత్‌రెడ్డిగారు మీరు రాసిచ్చేయండి నేను చదివేస్తాను... నేను సబ్జెక్టులోకి పోవడం లేదు.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): మీకు కూడా అవకాశమిస్తాను. అప్పుడు మాట్లాడండి.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU) : నేను సబ్జెక్టులోకి వెళితే మైకు కట్ చేయండి. ప్రాబ్లం లేదు. ప్రభుత్వం మీడియాపై ఆంక్షలు విధిస్తూ జీవో నెం.2430 జారీ చేశారు. ఆ జీవోను రద్దు చేయమని, అదేవిధంగా గౌరవ శాసనసభలో అన్ని టీవీలకు అవకాశమిచ్చి ఈటీవీ, టీవీ5, ఏబిఎన్ ఈ మూడు TV ల విషయంలో మీరు నిషేధం విధించిన నేపథ్యంలో మేము వాయిదా తీర్మానం ఇవ్వడానికి అక్కడ నుంచి ర్యాలీగా వస్తున్నాం. ప్లకార్డులు, బ్యానరు, నల్లబ్యాడ్జీలు పట్టుకొని వస్తున్నాం. ఈమధ్యనే కొత్తగా వచ్చిన చీఫ్‌మార్షల్‌గారు గేటు దగ్గర అడ్డగించారు. ఆయన పేరు ఎం. థియోఫిలస్. ఎంతోమంది చీఫ్ మార్షల్స్‌ని చూశాం కానీ ఆయనకు అంత ధైర్యం ఎందుకో మాకు అర్థం కాలేదు. ఇందులో ఎవరికి బంధువో, పార్టీ కార్యకర్తనో నాకైతే అర్థం కాలేదు. మేము నిబంధనలకు వ్యతిరేకంగా వెళ్లలేదు, మేము గేటు దగ్గరికు వస్తే బ్యానర్ తీసుకురావద్దని అన్నారు. బ్యానర్ తీసి పక్కన పడేశాం. ప్లకార్డులు వద్దన్నారు. ప్లకార్డులు ఇచ్చేశాం. నల్లబ్యాడ్జీ పెట్టుకుంటే అది కూడా తీసేయమన్నారు. కాగితాలు పట్టుకొని వస్తుంటే, అవి కూడా మీరు తీసుకువెళ్లడానికి వీల్లేదని 40ని.లు ఇబ్బందులు పెట్టారు. నేను ఎందుకు ఇంత బాధపడ్డానంటే, ఇప్పుడే అంబటి రాంబాబు గారు మాట్లాడుతూ మీరు వస్తూనే స్పీకర్‌గారి దగ్గరకు ఎందుకు వెళ్లారని అన్నారు. మాకు కూడా శాసనసభలో అనుభవం ఉంది. ఈరోజైతే మామీద మ్యాన్‌హ్యాండిల్ చేశారు. సాక్షాత్తు ఒక ప్రతిపక్ష నాయకుడ్ని, ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను, మొన్నటివరకు మంత్రులుగా పనిచేసిన వ్యక్తులను అన్యాయంగా ఒక చీఫ్ మార్షల్ చేతులు పట్టుకుని తోసేస్తుంటే మేము చేసిన తప్పేంటి? ఈరోజు మేము నల్లబ్యాడ్జీ పెట్టుకొని వస్తే లాక్కున్నారు. రేపు నల్ల షర్టు వేసుకొని వస్తే దానిని తీసేయమని చెబుతారా?

మిస్టర్ స్పీకర్ (MR. SPEAKER): అచ్చెన్నాయుడు గారూ దయచేసి కూర్చోండి. మీకు మళ్లీ అవకాశం ఇస్తాను. శాసనసభా వ్యవహారాల మంత్రిగారు మాట్లాడతారు, దయచేసి మీరు కూర్చోండి.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU) : అధ్యక్షా, నేను తప్పు మాట్లాడానా! అన్‌పార్లమెంటరీ పదాలను మాట్లాడానా! గౌరవ సభ్యులంటే మీకు గౌరవం లేదా?

(మీరు గతంలో ప్లకార్డులు పట్టుకొని రాలేదా? మీరు ప్లకార్డులు కెమేరాలకు అడ్డం పెట్టలేదా అని ప్రతిపక్ష సభ్యులు అన్నారు)

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH) : దీన్ని బట్టి చూస్తుంటే చాలా క్లియర్‌గా అర్థమౌతుంది. ప్రతిపక్ష సభ్యులు రావడం రావడమే ఒక preconceived plan తో సభను డిస్టర్బ్ చేయాలని వచ్చారు. మూడు రోజుల నుండి సభ సజావుగా జరుగుతోంది. బిజినెస్ కూడా బాగా జరుగుతోంది. ముఖ్యమైన బిల్లులను సభలో ప్రవేశపెట్టారు. మరికొన్ని బిల్లులను ప్రవేశపెట్టబోతున్నారు. వాటిపైన డిస్కషన్ జరుగుతోంది. మీరు బిఏసిలో అడిగిన ప్రతీ అంశం ఏదో ఒక ఫాంలో సభ ముందుకు వస్తుంది. బిల్లు ఫాంలోగానీ, షార్ట్‌నోటీసు క్వశ్చన్ ఫాంలోగానీ, షార్ట్ డిస్కషన్ ఫాంలో గానీ 90శాతం చర్చకు వస్తున్నాయి. ఈ విషయంలో వారికి మాట్లాడేందుకు సరైన సమాచారం, సమాధానం లేదు కాబట్టి ఏదో ఒక రూపంలో సభను డిస్టర్బ్ చేయాలని చూస్తున్నారు. ఈరోజు ఎవరో తోశారని వారు చెబుతున్నారు. వాస్తవానికి ఏం జరిగిందో కనుక్కుందాం.

(మీరు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్లకార్డులను తీసుకురాలేదండి అని ప్రతిపక్ష సభ్యులు అన్నారు)

1999లో అప్పట్లో యనమల రామకృష్ణుడుగారు స్పీకర్‌గా ఉన్నప్పుడు ఒక డైరెక్షన్ ఇచ్చారు. In order to keep the premises of Andhra Pradesh Assembly free and open for Members without any obstruction, the following activities are prohibited within the premises of the Assembly. శాసనసభ గానీ, శాసనమండలి గానీ, ఈ అసెంబ్లీ ఆవరణలో ఎటువంటి obstructions లేకుండా సభలు సజావుగా జరిగేందుకు కొన్ని సూచనలు చేశారు. నెం.1 Holding of any public meeting. Assembling of 5 or more persons, carrying of firearms, banners, placards, lathis, spears, swords, sticks, brickbats. Shouting of slogans, Processions or demonstrations, picketing or dharna or sitting in any place within the premises as a mark of protest. Any other activity which may cause or tend to cause any hindrance to Members of the Assembly ఏవిధమైన చర్య ఇక్కడున్న సభ్యులకు, వ్యవహారాలకు ఇబ్బంది
కలుగకుండా ఉండేందుకు, ఇవన్నీ సాధించుకునేందుకు the Chief Marshal or the Officer appointed by the Speaker, subject to the instructions or permissions of the Speaker seek the help of police to assist him in maintaining order in the premises of the Assembly as and when considered necessary. The Chief Marshal or the Officer appointed by the Speaker is empowered to apprehend any person subject to the orders of the Speaker for contravention of any of the directions mentioned above. The Chief Marshal shall report every breach of the directions of the Speaker through the Secretary for further orders. లేడీస్‌కు లేడీ మార్షల్స్, జెంట్స్‌కు జెంట్ మార్షల్స్ మార్షల్స్ రూల్స్ ప్రకారం దయచేసి ప్లకార్డులు, బ్యానర్లు తీసుకుని రావద్దని చెప్పారు. ప్రతిపక్షం వారు తోసుకొని వస్తున్నారు. వాస్తవానికి ఎవరూ వీరిని మ్యాన్‌హ్యాండిల్ చేయలేదు. వీరు వారిని మ్యాన్‌హ్యాండిల్ చేశారు. ప్రతిపక్ష సభ్యులు ఎవరైతే వస్తున్నారో వారు మార్షల్స్‌ని తోసి, వాళ్లను మ్యాన్‌హ్యాండిల్ చేశారు. ఇక్కడ

సభా సంప్రదాయాలు ఉంటాయి. వాటిని ఎవరూ పట్టించుకోవడం లేదు, గౌరవం ఇచ్చిపుచ్చుకోవడం ఉండాలి. ఇప్పుడు పట్టించుకోవడం లేదు గానీ, లెక్క ప్రకారం మార్షల్స్ వారి మీద రియాక్ట్ కావాలి.

నిన్న కూడా చూశాం. మాటిమాటికి మీదికి... అది కూడా ఎట్లా దాదాపు ప్రతీరోజు కూడా ఛాలెంజింగ్ ధోరణి...శాసనసభలో ఒక ఛాలెంజింగ్ ధోరణితో వచ్చి మీరు ఎంతమంది ఉన్నా పరవాలేదు. అంటే ఇది ఫిల్మ్ టైప్ ఆఫ్ అప్పియరెన్స్. సినిమాలో ఇచ్చే అవుట్‌లుక్.. ఇదంతా తప్పు సార్... ఏదైనా ప్రాబ్లం ఉంటే మీరు అడుగుతున్నారు, అవకాశమిస్తున్నారు, సభానాయకుడు గారు చెప్పారు, ప్రతిపక్ష పార్టీ సభ్యులను ఏ ఫాంలోనైనా రమ్మని చెప్పారు, డిస్కస్ చేద్దామన్నారు. చిన్న పిల్లలు అల్లరి చేసి, పట్టు బట్టి నాకు ఇప్పుడే ఈ బొమ్మ కావాలని మారం చేస్తారు. మధ్యాహ్నమో, సాయంత్రమో, పొద్దునో వస్తుంది. నాకు బొమ్మ ఇప్పుడే కావాలంటే ఎగ్జిబిషన్‌కి వెళ్లి కొనుక్కొని రావడానికి టైం పడుతుంది. వారు అడిగిన ప్రతీ అంశం 90శాతం శాటిస్‌ఫై చేస్తున్నాం. వాళ్లు పెట్టిన రూల్సే మనం పాటిస్తున్నాం. వాళ్లు పెట్టిన పద్ధతులే మనం పాటిస్తున్నాం. నిజంగా చెప్పాలంటే గత ఐదు సంవత్సరాలు జరిగిన సభ కంటే ఈరోజు సభ ఎంత సజావుగా జరుగుతోంది. వాళ్లు గొడవ చేస్తే తప్పు.. ఇంపార్టెంట్ బిల్లులు చాలా ఉన్నాయి.

ఉ.9.40

ప్రతీ బిల్లు డిస్కషన్‌కి వస్తుంది. వాళ్లు గత ఐదు సంవత్సరాలలో బిల్లులపై ఎప్పుడైనా డిస్కస్ చేశారా? బిల్లులను ఎట్లా ప్రవేశపెట్టారంటే పొద్దున బిల్లు టేబుల్ చేస్తే, మధ్యాహ్నం ఓటింగ్‌కి వచ్చేది. ఇది వాళ్ల ఐదు సంవత్సరాలలో జరిపిన సభ. బిల్లు పొద్దున టేబుల్ చేసి సాయంత్రానికి ఓటింగ్‌కి తెస్తారు. ఈరోజు మనం సిస్టమేటిక్‌గా బిల్లు టేబుల్ చేస్తే కనీసం రెండు రోజులు గడువు ఇచ్చి అందరూ సిద్ధం అయిన తరవాత కనీసం కొంతమంది అధికారపక్షం నుంచి, కొంతమంది ప్రతిపక్షం నుంచి చర్చించిన తరువాత, దాంట్లో వాలిడ్ పాయింట్లు వచ్చిన తరవాత సభా నాయకులు ప్రతి బిల్లు ముగించేటప్పుడు ఫైన్ పాయింట్స్ చెబుతున్నారు. వాళ్లు ఏదైనా సూచనలు ఇస్తే ఆ సూచనలను కూడా చట్టంలో ఇన్‌కార్పోరేట్ చేస్తామని చెబుతుంటే, అది ఫాలో కావడం లేదు. అవకాశం కావాలంటే అవకాశం ఇస్తారు. దానికి ఒక ఫార్మాట్ ఉంటుంది. ప్రతి ఒక్కటి చిన్నపిల్లలు చేసినట్లు చేస్తే ఎట్లా? దయచేసి అలా కాకుండా పద్ధతి ప్రకారం వాళ్లను కోఆపరేట్ చెయ్యమనండి హ్యాపీగా వాళ్లకు కావలసినట్లు ప్రతి ఒక్కళ్లు చర్చలో పాల్గొనమనండి.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): చెప్పండి అచ్చెన్నాయుడు గారు.

(అధికారపక్షసభ్యులు శ్రీ గడికోట శ్రీకాంత్‌రెడ్డి జీవో గురించి మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని కోరారు)

మాట్లాడదాం. మీకు అవకాశం ఇస్తాను

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు(SRI KINJARAPU ATCHANNAIDU): అధ్యక్షా, ఆర్థికశాఖామంత్రి గారికి తెలివి ఎక్కువ అయిపోయింది. రూల్స్ బాగా చదివారు. నేను సూటిగా ఒకే ఒక ప్రశ్న అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): పర్సనల్ కాంట్రడిక్టరీ స్టేట్‌మెంట్‌కి వెళ్లొద్దు. సబ్జెక్ట్ మీద మాట్లాడండి.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు(SRI KINJARAPU ATCHANNAIDU): ఆయన అవాస్తవాలు చెప్పి సభను తప్పుత్రోవ పట్టిస్తున్నప్పుడు మేము మాట్లాడాలి.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): మీరు మాట్లాడండి, అక్కడ ఏమి జరిగిందో చెప్పండి.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు(SRI KINJARAPU ATCHANNAIDU): నేను ఒకటి అడుగుతున్నాను, మా దగ్గర కొంతమంది సభ్యులు ప్లకార్డులు పట్టుకున్నారు. ప్రతిపక్షనాయకుడి దగ్గర తెల్ల పేపర్ తప్ప ఏమీ లేదు. (పేపర్ సభకు చూపిస్తూ) ఇది అబ్జెక్షనా సార్? పేపర్లు ఉన్నాయని 40 నిమిషాలపాటు అడ్డుపెడితే సభలో మేము మాట్లాడొద్దు ఇది ముఖ్యమైనది కాదంటే ఎలా అధ్యక్షా? ఈరోజు శాసనసభ వ్యవహారాల శాఖామంత్రి మాట్లాడారు. నేను అడుగుతున్నాను. మీరు రూల్స్ అన్నీ చదివారు. గత ఐదు సంవత్సరాల కాలంలో మీరు శాసనసభలోకి ప్లకార్డులను పట్టుకునిరాలేదని, బెంచ్‌లు ఎక్కలేదని, వీడియోకి అడ్డు పెట్టలేదని చెప్పగలిగితే ఇప్పుడే నా రాజీనామాను స్పీకర్‌గారికి ఇచ్చి వెళ్లిపోతాను.

(ప్రతిపక్షసభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు)

రూల్స్ ఎప్పటినుంచో ఉన్నాయి, రూల్స్ లేవని కాదు. గత ఐదు సంవత్సరాల కాలంలో ప్లకార్డులు పట్టుకుని వీడియోకి అడ్డు పెట్టారు, టేబుల్ ఎక్కారు, మైకులు విరగొట్టారు (మైకు కట్ అయ్యింది) మేము ప్రతిపక్షపార్టీగా అధికారపక్షానికి సహకరిస్తున్నాం. కానీ మా హక్కులను కాలరాస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): నేను అనేది mike is very much in front of you why you are shouting in a big way. మాట్లాడండి అచ్చెన్నాయుడు గారు.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు(SRI KINJARAPU ATCHANNAIDU): అధ్యక్షా, 1999లో రూల్స్ పెట్టారు. 2014లో సభ్యులు అంబటి రాంబాబు లాంటి సభలో వాళ్లు లేరు. కానీ ఇప్పుడు ఉన్న ఆర్థికశాఖామంత్రిగారు ఆరోజు సభలో ఉన్నారు. అయితే మేము అంత దారుణంగా ప్రవర్తించ లేదు. ఈరోజు బిల్లులపై చర్చలు జరుగుతున్నాయని అంటున్నారు. మేము సహకరిస్తున్నాం. కానీ మా హక్కుల గురించి మీరు ఆలోచన చెయ్యాలి. ఒక్కసారి గత ప్రొసిడింగ్స్ మొత్తం చూడండి. మీరే టీవీలు పెట్టారు. ఒక్కసారి టీవీలను చూస్తే మేము దేనికైనా సిద్ధంగా ఉన్నాం. మాకు ఎందుకు ఆవేదన

కలుగుతుందంటే మీరు ఇద్దరు, ముగ్గురుకి అవకాశమిచ్చి విపరీతంగా మమ్మల్ని తిట్టిస్తున్నారు. మాకు అవకాశం ఇచ్చి వెంటనే మైకు కట్ చేస్తున్నారు. ఈరకంగా చేస్తే మా హక్కులు..... మేము చెప్పిన దానికి ధైర్యంగా సమాధానం చెప్పాలి. మా డిమాండ్ ఏమంటే మీరు హౌస్‌ని వాయిదా వేసి చీఫ్ మార్షల్‌ని పిలిపించండి, ఈరోజు 50 నిమిషాలు ఒక సభ్యుడ్ని కాదు, అందరి సభ్యుల మీద వీడియోలు ఉన్నాయి. మేమే సీక్రెట్ కెమెరాలు పెట్టాం. రికార్డు అయ్యింది. ఎంత దారుణంగా ప్రవర్తించారు. ఆయన్ని పిలిపించి వాస్తవాలను తెలుసుకుని మీరు యాక్షన్ తీసుకోకపోతే మేము ఈ శాసనసభలో ఉండలేము.

(ప్రతిపక్షసభ్యులచే అంతరాయం)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): మీ అభిప్రాయం మీరు చెప్పారు. దానిమీద ఏమి చర్యలు తీసుకుంటామన్నది మేము ఆలోచిస్తాం. మేము ఈ శాసనసభలో ఉండము, వెళ్లిపోతామంటే it is upto you..

(ప్రతిపక్షసభ్యులచే అంతరాయం)

మీ వర్షన్ మీరు చెప్పారు. దయచేసి కూర్చోండి..

(మాకు అవమానం జరిగింది అని ప్రతిపక్షసభ్యులు శ్రీ గోరంట్ల బుచ్చయ్యచౌదరి అన్నారు)

శ్రీమతి పాముల పుష్ప శ్రీవాణి (SMT.PAMULA PUSHPA SRIVANI): ధన్యవాదాలు అధ్యక్షా, సభా సాంప్రదాయాలు, సభ్యుల మనోభావాల గురించి ఈరోజు అచ్చెన్నాయుడుగారు, బుచ్చయ్యచౌదరిగారు మాట్లాడుతుంటే మా అందరికీ దెయ్యాలు వేదాలను వల్లిస్తున్నట్లుగా అనిపిస్తుంది.

(గత ఐదు ఏళ్లలో మీరు ఏమి చేశారో చెప్పండి అని ప్రతిపక్షసభ్యులు శ్రీ వెలగపూడి రామకృష్ణబాబు అన్నారు)

ఎందుకంటే అచ్చెన్నాయుడు గారు ఇదే ప్లేస్‌లో కూర్చునే వారు. ఆరోజు ప్రతిపక్షనాయకుడిగా ఉన్న వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిగారిని ఆయన అన్న మాటల గురించి మాట్లాడాలంటే ఈరోజు నాకు సంస్కారం అడ్డు వస్తోంది. ఆయన అన్న మాటలు మహిళలంతా తలదించుకునే విధంగా ఉన్నాయి. మహిళా శాసనసభ్యురాలైన శ్రీమతి ఆర్.కె.రోజాను సస్పెండ్ చేస్తే ఆవిడ కోర్టుకు వెళ్లి ఆర్డరుతో అడుగుపెట్టిన సందర్భంలో ఆరోజు అసెంబ్లీ ప్రాంగణంలోకి రానివ్వకుండా అక్కడే బయట కూర్చోబెట్టారు. ఆరోజు ప్రతిపక్షనాయకుడిగా ఉన్న జగన్మోహన్‌రెడ్డిగారు, శాసనసభ్యులందరం కూడా అక్కడే కూర్చోవడం జరిగింది. మీడియాను కూడా కనీసం రానివ్వకుండా నియంత్రించిన పెద్దలు. ఈరోజు మమ్మల్ని తోశారని చెబుతున్నారు. ఆరోజు నిండు సభలోకి మార్షల్స్ అందరూ వచ్చి నాని గారిని, చెవిరెడ్డిభాస్కర్‌రెడ్డిగారిని మోసుకుని తీసుకెళ్లారు. అవమానంగా ఆ సభ్యులు ఎంత బాధపడి ఉంటారో ఒక్కసారి ఆలోచిస్తే వాళ్లకి

అర్థమవుతుంది. ఇంత దారుణంగా ఆరోజు సభలో ప్రతిపక్షనాయకుడి గురించి నీచాతినీచంగా మాట్లాడిన వీళ్లు ఈరోజు సభా సాంప్రదాయల గురించి మాట్లాడుతుంటే చాలా విడ్డూరంగా ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

(సభ్యులు శ్రీ గోరంట్ల బుచ్చయ్యచౌదరిగారు తనకు మాట్లాడే అవకాశం ఇవ్వాల్సిందిగా గౌరవ సభాపతిని కోరసాగారు.)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): అవకాశం ఇస్తాను కూర్చోండి.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి (SRI GORANTLA BUTCHAIAH CHOWDARY) (రాజమండ్రి గ్రామీణం) (మైకు లేకుండా): సమస్య ఎవరిది సార్, గేటు బయట నిలబెట్టింది మమ్మల్ని.

శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి (SRI GADIKOTA SRIKANTH REDDY): అధ్యక్షా, సభ ఎంతో సజావుగా నడుస్తుంటే, ప్రజా సమస్యల మీద చర్చిస్తుంటే, ప్రజాసమస్యలు పరిష్కరించేందుకు అనేక అంశాలను పరిగణలోకి తీసుకుని సభలో మాట్లాడుతుంటే వాళ్లు వచ్చి పట్టుబడుతున్న విధానం చూస్తుంటే చాలా బాధగా ఉంది. గత ఐదు సంవత్సరాలు సభాసాంప్రదాయాలు ఏరకంగా వారు తుంగలో తొక్కారో వాళ్లని వాళ్లు ప్రశ్నించుకుంటే వాళ్లకే సమాధానం వస్తుంది. ఏరకంగా చెవిరెడ్డిభాస్కర్‌రెడ్డిగారిని, రోజాగారిని కొట్టారో, ఎస్సీ మహిళలని కూడా చూడకుండా మా సభ్యులను ఏరకంగా వారు అవమానించారో అందరూ చూశారు. కొన్ని మీడియా ఛానల్స్‌ను రానివ్వడం లేదని వాళ్లు చెబుతున్నారు. సభాసాంప్రదాయాల విషయాలలో హౌస్‌కి సంబంధించి కొన్ని సాంప్రదాయాలను తమరు ఫ్రేమ్ చేసి ఉంటారు. వాటిని ఉల్లంఘిస్తే పనిష్మెంట్ ఉంటుందని కూడా వాళ్లకి తెలుసు. చట్టప్రకారంగా ముందుకు పోతుంటే వాళ్లు ప్రశ్నించే విధానం ఇదా? ఏదైనా ఉంటే రిటన్‌గా ఇవ్వండి దానిని తరవాత ఆలోచిద్దామని తమరు కూడా చెప్పారు. కానీ violate చేసి, రాతపూర్వకంగా ఏదీ ఇవ్వకుండా పోడియం దగ్గరకు వచ్చి గొడవ చేస్తున్నారు. ఒక జీవో ఇచ్చామని మాట్లాడారు. మొత్తం మీడియా వ్యవస్థను సర్వనాశనం చేసిన నాయకులు ఎవరైనా ఉన్నారంటే అది తెలుగుదేశంపార్టీ నాయకులే. సత్యదూరమైన మాటలు, నిందలు వేసినవి, అసత్యమేదైనా ఉంటే వాటిపైన చర్యలు తీసుకోవాలని జీవోలో ఉంది. కానీ వాస్తవాలను ప్రశ్నించే దగ్గర ఎక్కడా ప్రశ్న అనేది ఉండదు. వాళ్లు ఏమని డిమాండ్ చేస్తున్నారు? 'మా అలవాటు అసత్యాలను ప్రచురించడం అవి లేకపోతే మేము మనుగడ ఎలా సాగిస్తాము? మా వెంట అవి లేకపోతే ఎట్లా ఉంటుంది? దానిని మేము రక్షించుకోవాలి కదా అని మాట్లాడుతున్నారు' ఇది ఎంత దుర్మార్గం సార్. గతంలో సాక్షీ పేపర్‌పైన ఐదు కేసులు పెట్టారు. రాజధానిలో భూముల విలువ తగ్గుతోందని ప్రచురిస్తే ఆయన మానసిక వేదనకు గురయ్యారని ఐదు, ఆరు సెక్షన్ల ప్రకారం ఐదు కేసులు పెట్టారు.

ఉ.9.50

ఉ.9.50

వారు ఏ రకంగా ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కారో ఎఫ్ఐఆర్ కాపీల వివరాలు తమరికి పంపిస్తాను. వారు పోలీసులను వాడుకొని పత్రికాస్వేచ్ఛకు ఏరకంగా భంగం కలిగించారో చూడండి. సాక్షి పత్రిక మీద భాస్కర్ కాటమనేని, శ్రీధర్ చెరుకూరి, ఎ.బాబు గారు ఆ ప్రభుత్వంలో ఐదు జీవోలు ఇచ్చి సాక్షిని ఎలా బ్యాన్ చేయాలో చెప్పారు. స్వయానా అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారు సాక్షి విలేకరులను రానివ్వకుండా వారిని గేటు దగ్గరనుంచే వెనక్కి పంపించండని చెప్పారు. సాక్షి మాత్రమే గాక వారికి వ్యతిరేకంగా వార్తలు రాసినవారిని వెనక్కి పంపించమని చెప్పారు. తాను వృథా ఖర్చులు చేస్తున్నారని టైమ్స్ నౌలో ప్రచురితమైతే చంద్రబాబు నాయుడుగారు ఒకడుగు ముందుకు వేసి నేషనల్ మీడియా అమ్ముడుపోయిందని అన్నారు. ఆయన ఏమి చేయకపోయినా ఆయనను ఇంద్రుడు, చంద్రుడు అని పొగడాలి. ఇంతవరకు ఆయన కనకదుర్గ ఫ్లైఓవర్ వంతెన కట్టలేకపోయారు. ఈయన అయిదారు సంవత్సరాలలో పెద్ద నగరాన్ని నిర్మిస్తానంటాడు. మా నాయకుడు కమిట్‌మెంట్‌గా తీసుకొని ఆ వంతెనను పూర్తి చేయబోతున్నారు. ఈరకమైన పరిస్థితులున్నప్పుడు వారు ఈవిధంగా మాట్లాడడం ఎంతవరకు సమంజసమని తెలియజేస్తున్నాను.

(తెలుగుదేశం సభ్యులు శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడే అవకాశమివ్వాలని కోరసాగారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): మీకు ప్రభుత్వం నుంచి సమాధానం రావాలి. ముఖ్యమంత్రిగారు మాట్లాడబోతున్నారు. What is your unruly thing when the Hon'ble Chief Minister is on his legs?

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి(SRI Y.S. JAGAN MOHAN REDDY): అధ్యక్షా, ఈ ప్రభుత్వం జారీ చేసిన జీవోనం.2430ను రద్దుచేయాలని చంద్రబాబు నాయుడుగారు ఇక్కడ డిమాండ్ చేస్తూ అడుగుతున్న ధోరణి చూస్తుంటే నాకు ఆశ్చర్యంగా ఉంది. అసలు ఆ జీవోను చంద్రబాబు నాయుడుగారు చదివారా, లేకపోతే చదివినా కూడా ఆయనకు ఇంగ్లీష్ అర్థంకాని పరిస్థితి ఉంది కాబట్టి భాషను అర్థం చేసుకొనేదానిలో తనకు ఏమైనా లోపం ఉందేమో నాకు తెలియదు. నేనొకసారి ఈ జీవోను చదివి వినిపిస్తాను. సభలోని సభ్యులందరూ దయచేసి ఒకసారి వినమని కోరుతున్నాను. దీనిలో ఎక్కడైనా ఏదైనా తప్పు ఉంటే ఎవరైనా లేచి మాట్లాడమని కోరుతున్నాను. తప్పు ఎక్కడైనా ఉందేమో మీరే ఆలోచించి చెప్పండి.

In the reference 1st cited, Order were issued to accord permission to the Special Commissioner, Information and Public Relations to lodge complaint and file defamation cases through the Special Public Prosecutor against the Publishers and Editors and to initiate legal actions.

2. Instances have come to the notice of the Government that certain print, electronic and social media are deliberately trying to tarnish the image of Government and the Government officials by spreading false, baseless and defamatory news with malafide interest. In order to see that true and correct information reaches to people, Government vide G.O.Rt.No. 938 GA Dept.,

dated 20-02-2007 has empowered Special Commissioner, I&PR to file cases under appropriate sections of the law.

3. However, it is felt that Departmental Secretaries with thorough knowledge of the affairs of their respective Departments and also having powers and wherewithal to order enquiries to establish the veracity of news reports/posts ion print, electronic and social media are better placed to issue rejoinders, file complaints and lodge appropriate cases, if need be, through public prosecutor after following due process of law.

4. After careful examination of the matter, Government hereby accord permission to delegate powers to the Secretaries of respective Departments to issue rejoinders, file complaints and lodge appropriate cases, if need be through public prosecutor against defamatory news items published/Telecast/Posted in Print/Electronic/Social Media pertaining to their respective Departments after following due process of law.

దీనిలో ఏమి తప్పు ఉంది. దీనిలో ఏమి చెబుతున్నారంటే ఎక్కడైనా, ఎవరైనా మాలఫైడ్ ఇన్‌టెన్షన్‌తో తప్పుడు ఆధారంలేని డిఫమేటరీ వార్తలను రాస్తే అటువంటి సందర్భంలో సంబంధిత శాఖల కార్యదర్శులు వారిని, వారి శాఖలను, ప్రభుత్వ ఇమేజ్‌ను టార్నిష్ చేసే పరిస్థితులు ఉంటాయి. కాబట్టి concerned Secretaries have the power to issue rejoinders, file complaints and also lodge appropriate cases, if need be through public prosecutor after following due process of law. అవతలివారు ఏమి రాసినా, తప్పుడు వార్తలు టీవీలలో చూపించినా, జరగనిది జరిగినట్లుగా చూపించినా, రాసినా, జరిగినది జరగనట్లుగా రాసినా, చూపించినా ప్రభుత్వ కార్యదర్శులు, శాఖలు, ప్రభుత్వం ఆ చెడ్డపేరు తెచ్చుకుని గమ్మునగా ఉండాల్సిందేనా? ఈనాడు, ఆంధ్రజ్యోతి కాబట్టి వారు చంద్రబాబు నాయుడుగారికి అత్యంత సన్నిహితులు కాబట్టి వారిష్టం వచ్చినట్లు చంద్రబాబు నాయుడుగారిని భుజానికి ఎత్తుకొని మోసినా ప్రభుత్వం అలా పడి ఉండాల్సిందేనా? ఎక్కడైనా న్యాయం ఉండదా? ఎవరైనా తప్పు చేస్తే, అబద్ధాలు రాస్తే, నా మీద ఎవరైనా తప్పుడు ఉద్దేశంతో ఉన్నది లేనట్లుగా, లేనిది ఉన్నట్లుగా రాసినా, టీవీలలో చూపించినా నా ఇమేజ్‌ను కాపాడుకొనే హక్కు, స్వేచ్ఛ నాకు రాజ్యాంగం కల్పించిన హక్కులు. ఆ హక్కులలో భాగంగా నేను రీజాయిండర్స్ ఇవ్వవచ్చు, అవసరమైతే పరువు నష్టం కేసులు కూడా వేయవచ్చు. This is all what the G.O. speaks about. ఇంగ్లీష్ వచ్చిన వారికి దీనిని చదివితే అర్థమవుతుంది, తప్పు అనే పరిస్థితి ఏ ఒక్కరూ చెప్పలేరు. ఇంగ్లీష్ రాకపోతేనో, ఇంగ్లీష్ అర్థం చేసుకోవడంలో అవగాహనాలోపం ఉంటే తప్ప I just can't help it. 40 సంవత్సరాల ఇండస్ట్రీ అని చెప్పే వ్యక్తికి అసలు కనీసం *** లేని పరిస్థితుల్లో ఉన్నాడని చెప్పడానికి ఇంతకంటే వేరే నిదర్శనం అవసరం లేదు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు(SRI NARA CHANDRA BABU NAIDU): అధ్యక్షా, ఇక్కడ రెండు ఇష్యూలున్నాయి. మేం జీవో నం.2430 రద్దుచేయాలని సభకు ర్యాలీగా వచ్చాం.

*** Expunged as ordered by the Chair

ముఖ్యమంత్రిగారు పదే పదే నాకు ఇంగ్లీష్ రాదని మాట్లాడుతున్నారు, ఈరోజు కూడా మాట్లాడారు. నేను శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఎమ్మే చేశాను. అక్కడే పిహెచ్.డి. కూడా రిజిస్ట్రేషన్ చేశాను. ముఖ్యమంత్రిగారు ఎక్కడ చదివారో చెబితే మేం కూడా నేర్చుకుంటాం. పదేపదే కావాలని చులకనగా మాట్లాడడం ముఖ్యమంత్రి స్థాయికి తగదు. నాకు ఇంగ్లీష్ రాదు, నాకు ఇంగ్లీష్ అర్థం కాదు. కానీ ఆయన ఇంగ్లీష్‌లో పుట్టాడు, బాగానే ఉంది, సంతోషం. ఒక్కరు కాదు, ఇద్దరు కాదు, దేశంలోని పత్రికా విలేకరులందరూ ఈ జీవోను ఖండిస్తున్నారు. అంటే వారికి కూడా ఇంగ్లీష్ రాదు, హిందూ పత్రికవారికి ఇంగ్లీష్ రాదు, టైమ్స్ ఆఫ్ ఇండియా వారికి కూడా ఇంగ్లీష్ రాదు, చివరకు ఏషియన్ ఏజ్ వారికి కూడా ఈయనే ఇంగ్లీష్ నేర్పించాడు. వారికెవరికీ ఇంగ్లీష్ రాదు. గతంలో రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 2007లో ఇదే విధంగా జీవో నం.938 విడుదల చేశారు. మీరు కూడా అపుడు ఉన్నారు. ఆ తరవాత సచివాలయంలో అర్థరాత్రి మీడియా వారందరూ పెద్దయెత్తున గొడవ చేయగా తెల్లవారిన తరవాత అసెంబ్లీలో గట్టిగా నిలదీశాం.

ఉ.**10.00**

అప్పుడు వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు ఏమన్నారంటే మీడియా వాచ్ అని ఎవరు చెప్పారు. నేను పెట్టనే లేదు. మీటింగ్ జరగలేదు. నేను ఎక్కడా ఎటువంటి చర్య తీసుకోలేదు. ఆ జీ.ఓ. ఇచ్చామన్నారు, ఎక్కడిచ్చారు అని నేను ఆ జీ.ఓను చాలా స్పష్టంగా అమలు చేయను అని చెప్పి అమలు చేయలేదు. బయటకు వెళ్లి ప్రెస్ వాళ్లు మరలా పట్టుకుంటే కాదు, నా ఉద్దేశం అది కాదు. మీరు కావాలని ఇష్యూ చేస్తున్నారు. ఆ ఇష్యూ అయిపోయింది గదా ఎందుకు మాట్లాడుతున్నారని ఆయన అన్నారు. ఈరోజు ఇంకా వీడియోలు కూడా ఉన్నాయి. అవి చూపించమంటే చూపిస్తాము. మీకే అర్థమవుతుంది. మీ తండ్రి గారు పత్రికా స్వేచ్ఛను కాపాడటానికి ఆరోజు ఆ నిర్ణయం తీసుకున్నారు. ఇప్పుడు మీరు పత్రికా స్వేచ్ఛను దుర్వినియోగం చేస్తూ మీడియాను మీ కంట్రోల్‌లో పెట్టుకోవాలని అనుకుంటే అది జరగదు.

(అధికార పక్ష సభ్యులచే అంతరాయం)

అధ్యక్షా, నా మీద మాట్లాడుతున్నారు. నేను ఏమీ తిట్టలేదు. నేనేమీ ఇంత వరకు విమర్శించలేదు కదా? సబ్జెక్టు చెబుతున్నాను. ఈరోజు మీరు నాకోసం చేయవద్దండీ. **There are National Media, State Media**. మీరు రెండు పేపర్లు తీసుకుని వచ్చారు. **Hindu, Hans India, Indian Express, Times of India**వాళ్లను పిలవండి. వాళ్లందరూ ఒప్పుకుంటే నేను అప్రీషియేట్ చేస్తాను. నేను కూడా మాట్లాడను. కానీ ఏ ఒక్క పేపర్‌నో దృష్టిలో పెట్టుకుని మీరు కావాలని అందరిపైన ఆంక్షలు పెట్టి కంట్రోల్ చేయాలనుకుంటే మాత్రం చాలా దుర్మార్గం. దారుణం. అధ్యక్షా, ఈరోజు మేము అసెంబ్లీకి వస్తున్నాం. ఈ మూడు పేపర్లే నేను పట్టుకుని వచ్చాను. ఈ పేపర్లను నేను పట్టుకుని వస్తుంటే మార్షల్ ఎవరో కొత్తాయన వచ్చారట. నాకు తెలియదు. మీరే అపాయింట్ చేసి ఉంటారు నాకు తెలియదు. ఆయన నేను లోపలకు వెళ్లాలని అంటే మనిషిని పట్టుకుని తోస్తున్నాడంటే ఇంకేమి చెప్పాలి.

నిన్న మహిళా ఎమ్మెల్సీల పట్ల ఇక్కడుండే వాళ్లు అసభ్యంగా ప్రవర్తించారు. అది కూడా వాళ్లు ఛైర్మన్ గారికి కంప్లైంటు చేశారు. మీరు ప్లకార్డులు తీసుకుని రావద్దన్నారు, వదిలేశాం, బ్యానర్ వద్దన్నారు. వదిలిపెట్టాం, నల్ల బ్యాడ్జీలు పెట్టుకుని వస్తే అవి కూడా తీసేయమన్నారు. ఇక్కడ ఒకటి గుర్తు పెట్టుకోండి. జగన్మోహన్ రెడ్డి గారు 2014 నుంచి అపోజిషన్‌లో ఉన్నారు కదా? నేను ఒక ఇస్యూ మీ దృష్టికి తీసుకువస్తాను. తేది.09.09.2016న స్పెషల్ స్టేటస్ పైన ఇస్యూ చేశారు. మొదటి రోజు అయింది, రెండవ రోజు కూడా వచ్చింది.

(స్పెషల్ స్టేటస్ మీదా, ప్యాకేజీ మీదా చెప్పండి అని అధికార పక్ష సభ్యులు అన్నారు)

స్పెషల్ స్టేటస్ మీద చేశారు. రెండవ రోజు బ్లాక్ డ్రస్ వేసుకుని వచ్చారు. ఆరోజున స్పీకర్ గారు ఒక మాట చెప్పారు. లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టర్ గారు చెబుతూ ముఖ్యమంత్రి గారు స్టేట్‌మెంటు ఇస్తారు. ఆ స్టేట్‌మెంటు తరువాత మీరు మాట్లాడండి అంటే వెంటనే స్పీకర్‌పైన పడిపోయి యుద్ధ వాతావరణాన్ని క్రియేట్ చేశారు. మీరు చూడండి మీకు ఈ పేపర్ కటింగ్ పంపిస్తాను.

(అప్పటి ముఖ్యమంత్రి గారు కూడా బ్లాక్ షర్ట్ వేసుకుని వచ్చారు అని అధికార పక్ష సభ్యులు అన్నారు)

యుద్ధ వాతావరణాన్ని క్రియేట్ చేశారు. అధ్యక్షా, అప్పుడు మీరు కూడా ఉన్నారు. రాజశేఖర్ రెడ్డి గారు అపోజిషన్ లీడర్‌గా ఉండి నా ఛాంబర్ దగ్గరకు వచ్చి అద్దాలు పగలగొట్టిన విషయం కూడా మీరు గుర్తుపెట్టుకోవాలి. ఎన్‌టి రామారావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాత్రి 12.00 గంటలకు ఆయన గండిపేటలో ఉంటే ఉన్నపళంగా రావాలని ఆయన ఇంట్లో కూర్చుని ధర్నా చేశారు. ఎన్‌టి రామారావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సెక్రటేరియట్‌కు వస్తే రాజశేఖర్ రెడ్డి గారు వచ్చి ఒక మాటన్నారు.

(అధికార పక్ష సభ్యులచే సభకు అంతరాయం)

(శ్రీ చెవిరెడ్డి భాస్కరరెడ్డి, శ్రీ ఆళ్ల రామకృష్ణారెడ్డి మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరసాగారు)

మిస్టర్ స్పీకర్ **(MR.SPEAKER)**: సార్, మీరు ముగించండి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు **(SRI NARA CHANDRABABU NAIDU)** : అధ్యక్షా, నేను చెప్పిన తరువాత ఎవరికైనా అవకాశం ఇవ్వండి. ఒకరోజు సెక్రటేరియట్‌కు రామారావు గారిని పోనివ్వకపోతే ఆయన అక్కడే ఉండి ధర్నా చేశారు. అదీ ప్రజాస్వామ్య స్ఫూర్తి. అంతేగానీ తప్పుడు కేసులు పెట్టి పులివెందుల పంచాయతీ ఇక్కడ చేయాలంటే మాత్రం అది జరగదు. పులివెందుల పంచాయతీ మనకు వద్దు. ఇక్కడ కావలసినది ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలి. పత్రికా స్వేచ్ఛను కాపాడాలి. అంతేగానీ మాటి మాటికీ నీకు ఇంగ్లీషు రాదంటే వారు ఏమి చదువుకున్నారో నాకైతే

తెలియదు గానీ నేను ఆ విషయం మాట్లాడటం లేదు. ఈరోజు మా మీద దాడి చేసిన మార్షల్‌ను మీరు కఠినంగా శిక్షించకపోతే మేము ఇక్కడకు రావడం కూడా కరెక్టు కాదు. మాకు కూడా ఆత్మగౌరవం ఉంటుంది. మాకు కూడా హక్కులున్నాయి. ఆ హక్కులను కాపాడాల్సిందిగా మిమ్మల్ని కోరుతున్నాను. మీరు కస్టోడియన్ ఆఫ్ ది హౌస్. ఈ హౌస్‌ను కాపాడాల్సిన బాధ్యత, సభా మర్యాదలను కాపాడవలసిన బాధ్యత మీ మీద ఉంది. అదే మాదిరిగా మహిళలపై దాడిని కూడా మేము చాలా తీవ్రంగా ఖండిస్తున్నాము. దానిపైన కూడా ఎంక్వైరీ చేసి మీరు యాక్షన్ తీసుకోవాలని మిమ్మల్ని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ **(SRI BUGGANA RAJENDRANATH)**: అధ్యక్షా, ఏదైతేనేమి, గౌరవ ప్రతిపక్షనాయకులకు మాత్రం ఒక న్యాక్ ఉంది. తను ఏదైనా చెప్పాలనుకున్నది మాత్రం అది ఏదైనా గానీ ఎట్లాగైనా గానీ ఫైనల్‌గా రీచ్ అవుతారు. ఇప్పుడు ఏదో అన్యాయం జరిగిందనేది ఒక సృష్టి, ఆ సృష్టిని ఒక్కసారి అందరికీ సభ ద్వారా పంపించాలన్న ఆయన గోల్‌ను రీచ్ అయ్యారు. పరవాలేదు. దానికి సమాధానం చెబుతాము. అయితే దీంట్లో ఆశ్చర్యకరం ఒకటి ఉంది. పూర్వ కాలంలో రాజును చంపేసేదంట. పక్కనే నిలబడి **God save the King** అనేదంట. మాటిమాటికీ ఎన్‌టి రామారావు గారి పేరుని తీస్తారు. ఆయన ఎక్కడ ఉన్నారో పాపం. రోజుకొకసారి రామారావు గారి పేరును వాడుకుంటారు. అసలు ఆశ్చర్యంగా ఉంది. రామారావు గారి పార్టీని స్వాధీనం చేసుకుని రోజూ అయ్యోపాపం రామారావు గారు అంటారు. ఆయన ఎక్కడ ఉన్నారో ఏమో గానీ.. ఇంకోటి వార్ అన్నారు, కరెక్టే. తేది.09.09.2016 న వార్ ఎందుకు అంటే ప్రత్యేక హోదాను నీరుగార్చి ప్రత్యేక హోదా ఈ రాష్ట్ర హక్కు అయితే ఈ రాష్ట్రం భవిష్యత్తు అంతా ప్రత్యేక హోదా మీద ఆధారపడి ఉంటే దానిని నీరుగార్చి అర్ధరాత్రి 12.00 గంటలకు ప్రత్యేక ప్యాకేజీ అని ఏమీ లేని దానిని అంటే పునర్వ్యవస్థీకరణ చట్టంలో ఏదైతే ఉందో దానినే ఒక పేపర్ మీద రాసుకుని ప్రత్యేక ప్యాకేజీ అని ఒప్పుకుని కేవలం ఇదంతా ఎందుకు? పోలవరం ప్రాజెక్టు నిర్వహణ వాళ్లు చేసుకోవాలి. వాళ్లకు సంబంధించిన కాంట్రాక్టర్లందరితో చేసుకోవాలన్న ఉద్దేశంతో మొత్తం ప్రత్యేక హోదానే నీరుగారుస్తుంటే ఆరోజు వార్ చేశాము. రాష్ట్రం కోసం వార్ చేశాం. రాష్ట్రం కోసం పోరాడాం, తప్పేముంది తనకు తానే చెబుతున్నారు ప్రత్యేక ప్యాకేజీ కోసమని. ఈరోజు జీ.ఓ.నెం.2430 గురించి చెబుతున్నారు. ఏముందంటే ఒకవేళ ఏమైనా **derogatory remarks** ఉంటేనో, **defamation** ఉంటేనో ఆ సంబంధిత అధికారులకు ఇంకా క్లియర్‌గా సబ్జెక్టు తెలుస్తుంది కాబట్టి వాళ్లకు ఐడియా ఉంటుంది. పోనీ అది తప్పంటున్నారు. తేది.20.04.2018న **G.O.Rt.No.868** ఇచ్చారు. అప్పుడు అధికారంలో ఉన్నది తెలుగుదేశం పార్టీ. ముఖ్యమంత్రి గారు శ్రీ చంద్రబాబు నాయుడు గారు. అప్పుడేమైంది? సాక్షి పేపర్‌ను **it is expedient to launch necessary prosecution against the Chief Editor of Sakshi Telugu Daily News Paper in the Court of Competent Jurisdiction**. ఆ హక్కును ఐఏఎస్ అధికారి భాస్కర్ కాటమనేనికి ఇచ్చారు. ఎందుకంటే సాక్షి ప్రచురణలో "పరిహారం మింగిన గద్దలు" అనే న్యూస్ వచ్చింది. ఎవరికో కాంపెన్సేషన్‌ని వస్తుంటే గద్దలు మింగాయని రాశారు. ఇది పోలవరంకు సంబంధించి ఆర్ అండ్ ఆర్

ప్యాకేజీ కింద ఎస్టీలకు సంబంధించిన కాంపెన్సేషన్‌ని ఎవరో కొట్టేశారని సాక్షి పత్రికలో రాసిన దానికి ఇంకా వేగంగా చేయాలని ఇచ్చారు.

రెండవది, తేది.18.05.2018న G.O.Rt.No.1088 మరలా ఇచ్చారు. అంటే వీళ్లకు కట్ అండ్ పేస్ట్ అలవాటు. కనీసం ఆ పేరాగ్రాఫ్ కూడా మార్చరు. మరలా it is expedient to launch necessary prosecution against the Chief Editor of Sakshi Telugu Daily News Paper.... అధికారం మరలా డా.శ్రీధర్ చెరుకూరి, ఐఏఎస్‌కు ఇచ్చారు. ఎందుకంటే పోలవరం ఆర్ అండ్ ఆర్ గురించి మాట్లాడినందుకు వారికి ఇచ్చారు. తరువాత తేది.02.08.2018న మరలా భాస్కర్ కాటమనేని గారికి ఇచ్చారు. మరలా expedient జగతి పబ్లికేషన్స్ మీద, రామచంద్రమూర్తి ఎడిటోరియల్ డైరెక్టర్ ఆఫ్ సాక్షి మీద, వి.మురళి, ఎడిటోరియల్ ఆఫ్ సాక్షి మీద ఆరోజు ఇచ్చారు. మరలా తేది.08.10.2018న G.O.Rt.No.2151 ఇచ్చారు. శ్రీకాంత్ నాగులపల్లి గారు ఇచ్చిన జీ.ఓ. ఇది. మరలా జగతి పబ్లికేషన్స్ మీద, రామచంద్రమూర్తి గారి మీద, మురళి గారి మీద ఇచ్చారు.

ఉ.10.10

తేది 28.03.2019న జీఓ నెం.733 జారీ చేశారు. ఎన్నికల ముందు సేమ్ ప్రాసిక్యూషన్ చేసేందుకు అహ్మద్‌బాబు గారికి అధికారమిచ్చారు. మరలా దీనినేమంటారు? తేది 20.04.2018 జీఓ ఆర్‌టినెం.868 జారీ చేశారు. ఎవరికి ఇచ్చారంటే సాక్షి మీద బాస్కర్ కాటమనేని గారికి ఇచ్చారు. తేది 18.05.2018 నాడు జీఓఆర్‌టి నెం.1088 చెరుకూరి శ్రీధర్ గారికి ఇచ్చారు. ఆ తర్వాత 02.08.2018న జీఓఆర్‌టి నెం.1698 బాస్కర్ కాటమనేని గారికి ఇచ్చారు. ఎవరి మీద ప్రాసిక్యూషన్ లాంచ్ చేయమని జగతి పబ్లికేషన్ మీద, రామచంద్రమూర్తి మీద, బి.మురళీ మీద. తర్వాత తేది 08.10.2018న జీఓఆర్‌టి నెం.2151 ఎవరి మీద జగతీ పబ్లికేషన్ మీద, రామచంద్రమూర్తి మీద, బి.మురళి మీద, తేది 28.03.2019న జీఓఆర్‌టినెం.733 జారీ చేశారు. ఎవరి మీద రామచంద్రమూర్తి మీద. దీన్నంతా ఏమంటారు? ఇట్లా ఇండివిడ్యువల్‌గా జీఓలను ఇస్తేనేమో కరెక్టు, కానీ వేరే వాళ్లు జారీ చేస్తే తప్పు ఇంతకుముందే మన చీఫ్‌విప్ గారు చెప్పారు. అయితే వాస్తవానికి ఇక్కడ ఏమి జరుగుతుందంటే, ఇంతకు ముందే గౌరవ ప్రతిపక్ష నాయకులు చెప్పారు. ఏమని, ఆ పేపరు ఈ పేపరు రండి అందరు చెబుతారని మాట్లాడారు. చెబుతారు మీరు బాగా క్యాన్‌వాస్ చేశారు కాబట్టి వాళ్లు చెబుతారు. క్యాన్‌వాస్ చేయకుంటే వేరే వాళ్లకు ఎందుకు ఐడియాలు వస్తాయి? దీంట్లో క్లారిటీ ఉంది. ఒక్కటైనా defamatory, derogatory remarks ఉంటే which is untrue. అది సత్యం కాకుండా అవాస్తవాలు ఉంటే ...

(అంతరాయం)

" సింగపూర్‌లో అమరావతి ప్రకంపనలు " చూడండి.

(గౌరవ ఆర్థికశాఖా మంత్రి "సింగపూర్‌లో అమరావతి ప్రకంపనలు" అని న్యూస్ పేపర్‌లో ప్రచురితమైన ఆర్టికల్‌ను సభలో ప్రదర్శిస్తూ ప్రసంగించసాగారు)

క్రింద **Singapore Government Tests out its Fake News launched against an Opposition Party Leader.** ఇట్లా తప్పుడు వార్తలను ప్రచురిస్తే వాళ్లు చర్యలు తీసుకుంటారు. మన గౌరవ ప్రతిపక్ష నాయకులు చంద్రబాబు నాయుడుగారు మోడల్ అంటే సింగపూర్ అంటారు కాదా! సింగపూర్ ఈజ్ మోడల్ – నేను ఈ ఆంధ్ర రాష్ట్రాన్ని సింగపూర్ చేయాలని కదా! మళ్లా **Same, Singapore Government tests out its fake news launched against an Opposition Party Leader.** సింగపూర్ కూడా ఏమంటుంది ఎక్కడైనా గానీ తప్పు అనేది ఉంటే, దీని సారాంశమంతా ఏమిటి? తప్పు అనేది ఉండకూడదు. ఇక్కడ ఏమైయ్యిందంటే సింగపూర్‌లో అపోజిషన్ పార్టీ వాళ్లు ఏమి చెప్పారంటే సింగపూర్ కంపెనీల వాళ్లు ఇక్కడకొచ్చి ఏదో ఒక బిలియన్ డాలర్లను ఖర్చు పెట్టారని, అది వృధా అయ్యిందని వాళ్లు ఏదో ప్రచురించారు. దీనికంతా మూలకారణమేమంటే మన వాళ్లు 2014 నుంచి 2019 వరకు ప్రభుత్వం చేసిన వ్యవహారాల వలన అక్కడ ఒకళ్లిద్దరు మంత్రులకు పాపం వేటు పడుతుంది. ఎందుకంటే లేనిది ఉన్నట్లు ఉన్నది లేనట్లు చెప్పడం వలన సింగపూర్ గవర్నమెంట్ ఏమి చేసిందంటే ఎన్నికలకు పోతున్నారు కాబట్టి, ప్రతిపక్ష పార్టీ సింగపూర్‌లో తప్పుడు సమాచారం ఇస్తుంది కాబట్టి ఆ తప్పుడు సమాచారం కూడా అక్కడ ఎందుకు ప్రతిపక్ష పార్టీ ఇస్తుందంటే, తెలిసీతెలియక ఇక్కడ ఏదో చాలా జరిగిపోయిందని సృష్టించిన కథను వాళ్లు నమ్మి, దానిని పూర్తిగా వెరిఫై చేసుకోకుండా చెప్పినందుకు అక్కడ ఉండే అధికార పార్టీ ఏమి చేసిందంటే, ప్రతిపక్ష పార్టీ తప్పుడు సమాచారం ఇస్తుంది, బిలియన్ డాలర్లను ఖర్చు చేయలేదు. ఇదంతా అవాస్తమని ఎవరైతే ప్రతిపక్ష పార్టీ నాయకులు సింగపూర్‌లో మాట్లాడారో, వారి మీద లీగల్ ప్రొసీడింగ్స్‌కి పోయారు. దీని వల్ల అర్థమైంది ఏమంటే మనం చెడిపోవడమే కాకుండా ప్రక్క దేశాలను కూడా చెడగొడుతున్నాము. వీళ్ల దెబ్బకు సింగపూర్ కూడా నాశనం. ఇది గాక వీళ్లదంతా ఎట్లా ఉందంటే, వీళ్లు బ్రహ్మాండమైన నీతులు చెబుతారు. ఎట్లాంటి నీతులు చెబుతారంటే, మా ఊళ్లో ఒక కథ చెబుతుంటారు. ఒక పెద్ద మనిషి స్వామీజీ ఉన్నారంట, ఆయన వెళ్లిన ప్రతి మీటింగ్‌లో ఒక మాట చెబుతుంటాడంట, ఉల్లిగడ్డ తినరాదు, ఉల్లిగడ్డ తినరాదు అని చెబుతాడంట, ఇంటికి వెళ్లిన తర్వాత భార్య భోజనం చేసి పెడితే చప్పగా ఉందంట. ఏమి ఇట్లా ఉందంటే ఉల్లిగడ్డ తినొద్దని మీరే చెప్పారు కదండి, అందుకే అట్లా ఉందన్నారంట, అందుకు స్వామీజీ "అది వాళ్లకే చెప్పింది మనకు కాదు" అన్నాడంట. అట్లాగే వాళ్లు చెప్పేవన్నీ కేవలం వేరే వాళ్లకు వర్తించే విధంగా చెబుతారు. కానీ అందరికీ వర్తించేవి ఎప్పుడూ చెప్పరు. తర్వాత ఆయన ఎందుకు ఉదయం నుంచి డిస్టర్బ్ చేయడం, ఈ డిస్టర్బ్ చేసే పద్ధతిని మానుకుని చాలా ముఖ్యమైన బిల్లులు వస్తున్నాయి కాబట్టి వాటి మీద సూచనలిస్తే బాగుంటుంది.

వాస్తవానికి జీఓఆర్‌టి నెం.2430ను మనం చదివినట్లయితే ఒక ప్రత్యేకమైన పేపర్ మీద అనిగానీ, ఒక ప్రత్యేకమైన వ్యక్తి మీద అని గానీ, ఒక ప్రత్యేకమైన సంస్థ మీద అని గానీ ఇవ్వలేదు. ఆ

అధికారాలు కూడా ఎవరికి ఇచ్చారు. ఆఫీసర్లకు ఇచ్చారు. ఒక బాధ్యత కలిగిన అధికారి తన చేతిలో ఉన్న అధికారాన్ని జాగ్రత్తగా చూసే తాను ఆ అధికారాన్ని వాడతాడని ఇచ్చారు. ఇక్కడ మనం గమనించాల్సిందేమంటే, ఈ blanket order వల్ల there is no political interference. It is only the officer who is going to file he has the authority to file any sort of defamation, in case he feels that something is going wrong. ఎందుకు ఇది ఇచ్చాము? ఎందుకంటే ఆఫీసర్ అనే వ్యవస్థ పర్మనెంట్‌గా ఉంటుంది కాబట్టి, వాళ్లు జాగ్రత్తగా చూసి ఏది కరెక్ట్ అయితే అదే చేస్తారు కాబట్టి. ఏవైనా తప్పుడు ఆరోపణలు వచ్చినప్పుడు వాళ్లు ఎదుర్కొంటారు కాబట్టి, మనం వాళ్ల మాదిరిగా ప్రత్యేకమైన పేపర్ మీద, ప్రత్యేకమైన వ్యక్తి మీద ఆదేశాలను ఇవ్వలేదని తెలియజేస్తున్నాను. ఇప్పటికే చాలా సమయం వృధా అయ్యింది. ఇంపార్టెంట్ క్వశ్చన్స్ ఎన్నో ఉన్నాయి. కాబట్టి దయచేసి సభను కొనసాగించి ఏ విధమైన డిస్టర్‌బెన్స్ లేకుండా సహకరించాల్సిందిగా గౌరవ ప్రతిపక్ష నాయకుడ్ని కోరుతున్నాము.

మరొక విషయమేమంటే, మాట మాట్లాడితే దురుసుగా బిహేవ్ చేశారు, దురుసుగా బిహేవ్ చేశారు అంటున్నారు. వాస్తవానికి అక్కడి రికార్డులను చూడటం కూడా జరిగింది. రికార్డులను పరిశీలించినట్లయితే ఎక్కడైనా ప్రతిపక్ష నాయకులు గారు – వాళ్లే దౌర్జన్యం చేసి తోసినారు. అచ్చెన్నాయుడు గారు అంతగా కోరుకుంటున్నారు గనుక ప్లే చేయమంటే మరొసారి ప్లే చేస్తాము. ప్లే చేస్తే బయట పడేదేమంటే, వాళ్లు తోసేది బయట పడుతుంది, ఇక వాళ్ల ఇష్టం చూపించమంటే చూపిస్తాం.

(ఒక వీడియో క్లిప్పింగ్‌ని ఈ సందర్భంలో ప్రదర్శించారు, ఆ వీడియోలో శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఈ క్రింది విధంగా మాట్లాడారు)

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRABABU NAIDU) : It is my life, 40 ఏళ్ల చరిత్రను చూస్తున్నాం. ఒక *** ముఖ్యమంత్రి అయితే ఇట్లాగే ఉంటుంది. మీరు కూడా ***లాగా తయారవుతున్నారు. Be careful.

(అంతటితో వీడియో ప్రదర్శన ముగిసింది)

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి : (మైక్ పర్మిషన్ లేకుండా) స్పీకర్ సార్ ..

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH): అధ్యక్షా ఈ వీడియోలో గమనిస్తే ఎవరు ఎవర్ని *** అంటున్నారు. ఎవరు ఎవరి గురించి మాట్లాడుతున్నారు. నిజం

*** Expunged as Ordered by the Chair

చెప్పాలంటే గత అయిదు సంవత్సరాల్లో ఆరోజు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న జగన్‌మోహన్‌రెడ్డి గారిని అన్న మాటలను చూస్తే, ఈ రోజు గౌరవ సభ్యులు అచ్చెన్నాయుడు గారు మాట్లాడుతున్నారు, ఏమన్నా అంటే నా సూచన వినండి, నాలెడ్జ్ తెచ్చుకోండి అంటున్నారు. ఆ రోజు ఏమన్నాడు *** అన్నాడు. ఈ రోజు శ్రీరంగనీతులు చెబుతున్నారు. మేము చెప్పాలంటే ఎన్నో చెప్పవచ్చు. కానీ ఇది శాసనసభ ఇక్కడ ఒక పద్ధతి ఉంటుంది. ఒక గౌరవం ఉంటుందని ప్రతి విషయంలో సహకరిస్తున్నాం.

ఉ.**10.20**

ఏదైనా కాని అధ్యక్షా, ఇంతకన్నా లోతుకు వెళ్లడం పద్ధతి కాదని మీ ద్వారా తెలియజేసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ **(MR.SPEAKER)**: శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి గారు మీరు ఇంతకు మునుపు ప్రభుత్వ ఉత్తర్వులు చదివారు ఆ ఉత్తర్వుల కాపీని నాకు పంపించండి.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ **(SRI BUGGANA RAJENDRANATH)** : అలాగే పంపిస్తాను అధ్యక్షా. గౌరవ ప్రతిపక్ష నాయకులు ముఖ్యమంత్రి గారిని రెచ్చగొట్టే విధంగా ***అనడం ఇది పద్ధతేనా అధ్యక్షా. దీనిపై క్షమాపణలు చెప్పాలి అధ్యక్షా. కచ్చితంగా వారు క్షమాపణలు చెప్పాల్సిందే.

(సభలో అధికారపక్ష సభ్యులు తమతమ స్థానాల నుండి లేచి ప్రతిపక్ష నాయకులు క్షమాపణలు చెప్పాలి అన్నారు)

అధ్యక్షా, మాట మాట్లాడితే వయస్సు ఇంకా 25సంవత్సరాలు అని చెప్పుకుంటున్నారు. అలా చెప్పుకుంటూ ఇటువంటి పద్ధతి మంచిది కాదు. ఈ విధంగా దుర్భాషలాడటం, గౌరవాన్ని తగ్గించే ప్రయత్నం చేయడం, రెచ్చగొట్టడం అధికారంలో ఉన్న ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి గారిని దుర్భాషలాడటం కరెక్టు కాదు, ఇది తప్పు అధ్యక్షా.

(కచ్చితంగా క్షమాపణ చెప్పాలంటూ అధికార పార్టీ సభ్యులు గౌరవ సభాపతి కోరసాగారు.)

(ప్రతిపక్ష సభ్యులు తమ స్థానం నుండి లేచి తమకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాల్సిందిగా కోరసాగారు)

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి **(SRI ANAM RAMANARAYANA REDDY)**(వెంకటగిరి): అధ్యక్షా, గత రెండు, మూడు రోజులుగా సభలో జరుగుతున్న అనేక విషయాలు గమనిస్తున్నాము. ఎంతో ఓర్పుతో, సహనంతో, సభ సజావుగా జరగాలని, గౌరవ, మర్యాదలకు సభ ప్రతీకగా ఉండాలని

*** Expunged as Ordered by the Chair

మీరు చేస్తున్న (ప్రయత్నాలకు మీకు (ప్రత్యేకంగా ధన్యవాదాలు చెప్పాలి. ఇంత ఓపిక, సహనం మీకు ఆ భగవంతుడు ఇచ్చారు. మేము మీ పట్ల గౌరవంగా ఉండాలి. ఈ విషయాలను మీ దృష్టికి తీసుకురావాలని నేను గత రెండు, మూడు రోజులుగా (ప్రయత్నించాను. తమరు వేరే విషయాలుపై ముందుకు వెళ్లడంతో (ప్రస్తావించలేకపోయాను. చర్చలు ఏ విధంగా వస్తున్నాయంటే వ్యవస్థలను నిర్లక్ష్యం చేయడం, వ్యక్తిగత దూషణలు చేయడం, నిందించడం, వ్యవస్థలను దిగజార్చడం వంటి విషయాల పట్ల నిజంగా బాధ కలుగుతుంది. ఇది ఎంత వరకు వెళుతుంది అంటే కుటుంబాల గురించి మాట్లాడుకునేంత వరకు వెళుతుంది. ఈరోజు మనం ఈ సభలో ఉన్నాము ఏదైనా తప్పొప్పులు గురించి మాట్లాడుకోవాలంటే మన గురించి మాట్లాడుకోవాలి. ఏ సంబంధాలు లేనటువంటి కుటుంబాల జోలికి వెళ్లడం సరైన విధానం కాదు. కుటుంబాలతో మొదలై, వ్యవస్థలు, కులాలు, మతాలు, పార్టీల పేరుతో ఈ రోజు సభా నాయకుడిని ఉద్దేశించి అమర్యాదగా సంభోదించే పరిస్థితి. ఇది ఎక్కడ విధానమో నాకు తెలియడం లేదు. నేను గౌరవ సభ్యులు శ్రీ కె.అచ్చెన్నాయుడు గారికి తమరి ద్వారా తెలియజేస్తున్నాను. గౌరవ మాజీ ముఖ్యమం(త్రి శ్రీ ఎన్.టి.రామారావు గారిని నడిరోడ్డు మీద కూర్చోపెట్టారన్నారు. నిజమే అధ్యక్షా, ఆనాటి (ప్రతిపక్ష నాయకుడిగా పనిచేసిన వైఎస్. రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమం(త్రిని ఆపితే ఆయన రోడ్డుపైన నిరసన తెలిపే పరిస్థితి వస్తే, ముఖ్యమం(త్రి గారిని వెళ్లనివ్వండి మాపాటికి మేమంతా సె(క్రటేరియేట్ గేట్ దగ్గర ధర్నా చేస్తామన్నారు. చెప్పినప్పటికీ ఎన్.టి.రామారావు గారు అక్కడే రోడ్డుపైన బైఠాయించి మీరు నిరసన తెలపండి నేను నిరసన తెలుపుతానని ఆనాడు నిరసన తెలపడం జరిగింది. ఆ తరవాత చం(ద్రబాబునాయుడు గారు ముఖ్యమం(త్రిగా ఉండగా ఆయన ఛాంబరు అద్దాలను పగలగొట్టారని చెప్పారు. ఆనాడు రాజశేఖరరెడ్డి గారితో మేమంతా ఉన్నాము. ఆరోజు అద్దాలు పగలగొట్టిన మాట వాస్తవం కాదు. ఆరోజు ముఖ్యమం(త్రి గారు ఛాంబరులో ఉంటే (ప్రతిపక్షంలో ఉన్న సీఎల్పీ నాయకుడిగా డా. వైఎస్.రాజశేఖరరెడ్డిగారు ఆయన వెంట ఉన్న శాసనసభ్యులమంతా మా నిరసనను తెలియజేయడానికి ముఖ్యమం(త్రి గారి ఛాంబరు దగ్గరకు వెళితే ఆరోజు మార్షల్స్ మమ్మల్ని అడ్డగించి తోసివేసే పరిస్థితి వస్తే మేమంతా అడ్డగించాము. ముఖ్యమం(త్రి గారి ఛాంబరు ముందు బైఠాయిస్తే మార్షల్స్ ఎవరైతే ఆయన సెక్యూరిటీగా శాసనసభలో ఉన్నారో వారంతా వచ్చి మమ్మల్ని ఈడ్చి పారేశారు. ఇక్కడ మీ ఛాంబరు ముందు నాకు కనిపించలేదు కానీ అధ్యక్షా, ఆనాటి సభాపతిగారి ఛాంబరు ముందు, ముఖ్యమం(త్రి గారి ఛాంబరు ముందు, పూల కుండీలు ఉండేవి. మార్షల్స్ నెట్టడం వలన ఆ పూల కుండీలకు తగిలి ఆ తోపులాటలో మేము అద్దాల మీద పడ్డాము, ఆ సందర్భంలో అద్దాలు పగిలాయి ఇది వాస్తవం. తరవాత ఆ విషయాన్ని ఎథిక్స్ కమిటీ ముందుకు పంపించారు. ఆ కమిటీలో విచారణ కొనసాగించి, కొనసాగించి అందులో మా తప్పులేదని తేల్చి మమ్మల్ని పంపించారు. నేను ఈరోజు తమ దృష్టికి తీసుకువచ్చేదేమంటే మీరు ఇటీవల (ప్రివిలేజెస్ కమిటీని, ఎథిక్స్ కమిటీని వేశారు. ఈ విషయాలపై ఎథిక్స్ కమిటీ సమావేశం నిర్వహించమనండి. అలాగే నిన్న (ప్రతిపక్షసభ్యులు గాని, వారి నాయకుడి గాని పోడియం వద్ద జరిగిన విషయాలు, ఈరోజు సభలోకి రావడమే దూసుకొచ్చిన విషయాలపైన ఎథిక్స్ కమిటీకి రెఫర్ చేయండి. శాసనసభాపతిగా తమరు

బాధపడేదానికన్నా తమరి బాధను మేము భరించలేని పరిస్థితుల్లో ఉన్నాను. మీ గురించి అవమానకరంగా ఈరోజు మాట్లాడుతుంటే మీకు బాధాకరంగా ఉంది. మేము కూడా ఇక్కడ బాధపడాల్సి వస్తుంది. అధ్యక్షా, తమరి చేతిలో రూల్స్ బుక్ ఉంది. మీ ఆధ్వర్యంలో రూల్స్ కమిటీ, ఎథిక్స్ కమిటీ, ప్రివిలేజెస్ కమిటీలు పనిచేస్తున్నాయి. ఈ కమిటీలకు సిఫార్సు చేయండి. జరిగిన సంఘటనను వెంటనే ఆ కమిటీలకు సిఫార్సు చేసినట్లైతే అందులో అన్ని పార్టీల సభ్యులు ఉన్నారు, వారు సమీక్షించి ఎవరిది తప్పు అనేది తెలుతుంది. ప్రతీరోజు గంటల కొద్ది సమయం వృథా అవుతుంది. మాకు నిన్న, మొన్న మాట్లాడేందుకు అవకాశం రాలేదు. ఈరోజు నా ప్రశ్న ఉంది, గౌరవ మంత్రివర్యులు నా ప్రశ్నకు సమాధానం చెప్పారు. నేను అనుబంధ ప్రశ్నలు కూడా అడగాల్సి ఉంది, పక్కనే ఉన్న శ్రీకాళహస్తి శాసనసభ్యులు మధుసూధన్‌రెడ్డి నియోజకవర్గానికి సంబంధించిన ప్రశ్నలు ఉన్నాయి. తమరి ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి ప్రజలకు మేలు చేయాలని మేము సభకు వస్తే రెండు, మూడు గంటలు ఇటువంటి చర్చలకే సమయం వృథా అవుతుంటే మేము శాసనసభలో ఉండి కూడా ప్రజలకు న్యాయం చేయలేము. తమరిని మేము కోరేదేమంటే ప్రభుత్వం నుండి డిమాండ్ ఉంది సభా నాయకుడు, ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి గారిని అమర్యాదకరమైన భాషతో ప్రతిపక్ష నాయకులు ఉచ్చరించడం జరిగింది. సభలో చర్చలు జరిగేటప్పుడు ఆవేశకావేశాలు వస్తాయి. ఒక్కొక్క సందర్భములో అనకూడని మాటలు వాడాల్సి వస్తుంది. అంధ్రప్రదేశ్ శాసనసభలో కాని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభలో కాని ఇటువంటివి అనేక సందర్భాలు వచ్చాయి.

ఉ. **10.30**

ఈ సభలోనే అనేక సందర్భాలు జరిగాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గాని, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో గాని అనేక రకాలుగా జరిగాయి. నాడు ప్రతిపక్షనాయకుడిగా వ్యవహరించిన మార్కిస్ట్ కమ్యూనిస్టు పార్టీకు సంబంధించిన పుచ్చలపల్లి సుందరయ్యగారు, ఒక ఇష్యూ జరిగినప్పుడు శాసనసభలో ఎంతో గౌరవం, ప్రతిష్టను పెంచుకున్న వ్యక్తిగా ఆయనకు మంచి పేరు ఉంది. ఇవాళ అవన్నీ మన లైబ్రరీలో ఉన్నాయి. ఈ సభలో ఉన్న తన సీటుపై నిలబడి అసంతృప్తి తెలియజేశాడు. కానీ అది చేయాకూడని పని చేశాడు. చేసిన తర్వాత మళ్లీ సభలో సమయం తీసుకుని నేను పొరపాటున చేశాను, ఆవేశంలో నేను వ్యక్తీకరించాల్సిన భావవ్యక్తీకరణ జరగలేదు కాబట్టి ఆ విధంగా నిరసన తెలియజేయాల్సి వచ్చిందని ఆయన సభాపతికి, సభకు క్షమాపణ చెప్పడం జరిగింది. ఇవాళ తప్పు లేదు. ఒక్కొక్క సందర్భంలో ఆవేశంలో ఒక మాట దొర్లుతుంది. ఆ మాట దొర్లినప్పుడు ఆ మాటను వెనక్కి తీసుకోవడంలో తప్పు లేదు. సభకు క్షమాపణ చెప్పడమంటే సభలో అందరం ఒక కుటుంబ సభ్యులం. అన్నదమ్ముల మధ్య చిన్న చిన్న పొరపాట్లు, పొరపొచ్చాలు వచ్చినప్పుడు వాటిని సరిచేసుకునేదానిలో చిన్నవాళ్లు పెద్దవాళ్లకు గాని, పెద్దవాళ్లు చిన్నవాళ్లకు గాని పొరపాటు జరిగిందని చెప్పడంలో ఎలాంటి భేషజాలకు పోవాల్సిన అవసరం లేదు. ఇవాళ స్పష్టంగా గౌరవ ముఖ్యమంత్రిగారిని, ఈ సభా నాయకుడ్ని ఉద్దేశించి ఇవాళ ఒక అమర్యాదకరమైన భాషలో ఒక పదాన్ని వాడడం జరిగింది. దానిని వెనుకకు తీసుకోండి మీకు

గౌరవప్రదంగా ఉంటుంది, పెద్దరికంగా కూడా ఉంటుంది. లేదా ఆవేశంలో మాట్లాడానని ఒప్పుకోండి తప్పులేదు. లేదంటే తమరు ఈ మొత్తం కథనాన్ని ఎథిక్స్ కమిటీకి రెఫర్ చేయండి. ఇవాల్టిదే కాదు, నిన్నటి విషయం కూడా మీరు ఒక్కసారి రికార్డులు తెప్పించి పరిశీలన చేసి అనంతరం ఆ విషయాన్ని కూడా. మీరు ఎథిక్స్ కమిటీకి రెఫర్ చేయకపోతే ఈ సభలో ఇలాంటి పరిస్థితులు వస్తే మేమందరం రెండు, మూడు గంటలసేపు సమయం వృథా అవుతుంది. మీరు ఉ.10.30గంటల తరవాత సింగిల్ సప్లిమెంటరీ అంటారు, 11గంటల తర్వాత క్వశ్చన్ అవర్ అయిపోయిందంటారు, ప్రశ్నలను వేసిన సభ్యులుగా ఇవాళ మా హక్కులను మేము కాపాడుకోవాల్సిన పరిస్థితుల్లో మిమ్మల్ని అభ్యర్థించాల్సి వస్తోంది. దయచేసి మీరు వీటన్నింటిని ఆలోచించి నిన్నటి రికార్డులను, ఇవాల్టి రికార్డులను, బయట, అసెంబ్లీ ప్రెమిసెస్‌లో జరిగినవాటిని మీరు రెఫర్ చేసి, పూర్తిగా వాటిమీద చర్యలు తీసుకోండి. ఈ సభలో ఎథిక్స్ కమిటీ నివేదికలను కూడా ఉంచి ఆ నివేదికల మీద మెజారిటీ సభ్యుల గౌరవాన్ని, ఈ సభానాయకుడి గౌరవాన్ని కాపాడటానికి ప్రతిపక్షంలో ఉన్న శాసనసభ్యులు, ప్రతిపక్ష నాయకుడు కలిసి రావాలని తమద్వారా కోరుతున్నాను.

(గౌరవ మంత్రివర్యులు శ్రీ ముత్తంశెట్టి శ్రీనివాస రావు (అవంతి శ్రీనివాస్), ప్రధాన సచేతక్ శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి, మరియు సభ్యులు శ్రీ గొల్ల బాబూరావు, ప్రతిపక్ష సభ్యులు శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు)

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి (SRI GORANTLA BUTCHAIAH CHOWDARY) : అధ్యక్షా, నేను ఒక శాసనసభ్యుడిగా శాసనసభలోకి వచ్చే హక్కు నాకుంటుంది. నేను ఎక్కడా బ్యాడ్జి పెట్టుకుని రాలేదు, ఎలాంటి ప్రదర్శనతో రాలేదు. నేను గేటులోకి వచ్చి రిప్రజెంటేషన్ ఉండొచ్చు, ఏమైనా ఉండొచ్చు. (తన చేతిలో ఉన్న పేపర్లను పట్టుకుని మాట్లాడుతూ) 20నిమిషాల పాటు గేటులో ఆపారు.

(అధికార పార్టీ సభ్యులు మాట్లాడుతూ మిమ్మల్ని ఎవరూ ఆపలేదు, మీరే ఆగిపోయారన్నారు)

(సభలో నవ్వులు)

సెకెండ్ గేట్‌లో 20నిమిషాలపాటు ఆపారు. నాదగ్గర ఎలాంటి ప్లకార్డులు లేవు, ఎలాంటి నిరసన ప్రదర్శన లేదు.

(ప్రభుత్వ ప్రధాన సచేతక్ శ్రీ జి. శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ వారి నాయకుడు ఆ మాట అన్నాడా లేదా చెప్పమనండని అన్నారు)

శ్రీకాంత్‌రెడ్డిగారూ, అయ్యా తమరు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తమరి నిర్వాహకాలన్నీ ఒక్కసారి రికార్డు వేసుకొని చూసుకోండి. 5సంవత్సరాల పాటు మీరు ఎట్లా వ్యవహరించారనేది, ఇప్పుడే రామనారాయణరెడ్డిగారు చెప్పారు. బహుశా అంబటి రాంబాబుగారు వారు తాత్కాలిక ప్రవాసనంలో

ఉన్నారు. గత ఐదు సంవత్సరాలల్లో శాసనసభ ఏవిధంగా జరిగిందో, పోడియాన్ని ఎలా చుట్టిముట్టారో వారికి తెలియదు. అధ్యక్షా, ఫస్ట్ మీకు అప్పీల్ చేస్తున్నాను. మేము ఒక ప్రతిపక్షంగా వస్తున్నాము. మీరు అధికారపక్షానికి మూడొంతులు అవకాశం ఇస్తారో, 90శాతం ఇస్తారో ఇవ్వండి మేము కాదనడం లేదు. మేము ఎంతమందిమి ఉన్నా, ప్రతిపక్షంగా మాకు కూడా ఏదైనా రిజాయిండర్ వచ్చినప్పుడు చెప్పుకోడానికి అవకాశం ఇవ్వాలి.

మిస్టర్ స్పీకర్ **(MR.SPEAKER):** మేము అవకాశం ఎలా ఇస్తున్నామనేది మీరు సమీక్షించుకోండి.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి **(SRI GORANTLA BUTCHAIAH CHOWDARY)** : అధ్యక్షా, మేము సమీక్షించుకుంటున్నాము. కానీ మాకు న్యాయం జరగడంలేదని మేము భావిస్తున్నాము. ఆ విషయాన్ని తమరి దృష్టిలో పెడుతున్నాము.

మిస్టర్ స్పీకర్ **(MR.SPEAKER):** అది మీ అభిప్రాయం, అందుకు నేను చేయగలిగిందేమీ లేదు.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి **(SRI GORANTLA BUTCHAIAH CHOWDARY)** : సరే, మీరేమీ చేయలేకపోయినా మా హక్కులకోసం మేము పోరాడాలి కదా!

మిస్టర్ స్పీకర్ **(MR.SPEAKER):** పోరాడండి.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి **(SRI GORANTLA BUTCHAIAH CHOWDARY)** : ఇక్కడ కాకపోతే బయటైనా పోరాటం చేస్తాం, తప్పేదేముంది?

మిస్టర్ స్పీకర్ **(MR.SPEAKER):** సరే పోరాడండి.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి **(SRI GORANTLA BUTCHAIAH CHOWDARY):** శాసనసభ జరిగే 50రోజులే కాదు గదా బయటా పోరాటం చేసుకోవాలి. ఇవాళ అక్కడ నన్ను ఆపాల్సిన అవసరం ఏంటి? అవతలిపక్క తోపులాట ఉందన్నారు. నేను నా అనారోగ్యం దృష్ట్యా రెండవ గేటులో వస్తున్నాను. 20నిమిషాలు ఆపారు. నా పేపర్లు లాక్కుంటారు. ఈ పేపర్లలో ఏమున్నాయి సార్, రిప్రజెంటేషన్లు ఉన్నాయి. ఈ పేపర్లను లాక్కోవడం ఏంటి సార్? మేము అడుగుతున్నాము. ఇవాళ ఏదో చెబుతున్నారు. శాసనసభ బయట జరిగిన విషయాలను తెచ్చి ఇక్కడ సభలో సంజాయిషీ చెప్పమంటున్నారు. నేను అడుగుతున్నాను, ముఖ్యమంత్రిని ఉరితీయాలి, చెప్పులతో కొట్టాలని చెప్పిన జగన్మోహన్‌రెడ్డిగారిని ముందు అపాలజీ చెప్పమనండి. దానికి ముఖ్యమంత్రిగారే అపాలజీ చెప్పాలి. Come on, tell you first and then we will come forward.

(అధికారపార్టీ సభ్యులు అభ్యంతరాలను వ్యక్తం చేశారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): (అధికార పార్టీ సభ్యులనుద్దేశించి) దయచేసి కూర్చోండి.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి (SRI GORANTLA BUTCHAIAH CHOWDARY) : అధ్యక్షా, జగన్మోహన్‌రెడ్డిగారు మాట్లాడిన భాష, వారు తెచ్చిన 2340 జీఓ సాక్షి గురించే అని అనుకొంటున్నాం. మొన్ననే సన్నబియ్యం మీద... (మైకు కట్ అయింది) స్పీకర్ సార్ మా గొంతు నొక్కుతున్నార్ సార్.

డా. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి (DR.CHEVIREDDY BHASKAR REDDY): బుచ్చయ్య చౌదరిగారూ ఒక్క నిమిషం. అధ్యక్షా, ఈరోజు ఒక్క విషయాన్ని నేను అవమానకర పరిస్థితిలో బాధతో బాధితుడిగా చెబుతున్నాను. ఈరోజు చేయిపట్టుకున్నారు, తోశారని వారు చెబుతున్నారు. వాస్తవంగా జరిగిందో లేదో చూస్తే తెలుస్తుంది. అవమానకర పరిస్థితిలో ఒక వాస్తవాన్ని చెప్పుకోడానికి నాకు కూడా బాధగా ఉంది. నేను కూడా వాళ్లలాగా ఒక శాసనసభ్యుడినే. గత ఐదు సంవత్సరాలు శాసనసభలో ఉన్నాను. నేను కూడా ఒక రెండు లైవ్ సంఘటనల గురించి చెబుతాను. చంద్రబాబునాయుడుగారికి గుర్తు రావాలి. ఆరోజు నా విషయంలో ఎంత నిరంకుశంగా వ్యవహరించారు, ఒక వైఎస్సార్ కార్యకర్త ఇంటిని కొట్టేశారని ఆర్‌డిఓ ఆఫీసు దగ్గర నిరసనకు కూర్చున్నాను. సబ్‌కలెక్టరుగారి దఫేదారుని నేను కులంపేరు పెట్టి దూషించానని సబ్‌కలెక్టరుగారిచేత నామీద కేసు పెట్టించారు. నేను సబ్‌కలెక్టరుతో మాట్లాడతాను గాని దఫేదారుతోమాకేం పని ఉంటుంది. దఫేదారుని కులంపేరు పెట్టి దూషించానని తీసుకెళ్లి కడప సెంట్రల్ జైలులో పెట్టారు. నిరసన చేస్తే కడవ సెంట్రల్ జైలులో పెడతారా సార్? పెట్టిన తర్వాత ఉదయం నిద్ర లేవగానే ఆరు గంటలకు గేటు తెరుస్తారు, సింగిల్ జైలులో పెట్టారు. బయటకు వచ్చి కూర్చుంటే జైలర్ రావడంతోనే ఎగిరి తన్నాడు. ఇక్కడ ఎందుకు కూర్చున్నావురా లం... మాట్లాడిన భాష, ఎగిరి తన్నాడు. ఎందుకు తంతున్నావు చెప్పు అని అన్నాను. కారణం చెప్పలేదు. తన్నితే రెండు రోజులు నీళ్లు కూడా ముట్టకుండా నిరాహార దీక్ష చేశాను. ఆరోజు పెద్దిరెడ్డిగారి రామచంద్రారెడ్డిగారు, కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డిగారు కూడా వచ్చి రెండు రోజులు నీళ్లు కూడా ముట్టకుండా నిరాహార దీక్ష చేస్తున్నారు, జైల్లో ఎందుకు కొట్టారో సమాధానం చెప్పండని అంటే, వాళ్లు వచ్చి వదిలేయ్ అని చెప్పేంతవరకు నీళ్లు కూడా ముట్టకుండా రెండు రోజుల పాటు నిరాహారదీక్ష చేసిన సందర్భాలు ఉన్నాయి.

తర్వాత ట్యాబ్‌లు పెట్టి ఓట్లు తొలగిస్తున్నవాళ్లని మా వైఎస్సార్‌సిపి పాకాల మండలం అధ్యక్షుడు పట్టిస్తే నువ్వు ఎలా పట్టిస్తావని పోలీసు ట్రైనింగ్ సెంటర్ చిత్తూరుకు తీసుకెళ్లి కొట్టారు. కళ్లకు గంతలు కట్టి కొడుతున్నారని తెలిసి ధర్నాకు వెళితే, చిత్తూరు ధర్నాలో ఉన్న నన్ను రాత్రి 10.30గంటలకి అక్కడ పోలీసు బస్సులో ఎక్కించుకుని తమిళనాడుకు తీసుకెళ్లారు. నన్ను తమిళనాడుకు తీసుకెళ్లాల్సిన అవసరమేముంది? నేను శాసనసభ్యుడ్ని. తమిళనాడు తీసుకెళ్లి బస్సులో కింద పడుకోబెట్టి ఉదయం ఆరు గంటలవరకూ తమిళనాడు అంతా తిప్పినప్పుడు నాకు మైగ్రేన్ హెడేక్ వచ్చింది. గౌరవ ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను. చిత్తూరు (వెస్ట్) పోలీసు వాళ్ల దగ్గర ఆ వీడియో రికార్డు ఉంది.

అది తెప్పించండి సార్. ఆరోజు సెల్‌ఫోన్‌లో వీడియో రికార్డు చేశారు. తలతీసుకెళ్లి ఆ బస్సుకేసి కొట్టుకున్నాను. మైగ్రేన్ హెడేక్ వచ్చింది. తట్టుకోలేకపోతున్నాను నొప్పిగా ఉంది, ఒక ట్యాబ్‌లెట్ ఇప్పించమని అడుక్కున్నాను. అడుక్కున్నా, తలదీసి బస్సుకు కొట్టుకున్నా ప్రమాణపూర్వకంగా చెబుతున్నాను తెల్లారేవరకూ కనీసం ఒక ట్యాబ్‌లెట్ కూడా నాకు ఇప్పించకుండా తమిళనాడంతా తిప్పి తీసుకొచ్చి సత్యవేడు పోలీసుస్టేషన్‌లో పెట్టారు. అక్కడ రెండు రోజులు నిరాహారదీక్ష చేస్తే మా జిల్లా ఎమ్మెల్యేలంతా ఒక్కటై ఆరోజు నాదగ్గరకు వచ్చి సంఘీభావం ప్రకటించారు. మా నాయకుడు రెండు, మూడుసార్లు చెప్పారు. నువ్వు ఎలక్షన్స్ వరకూ బతికుంటే చాలు, తర్వాత బతుకుతావు ఇబ్బందిలేదు, అప్పటిదాకా ఎలాగైనా నువ్వు బతుకు అని చెప్పారు. సార్, నేను తిరుపతి ఆర్‌డీఓ ఆఫీసు దగ్గర నిరసన తెలిపితే కడప సెంట్రల్ జైలుకు ఎందుకు పంపారు? ఆ జైలర్ వచ్చి నన్ను ఎందుకు కొడతారు సార్? ఓట్లు తొలగిస్తున్నారని ట్యాబులు పట్టిస్తే నన్ను తమిళనాడుకు తీసుకెళ్లి బస్సులో కింద పడుకోబెట్టి నన్ను ఎందుకు కొట్టారు సార్? బస్సులో ఎత్తి ఇలా కిందేస్తే ఈమధ్య అపోలోలో మూడు రోజులు ఉన్నాను, మీకు రికార్డులు పంపిస్తాను. వాళ్లు చేసిన దుర్మార్గం వలన ఇప్పుడు కూడా నాకు ఎల్–4, ఎల్–5 సమస్య ఉంది. ఈరోజు తాకారు, తోశారని చాలా మాట్లాడుతున్నారు. (ఆవేదనతో మాట్లాడుతూ) ఈరోజు నాబాధను ఎవరికి చెప్పుకోవాలి. ఆ ప్రభుత్వంలో గత అయిదు సంవత్సరాలు నేను బ్రతుకుతానో, చనిపోతానో అనే భయంతో బ్రతికాను. నేను ఎన్ని ఇబ్బందులు పడ్డానో నాకు, ఆ వెంకటేశ్వరస్వామికి తెలుసు. నేను ఒక శాసనసభ్యుడిగా ఈ చట్టసభల్లో వారిని కలవలేదా? నేను ఆనాడు శాసనసభ్యుడ్ని అయ్యానని వాళ్లకు బాధేస్తోందా? చంద్రబాబునాయుడు పుట్టిన ఊరికి నేను శాసనసభ్యుడ్ని అయితే నన్ను శిక్షించాలా? నేను నా బాధను ఎవరికి చెప్పుకోవాలి? న్యాయమా సార్ ఇది? ఈరోజు తోశారు, తాకారు అని చాలా మాట్లాడారు. మరి నా బాధను నేను ఎవరికి చెప్పుకోవాలి?

(వీడియోలో క్లియర్‌గా ఉంది, స్క్రీన్ పైన ప్లే చేసేందుకు టెక్నికల్ సెక్షన్‌కు పంపించమని ప్రధాన సచేతక్ శ్రీ జి. శ్రీకాంత్‌రెడ్డి గౌరవ సభాపతిని కోరారు)

గౌరవ ముఖ్యమంత్రిగారిని ఉద్దేశించి *** అని మాట్లాడుతున్నారు, వారు దౌర్జన్యం చేస్తున్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని అడ్డుగోలుగా వ్యవహరించింది వాళ్లు (ప్రతిపక్షాన్ని ఉద్దేశించి) సార్. ఈరోజు వాళ్లే ఇట్లా చేస్తున్నారు. మీరు న్యాయం చెప్పండి సార్.

ఉ.**10.40**

ఇదే సభలో ఆనాడు నేను బ్యాడ్జ్ ధరించి వస్తే నన్ను మంగళగిరి పోలీస్ స్టేషన్‌లో పెట్టారు. మా సభ్యుడ్ని ఎందుకు పోలీస్ స్టేషన్‌లో పెట్టారని సమాధానం చెప్పాల్సిందిగా కోరుతూ ఆనాడు మా నాయకుడు సభ నుంచి వాకౌట్ చేశారు. ఆనాడు నేను సభలోకి రాలేదు, అసెంబ్లీ బయట నల్ల బ్యాడ్జ్ పెట్టుకుని వస్తే, నన్ను ఎత్తి బస్సులో వేసి మంగళగిరి పోలీస్ స్టేషన్‌కి తరలించి అక్కడ రెండు రోజులు ఉంచారు. అతన్ని

*** Expunged as ordered by the Chair

విడిపించాలని ఆనాడు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న జగన్మోహన్ రెడ్డి గారు సభ నుంచి వాకౌట్ చేశారు. ఈరోజు వీళ్లు (ప్రతిపక్షం) నీతులు మాట్లాడుతున్నారు, అన్యాయమని మాట్లాడుతున్నారు. ఆనాడు నేను బాధితుడ్ని, ఏం సార్ ఇది? వారికి మాట్లాడడానికి అర్హత ఉందా?

(స్వపక్ష విపక్ష సభ్యుల మధ్య స్వల్ప వాగ్వాదం చోటుచేసుకుంది)

వాళ్లకు ఒక నమస్కారం సార్. ఆనాడు వాళ్లు (ప్రతిపక్షం) శాసనసభ్యుడని విలువ ఇవ్వలేదు, ఎన్నో దుర్మార్గాలు చేశారు. ఈరోజు ఏమీ జరగకముందే వారికి ఎన్నో గౌరవాలు, ప్రాధాన్యతలు ఇస్తున్నాం, కానీ వాళ్లు ***అంటున్నారు, తిడుతున్నారు, దౌర్జన్యాలు చేస్తున్నారు. ఆరోజు, ఈరోజు అన్నీ వాళ్లే చేస్తున్నారు. అన్నింటినీ భగవంతుడు చూస్తున్నాడు.

ప్రతిదాన్ని రాజకీయం చేయడం న్యాయం కాదు. నేను చదువుకున్న వాడ్ని. నేను లా గ్రాడ్యుయేట్‌ని, పోస్ట్ గ్రాడ్యుయేట్‌ని, నాకు డాక్టరేట్ ఉంది. నన్ను ఎలా కొట్టారంటే నిజంగా ఒక తీవ్రవాది కన్నా దారుణంగా కొట్టారు. ఇలాంటి విషయాలను సభలో ఎలా చెప్పుకోవాలి? చెప్పుకుంటుంటే అవమానంగా ఫీల్ అవుతున్నాను. ఐదు సంవత్సరాలు కొట్టిన దెబ్బలు ఇంకా గుర్తున్నాయి. సెలవు అధ్యక్షా.

శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి (SRI GADIKOTA SRIKANTH REDDY) : అధ్యక్షా, ఆయన్ను (ప్రతిపక్ష నాయకుడు) ఎవరూ ఎక్కడా పట్టుకోలేదు, ఎక్కడా అడ్డగించలేదు, చాలా హుందాగా సభలో వస్తున్న వీడియోను మనం చూశాం. సభలోకి వస్తూ ఆయన (ప్రతిపక్ష నాయకుడు) వాడిన భాష అభ్యంతరకరంగా ఉంది. ఈరోజు పెద్దలు ఆనం రామనారాయణ రెడ్డి గారు చెప్పారు. పుచ్చలపల్లి సుందరయ్య గారి దగ్గర నుంచి చాలా ఉదాహరణలు చెప్పారు. తనను ఎక్కడ వారిని అగౌరవపరిచామో వీడియోలో స్పష్టంగా కనిపిస్తోంది, ఎక్కడ అగౌరవపరిచామో చెప్పాలని అడుగుతున్నాం. ఆయనకు ఎప్పుడూ అండగా ఉండే బ్లాక్ కమాండోస్ ఆయన చుట్టూ ఉన్నారు. మార్షల్స్ కన్నా ఆయనకు ఉన్న బ్లాక్ కమాండోస్ ఎక్కువగా కనబడుతున్నారు. ఆయన హుందాగా సభలోకి వచ్చారు. సభలోకి వస్తూ ఆయన ముఖ్యమంత్రి గారిపై కామెంట్స్ చేసి, సభలోకి వచ్చి గొడవ చేస్తారు. ఆయన అన్న మాటలకు క్షమాపణ చెప్పాలని మేము కోరుతున్నాం. ఆయన చెప్పకపోతే ఆయన విజ్ఞతకే వదిలేసి ప్రజా సమస్యలపై చర్చను కొనసాగించాలని కోరుతున్నాను.

(క్షమాపణ చెప్పాలి అని కొందరు అధికారపక్ష సభ్యులు అన్నారు)

శ్రీ ముత్తంశెట్టి శ్రీనివాస రావు (అవంతి శ్రీనివాస్) (SRI MUTTAMSETTI SRINIVASA RAO (AVANTHI SRINIVAS): అధ్యక్షా, నేను చంద్రబాబు నాయుడు గారిని గత 25 సంవత్సరాలుగా చూస్తున్నాను. రాజశేఖర్ రెడ్డి గారు బ్రతికుండే కాలంలో ఆయన (ప్రతిపక్ష

*** Expunged as ordered by the Chair

నాయకుడు) బాడీ లాంగ్వేజ్, బిహేవియర్ ఒకలా ఉంది, రాజశేఖర్ రెడ్డి గారు చనిపోయిన తరవాత ఈ రాష్ట్రానికి ఎవరూ లేరు, నేనే నాయకుడ్ని అని అనుకున్నాడు. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు డైరెక్ట్‌గా నాకు చెప్పారు. నేను వైఎస్సార్ పార్టీలోకి వెళుతాను మంత్రి అయి మీకు కనిపిస్తానని నేను చెప్పాను.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

నీవు వెళుతావు, ఆ పార్టీ తరఫున గెలుస్తావు గానీ ఆ పార్టీ పవర్‌లోకి రావాలి కదా అని అన్నాడు.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

సభలో మొదటి నుంచి నేను చూస్తున్నాను ఆయన (ప్రతిపక్ష నాయకుడు) బాడీ లాంగ్వేజ్, బిహేవియర్ గమనిస్తున్నాను, ఈ రాష్ట్రానికి ప్రతిపక్ష నాయకుడిగా ప్రవర్తించడం లేదు. శాసనసభ నిర్వహించడానికి గంటకు ఎంత ఖర్చు అవుతుందో తమకు తెలుసు అధ్యక్షా. మనమంతా ఇక్కడ ఎందుకు కూర్చున్నాం, ప్రజల ధనం సద్వినియోగం చేయడానికి, ప్రజల సమస్యలను ప్రస్తావించడానికి కూర్చున్నాం. చంద్రబాబు నాయుడు గారు జగన్మోహన్ రెడ్డి గారిని, వైఎస్సార్‌సీపీని తిట్టాలంటే సాయంత్రం మీటింగ్ పెట్టుకొని తిట్టమనండి.

నేను ఒకటే చెబుతున్నాను, నేను దేవుడ్ని నమ్మే వ్యక్తిని, ఈ విషయంలో నేను బాధపడ్డాను. ఈయన (ప్రతిపక్ష నాయకుడు) అమరావతి.. అమరావతి.. అని చెబుతుంటాడు, అక్కడికి వెళ్లినపుడు ప్రజలు చెప్పులు, రాళ్లు వేశారు. పెద్దమనిషి, మూడుసార్లు ముఖ్యమంత్రిగా చేశారు. నాకు వెంటనే వైస్రాయ్ హోటల్ ఎపిసోడ్ గుర్తుకొచ్చింది. (సభలో నవ్వులు) దేవుడ్ని నమ్మినా, నమ్మకపోయినా సైన్స్‌ను నమ్మాలి, మనం ఏది చేస్తే భగవంతుడు మనకు అదే చేస్తాడు.

తరవాత సభ్యులు వంశీ గారి ఎపిసోడ్‌ను కూడా చూశాను. ఆనాడు 23 మంది వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలను కొన్నారు, అందులో నలుగురికి మంత్రి పదవులు ఇచ్చారు. ఇవాళ 23 మంది సభ్యుల్లో సగం మంది సభకు రావడం లేదు. ఇవాళ జగన్మోహన్ రెడ్డి గారు సరే అంటే 80 శాతం ఖాళీ అవుతుంది.

(అంతరాయం)

మా నాయకుడి మంచితనాన్ని గుర్తించడం లేదు, ఆయన(ప్రతిపక్ష నాయకుడు) మారడం లేదు. *** అని అన్నాడు. అమ్మఒడి పథకాన్ని ప్రవేశపెట్టినందుకు ***నా, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తున్నందుకు

*** Expunged as ordered by the Chair

***నా, రూ.25 లక్షల ఇల్లు కట్టించినందుకు ***నా, వైఎస్సార్ రైతు భరోసా కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి రైతులకు మేలు చేస్తున్నందుకు ***నా, ఆయన సభానాయకుడిగా భోజనం కూడా చేయకుండా సభలో కూర్చుంటున్నాడు. ముఖ్యమంత్రి అంటే ముఖ్యమైన పాయింట్ చేప్పేది ఉంటే పిలుస్తారు. మిగిలిన టైంలో తన రూంలో కూర్చోని పనిచేసుకుంటారు. కానీ మా ముఖ్యమంతి గారు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు సభలో ఉంటారు, ఈ నాలుగు రోజులు చంద్రబాబు నాయుడు గారి గురించి గానీ, వారి పార్టీ గురించి గానీ ఏమైనా అన్నాడా? కావాలంటే రికార్డులు తీయండి. జగన్మోహన్ రెడ్డి గారు మొదటిసారిగా ముఖ్యమంత్రి అయ్యారు, మా నాయకుడికి ఉన్న సంస్కారం ఆయనకు (ప్రతిపక్ష నాయకుడు) లేదు. మూడుసార్లు ముఖ్యమంత్రి అయి, 70 సంవత్సరాల వయసు వచ్చినా సభలో ఎలా ప్రవర్తించాలో తెలియదు. మీరు (ప్రతిపక్ష నాయకుడు) గౌరవాన్ని తగ్గించుకోవద్దండి. ఎన్నికలు రావడానికి ఇంకా ఐదేళ్లు ఉంది. అప్పుడు ప్రజలు నిర్ణయిస్తారు. దేవుడు నిర్ణయిస్తాడు. మనమిక్కడ ప్రజల సొమ్ముతో కూర్చున్నాం, కొత్తగా ఏర్పడిన మన రాష్ట్రంలో ప్రజా సమస్యలు చాలా ఉన్నాయి.

ప్రత్యేక హోదా గురించి చెబుతున్నాను. దాని గురించి మాట్లాడే హక్కు చంద్రబాబు నాయుడు గారికి లేదు. ప్రత్యేక హోదా కావాలని విశాఖపట్నంలో నేను ధర్నా చేస్తే, నన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తామన్నాడు దానికి నేను సాక్ష్యం. ఆనాడు నలుగురు ఎంపీలు రాజీనామ చేస్తే, రాజీనామా చేయకూడదని అన్నారు. కావాలంటే రాజీనామా చేయి, బైఎలక్షన్ పెడతామన్నారు.

ప్రెస్ గురించి చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతున్నారు. ఐదు సంవత్సరాలు సాక్షి పేపర్.. ప్రెస్‌లో రెండు రకాల వ్యక్తులు పనిచేస్తుంటారు. మొదటిది నాలెడ్జ్ వర్కర్స్, ఇతను ప్రెస్‌లో పనిచేస్తుంటాడు, రెండోది యాజమాన్యం. సాక్షి పేపర్‌లో పనిచేసే వాళ్లను ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్నవారు ఎంత అవమానకరంగా మాట్లాడారంటే ఏదైనా ప్రశ్న అడిగితే 'ఏమయ్యా నువ్వు సాక్షి పేపర్ రిపోర్టర్‌వా, ఆయన్ని బయటికి పంపించండి' అని ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి మాట్లాడుతారు. ఆయన ఇవాళ మాట్లాడుతున్నారు. గత ఐదు సంవత్సరాల రికార్డులు తీయండి, తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఒకే ఒక ఛానల్ ఆంధ్రజ్యోతికి అనుమతి ఉండేది. వాళ్లు సభా ప్రోసీడింగ్స్‌ని తీసి సిడి ఇచ్చే వాళ్లు. ఇవాళ చంద్రబాబు నాయుడు గారు ప్రెస్ గురించి, మీడియా గురించి మాట్లాడుతుంటే ఆశ్చర్యమేస్తోంది.

ఆయన (ప్రతిపక్ష నాయకుడు) మమ్ములను రెచ్చగొట్టడానికి చూస్తున్నారు. సానుభూతి కోసం అందరినీ రెచ్చగొడుతుంటారు. ఆయన ఎంత రెచ్చగొట్టాలని చూసినా ఇక్కడెవరూ రెచ్చిపోరు. చంద్రబాబు నాయుడు గారు మా సభ్యుల్ని ఎలా దూషిస్తున్నాడో ఇప్పుడే మా సభ్యులకు చెప్పాను.

*** Expunged as ordered by the Chair

అలాగే పెద్దలు ఆనం రామనారాయణ రెడ్డి గారు కూడా చెప్పారు. మేము తప్పుచేసినా, వాళ్లు తప్పుచేసినా ఎథిక్స్ కమిటీకి, రూల్స్ కమిటీకి రెఫర్ చేయండి అధ్యక్షా. Everybody should be answerable and conscious to the public.

ఆయన (ప్రతిపక్ష నాయకుడు) చెప్పిన మాట వెనక్కు తీసుకుంటే గౌరవం నిలబడుతుంది. వయసులో, అనుభవంలో అందరి కంటే పెద్దవారైన ఆయన అలాంటి మాటలు వాడరాదు. అలాంటి మాటలు పిల్లలు వాడవచ్చు. నన్ను కూడా అంటున్నారని మీరు అంటే వారికీ, మీకు తేడా ఉండదు. దయచేసి ఆ మాటను విత్‌డ్రా చేసుకోవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

MR.SPEAKER: I am going to be finished to this subject.

SRI KINJARAPU ATCHANNAIDU: (without mike) Point of order Sir.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ఎన్ని సార్లు పాయింట్ ఆఫ్ ఆర్డరండీ. There is no point and no order, sit down please.

శ్రీ కొడాలి శ్రీ వెంకటేశ్వర రావు (నాని) (SRI KODALI SRI VENKATESWARA RAO)(NANI): (మైక్ లేకుండా) మేము సభలో సంవత్సరం వరకు లేకుండా చేశారు సార్.

శ్రీమతి ఆర్.కె.రోజా (SMT. R.K.ROJA)(నగరి): అధ్యక్షా, ఈరోజు చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతున్న మాటలు వింటుంటే 'దయ్యాలు వేదాలు వల్లించినట్లు' అన్న చందంగా ఉంది. మొదటిసారి మేము ఎమ్మెల్యేలు అయినపుడు, ఆ ఐదు సంవత్సరాల కాలంలో అనేక ప్రజా సమస్యలపై మేము సభలో పోరాటాలు చేస్తే, కనీసం మేము మాట్లాడడానికి మైక్ ఇవ్వలేదు. మేము ప్రొటెస్ట్ చేస్తుంటే దానిని ప్రజలకు, ఎవరికీ చూపించకుండా చేశారు. మార్షల్స్‌తో మమ్మల్ని ఏవిధంగా బయటికి పంపించేశారో గత వీడియోలు చూస్తే అర్థమవుతుంది.

సుప్రీంకోర్టు కూడా వీళ్లకు (ప్రతిపక్షం) బుద్ధి చెప్పింది. రాష్ట్రం విడిపోయినపుడు, రాష్ట్ర అభివృద్ధి కోసం ఆలోచించకుండా, మొదటిసారి గెలిచిన ఒక మహిళపై కక్ష సాధింపుగా ఒక సంవత్సరం సస్పెండ్ చేయడం కరెక్ట్ కాదని చెప్పినా కూడా వీళ్లకు బుద్ధి రాలేదు.

కాల్‌మనీ, *** రాకెట్‌పై అప్పుడు ఉన్న సీపీ గారు రైడ్ చేస్తే రెండు వందలకు పైగా సీడీలు దొరికాయి. వడ్డీకి రుణం తీసుకుంటే వాళ్లను భయపెట్టి, బ్లాక్‌మెయిల్ చేసి, వ్యభిచారకూపంలోకి దించి ఆ వీడియోలు తీసి వారి జీవితాలు నాశనం అవుతున్నాయని విచారణలో బయటపడితే, అందులో తెలుగుదేశం పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, వాళ్లకు (ప్రతిపక్షం) సంబంధించిన వ్యక్తులు ఉన్నారు కనుక దానిపై వాయిదా తీర్మానం నా పేరుపై ఇచ్చాం. దానిపై మొదటిరోజు ఏదో ఒక గొడవ చేసి పక్కకు పంపించారు.

*** Expunged as ordered by the Chair

ఉ. **10.50**

రెండవ రోజు సడన్‌గా అంబేడ్కర్ గారిమీద ఏదో ప్రేమ ఉన్నట్లు ఆ ఇష్యూని డైవర్ట్ చేయాలని చూశారు. కానీ, అంబేడ్కర్‌ని కూడా గౌరవించరు ఒక ఆడదానికి అన్యాయం జరిగితే, ఖచ్చితంగా దానిపైన డిస్కస్ చేయాలని మేమందరం నిలబడితే ఆరోజు ఈనాడు పేపరులో "కాల్‌మని" అనే దానిని *** అని రాయడం జరిగింది. ఆ పేపర్ కటింగ్ కూడా నేను కోర్టుకు సబ్‌మిట్ చేశాను. దానినిబట్టి నేను *** సిఎం అన్నానని రూల్స్‌కి విరుద్ధంగా నన్ను సంవత్సరం పాటు సస్పెండ్ చేశారు. నేను హైకోర్టుకు వెళ్లి మధ్యంతర ఉత్తర్వులను తెచ్చుకున్న నేపథ్యంలో లోపలికి రావాలంటే, నన్ను లోపలికి రానివ్వకుండా అప్పుడున్న మార్షల్ నన్ను అడ్డుకోవడం జరిగింది. హైకోర్టువెళ్లి మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చిన తరవాత ఎలా ఆపుతారు. ప్రతిపక్ష నాయకుడు జగన్మోహన్‌రెడ్డిగారు ఆరోజు నాకు అండగా మహిళా శాసనసభ్యు రాలికి అన్యాయం జరుగుతుందని అండగా బయట కూర్చొంటే, స్పీకర్ గారు కాదు కదా కనీసం సెక్ర టరీగారు కూడా వచ్చి సమాధానం చెప్పకుండా జగన్మోహన్‌రెడ్డిగారిని, మమ్మల్ని అవమానించడమే కాకుండా జగన్మోహన్‌రెడ్డిగారు దీని గురించి మాట్లాడటానికి అసెంబ్లీలోకి రాగానే నన్ను ఒక మనిషిలాగా చూడకుండా నన్ను ఒక జంతువులాగా మార్షల్స్ లాక్కొని వెళ్లి ఆ కారులో పడేసి, నా చేతులు, కాళ్లు దెబ్బలు తగిలి ఎలా బ్లడ్ వచ్చిందో కూడా వీడియో క్లిప్పింగ్స్ కూడా ఉన్నాయి. ఆ వీడియోలను చూస్తే వీళ్లు మాట్లాడే మాటలు అర్థం అవుతాయి. అంత ఘోరంగా చేశారు. ఈరోజు చంద్రబాబునాయుడు చాలా గట్టి గట్టిగా అరుస్తున్నారు. గట్టిగా అరిస్తే గడ్డిపరక గర్జించే సింహం కాలేదన్న విషయాన్ని చంద్రబా బునాయుడుగారు గుర్తు పెట్టుకోవాలి. ఎందుకంటే ఇదే అసెంబ్లీలో బొండా ఉమా మహేశ్వరరావు మిమ్మల్నందర్నీ ఇక్కడే *** అన్నారు. ఇది దేవాలయమా స్మశానమా? శాసనసభ్యులు గౌరవంగా ప్రజలచేత గెలిపించబడి అసెంబ్లీకి వచ్చి, వారి సమస్యల గురించి మేము ఇక్కడ పోరాడుతుంటే మమ్మల్ని ఈ సభలో *** అన్నప్పుడు, ఈ చంద్రబాబునాయుడుగారి *** ఏమైంది? ఈయన ప్రతిపక్ష నాయకుడా, *** నాయకుడా?

(ప్రతిపక్ష పార్టీ సభ్యులు వారి స్థానాల్లో నిలబడి అభ్యంతరాలను వ్యక్తం చేశారు)

ఈరోజు మద్యపాన నిషేధంపైన, మహిళాబిల్లుపైన, అమ్మఒడి, రైతుభరోసా పథకాలను వ్యతిరేకిస్తాడు. ప్రజలకు మంచి చేస్తుంటే ఎంతసేపు వ్యతిరేకించడం తప్ప ప్రజలకు ఏదైనా ఉపయోగపడే పని చేస్తే జగన్ గారిని అభినందించకపోయినా పరవాలేదు కానీ మమ్మల్ని విమర్శించడానికి మీకు అర్హత లేదని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను. నిన్న కూడా ఏదో మగధీరలో ఒక డైలాగ్‌లాగా ఒకొక్కరు కాదు షేర్‌ఖాన్ వంది మంది ఒకేసారి రండి అన్నట్లుగా, 151మంది రండి నేను సమాధానం చెబుతానని అన్నారు. ఆయన ఒక ప్రతిపక్షనాయకుడులాగా మాట్లాడుతున్నాడా? వయస్సు మీద పడేకొద్దీ

*** Expunged as ordered by the Chair

ఆయనకు చాదస్తం పెరిగిపోయింది. ఖచ్చితంగా ఆయన్ని ఆసుపత్రిలో చూపించి, ట్రీట్‌మెంట్ ఇప్పించాలి లేక పోతే చాలా ఇబ్బంది పడాల్సిన అవసరముంటుంది.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు **(SRI KINJARAPU ATCHANNAIDU):** (మైకు లేకుండా) పాయింట్ ఆఫ్ ఆర్డర్ సార్.

మిస్టర్ స్పీకర్ **(MR.SPEAKER):** ఈ టాపిక్‌ని ఇంతటితో ముగిద్దాం. ఎంతవరకు దీనిపైన మాట్లాడతారు. మినిస్టర్ గారు చెప్పండి.

శ్రీ పినిపె విశ్వరూపు **(SRI PINIPE VISWARUPU):** అధ్యక్షా, గంటన్నర సేపు నుంచి పత్రికా స్వేచ్ఛని హరిస్తున్నారని మాట్లాడుతున్నారు. మా గౌరవ ముఖ్యమంత్రి ఆ జీవోని మొత్తం చదివి వినిపించారు. దీనిని రాష్ట్రం మొత్తం చూసింది. చంద్రబాబునాయుడు గారు తరవాత లేచి ఆ జీవోని చదవకుండా కంప్లీట్‌గా డార్కులో పెట్టి తాను చెప్పదలచుకున్నది చెప్పారు తప్ప మా నాయకుడు జీవోని చదివి వినిపించినప్పుడు వారికి అర్థం కాలేదు, వారికి ఏమి అర్థమైందో చెప్పమనండి. వారికి ఉన్న ఇంగ్లీషు పరిజ్ఞానం ఏమిటి? జగన్మోహన్ రెడ్డిగారు చదివింది వాస్తవమా కాదా అని చెప్పమనండి. వారు ఒప్పుకున్నారా లేదా? ఆ జీవోలో ఏముందని గంటన్నర నుంచి శాసనసభను ఈ విధంగా స్టాల్ చేస్తున్నారు. జీవో గురించి జగన్మోహన్‌రెడ్డిగారు ఇంగ్లీషులో కరెక్టుగా వివరించారు. ఆ జీవో గురించి ప్రతిపక్ష సభ్యులకు ఉన్న పరిజ్ఞానం చెప్పమంటే అచ్చెన్నాయుడుగారు, రామానాయుడు గారు వెళ్లిపోవడం, చంద్రబాబునాయుడు గారు తెల్లకాగితం తీసుకొని ఏదో మిగిలిన విషయాలు చెప్పారు తప్ప ఈ విషయం గురించి మాట్లాడలేదు. మా నాయకుడు చెప్పింది కరెక్టా? చంద్రబాబునాయుడు గారు ఇవాళ సృష్టించిన ధర్నా కరెక్టా? అసలు ఏది కరెక్టు. జీవోలో ఏముందో చెప్పమనండి. వెంకటేశ్వరా యూనివర్సిటీలో ఎంఏ, ఇంగ్లీషు చదివిన చంద్రబాబునాయుడుగారికి ఆ జీవో గురించి ఏమి అర్థమైందో చెప్పమనండి.

(సార్ క్లారిఫై చేస్తాను నాకు మాట్లాడేందుకు మైకు ఇవ్వండని గౌరవ ప్రతిపక్షనాయకుడు అన్నారు)

(క్లారిఫై చేయడానికి మా నాయకుడికి మాట్లాడే అవకాశమివ్వండని ప్రతిపక్షసభ్యులు కోరసాగారు)

శ్రీ జోగి రమేశ్ **(SRI JOGI RAMESH)**(పెడన): అధ్యక్షా, ఈరోజు ప్రతిపక్ష నాయకుడు మాట్లాడిన మాటలు ప్లే చేసి చూపించారు. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి గారినుద్దేశించి ప్రతిపక్షనాయకుడు మాట్లాడిన మాట ***. ఈరోజు ఈ సభలో తేలాలి. *** అన్న మాట మనస్సున్న జగన్మోహన్‌రెడ్డిగారిని అంటారా? ఎన్టీరామారావుగారిని మానసిక క్షోభకు గురి చేసి చంపించిన, అంటే పైకి పంపించిన చంద్రబాబునాయుడుగారిని అంటారా ? ఈ సభ ద్వారా తేలాలి. *** అన్న మాట ఎంత

*** Expunged as ordered by the Chair

గోరమైన మాట. ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి అసలు మీరు మార్షల్స్‌తో బయట గొడవపడే సందర్భంలో ముఖ్యమంత్రిగారిని ఉద్దేశించి ఆ భాష మాట్లాడాల్సిన అవసరం లేదు. ఈరోజు ఆ సందర్భం కూడా లేదు. మీరు మార్షల్స్‌ని బెదిరిస్తూ, వెనుక ఉన్న ఎమ్మెల్సీ సభ్యులు దశరద జనార్థన్ మీ అంతుచూస్తాను అని అన్నారు. మీ ఫొటోలు తీస్తాను అని అన్నారు. ఫొటోలు తీసి మీరు బ్లాక్ మెయిల్ చేస్తారా? లేకపోతే వారు అధికారంలోకి వస్తారని కలలు కంటున్నారా! ముఖ్యమంత్రిగారిని చంద్రబాబునాయుడు గారు *** అన్న మాట మాట్లాడారు కాబట్టి ఈ సభ ద్వారా ముఖ్యమంత్రిగారికి క్షమాపణ చెప్పాల్సిందే, వారు చెప్పిన తరువాతనే ఈ సభను ముందుకు నడిపించాలి. ఆనం రామానాయుడుగారు పెద్ద మనసుతో మాట్లాడారు. వారు గత చరిత్ర అంతా కూడా చెప్పారు. సభలో వేరే విషయం చర్చకు వస్తుంది. దయచేసి నేను మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారిని ఉన్మాది అన్న మాటను చంద్రబాబునాయుడు గారు అన్నారు. కాబట్టి ముఖ్యమంత్రిగారికి, చంద్రబాబునాయుడు గారు క్షమాపణ చెప్పిన తరవాతనే సభను ముందుకు తీసుకువెళ్లాలని మీకు తెలియజేస్తున్నాను.

(మేము అనలేదు సర్, వారే *** అని అంటున్నారని ప్రతిపక్ష పార్టీ సభ్యులు
శ్రీ కింజరపు అచ్చెన్నాయుడు అన్నారు)

(మీరు *** అని అన్నారని అధికారపక్షసభ్యులు అన్నారు)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి **(SRI Y.S.JAGANMOHAN REDDY)**: అధ్యక్షా, ఈ పెద్దమనిషి చంద్రబాబునాయుడుగారు క్షమాపణ చెబుతారని మేము ఎవ్వరం అనుకోవడం లేదు. కారణమేమంటే, కొంతమంది కరుడుగట్టిన మనుషులు ఉంటారు. కాబట్టి మానవత్వం ఎక్కడా కనిపించనందువల్ల గౌరవించాల్సిన అవసరం లేదు. అలాగే జరిగిన సంఘటనలు మనం టీవీల్లో చూస్తున్నాం. చంద్రబాబునాయుడుగారికి చుట్టు **Black cat commandos** ఉన్నారు. ఆ **Black cat commandos** ఎవరినీ దగ్గరకి రానీయ్యరు. అటువంటి ప్రతిపక్షనాయకుడు **Black cat commandos** పెట్టుకొని, మార్షల్స్‌మీద ఈయన దౌర్జన్యం చేస్తూ, మార్షల్స్‌తో రకరకాల మాటలు ఆయన మాట్లాడి, మళ్లీ ఇవాళ ఇక్కడికి వచ్చి వాళ్లను పాపం అన్యాయంగా మాట్లాడిన పరిస్థితిని చూస్తుంటే బాధేస్తోంది. అయినా ఈ టాపిక్ ముందుకు పోవాలి. ప్రతిపక్ష సభ్యులు రావడం రావడం స్పీకర్ పోడియం దగ్గరకు వెళ్లారు. ఏ టాపిక్ లేనిది, ఈ టాపిక్‌ని తీసుకువచ్చారు. ఒక జీవోని తీసుకువచ్చారు. ఆజీవోలో ఎటువంటి తప్పులు లేకపోయినా కూడా ఈ పెద్ద మనిషి దాని గురించి రాద్ధాంతం చేశారు. దానికి ఇంకొంచెం మసాలా కలుపుతూ బయట జరగని గొడవను జరిగినట్టుగా చిత్రీకరించే ప్రయత్నం చేశారు. పాపం మార్షల్స్ మీద అభాండాలు వేశారు. సుమారుగా పదకొండు కావొస్తోంది. సభాసమయం ఎక్కడో ఒక చోట ముందుకు జరగాలి. కాబట్టి ఆయన విజ్ఞతకే వదిలిపెట్టేద్దాం. ఆయన క్షమాపణ చెప్పడనేది మనందరికీ తెలిసిన వాస్తవమే. ఆయనకు

*** Expunged as ordered by the Chair

మానవత్వమనేది లేదని మనందరికీ తెలిసిన వాస్తవమే. పైన దేవుడు చూసుకుంటాడు. Let us go further.

ఉ.11.00

(ప్రతిపక్షసభ్యులు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని కోరసాగారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ఈ ఇష్యూని క్లోజ్ చెయ్యండి. సభను నడిపించాలి.

(ప్రతిపక్షసభ్యులు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని కోరసాగారు)

ఆయన మాట్లాడారు. Entire episode has been submitted to the House.

(అంతరాయం)

కూర్చోండి. ఇప్పుడు జరిగిన మొత్తం ఎపిసోడ్‌ని సభలో జరిగినది కాకుండా, బయట జరిగినది కూడా మొత్తం వాస్తవాలను తెప్పించుకుంటాం. We will examine. What is appropriate అనేది చూసిన తరవాత దానిమీద నిర్ణయం ప్రకటిస్తాం.

(ప్రతిపక్షసభ్యులు ఎప్పుడు అని ప్రశ్నించారు)

ఇప్పుడేనా! What nonsense you are talking? మీరు ఎప్పుడు అని డిమాండ్ చేస్తున్నారా? దానికి ఒక పద్ధతి, ప్రోసీజర్స్ ఉంటాయి. మీరు చెప్పారు. నేను విన్నాను. We will get the entire information with all these things.

(ప్రతిపక్షనాయకులు ఎప్పుడు అని అనలేదు సార్, నవ్వుతూ మాట్లాడండి సార్ అని ప్రతిపక్షసభ్యులు అచ్చెన్నాయుడు అన్నారు)

మేము నవ్వుతూనే ఉంటాం. మీరు సీరియస్‌గా ఉండకండి. నవ్వు అనేది నా ఇంటిపేరు. కూర్చోండి. రెండవది సమాచారం తెప్పించుకున్న తరవాత వాస్తవాలను చూసి, వాటిని ఆధారంగా చేసుకుని నిర్ణయం ప్రకటిస్తాం. ఒకటి మాత్రం మనవి చేస్తున్నాను. మీరు ఈ సభ కోరిన, మీరు మాట్లాడిన పదాల మీద మీరు క్షమాపణ చెప్పుకుంటారో, లేక చెప్పరో అది మీ విజ్ఞతకి, మీ సంస్కారానికే మేము విడిచిపెడుతున్నాం. కాకపోతే చాలా స్పష్టంగా రామనారాయణరెడ్డిగారు చెప్పిన అంశాలను పరిగణనలోకి తీసుకుని I will go through the entire facts ఏమి జరిగిందో చూసుకుని దానిని ఎథిక్స్ కమిటీకి రికమెండ్ చేయమన్నారు. సభ్యులు అడిగిన దానికి ప్రతిపక్షనాయకులు రెస్పాండ్ కాని పరిస్థితిలో, అపాలజీ చెప్పని పక్షంలో దీనిని ఎథిక్స్ కమిటీకి రిఫర్ చెయ్యడానికి కావలసిన దానిని నేను కూడా ఎగ్జామిన్ చేస్తానని మీకు తెలియచేస్తూ ఈ ఇష్యూని ఇంతటితో ముగిస్తున్నాను. సమయం 11.00 అయిపోయింది. ఇంకా చాలా బిజినెస్ ఉంది. రామనారాయణరెడ్డిగారు మాట్లాడండి.

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి(SRI ANAM RAMANARAYANA REDDY): అధ్యక్షా, గౌరవ పరిశ్రమల శాఖామంత్రి ఏ ప్రశ్నకు అవునండీ, బి ప్రశ్నకు అవునండీ అని చెప్పడం జరిగింది. సి ప్రశ్న విషయం వచ్చేటప్పటికీ ఏర్పేడు-శ్రీకాళహస్తి నోడ్‌ని అభివృద్ధి చెయ్యాలని, దానిపై ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పడం జరిగింది. ఈరోజు స్పష్టంగా మీదృష్టికి, మీ ద్వారా మంత్రిగారి దృష్టికి, ముఖ్యంగా ముఖ్యమంత్రిగారి దృష్టికి కూడా తీసుకువెళ్లాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే ఇది ఒక ప్రధానమైన పరిశ్రమ కేంద్రప్రభుత్వ అధీనంలో ఉన్న సంస్థల ద్వారా ఏర్పడే పరిశ్రమ. వెంకటగిరి, శ్రీకాళహస్తి నియోజకవర్గాల పరిధిలో పన్నెండు గ్రామాల ప్రజలు దాదాపు 750ఎకరాల తమ భూములు ఇచ్చారు. బిహెచ్ఇయల్, ఎన్టీపీసీల ద్వారా పరిశ్రమలు ఇక్కడికి వచ్చినట్లైతే అటు శ్రీకాళహస్తి నియోజకవర్గం, ఇటు వెంకటగిరి నియోజకవర్గం అభివృద్ధి చెందుతాయని, వెనుకబడిన ప్రాంతాలలో ఇటువంటి పరిశ్రమ రావాలని నాడు డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కేంద్రప్రభుత్వానికి సూచించిన తరవాత అప్పటి ప్రధానమంత్రి డా.మన్మోహన్‌సింగ్‌గారు వచ్చి దీనికి శంకుస్థాపన చెయ్యడం జరిగింది. ఇది మన్నవరం గ్రామం శ్రీకాళహస్తి నియోజకవర్గంలోది కదా నా పరిధి ఏమిటని తమరు అనుకోవచ్చు. తమ దృష్టికి తీసుకువచ్చే మన్నవరం అనే గ్రామం నా నియోజకవర్గం వెంకటగిరి పట్టణానికి కేవలం రెండు కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇది రూ.6000కోట్లతో ఏర్పాటు చేసే ప్రాజెక్టు. ఈ ప్రాజెక్టు ఇక్కడ వచ్చినట్లైతే దీనివల్ల ప్రత్యక్షంగా 10,000మందికి, పరోక్షంగా దాదాపు 15,000మందికి ఉపాధి అవకాశాలు వచ్చే అవకాశం ఉంది. ఈరోజు ఇటువంటి ప్రాజెక్టు పనులు జరగకుండా కేంద్రప్రభుత్వం నిలిపివేయడం జరిగింది. మంత్రిగారు చెప్పినట్లు గతంలో బాయిలర్స్, జనరేటర్స్, టర్బైన్స్ చెయ్యడానికి అప్పుడు ఉన్న డిమాండ్ ప్రకారం ఈ ప్రాజెక్టుని ఇక్కడికి తీసుకురావాలనే ప్రయత్నం జరిగింది. అయితే ఈరోజు ఈ డిమాండ్ తగ్గడం వల్ల ప్రైస్ ఎస్కలేషన్ వల్ల వాళ్లు ఈ ప్రాజెక్టుని ఆపేసుకుంటున్నారని అన్నారు. కానీ ఈరోజు అది ఎన్టీపీసీ కంట్రోల్‌ల్లోనే ఉంది. ఇది వెంకటగిరి నియోజకవర్గానికి, శ్రీకాళహస్తి నియోజకవర్గానికి అత్యంత ప్రధానమైనది. మా ప్రాంతం మెట్ట ప్రాంతం. అక్కడ అనేక రకాల విద్యాసంస్థలు వస్తున్నా ఆ ప్రాంతంలో చదువుకుని టెక్నాలజీలో అభివృద్ధి చెందిన యువకులకు ఉపాధి అవకాశాలు లేవు. ఎక్కడో సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. అందుకని వాళ్లు ఏమి చేస్తున్నారంటే వేరే ప్రాంతాలకు వెళ్లలేక ఈ వెంకటగిరిలోనో లేక ఈ మన్నవరం గ్రామంలోనో ఉండిపోతున్నారు. ఈరోజు దాదాపు మూడు, నాలుగు వేల ఎకరాల టౌన్‌షిప్స్ అభివృద్ధి చెందింది. అవన్నీ కూడా ఈరోజు క్లోజ్ అయిపోతున్నాయి.

(ఉపసభాపతి అధ్యక్షస్థానం వహించారు)

ఎందుకంటే ఈరోజు ఈ ఫ్యాక్టరీ రాదనే ఆలోచన వచ్చింది కాబట్టి టౌన్‌షిప్స్‌లో ఇళ్లు కట్టే పరిస్థితి లేదు. నేను గౌరవ మంత్రిని కోరేది ఏమంటే దీనిపైన ప్రత్యేక శ్రద్ధ తీసుకోండి. కేంద్రప్రభుత్వంతో మాట్లాడండి. మాట్లాడి ఎన్టీపీసీ గానీ, బిహెచ్ఇయల్ వాళ్లకి అనేక ప్రాజెక్టులు ఉన్నాయి. ఈరోజు టర్బైన్స్, బాయిలర్స్ లేకుంటే జనరేటర్స్ తయారు చేసే యూనిట్ కాకపోతే ప్రత్యామ్నాయంగా వేరే యూనిట్లు ఉన్నాయి.

అయినా ఇక్కడికి తీసుకువచ్చే ప్రయత్నం చెయ్యమని మంత్రిగారిని తమరి ద్వారా కోరుతున్నాను. అదేవిధంగా ఇంకొక విషయం చెప్పాలి. ఈ ప్రాజెక్టు గురించి మన దేశ ఉపరాష్ట్రపతి గౌరవనీయులు శ్రీ ముప్పవరపు వెంకయ్యనాయుడు, కేంద్రమంత్రి పీయూష్‌గోయల్, అనంత్ గంగారామ్ గీతే గార్లతో సమావేశం పెట్టి ఈ ప్రాజెక్టును ఎందుకు నిలిపివేస్తున్నారు? ఎందుకు ఈ ప్రాజెక్టు ముందుకు సాగడం లేదు? రూ.6000కోట్లతో పరిశ్రమ రావాల్సి ఉంటే ఆగిపోతుందని ఉపరాష్ట్రపతిగారు రివ్యూ చేస్తే ఆరోజు కేంద్రప్రభుత్వం నుంచి వచ్చిన మంత్రులు ఇచ్చిన సమాధానం ఏమంటే ఈ ప్రాజెక్టుని మేము నిలిపివేయడం లేదు. వేరే రూపంలో దీనిని తీసుకువస్తున్నాము. తప్పకుండా బిహెచ్‌ఇయల్ ద్వారా కానీ, ఎన్టీపీసీ ద్వారా కానీ కేంద్రప్రభుత్వ సంస్థలతో ఈ ప్రాజెక్టుని మరింత ముందుకు తీసుకువెళ్లి కొత్త యూనిట్లు తేవడానికి మేము ఆలోచన చేస్తున్నామని ఉపరాష్ట్రపతిగారి రివ్యూలో చెప్పడం జరిగింది. దానికి నేను ఈరోజు మంత్రి గారిని, ముఖ్యమంత్రిగారిని కోరేది కేంద్రప్రభుత్వంతో మీకున్న సంబంధాలను మరింత మెరుగుపడే విధంగా, ఆ కేంద్రప్రభుత్వ మంత్రులతో, ప్రభుత్వ శాఖలతో మాట్లాడి ఈ ప్రాంతంలో వచ్చిన అతి పెద్ద పరిశ్రమని మళ్లీ తీసుకురావాలి. ఇదే కాకపోతే ఇంకొక రకంగా తీసుకువచ్చి అక్కడ ఏర్పాటు చెయ్యవలసిన అవసరం ఉంది. ఏర్పేడు నుంచి వెంకటగిరి లోపల కేంద్రవిద్యా సంస్థ ఐఐటి వచ్చింది. అలాగే వెంకటగిరిలో ఈరోజు హ్యాండ్‌లూమ్ టెక్నాలజీ వచ్చింది. సెంట్రల్ స్కూల్స్ వచ్చాయి. కస్తుర్బాగాంధీ విద్యాలయాలు వచ్చాయి. ఈరోజు ఏదైనా పెద్ద పరిశ్రమ అక్కడ ఏర్పడితే తప్ప ఆ ప్రాంత ప్రజలకు, యువతకు ఉపాధి అవకాశాలు రావని తమరి ద్వారా ఈ ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తూ, గౌరవ మంత్రి గారి దృష్టికి తీసుకువస్తూ నేను కోరేది ఒక్కటే ఇలాంటి సంస్థను మరొక రూపకంగా అయినా ఈ వెంకటగిరి ప్రాంతంలో, ఈ మన్నవరంలో భూములు కూడా ఇవ్వడం జరిగింది. కాబట్టి భూములు కూడా ఈరోజు వాళ్ల కంట్రోల్‌లోనే ఉన్నాయి. ప్రత్యేకంగా అధికారులను పెట్టి దీనికి సంబంధించిన పరిశ్రమలను తీసుకురాగలిగితే తప్పనిసరిగా ఆ ప్రాంతంలో నిరుద్యోగ యువతికు, శ్రీకాళహస్తి ప్రాంతంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు వస్తాయి. వాళ్లకు మంచి భవిష్యత్తు ఇచ్చిన వాళ్లమవుతామని దానిమీద మంత్రిగారు తీసుకునే చర్యల గురించి చెప్పాల్సిందిగా మీద్వారా గౌరవమంత్రిని కోరుతున్నాను.

ఉ.11.10

శ్రీ మేకపాటి గౌతం రెడ్డి (SRI MEKAPATI GOUTHAM REDDY): అధ్యక్షా, పెద్దలు రామనారాయణరెడ్డిగారు చెప్పినట్లు మాకూ వెంకటగిరితో సంబంధాలున్నాయి. మేం కూడా మెట్టప్రాంత వాసులమే. NTPC-BHEL is basically focussing on thermal projects. NTPC is a generator and BHEL is a manufacturer. As he said, we can also look at alternative proposals. We are extending the electronic manufacturing clusters in Srikalahasti Zone. We are getting more electronics, assembling units. Recently, we have negotiated with one of the companies and setting up one big manufacturing facility. EMC-1 and EMC-2 are completed and we are extending EMC-3 also. There are other strengths, particularly in Venkatagiri. It is historically known for traditional

fabrics and handlooms. We can look at Cluster development for apparels and garments factory. As well as, if the NTPC is not going to extend any facilities in this land, we will surely appeal to the Government of India to take back this land. Because NTPC also has a facility to manufacture solar panels. We will also take it up with the NTPC people, so that, they can bring the solar panels manufacturing here. If they are unable to do so, we have access to take back this land and give this land to alternative development like cluster development for Handlooms and Apparel Parks or we can create new electronic clusters. బిజినెస్ మాడ్యూల్స్ రోజురోజుకూ మారుతున్నాయి. Definitely, we are going to look at the latest modules of business which are available today and which are feasible for the local conditions of the market. ముఖ్యమంత్రిగారు కూడా మనం తప్పనిసరిగా వెనుకబడిన ప్రాంతాలలో అభివృద్ధి పనులు చేపట్టాలని ఆదేశించారు. Certainly, we will take up this with the Government of India and do the needful things.

MR.DEPUTY SPEAKER: S.N.Q No.93(40-A) are postponed at the request of the Member. Remaining questions are deemed to have been answered.

SELECTION OF BENEFICIARIES FOR HOUSE SITES IN THE STATE

L.A.Q.NO.481 (35)

Notice given by – Sri Nimmakayala China Rajappa, Dr.Nimmala Rama Naidu, Sri Atchannaidu Kinjarapu, Sri Gorantla Butchaiah Chowdary, Sri Anagani Satya Prasad, Sri Karanam Balarama Krishna Murty, M.L.A's

Will the Hon'ble Deputy Chief Minister (Revenue, Registration and Stamps) be pleased to state:

(a) Whether the Government has noticed that discrimination took place in selection of beneficiaries for house sites in the State;

(b) If so, the guidelines followed for selection of beneficiaries for house sites; and

(c) The action taken by the Government in this matter?

HON'BLE DEPUTY CHIEF MINISTER (REVENUE, REGISTRATION & STAMPS) (SRI PILLI SUBHASH CHANDRA BOSE):

(a) No, Sir.

(b) The policy guidelines have been issued in G.O.Ms.No.367, Revenue (Assn.I) Department, dated 19.08.2019 & G.O.Ms.No.488, Revenue (Assn.I) Department, dated 02.12.2019 are followed for selection of beneficiaries for house sites.

(c) So far 22.65 lakhs beneficiaries have been identified across the State.

TAMPERING OF SURVEY NUMBERS

L.A.Q.NO.610 (36)

Notice given by – Sri Kunduru Nagarjuna Reddy, M.L.A.

Will the Hon'ble Deputy Chief Minister (Revenue, Registration and Stamps) be pleased to state :

(a) Whether it is a fact that tampering of Revenue Land Survey Numbers from the Software have taken place in the State;

(b) If so, the action taken thereon;

(c) Whether it is also a fact that farmers are suffering a lot to get agricultural loan by this tampering issue; and

(d) The action taken by the Government to resolve the issue.

HON'BLE DEPUTY CHIEF MINISTER (REVENUE, REGISTRATION & STAMPS) (SRI PILLI SUBHASH CHANDRA BOSE):

(a) Yes, Sir.

(b) Disciplinary action is initiated against concerned officials.

(c) No, sir, as the tampering done is immediately revoked.

(d) Additional security features are being introduced.

PRICES FOR AGRICULTURAL PRODUCE

L.A.Q.NO.530 (37)

Notice given by - Sri Karanam Balarama Krishna Murthy, Dr. Nimmala Rama Naidu, Dr. Dola Sree Bala Veeranjaneya Swamy, Sri Anagani Satya Prasad, Sri Nimmakayala China Rajappa, M.L.As.

Will the Hon'ble Minister for Animal Husbandry, Fisheries and Marketing be pleased to state:

(a) Whether the Government have noticed that farmers are facing hardships due to low selling price of Groundnut, Turmeric and other Agricultural Produce in the State; and

(b) If so, the action taken by the Government in this matter?

HON'BLE MINISTER FOR ANIMAL HUSBANDRY, FISHERIES AND MARKETING (SRI MOPIDEVI VENKATA RAMANA):

(a) No, Sir.

(b) Does not arise.

DUMPING YARD IN CHITTOOR TOWN

L.A.Q.NO.420 (38)

Notice given by - Sri Arani Sreenivasulu, M.L.A.

Will the Hon'ble Minister for Municipal Administration and Urban Development be pleased to state.

(a) Whether there is any proposal with the Government to shift the dumping yard located at Santhapeta in Chittoor Town to the outskirts as people are facing a lot of health problems; and

(b) If so, the time by which it will be shifted?

HON'BLE MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT (SRI ARANI SREENIVASULU):

(a) Yes, Sir.

(b) After development of infrastructure, the dumping yard will be shifted in the next 3 years to come.

WAGES TO SANITARY WORKERS AND SWEEPERS

L.A.Q.NO.388 (39)

Notice given by - Dr. Nimmala Rama Naidu, M.L.A.

Will the Hon'ble Deputy Chief Minister (Health, Medical & Family Welfare) be pleased to state.

(a) Whether it is a fact that wages are not being paid to the Sanitary Workers and Sweepers working in Government Hospitals befitting to their work;

(b) Whether there is any proposal to pay wages to them on par with that of the Municipal Sanitary Workers; and

(c) If so, the time by which their wages will be enhanced?

HON'BLE DEPUTY CHIEF MINISTER (HEALTH, MEDICAL & FAMILY WELFARE) (SRI ALLA KALI KRISHNA SRINIVAS) (ALLA NANI):

(a) It was felt by the Present Government that sanitary workers working in various Government Hospitals are not being paid adequately.

(b) No, Sir. Government have decided to enhance the wages up to Rs.16,000/- per month to the Sanitation/Contingent Workers (doing sanitation in PHCs) working in Teaching Hospitals, District Hospitals & Area Hospitals, CHCs and PHCs vide G.O.Rt.No.549, HM & FW (H2) Dept., Dt:26.10.2019.

(c) The said enhancement of wages would be w.e.f. 1st January, 2020.

MOUs SIGNED BY AP ECONOMIC DEVELOPMENT BOARD

L.A.Q.NO.701 (40)

Notice given by - Sri Bhumana Karunakar Reddy, M. L. A.

Will the Minister for industries & Commerce be pleased to state :

(a) The number of Memorandum of Understandings (MoUs) signed by AP Economic Development Board (APEDB) (from June 2014 to April 2019);

(b) The number of companies commenced work after signing MoUs; and

(c) The details of companies which signed MoUs have been allotted lands?

HON'BLE MINISTER FOR INDUSTRIES & COMMERCE (SRI MEKAPATI GOUTHAM REDDY):

(a) 229

(b) & (c) 42 Companies has been allocated land and of these 32 companies commenced work. Details of the companies allotted land is appended as Annexure-I.

Annexure - I
The details of companies which signed MoU with APEDB and allotted lands by different Agencies

S.No	Project Name	Sector	Stage of the Project (R4 to G1)
1	Decathlon Sports India Limited	Retail	G1
2	Podar Schools	School Education	G1
3	Lixil India Sanitaryware Pvt Ltd.	Manufacturing- Construction & Building Materials	G1
4	Sentini Flo Pipes	Manufacturing- Construction & Building Materials	G1
5	Nisha Designs (Garmenting unit 1 - Gorantla)	Textiles and Apparel	G1
6	Daeha	Automobile	G1
7	Paper Mache Stationery	General Manufacturing	G1
8	India Game Development Challenge APEDB-APSSDC – SRM- KAMK MoA	Education, Skill & Employability	G1
9	Toray Industries (India) Pvt Ltd	Textiles and Apparel	G2
10	UNESCO-MGIEP	Education, Skill & Employability	G2
11	Rockman Industries	Automobile	G2
12	USG Boral	Manufacturing- Construction & Building Materials	G2
13	China Electronics Technology Group Corporation (CETC)	Electronics	G3
14	Allastir Private Limited	Pharma and Biotech	G3
15	Elite Hospitals	Healthcare	G3
16	PVS Group (Srikakulam)	Healthcare	G3
17	Royal general Industries LLP	Construction & Building Materials	G3
18	Iowa State University	Food Processing	G4
19	The Seed Science Center of Iowa State University	Food Processing	G4
20	Saint Gobain	Construction & Building Materials	G4
21	Neopharma LLC	Pharma and Biotech	G4
22	AOV Exports Pvt Ltd	Food Processing	G4
23	THK	General Manufacturing	G4
24	Kala Jyothi Process Private Limited	General Manufacturing	G4
25	Daiki Aluminium Industries	General Manufacturing	G4
26	PVS Group Ranasthalam	Healthcare	G4
27	Sarvani Labs	Pharma and Biotech	G4
28	Daiwik Hotels	Tourism	G4
29	Aquamax	Construction & Building Materials	G4
30	Excel Industries	Pharma and Biotech	G4
31	JC Graphics	General Manufacturing	G4
32	JR Silk Sarees Pvt Ltd	Textiles and Apparel	G4
33	NSL Mining	General Manufacturing	Y
34	Moham Infra Private Limited	Infra & Logistics	Y
35	ZTT	Electronics	Y
36	Pidilite	Chemicals	R2
37	Karvy Data management services	IT/ITeS	R2
38	JRG Automotive	Automobile	R2
39	Anchor Electricals	Electronics	R2
40	Vajra Hospitality - Krishna	Healthcare	R2
41	Godavari University	Education Skill & Employability	R2
42	Tecchren Batteries Private Limited	Electronics	R2

* Stages - R4 - APR to be submitted
R3 - Govt_ land sought but not allocated
R2 - Land allotted and approval in progress
R1 - Land in possession and approvals granted
Y - Ready for foundation stone
G4 - Civil works commenced
G3 - Machinery erected
G2 -Trail production
G1 - Gone into production

MR.DEPUTY SPEAKER: Now, let us take up Adjournment Motion.

వాయిదా తీర్మానం

అసెంబ్లీ ప్రత్యక్ష ప్రసారాలను ఈటీవీ 2, ఆంధ్రజ్యోతి, టీవీ5 ఛానళ్ల ద్వారా ప్రసారం చేయవద్దని నిషేధించడం మరియు ప్రభుత్వం విడుదల చేసిన జీవో నం.2430 రద్దుచేయాలని శ్రీ మంతెన రామరాజు తదితరులు ఇచ్చిన వాయిదా తీర్మానం తిరస్కరించడమైనది.

The House is adjourned for tea-break.

(The House then adjourned at 11-12 A.M.)

మ.**12.10**

(విరామానంతరం సభ తిరిగి మ.12.14 గం.లకు సమావేశమైంది
గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU) (మైకు లేకుండా): సార్, వాయిదా తీర్మానం ఇచ్చాము చదవండి.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): డెప్యూటీ స్పీకర్ గారు చదివారు. What he said, the same thing I am also saying.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU) (మైకు లేకుండా): ఏ రూపంలో వచ్చినా మీరు మమ్మల్ని చూడటం లేదు.

MR.SPEAKER: Now, we will take up Government Bills.

GOVERNMENT BILLS

1. THE ANDHRA PRADESH CHARITABLE AND HINDU RELIGIOUS INSTITUTIONS AND ENDOWMENTS (SECOND AMENDMENT) BILL, 2019 (L.A. BILL NO.41 OF 2019)

I shall now request the Minister for Endowments to move the motion for taking into consideration of the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Second Amendment) Bill, 2019.

SRI VELLAMPALLI SRINIVASA RAO (MINISTER FOR ENDOWMENTS): Sir, I beg to move:

"That the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Second Amendment) Bill, 2019 be taken into consideration."

MR.SPEAKER: Motion moved. Now, Minister will explain the salient features of the Bill.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU): అధ్యక్షా, మాకు ఒక అర నిమిషం సమయం ఇవ్వండి. మేము నిరసన తెలియచేసి వాకౌట్ చేసి వెళ్లిపోతాము.

శ్రీ వెల్లంపల్లి శ్రీనివాసరావు (SRI VELLAMPALLI SRINIVASA RAO): అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ ధార్మిక మరియు హిందూ మత సంస్థల మరియు ఎండోమెంట్ల చట్టము, 1987లోని 96(1) పరిచ్ఛేధము ప్రకారం తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డులో పందొమ్మిది మందికి మించకుండా సభ్యులు ఉండేవారు. ప్రభుత్వం, టిటిడి బోర్డు సభ్యుల సంఖ్యను పరిశీలించి బోర్డు వ్యవహారములను మరింత సమర్ధవంతంగా నిర్వహించుటకు తమ వంతు సహకారమును సమకూర్చే సరైన ప్రతినిధులతో కూడిన వ్యక్తులకు తగినంత మందిని నియమించవలసిన అవసరమున్నదని ఇప్పుడు భావించింది. ఆ ప్రకారంగా, ఆంధ్రప్రదేశ్ ధార్మిక మరియు హిందూమత సంస్థల మరియు ఎండోమెంట్ల చట్టము, 1987 (1987 లో 30వ ఆంధ్రప్రదేశ్ చట్టము)ను తగు విధముగా సవరించడానికి ప్రభుత్వము నిర్ణయించడమైనది. శాసనమండలి ప్రోరోగ్ చేయబడి, అప్పట్లో సమావేశములో లేనందుననూ మరియు పై నిర్ణయమును వెంటనే అమలు పరచవలెనని నిర్ణయించబడినందుననూ గవర్నరు, ఆంధ్రప్రదేశ్ ధార్మిక మరియు హిందూమత సంస్థల మరియు ఎండోమెంట్ల (సవరణ) అధ్యాదేశము, 2019 (2019లో 4వ ఆంధ్రప్రదేశ్ అధ్యాదేశము) ను 2019 సెప్టెంబరు, 11వ తేదీన జారీ చేయడం జరిగింది.

MR.SPEAKER: The question is:

"That the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Second amendment) Bill, 2019 be taken into consideration."

(PAUSE)

The motion was adopted and the Bill was Considered.

MR.SPEAKER: I shall now put the clauses to vote. There are no amendments to Clause 2 and 3, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clause 2 and 3, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The motion was adopted and Clause 2 and 3, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR.SPEAKER: I shall now request the Minister for Endowments to move the motion for passing the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Second amendment) Bill, 2019.

SRI VELLAMPALLI SRINIVASA RAO (MINISTER FOR ENDOWMENTS): Sir, I beg to move:

"That the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Second Amendment) Bill, 2019 be passed."

MR.SPEAKER: Motion moved.

Now, the question is:

"That the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Second amendment) Bill, 2019 be passed."

(PAUSE)

The motion was adopted and the Bill was Passed.

(టిడిపి సభ్యులు పోడియం వద్దకు వచ్చి 2430 జీ.ఓ.ను రద్దు చేయాలి, మీడియాకు సంకెళ్లు తొలగించాలి, మీడియాపై ఆంక్షలు ఎత్తివేయాలి, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి అని నినాదాలు చేయసాగారు)

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU) (పోడియం వద్ద): సార్, జీ.ఓను రద్దు చేయనందుకు నిరసనగా ఈ సభ నుంచి వాకౌట్ చేసి వెళ్లిపోతున్నాము.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు)

2. THE ANDHRA PRADESH EXCISE (AMENDMENT) BILL, 2019. (L.A. BILL NO.42 OF 2019).

MR.SPEAKER: I shall now request the Deputy Chief Minister (Excise & Commercial Taxes) to move the motion for taking into consideration the Andhra Pradesh Excise (Amendment) Bill, 2019.

SRI KALATTUR NARAYANASWAMY (DEPUTY CHIEF MINISTER (EXCISE & COMMERCIAL TAXES): Sir, I beg to move:

"That the Andhra Pradesh Excise (Amendment) Bill, 2019 be taken into consideration."

MR.SPEAKER: Motion moved. Now, discussion on the Bill.

శ్రీ కలత్తూర్ నారాయణస్వామి (SRI KALATTUR NARAYANASWAMY): ఆంధ్రప్రదేశ్ ఆబ్కారీ చట్టము, 1968 యొక్క 22వ పరిచ్ఛేదమును సవరిస్తూ ఆంధ్రప్రదేశ్ ఆబ్కారీ చట్టము, 2019 చేయడానికి ఉద్దేశాలు, కారణాలు. దశల వారీగా మద్యపాన నిషేధములో భాగంగా నూతన మద్య విధానము ప్రకారము షాపులను ఏపీఎస్‌బీసీఎల్ ద్వారా నడిపేందుకు ప్రస్తుతం ఉన్న షాపుల సంఖ్యను 20 శాతం అనగా 4380 నుండి 3500 వరకు తగ్గించడం జరిగింది. ఏపీఎస్‌బీసీఎల్ ద్వారా తేది.01.10.2019 నుండి షాపులు నిలిపిన విధానాన్ని నూతన మద్య విధానాన్ని రూపొందించడం

జరిగింది. ప్రస్తుతము 3451 షాపులున్నాయి. గతంలో ప్రైవేటు వ్యాపారస్తులకు మద్యం అమ్మకాల ద్వారా పది శాతం మార్జిన్ ఇచ్చేవారు.

మ.**12.20**

ఇప్పుడు ఏపీఎస్‌పీసిఎల్ ద్వారా షాపుల నిర్వహణ కోసం అయ్యే ఖర్చును 4 శాతం కేటాయించడమైనది. మిగిలిన 6 శాతం ప్రభుత్వ శాఖలో పడే విధంగా రీటైల్ ఎక్సైజ్ ట్యాక్స్‌ను విధించడం జరిగింది. అడిషనల్ రీటైల్ ట్యాక్స్ రూపంలో అన్ని రకాల మద్యం బాటిల్స్ పై మద్యం ధరలను పెంచడం జరిగింది.

MR.SPEAKER: The question is:

"That the Andhra Pradesh Excise (Amendment) Bill, 2019 be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill was Considered.

MR.SPEAKER: I shall now put the clauses to vote. There are no amendments to Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR.SPEAKER: I shall now request the Deputy Chief Minister (Excise & Commercial Taxes) to move the motion for passing the Andhra Pradesh Excise (Amendment) Bill, 2019.

SRI K. NARAYANA SWAMY (DEPUTY CHIEF MINISTER (EXCISE & COMMERCIAL TAXES)): Sir, I beg to move:

"That the Andhra Pradesh Excise (Amendment) Bill, 2019 be passed."

MR.SPEAKER: Motion moved.

Now, the question is:

"That the Andhra Pradesh Excise (Amendment) Bill, 2019 be passed."

(PAUSE)

The Motion was adopted and the Bill was Passed.

3. THE ANDHRA PRADESH SCHOOL EDUCATION REGULATORY AND MONITORING COMMISSION (AMENDMENT) BILL, 2019 (L.A. BILL NO.43 OF 2019).

MR.SPEAKER: I shall now request the Minister for Education to move the motion for taking into consideration the Andhra Pradesh School Education Regulatory and Monitoring Commission (Amendment) Bill, 2019.

DR. AUDIMULAPU SURESH (MINISTER FOR EDUCATION): Sir, I beg to move:

"That the Andhra Pradesh School Education Regulatory and Monitoring Commission (Amendment) Bill, 2019 be taken into consideration."

MR.SPEAKER: Motion moved. Now, discussion on the Bill.

డా. ఆదిమూలపు సురేశ్ (DR. AUDIMULAPU SURESH): అధ్యక్షా ఈ సభ ద్వారానే మనం కొంత కాలం క్రితం ఒక చట్టాన్ని చేసుకున్నాము. ఆంధ్రప్రదేశ్ స్కూల్ ఎడ్యుకేషన్ రెగ్యులేటరీ అండ్ మానిటరింగ్ కమీషన్ చట్టాన్ని చేసుకోవడం జరిగింది. ఆ చట్టంలో స్కూల్ ఎడ్యుకేషన్ వరకు అంటే 1 to 10 తరగతుల వరకు దాని నియంత్రణ, పర్యవేక్షణ ఈ రెండు అంశాలను గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వాలు ఈ స్కూళ్ల నియంత్రణలో పూర్తిగా ప్రైవేటు యాజమాన్యాలు నడుపుతున్న స్కూల్స్‌కి ఉన్న టర్మ్స్ అండ్ కండీషన్స్‌ని ఆ యొక్క విలువలను, ఆ స్టాఫింగ్ ప్యాటర్న్‌ను పూర్తిగా మర్చిపోయిన నేపథ్యంలో, ఈ రోజు గౌరవ ముఖ్యమంత్రి గారు వీటిని నియంత్రించాలని ఎలక్షన్ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా, ఒక రెగ్యులేటరీ కమీషన్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈరోజు మనం ఈ అమెండ్‌మెంట్ బిల్‌లో జూనియర్ కాలేజీలు, ప్రధానంగా ఈ రాష్ట్రంలో విద్యార్థులను తల్లిదండ్రులను ఈ యొక్క కార్పోరేటీకరణ అండ్ కమర్షియలైజేషన్ ద్వారా విద్యను లాభదాయకంగా, వ్యాపారంగా చేస్తూ ఎంసెట్ అని ఐఐటి అని నీట్ అని రకరకాల కోచింగ్‌ల పేరుతో అభ్యర్థుల నుంచి అబ్-నార్మల్‌గా ఫీజులను వసూలు చేస్తూ గత పాలకులు వాళ్ల క్యాబినెట్‌లో ఉన్న మంత్రులు కానివ్వండి, వారికి సంబంధించిన బంధువులు కానివ్వండి, ఈ విద్యా సంస్థలను ఇబ్బడిముబ్బడిగా పెంచేసిన వైనాన్ని మేము గుర్తించడం జరిగింది. ఈ ప్రభుత్వ జూనియర్ కళాశాలలు కార్పోరేటీకరణ సంస్కృతి వలన విపరీతంగా నష్టపోతూ, ముఖ్యంగా ఎవరైతే విద్యార్థులు ఇంటర్మీడియట్ చదువుతున్నారో వారి మైన్డ్‌సెట్‌ని పూర్తిగా ఈ కార్పోరేట్ కళాశాలల దయదాక్షిణ్యాల మీద ఒదిలేసిన నేపథ్యంలో, ఈ రోజు ఈ జూనియర్ కళాశాలలను నియంత్రించాలి, వీటి మీద పర్యవేక్షణ జరపాలని ముఖ్యమంత్రిగారు ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఎందుకంటే రాష్ట్రంలో 13 జిల్లాలకు గాను 3,339 జూనియర్ కళాశాలలు ఉన్నాయి. The extent of Private Managements in this share is almost 2014 Private Junior Colleges ఉన్నాయి. There are 471 Government Junior Colleges, 124 Aided Colleges. అంటే ప్రధానంగా జూనియర్ కళాశాలల్లో మేజర్ షేర్ ప్రైవేటు మేనేజ్‌మెంటు దగ్గర

ఉన్న నేపథ్యంలో, ఈ ప్రైవేటు జూనియర్ కళాశాలలు రకరకాలుగా ఫీజులను వసూలు చేస్తున్న నేపథ్యం. లక్షా, లక్షన్నర, రెండున్నర లక్షలు, మూడు లక్షలు ఎంతకైనా పోతున్నాయి. దానికి కారణం ఎంసెట్ కోచింగ్ అని, ఐఐటి కోచింగ్ అని, నీట్ అని ఇలా రకరకాలుగా బోర్డులను పెట్టి, ఆ బోర్డులను కూడా స్టాండర్డ్ ప్యాటర్న్‌లో పెట్టకపోవడాన్ని ప్రభుత్వం గుర్తించింది. గౌరవ ముఖ్యమంత్రి గారు ఫస్ట్ వాటి మీద దృష్టి పెట్టి ఆ బోర్డులన్నీ పీకించడం జరిగింది. మొత్తం ఆ బోర్డులన్నీ పీకించేసి ఈరోజు ఒక స్టాండర్డ్ ప్రొఫార్మాను చేయమని చెప్పారు. ఈ రాష్ట్రంలో జూనియర్ కళాశాలలు ఒక స్టాండర్డ్ ప్యాటర్న్‌లో బోర్డు పెట్టాలి. మీరు ఆ కళాశాలను ఎప్పుడు ఏర్పాటు చేశారో దానిని స్థాపించిన సంవత్సరం, ఏ ఏ శాంక్షన్డ్ కోర్సులను నిర్వహిస్తున్నారో వాటి వివరాలను, లొకేషన్ ఏమిటి, ప్రభుత్వం ఇచ్చిన కోడ్ ఏమిటి, ఇది ముందుగా మేము యాడ్ చేయడం జరిగింది. తర్వాత వాటిని నియంత్రించే ప్రక్రియను ప్రభుత్వం ఒక స్టాట్యూటరీ కమీషన్ ద్వారా ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ స్కూల్ ఎడ్యుకేషన్ రెగ్యులేటరీ అండ్ మానిటరింగ్ కమీషన్ 2019 చట్టాన్ని చేసుకోవడం జరిగింది. దానికొక రిటైర్డ్ హైకోర్టు జడ్జీ, జస్టిస్ కాంతారావు గారి సారథ్యంలో 11 మంది సభ్యులను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. కమీషన్ వారి కార్యకలాపాలను ప్రారంభించడం కూడా జరిగింది. రాబోయే రోజుల్లో ఖచ్చితంగా గుణాత్మకమైన మార్పులు కనిపిస్తాయి. కమీషన్ పరిధిలోకి ఈరోజు జూనియర్ కళాశాలలను కూడా తీసుకురావాలని గౌరవ ముఖ్యమంత్రి గారు క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకున్నప్పుడు, అప్పుడు శాసన మండలి ప్రొరోగ్ చేయబడి ఆ సమావేశాలు లేనందున, వెంటనే "ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్య క్రమబద్ధీకరణ మరియు పర్యవేక్షణ" ఒక ఆర్డినెన్స్‌ని అక్టోబర్ 30వ తేదీన తీసుకురావడం జరిగింది. అది కూడా సభ దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ రోజు ఆ ఆర్డినెన్స్‌కి బదులు ఈ అమెండ్‌మెంటు బిల్లును సవరణ చేస్తూ ఈ స్కూల్స్ ఏవైతే ఉన్నాయో ఆ స్కూల్స్‌తోబాటు దీని యొక్క పరిధిని విస్తరిస్తూ జూనియర్ కళాశాలలను కూడా ఈ రెగ్యులేటరీ పరిధిలోకి తీసుకొచ్చాము. ఎందుకంటే గత ప్రభుత్వంలో వాళ్లు చెప్పారు. మేము బ్రాండ్ అంబాసిడర్లమని, మేము ఈ రోజు కార్పోరేటీకరణకు, ప్రైవేటీకరణకు బ్రాండ్ అంబాసిడర్ అంటే కరెక్టే, దాని వల్లనే ఈ రోజు విద్యా వ్యవస్థ ఈ విధంగా నాశనమైయ్యింది. ఈరోజు విద్యా రంగాన్ని ఒక వ్యాపారంగా చూస్తూ ఈ యొక్క బ్రాండ్ అంబాసిడర్‌గా కోర్పోరేటైజేషన్, Commercialization అని చెప్పి దీనికి అంట కట్టడం జరిగింది. We would like to address this problem and our Hon'ble Chief Minister wants to address this problem very strongly. అందులో భాగంగానే ఈరోజు ఈ చట్టాన్ని పటిష్టం చేస్తూ ఈ జూనియర్ కళాశాలలను కూడా దీని పరిధిలోకి తీసుకురావడం జరిగింది. ఖచ్చితంగా రాబోయే రోజుల్లో ఈ జూనియర్ కళాశాలలను మరింత మెరుగుపరిచే దిశలో మరీ ముఖ్యంగా ఈ విద్యా హక్కు చట్టం ఏదైతే ఉందో, ఆ విద్యా హక్కు చట్ట ప్రకారం ప్రైవేటు పాఠశాలల్లో పేద విద్యార్థులకు ఉచితంగా 25 శాతం సీట్లను కేటాయించాలన్నారు. అది ఎక్కడ పాటించారు?

కాబట్టి వీటన్నింటినీ దీని పరిధిలోకి తీసుకొస్తూ ఉపాధ్యాయుల స్థితిగతులను మెరుగుపరచడం కానివ్వండి, ప్రమాణాలను పెంచడం కానివ్వండి, మనం ఇచ్చిన సిలబస్ ఒకటి వాళ్లు ఫాలో అవుతున్న

సిలబస్ ఒకటి. వాళ్లేదో నీట్, ఐఐటి, అనే కోచింగుల పేరుతో విపరీతంగా పుస్తకాలను ప్రింట్ చేసి, ఎక్కడా లేని విధంగా ధరలను నిర్ణయించి పుస్తకాలను అమ్ముకుంటూ వాటి మీద కూడా వ్యాపారం చేస్తున్న నేపథ్యంలో విద్యా ప్రమాణాలను పెంచాలి. అది ప్రధానమైన అంశం. ఎలక్షన్ మేనిఫెస్టోలో కూడా చెప్పడం జరిగింది. అట్లాగే ఉపాధ్యాయుల స్థితిగతులను మెరుగుపరచడం కానివ్వండి, రెగ్యులేషన్ అండ్ మానిటరింగ్ ఆఫ్ ఫీజ్, ముఖ్యంగా ఫీజులు వీటన్నింటినీ పటిష్టంగా అమలు చేస్తున్నాము. గత ఆరు నెలలుగా విద్యా వ్యవస్థలో వస్తున్న మార్పులను మీరు చూస్తున్నారు. కాబట్టి ఈ బిల్లును ఆమోదించాల్సిందిగా తమరి ద్వారా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

MR.SPEAKER: The question is:

"That the Andhra Pradesh School Education Regulatory and Monitoring Commission (Amendment) Bill, 2019 be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill was Considered.

MR.SPEAKER: I shall now put the clauses to vote. There are no amendments to Clauses 2 to 5, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clauses 2 to 5, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clauses 2 to 5, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR. SPEAKER: I shall now request the Minister for Education to move the motion for passing the Andhra Pradesh School Education Regulatory and Monitoring Commission (Amendment) Bill, 2019.

మ.**12.30**

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU) : (మైకు లేకుండా, తమ స్థానంలో కూర్చొని) డిస్కస్ చెయ్యాలి కదా అధ్యక్షా అన్నారు.

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి (SRI ANAM RAMANARAYANA REDDY): అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రభుత్వ బిల్లుపై అవుననో కాదనో అనాలి. ఎస్ అనో నో అనో అనకుండా ఇప్పుడు చర్చకు తీసుకు రావాలి అంటున్నారు. ఏమి పద్ధతులు సార్ ఇవి. కనీసం నో అని అనమనండి. ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లు బాగ లేదు నేను ఒప్పుకోవడం లేదు అనమనండి. లేదా అందరితోపాటు ఎస్ అయ్యా నేను ప్రభుత్వ బిల్లుకు మద్దతు ఇస్తున్నానని చెప్పమనండి. ఇది చెప్పలేక, అది చెప్పకపోతే ఏమి చర్చిస్తారు సార్.

DR. AUDIMULAPU SURESH (MINISTER FOR EDUCATION): Sir, I beg to move:

"That the Andhra Pradesh School Education Regulatory and Monitoring Commission (Amendment) Bill, 2019 be passed."

MR.SPEAKER: Motion moved.

Now, the question is:

"That the Andhra Pradesh School Education Regulatory and Monitoring Commission (Amendment) Bill, 2019 be passed."

(PAUSE)

The Motion was adopted and the Bill was Passed.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): అచ్చెన్నాయుడు గారూ మీరు సభలో ఉన్నట్లా, వాకౌట్‌లో ఉన్నట్లా ? క్లారిఫికేషన్ కావాలి.

(సభలో నవ్వులు)

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU) : (మైకు లేకుండా, తమ స్థానంలో కూర్చొని) ఏదైనా అవకాశం ఇవ్వండి సార్ అన్నారు.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): మీరు వాకౌట్ చేశారు, ప్రస్తుతం సభలో ఉన్నారు. వివరణ కోసమే అడిగాను. అది రిజెక్ట్ చేశాం. That is ruled out by the Deputy Speaker. దానికోసం అయితే No need to talk here. మీరు సభలో ఉన్నట్లా , వాకౌట్‌లో ఉన్నట్లా అని వివరణ అడిగాను.

Now, Short Discussion on "English Medium – Its Need – Nadu Nedu". Minister for Education.

డా. ఆదిమూలపు సురేశ్ (DR.AUDIMULAPU SURESH):

ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ఆంగ్ల మాధ్యమం ఆవశ్యకత – నాడు నేడు – అనే

అంశంపై స్వల్ప వ్యవధి చర్చ

- భారత రత్న డా. బాబా సాహెబ్ అంబేద్కర్ ఆంగ్లాన్ని సింహం పాలతో పోల్చుతూ దానిని త్రాగిన వారు బలవంతులవుతారని తెలిపారు. నేడు ఆంగ్ల భాషను నేర్చుకోవడం కీలకంగా మారినందున ఆయన మాటలు భవిష్యవాణి అని కాలం రుజువు చేసింది.
- ఆంగ్లం ప్రపంచ భాషగా మారింది. ఇది జీవనోపాధుల భాష. ఇది కంప్యూటర్ల భాష, ప్రపంచవ్యాప్తంగా వ్యాపార భాష, శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన భాష, అంతర్జాలంలో అత్యున్నత భాష, ప్రపంచం మాట్లాడే భాషగా ఉంది.
- 21 శతాబ్దం కోసం మన విద్యార్థులను సన్నద్ధం చేయడానికి, ఆంగ్ల భాష ప్రావీణ్యత అత్యవసరం. నూతన భాషను నేర్చుకునే సామర్థ్యం వయస్సురీత్యా బాగా తగ్గిపోతున్నదని ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయ అధ్యయనం వెల్లడించినందున ఆంగ్ల భాషను చిన్న వయస్సులోనే ప్రవేశపెట్టడం ద్వారా భాషను నేర్చుకునే సామర్థ్యాన్ని మరింత పెంచుకోవడానికి సహాయపడుతుంది.
- కావున, పాఠశాల స్థాయిలోనే ఆంగ్ల మాధ్యమంలో పిల్లలకు విద్యను అందించాలని తల్లిదండ్రులు ఆశిస్తున్నారు. ఉత్తరప్రదేశ్ ఉత్తర ప్రాంతంలోని బంకా గ్రామంలో దళితులు ఒక దేవాలయాన్ని నిర్మించి ఆంగ్ల దేవతను నల్ల గ్రానైట్ రాయితో ఏర్పాటు చేయడం అంతగా ఆశ్చర్యాన్ని కలిగించదు.
- గతంలో ఈ అంశాన్ని ప్రభుత్వం పరిష్కరించనందున, ప్రైవేటు రంగం తల్లిదండ్రుల ఆశలను దోచుకోవడం ప్రారంభించింది. రాష్ట్రంలో లెక్కలేనన్ని ప్రైవేటు సంస్థలు పుట్టగొడుగులుగా పుట్టుకురావడమే ఇందుకు తార్కాణం.

ప్రధాన సమస్యలు :

- ప్రైవేటు పాఠశాలలలో ఆంగ్ల మాధ్యమంలో నమోదైన విశేషమైన వృద్ధి పాఠశాల విద్యా స్థాయి నుండే ఆంగ్ల మాధ్యమ విద్యకు పిల్లలను పంపాలనే గ్రామీణ సమాజంలో ఉన్న గణనీయమైన ఆకాంక్ష ఉన్నదని ఈ ధోరణి సూచిస్తుంది.
- ప్రభుత్వం కేవలం కొన్ని పాఠశాలలను మాత్రమే ఆంగ్ల మాధ్యమంలోకి మార్చినందున, తల్లిదండ్రుల ఆకాంక్షలను ప్రైవేటు విద్యా సంస్థలు దోచుకోవడం ప్రారంభించాయి. అయితే ప్రైవేటు సంస్థలు అందించే విద్య యొక్క నాణ్యత వారు తీసుకునే ఫీజుతో ఏ మాత్రం సమానంగా లేవని అధ్యయనాలు కూడా తెలియజేశాయి.

ఆంగ్ల మాధ్యమం — నాడు :

- పరిస్థితి తీవ్రతను పరిగణనలోకి తీసుకొంటూ, 2008వ సంవత్సరంలో అంటే, ఇదివరకటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ రంగంలోని (ప్రభుత్వ / జెడ్‌పి / మునిసిపలు) గుర్తించిన 6500 ఉన్నత పాఠశాలల్లో 6వ తరగతి నుండి సమాంతర సెక్షన్‌లలో సిబిఎస్ఇ సిలబస్‌తో ఆంగ్లాన్ని బోధన మాధ్యమంగా ప్రభుత్వం ప్రవేశపెట్టింది. తదనుసారంగా, 2010-11 విద్యా సంవత్సరం నుండి ఈ 6500 సక్సెస్ పాఠశాలలన్నింటిలో సిబిఎస్‌సి సిలబస్ స్థానంలో రాష్ట్ర సిలబస్‌ను ప్రవేశపెట్టడం జరిగింది. 2017 సంవత్సరంలో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు ప్రస్తుతమున్న ఉన్నత పాఠశాలల్లో సమాంతర ఆంగ్ల మాధ్యమ సెక్షన్‌లను ప్రారంభించడమయింది. 2018-19 విద్యా సంవత్సరం నుండి ప్రాథమిక పాఠశాలల్లో కూడా ఆంగ్ల మాధ్యమ సమాంతర సెక్షన్లను ప్రారంభించడం జరిగింది.
- ఆ ప్రయత్నంతో, ప్రభుత్వ పాఠశాలల్లోని 29.28 శాతం పాఠశాలలు మరియు 35.74 శాతం విద్యార్థులు ఆంగ్ల మాధ్యమానికి మారవచ్చు.
- కాగా, ప్రైవేటు రంగంలో 95.75 శాతం పాఠశాలలు మరియు 98.15 శాతం పిల్లలకు ఆంగ్ల మాధ్యమాన్ని వర్తింప చేయడమయింది.

ఆంగ్ల మాధ్యమం — నేడు

- ప్రభుత్వం ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో, 1వ తరగతి నుండి 6వ తరగతి వరకు అన్ని తరగతులను 2020-21 విద్యాసంవత్సరం నుండి ఆంగ్ల మాధ్యమంలోకి మార్చడం కోసం మరియు వచ్చే తదుపరి విద్యా సంవత్సరాల నుండి ప్రతి తదుపరి తరగతిని క్రమంగా పెంచడానికి 20-11-2019 తేదీగల పాఠశాల విద్యా (కార్యక్రమం-I) శాఖ, జి.ఓ.ఎంఎస్.నెం.85 ద్వారా ఉత్తరువులను జారీ చేసింది.
- 2020-21 కాలంలో ఎయిడెడ్ పాఠశాలలతో సహా ప్రభుత్వ నియంత్రిత పాఠశాలల్లో 1వ తరగతి నుండి 6వ తరగతి వరకు 21.96 లక్షల మంది విద్యార్థులు ఆంగ్లమాధ్యమం బోధన పరిధి క్రిందకు వస్తారు.

పాఠ్యప్రణాళిక సంస్కరణలు :

- విద్యా లక్ష్యాలను సాధించడానికి పాఠ్యప్రణాళిక ఒక మార్గంగా ఉన్నందున, బోధనా మాధ్యమంగా ఆంగ్లాన్ని ప్రవేశపెడుతూ పాఠ్యాంశ సంస్కరణలలో పాలుపంచుకోవాలని ప్రభుత్వానికి తెలుసు. లక్ష్యాన్ని సాధించడానికి వీలుగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఉత్తమ పద్ధతులకు అనుగుణంగా పాఠ్యప్రణాళికను తిరిగి రూపొందించడమవుతుంది. పాఠశాల సంసిద్ధత, బ్రిడ్జి కోర్సులకు అనుగుణంగా పాఠ్య పుస్తకాలను రూపొందించి అభివృద్ధిపర్చడమవుతున్నది.

- చికాగో, కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయం, కాన్ బెర్రా విశ్వవిద్యాలయం, ఆస్ట్రేలియా, ఆంగ్ల ప్రాంతీయ సంస్థ, సౌత్ ఇండియా, బెంగుళూరు ఇంగ్లీషు, ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్శిటీ (ఇఫ్లూ), ఎన్-సిఇఆర్‌టి, న్యూఢిల్లీలోని ఎన్.యు.ఇ.పి.ఎ, వంటి వివిధ ప్రసిద్ధ సంస్థల మద్దతుతో పాఠ్యప్రణాళిక, పాఠ్యపుస్తకాల రూపకల్పన జరుగుతున్నది.

ఉపాధ్యాయుల శిక్షణ ప్రణాళిక

- ఉపాధ్యాయుల ప్రస్తుత ఆంగ్ల ప్రావీణ్యత స్థాయిలను ఆన్‌లైన్ మదింపు చేయడానికి చర్య తీసుకోవడమవుతున్నది. ఆ ప్రకారంగా, ఉపాధ్యాయులకు ముమ్మర, విస్తృత శిక్షణలను 3 దశలలో అంటే, కీ-రీసోర్సు గ్రూపు, రాష్ట్ర రీసోర్సు గ్రూపు, జిల్లా రీసోర్సు గ్రూపుకు శిక్షణను చేపట్టడమవుతుంది.
- రీసోర్సు గ్రూపు శిక్షణలను 2020, జనవరి చివరి నాటికి పూర్తి చేయడమవుతుంది. 94,889 మంది ఉపాధ్యాయులకు మొదటి విడత ఫౌండేషన్ శిక్షణను 2020, ఫిబ్రవరి నాటికి పూర్తిచేయడమవుతుంది. రెండవ విడతను 2020, మార్చి మొదటి వారంలో పూర్తి చేయాలని కార్యక్రమాన్ని రూపొందించడమయింది.
- ఏప్రిల్‌లో సబ్జెక్టు నిర్దిష్ట శిక్షణ, తరువాత ఫౌండేషన్ శిక్షణ ఉంటుంది. వచ్చే విద్యా సంవత్సరం అంతా నెలవారీ పునఃశ్చరణలు ఉంటాయి.
- వర్చువల్ తరగతి గదులు మరియు డిజిటల్ తరగతి గదులు లభ్యంగా ఉన్న పాఠశాలల్లో మండల స్థాయిలో శిక్షణా కార్యక్రమాలను నిర్వహించడమవుతుంది.
- ఆంగ్ల ల్యాబ్, కంప్యూటర్లు, టివి, ఎల్‌సిడి ప్రొజెక్టరు మరియు ఇతర అభ్యాసన మౌలిక సదుపాయాలు వంటి వాటితో అట్టి కేంద్రాలను అన్ని విధాలా పటిష్టపరచడమవుతున్నది.

బ్రిడ్జ్ కోర్స్ :

- తెలుగు మాధ్యమం నుండి ఆంగ్ల మాధ్యమానికి సులువుగా మారడానికి పిల్లలను సన్నద్ధం చేయడానికి వీలుగా వరుసగా బ్రిడ్జ్ కోర్సులను సంకల్పించడమయింది. 5వ మరియు 6వ తరగతులకు వెళ్లే పిల్లలకు 2020, ఏప్రిల్ మరియు మే నెలలలో రెండు నెలల ముమ్మర బ్రిడ్జ్ కోర్సును ఇవ్వడమవుతుంది.
- తరువాత విద్యా సంవత్సరంలో 1వ, 2వ, 3వ తరగతులలో పాఠశాలకు చేరడానికి వెళ్లే పిల్లలకు సాధారణ విద్యా పనిని చేపట్టే ముందు 2020, జూన్ – జులై నెలలలో 10-16 వారాలపాటు పాఠశాలల సంసిద్ధత మరియు బ్రిడ్జ్ కోర్సులను ఇవ్వడమవుతుంది.

ఆంగ్లం ల్యాబ్‌లు

- ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఇద్దరిలో ప్రావీణ్యతను త్వరితగతిన పెంపొందించేలా వీలుకల్పించేందుకుగానూ మరియు తదుపరి మద్దతు, నిర్దేశం కోసం వారిని తిరిగి సంసిద్ధులను చేయడానికి కూడా ఆంగ్లం ల్యాబ్‌లను ఏర్పాటు చేయాలని యోచించడమవుతున్నది.
- నాడు-నేడు కార్యక్రమం క్రింద, ఆంగ్ల భాషా ల్యాబ్‌లను ఏర్పాటు చేయడానికి ప్రతి పాఠశాలలో ఒక ప్రత్యేకమైన గదిని అభివృద్ధి చేయడమవుతున్నది.
- ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఇద్దరూ తమ స్వంత అభ్యాసన వేగంతో ఆంగ్లంలో ప్రావీణ్యతను పొందేందుకు, సాధారణంగా త్వరితగతిన వీలుకల్పించడానికి ఫిల్మ్‌లు, వీడియోలు మరియు మొబైల్ యాప్‌లను కూడా సమకూర్చడమవుతున్నది.

తప్పనిసరి విషయాంశంగా తెలుగు

- అంతేగాక, తెలుగు భాష ప్రయోజనాలను కాపాడాల్సిన మరియు ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని కూడా ప్రభుత్వానికి తెలుసు. అందుచేత, రాష్ట్రంలోని అన్ని మేనేజ్‌మెంట్ పాఠశాలలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు రెండింటిలోను తప్పనిసరి విషయాంశంగా తెలుగు బోధన విధానాన్ని అమలు పరచడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది.

ప్రత్యేక అధికారిని నియమించడం

- మొత్తం ప్రాజెక్టును పర్యవేక్షించేందుకు సంయుక్త కార్యదర్శి హోదాలోని ఒక ఐఏఎస్ అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించడమయింది.

అధ్యక్షా, ఈ రోజు ఈ సభలో "ఆంగ్లమాధ్యమం ఆవశ్యకత, నాడు–నేడు" అనే అంశంపై స్వల్ప వ్యవధి చర్చకు అవకాశం వచ్చింది. ఈరోజు ఒక్క ఆంధ్రప్రదేశ్ శాసనసభలోనే కాదు యావత్ భారతదేశంలోనే ఆంధ్రప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు తీసుకున్న ఈ విప్లవాత్మకమైన నిర్ణయం చారిత్రాత్మకమైన నిర్ణయం. ప్రభుత్వ ఉత్తర్వులు నంబరు 85 ద్వారా రాగల విద్యా సంవత్సరం నుండి ఆంధ్రప్రదేశ్‌లో 1వ తరగతి నుండి 6వ తరగతి వరకు ఇంగ్లీషు మాధ్యమాన్ని ప్రవేశపెడుతూ అంచెలంచెలుగా ప్రతి సంవత్సరం ఒక్కొక్క తరగతిని పెంచుకుంటూ నాలుగు సంవత్సరాలలో 10వ తరగతి వరకు ఇంగ్లీషు మీడియాన్ని ప్రవేశపెట్టబోతున్నాం. ఇది ఎక్కడా లేని నూతన ప్రక్రియ ఆంధ్రప్రదేశ్‌లో శ్రీకారం చుట్టబోతున్నాం. ఈ విషయంపై దేశ వ్యాప్తంగా అన్నీ దిన పత్రికలు, టైమ్స్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, అంతర్జాతీయ దిన పత్రిక The Straits Times from Singapore కూడా They have carried this article. భారతదేశంలోనే ఆంధ్రప్రదేశ్‌లో ఇంగ్లీషు మీడియం విద్యను తప్పనిసరి చేస్తున్నారు ఎందుకు ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు? దీని ద్వారా ఎదుర్కోవాల్సిన సవాళ్లు ఏంటి? ఎందుకు ఇటువంటి నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని చర్చ జరుగుతోంది. ముందుగా ప్రతిపక్షం వారు కూడా దీనిని రాజకీయం చేసుకోవాలని నవంబరు నెలలో జీఓ నెంబరు.85ను జారీ

చేసినప్పుడు గౌరవ ప్రతిపక్ష నాయకులు చంద్రబాబు నాయుడు గారు కూడా తెలుగు భాషను చంపేస్తున్నారు, తొక్కేస్తున్నారు తెలుగు భాష అంతరించి పోతోందన్నారు. రాబోయే రోజుల్లో అ అంటే అమ్మ అనరు అని విపరీత ధోరణితో మరింతగా మతం రంగులు కూడా పులిమి ఒక వారం రోజులపాటు వారి వాదనలు వినిపించారు. అనంతరం వారికి అలవాటు అయిన విద్యతో యూటర్న్ తీసుకుని మేము అందుకు వ్యతిరేకం కాదు మేము కూడా అమలు చేశాం ఇంగ్లీషు మాధ్యమానికి మేము వ్యతిరేకం కాదు అంటూ ఇప్పటికీ సన్నాయి నొక్కులు నొక్కుతూ ఇంకా దానిపై వారి స్పష్టమైన వైఖరి తెలియజేయలేదు. ఇంగ్లీషు మీడియానికి వారు అనుకూలమా, వ్యతిరేకమా చెప్పమనండి అధ్యక్షా. **That is what precisely we want.** మీరు ఈరోజు అన్నీ దినపత్రికల్లో చూసే ఉంటారు మహిళల భద్రతపై ప్రభుత్వం చట్టం తీసుకు వచ్చేందుకు సభలో బిల్లు ప్రవేశపెట్టింది. ఏదైనా నిర్ణయం తీసుకోవాలంటే దానికి గట్స్ కావాలి, ఒక నమ్మకం కూడా కావాలి. గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ఒక నిర్ణయం తీసుకున్నారంటే రాష్ట్ర ప్రజలంతా హర్షిస్తున్నారు. ఆయన నిర్ణయం తీసుకోవడం ఆలస్యం, తీసుకుంటే ఆ నిర్ణయాన్ని తప్పకుండా అమలు చేస్తారు. అవినీతి పరిపాలన అన్నారు, **absolutely it is getting implemented.** వాళ్లు ఐదు సంవత్సరాలపాటు చెప్పలేకపోయారు. **Today, we are going for reverse tendering** చెప్పమనండి. రివర్స్ టెండరింగ్ ఎక్కడ, జుడీషియల్ ఎక్కడ, ఎక్కడ మిగులుతుంది అంటూ పత్రికల్లో రావడం రోజు చూస్తున్నాము. ఆరు నెలల్లో వందల కోట్ల రూపాయలు మిగులుదల కనిపిస్తోంది. విద్యాశాఖతోపాటు ప్రతిశాఖలో కూడా మిగులుదల కనిపిస్తోంది. **You require some conviction and you require guts.** సభలో చర్చ జరిగితే చాలా అంశాలు వస్తాయి. మా ముఖ్యమంత్రి గారు నవంబరు 14వ తేదీన ఒంగోలులో నాడు-నేడు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తున్నప్పుడు **he has given one declaration. It is called Ongole declaration.** ఎందుకు ఇంగ్లీషు మాధ్యమాన్ని ప్రవేశపెట్టాల్సి వస్తుంది, దీని ద్వారా ఎవరికి లాభం కలుగుతుంది. దీనిని అమలు చేయడాన్ని ఎందుకు మీరు వ్యతిరేకిస్తున్నారు. మీరు ఒక లెవెల్ ప్లేయింగ్ ఫీల్డ్ ఎందుకు ఇవ్వలేకపోయారు. గత ఐదు సంవత్సరాలుగా కుప్పం నియోజకవర్గంలో ప్రైవేట్ సెక్టార్‌లో ఎన్ని స్కూల్స్ ప్రారంభించారో చూసుకోమనండి. అప్పటిలో ఆ స్కూల్స్ స్థితిగతులు ఎలా ఉన్నాయో వారిని చెప్పమనండి. మేము రాజకీయం చేయడం లేదు కుప్పం నియోజకవర్గంలో 216 స్కూల్స్ ఉన్నాయంటే ఆ స్కూల్స్‌ను ఆధునీకరించండి అందుకు నిధులు కేటాయిద్దామని చెప్పిన గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ఈ సభలోనే ఉన్నారు. ఇది ఒక ముందు చూపు, దార్శనికత. ఇంగ్లీషు మీడియంలో విద్యను ప్రారంభిస్తే భవిష్యత్తులో ఆ విద్యార్థులు ఏ విధంగా ఉంటారు, మనం పిల్లలను ఒక ముందు చూపుతో ఏవిధంగా తయారు చేయాలి, అందుకు ఏమి చేయల్సి ఉంటుందో అదే ముందు చూపు. రోబోటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్య వంటి అనేక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విద్యలు ముందుకు వస్తున్న తరుణంలో విద్యార్థులను ఏవిధంగా తయారు చేయాలి. చంద్రబాబు నాయుడు గారు చెప్పినట్లు 2020-20కి రాష్ట్రంలో ఈ స్థానంలోనూ, 2020-30కి దేశంలో

మొదటి స్థానంలో ఉంటామని, 2020–50కి ఇలా ఉంటామంటూ ఒక రోడ్ మ్యాప్ ఇచ్చారు కాని ఏమి చేశారు? వట్టి మాటలే కాని చేతలు లేవు. అధ్యక్షా, మేము వట్టి మాటలు చెప్పము, పనులు చేస్తాము.

మ.**12.40**

ప్రపంచంలో final destination అని ఒక పేరు వాడారు. అధ్యక్షా, మాటలు కాదు, it should be converted into action. ఈరోజు ఈ విద్యా వ్యవస్థ మీద పెట్టుబడి. The investment in education is investment on society. సమాజం మీద పెట్టుబడి లాగా ఉండాలి. ఈరోజు విద్యాశాఖకు ఎంత కేటాయింపులు జరిగాయి? రూ.33,000కోట్లు ఈరోజు బడ్జెట్‌లో 16 నుంచి 18శాతం నిధులు విద్యాశాఖకు కేటాయించామంటే, గత ఐదు సంవత్సరాల్లో ఇటువంటి కేటాయింపులు ఎప్పుడైనా జరిగాయా?

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

ఒక రోడ్డు మ్యాప్ తయారుచేసుకుని దానిప్రకారం ఈరోజు ఈవిధంగా చెబుతున్నాము. ఈ ఇంగ్లీషు భాష అనేది పులిపాలు లాంటివని 60, 70సంవత్సరాల క్రితమే డా.బి.ఆర్.అంబేడ్కర్‌గారు చెప్పారు. True translation చేస్తే "శివం పాలతో" పోల్చారు. It gives lot of strength. కాబట్టి ఆ ఇంగ్లీషు మాధ్యమం మీద పట్టు సాధించాలి, ఆ ఆంగ్ల మాధ్యమం నేర్చుకోవడం వలన వారు చాలా బలవంతులు అవుతారని భవిష్యవాణి చెప్పకనే చెప్పారు. పులి పాలతో పోల్చారు కాబట్టి పులి పాల విలువ ఒక పులి బిడ్డకే తెలుసు కాబట్టి ఈరోజు జగన్మోహన్‌రెడ్డిగారు పులి బిడ్డ కాబట్టి ఈరోజు ఆ పులి పాలు అంటే ఏంటో ఈరోజు ఈ రాష్ట్ర ప్రజలందరికీ రుచి చూపించాలని ఈరోజు ఈ ఆంగ్లమాధ్యమాన్ని ప్రవేశపెట్టాలనే నిర్ణయం తీసుకున్నారు.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

ఇది ఒక ప్రపంచ భాష. It is a medium of communication. మనదగ్గర ఎన్ని భాషలున్నా the greatest virtue of this country is unity in diversity. ఎన్నో భాషలు, ఎన్నో సాంప్రదాయలు, ఎన్నో ఆచార వ్యవహారాలు ఉన్నాయి, అయినా ఒక భాష కావాలి. ఇంటర్నేషనల్ లాంగ్వేజ్ కావాలి. ఒక కంప్యూటర్ భాష ప్రపంచ వ్యాప్తంగా, ఒక కమర్షియల్ లాంగ్వేజ్, ఒక సాంకేతిక పరిజ్ఞానం, ఒక అట్‌మోస్ట్ లాంగ్వేజ్, ఒక భాష మనకు కావాల్సిన అవసరం ఉంది. ఈరోజు నేను సభ దృష్టికి తీసుకొస్తున్నాను. I will not make any interpretation. Time is very less. నేను ఎక్కువ మాట్లాడతానని అందరూ అంటారు. I will not take much time. I will only be very specific because in this august House there are many people who would like to give lot of suggestions. Sir, we will take into consideration all the suggestions.

ఒకటే అధ్యక్షా, ఈరోజు ఇంగ్లీషు మీడియం స్కూల్సును ప్రవేశపెట్టడమనేది it is not like a bolt from the blue. ఇది ఆల్‌రెడీ దివంగత నేత ప్రియతమ నాయకులు డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు he is the pioneer for introducing English Medium Schools in this State. Parallel మీడియం కానివ్వండి, Standalone Institutions కానివ్వండి, 64శాతం పైగా వచ్చాము. ఆ మిగిలిన దానికోసమే ఈరోజు చర్చ జరుగుతోంది. ప్రభుత్వ పాఠశాలల్లో మీరు చూసే ఉంటారు. నిన్న గౌరవ ముఖ్యమంత్రిగారు చాలా స్పష్టంగా స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఈ 45,000 స్కూల్సుకు గాను 96శాతం ఏవిధంగా ఇంగ్లీషు మీడియం స్కూల్స్ ప్రైవేటు మేనేజ్‌మెంట్‌లో ఉన్నాయి. ఆ ప్రైమరీ సెక్షన్‌లో ఇంకా ఉంది. అట్లాగే ప్రభుత్వ పాఠశాలల్లో it is less than 30 to 35 percent ఉన్నాయి, ఎందుకు? గ్రామీణ ప్రాంతాల్లో Private Management Convent Schools పెట్టలేరు. కానీ పేదపిల్లల తల్లిదండ్రులు వారి బిడ్డల్ని ఇంగ్లీషు మీడియంలో చదివించుకోవాలనే ఆశ. దానిని సొమ్ము చేసుకుంటూ ఈరోజు ప్రైమరీ స్కూల్ సెక్షన్‌లో ఎక్కువగా ఇంగ్లీషు మీడియం స్కూల్స్ వచ్చిన వైనాన్ని మా ప్రభుత్వం గుర్తించదని కూడా ఈ సందర్భంగా మీద్వారా సభ దృష్టికి తీసుకొస్తున్నాను. Precisely ఆ ఏరియాలో స్కూల్స్ లేనందువల్ల గ్రామీణ ప్రాంత, పేద, బడుగు, బలహీనవర్గాల ప్రజలు, దళిత వర్గాల వారు, పేద ఉన్నత వర్గాలవారు కూడా ఈరోజు ఇంగ్లీషు మీడియానికి దూరమయ్యారు. There is no level playing field for haves and have-nots, for rural and urban people. అధ్యక్షా, ఈరోజు ఒక సోషల్ సైంటిస్ట్‌గా, ఒక సామాజిక శాస్త్రవేత్తగా, ఒక సోషల్ రీఫార్మర్‌గా అందరికీ లెవల్‌ప్లేయింగ్ ఫీల్డ్ ఇవ్వాలి. బడుగు, బలహీనవర్గాల వారికి, దళితవర్గాల వారికి, అణగారిన వర్గాలవారికి అంబేడ్కర్ భావజాలాన్ని తీసుకురావాలని, ఈరోజు ఇంగ్లీషు మాధ్యమంలో ఇంగ్లీషు ఎడ్యుకేషన్‌ను ఆయా వర్గాలకు ఇచ్చినట్లయితే 100ఎకరాల ఆస్తి ఇచ్చినట్లు అవుతుందని అంబేడ్కర్‌గారు చెప్పారు. ఆ స్ఫూర్తితో వారి భావజాలంతో ఈరోజు గౌరవ ముఖ్యమంత్రిగారు ముందుకెళ్లుతున్నారు.

So, there is no ambiguity or any controversy about introduction of English Medium Education. ఇక్కడ ప్రతిపక్షాల బాధంతా తెలుగు భాష ఏమవుతుందని. గౌరవ ముఖ్యమంత్రిగారు తెలుగు భాషా వికాసానికి, తెలుగు భాషా ఔన్నత్యానికి, తెలుగు భాషను కాపాడటానికి కచ్చితంగా మేము కట్టుబడి ఉన్నాము. ఈరోజు తెలుగు భాషను తప్పనిసరి చేస్తూ నిన్నటి కేబినెట్‌లో నిర్ణయం తీసుకోవడం జరిగిందని తమరిద్వారా సభ దృష్టికి తీసుకొస్తున్నాను. Medium of instructions కాకుండా కంపల్‌సరి సబ్జెక్టుగా ముందుకెళదాం. అధ్యక్షా, వారికి తెలుగు భాషమీద అంత ప్రేమే ఉంటే తెలుగు భాషా పండితులకు 10, 15సంవత్సరాల నుంచి పెండింగ్‌లో ఉన్న దస్త్రం, upgradation ప్రపోజల్ ఎందుకు ఇవ్వలేదని మీద్వారా వారిని అడుగుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారు అధికారంలోకి వచ్చిన వెంటనే ఎందుకు పెండింగ్‌లో ఉంది, సమస్య ఏంటి, అందరికీ ఇచ్చేటట్టుగానే ఎస్‌జీటీలకు కూడా సమానంగా ఇవ్వండి, రూల్స్ ఫాలో కండి, ఎక్కడా ఎలాంటి అవకతవకలకు తావులేకుండా, పారదర్శకంగా అందిరికీ ప్రమోషన్లు ఇవ్వాలంటే, వారం రోజుల్లో ఇవ్వడం జరిగింది. ఈరోజు రాష్ట్రంలో ఉన్న అందరు తెలుగు భాషా పండితులు, వాళ్ల ఎమ్మెల్యేలు కూడా ఆ

సభల్లో పాల్గొని ఉంటారు. అందర్నీ పిలుచుకొచ్చి ఈరోజు ప్రభుత్వం మాకు దీర్ఘకాలికంగా పరిష్కారం కానటువంటి తెలుగు భాషా పండితులకు స్కూల్ అసిస్టెంట్లుగా ప్రమోషన్లు ఇవ్వడం జరిగిందని, తమరి (శ్రీ నారా చంద్రబాబునాయుడుగారిని ఉద్దేశించి) నియోజకవర్గంలో కూడా ఆ ఉపాధ్యాయ అసోసియేషన్స్ వాళ్లు వచ్చి ఆయన్ని కూడా ఆహ్వానించి ఉంటారు. వాళ్లు సంబరాలు చేసుకుంటున్నారు. తెలుగు భాషా వికాసానికి కట్టుబడి ఉన్నాం, తెలుగు అకాడమీని ఏర్పాటుచేశాం, తెలుగు భాషా అకాడమీకి చైర్మన్‌గా శ్రీమతి నందమూరి లక్ష్మీ పార్వతిని.... కాబట్టి తెలుగు భాషా ఔన్నత్యానికి మేము కట్టుబడి ఉన్నామని తెలియజేస్తూ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని బలపరచాలని, స్వాగతించాలని, కచ్చితంగా ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని గౌరవ ముఖ్యమంత్రిగారు తీసుకున్న ఈ నిర్ణయానికి మద్దతు తెలపాలని మీద్వారా సభను కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

(ప్రతిపక్ష ఉపనేత శ్రీ కె. అచ్చెన్నాయుడు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు)

మిస్టర్ స్పీకర్ (MR. SPEAKER): మీ పార్టిసిపేంట్స్ పేర్లు ఇవ్వండి. అపోజిషన్ పార్టీ నుండి మీ పేర్లు ఇస్తే మీ దగ్గరనుంచే మొదటప్రారంభించేవాళ్లం. భూమన కరుణాకర్‌రెడ్డిగారిని మాట్లాడనివ్వండి.

శ్రీ భూమన కరుణాకర్ రెడ్డి (SRI BHUMANA KARUNAKAR REDDY) (తిరుపతి): అధ్యక్షా, మన ముఖ్యమంత్రిగారు మందగమనంతో నడుస్తున్న విద్యా వ్యవస్థను చైతన్యవంతం చేసి, దానిని పెద్దయెత్తున నడిపించటానికి ఒక వైతాళికుడిలా ఈ పరిస్థితుల్లో మన విద్యావ్యవస్థకు అవసరమైన శస్త్రచికిత్స చేసే కార్యక్రమానికి రూపకల్పన చేయటం జరిగింది. బడుగులకు, దళితవర్గాలకు, దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పిల్లలకు ఆంగ్ల బోధన యొక్క అవసరాన్ని గుర్తించి ఆదిపత్య భావజాలంతో నడిచేవాళ్లకు మాత్రమే ఆంగ్ల బోధన కాదని క్రింది స్థాయిలో ఉన్న వ్యక్తులు కూలిపని చేసుకునే వాళ్ల కొడుకు కూలి పని చేయటానికి మాత్రమే పరిమితి కాకూడదని, బస్సు డ్రైవర్, కారు డ్రైవర్, ఆటో డ్రైవర్ల పిల్లలు అదే వృత్తికి మాత్రమే పరిమితం కాకూడదు, వాళ్లల్లో ఒక చైతన్యాన్ని, ఉన్నతమైన విద్యను తీసుకురావాలన్న సంకల్పంతో ఉన్నతమైన ఆలోచనలు చేసి సమాజ గతిని మార్చడానికి ప్రాథమిక స్థాయిలోనే ఆంగ్లమాధ్యమాన్ని తీసుకురావాలన్న సంకల్పాన్ని ఈ రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్క తెలుగు హృదయం మనస్ఫూర్తిగా ఆహ్వానించాల్సిన పరిస్థితి ఉంది.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

హృదయం ఉన్న ప్రతిఒక్కరూ భాష పట్ల ప్రేమ ఉన్న వారు మనుగడకోసమని, బ్రతకడం కోసమని, జీవించడం కోసమని ఆంగ్లమాధ్యమం యొక్క అవసరాన్ని గుర్తించక తప్పని పరిస్థితి. ఆ పరిస్థితిని తీసుకొచ్చిన జగన్మోహన్‌రెడ్డిగారికి మన:పూర్వక అభినందనలను తెలియజేస్తున్నాను. దుష్టబుద్ధితో మాతృభాష పట్ల మనకు అంత అనన్యమైన ప్రేమ ఉన్నట్టు, ముఖ్యమంత్రిగారికి, ఈ ప్రభుత్వానికి భాష

పట్ల, మాతృభాష పట్ల ఏరకమైన గౌరవం లేదు అన్నట్లుగా రాజకీయ అవసరాలకోసమని విమర్శలు చేయటం ఏమాత్రం మంచి పద్ధతి కాదు.

మ.**12.50**

తెలుగు భాష పట్ల, తెలుగుకు దాదాపు నాలుగు సంవత్సరాలపాటు ప్రపంచ స్థాయిలో ఉత్సవాలు నిర్వహించిన వ్యక్తిగా... ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మూడు పుస్తకాలను చదవాలని అనుకున్నాను. **Papillon Novel written by Henri Charriere, Spartacus Novel written by Howard Fast, Roots novels written by Alex Haley** ని **45 years back** నాకు పుస్తకాలు చదవడం అంటే చాలా ఇష్టం. ఆ నవలను చదవాలని విపరీతమైన ప్రయత్నం చేశాను. ఆంగ్ల మాధ్యమంలో నేను చదువుకోని కారణంగా దశాబ్దం తరవాత తెలుగులో అనువాదం అయిన తరవాత నేను చదువుకొనే అవకాశం నాకు కలిగింది. పుస్తకాలపై అంత ప్రేమ ఉన్నప్పటికీ, వాటిని చదవడానికి దాదాపు దశాబ్ద కాలం నేను వేచివుండాల్సిన పరిస్థితి వచ్చింది.

ఇక్కడ ఉన్న 175 మంది శాసనసభ్యుల్లో ఎక్కువ భాగం తాతలు అయినవారం ఉన్నాం. పిల్లలు, మనవళ్లు, మనవరాళ్లు ఏ ఒక్కరైనా తెలుగు మాధ్యమం ఉన్న పాఠశాలల్లో చదువుతున్నారా అని గుండెలపై చేయి వేసుకొని ప్రశ్నించుకోవాల్సిన అవసరం ఉంది.

శాసనసభ్యులుగా మనకు, అగ్రవర్ణాలకో, ఆధిపత్య భావజాలం కలిగిన వాళ్లకు మాత్రమేనా ఆంగ్ల మాధ్యమం! పేద వాడికి, చదువుకోవాలన్న తపన ఉన్న వాడికి, ఇతరులతో సమానంగా, ఆర్థికంగా బాగుపడి, సామాజికంగా మెరుగైన జీవితాన్ని జీవించాలని, అటువంటి జీవితంలోకి ప్రయత్నం చేయాలని అనుకున్న వాళ్లకు చదువుకునే అవకాశం అంగ్ల మాధ్యమంలో లేదా?

ఈరోజు దాదాపు 70 లక్షల మంది పిల్లలు చదువుతుంటే 60 శాతానికి పైగా ప్రయివేటు బడుల్లో చదువుతున్నారు. ఈ ప్రయివేటు బడుల్లో చదివే వాళ్లందరూ దాదాపు 97 శాతానికి పైగా ఇంగ్లీష్ మాధ్యమాల్లో చదువుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే వాళ్లందరూ కిందస్థాయి ఉద్యోగస్తుల పిల్లలు, బలహీనవర్గాలకు సంబంధించిన పిల్లలు, ఆర్థికంగా అత్యంత వెనుకబడిన పిల్లలు చదువుతున్నారన్న విషయం నిర్వివాదం. అంటే ఆ పిల్లలు అక్కడే నిలిచిపోవాలా, వారు భవిష్యత్ దర్శనం చేసే అవకాశం కల్పించే పనిలేదా? మొట్టమొదటిసారి అలాంటి పిల్లల్లో కూడా సామాజిక చైతన్యం తీసుకురావాలి, ఆ సామాన్యుడి కొడుకు కూడా ఉన్నతమైన చదువులు చదివి సాంకేతిక విద్యకు అతి దగ్గర కావాలని ఒక అద్భుతమైన ఆలోచన చేసి దానికి చట్టం తెచ్చిన జగన్మోహన్ గారి దార్శనికతను ప్రపంచమంతా శ్లాఘించే అవసరం ఉన్నదని సవినయంగా తెలియజేస్తున్నాను.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

బోధన వలన భాష అభ్యాసం కాదు. భాష వికాసం ఉన్న వాళ్లు, భాష పట్ల ప్రేమ ఉండి, భాషను బ్రతికించాలని ప్రయత్నం చేసే వాళ్ల వల్ల వికాశవంతమవుతుంది. 70 సంవత్సరాల క్రితం మనం స్వాతంత్ర్యం సాధించినపుడు ఇక్కడున్న సభ్యుల తాతలు.. ఇక్కడ ఎవరైనా భూస్వామ్య కుటుంబాల నుంచి వచ్చిన వాళ్లు ఉన్నప్పటికీ వాళ్లకు చదువు రాదన్న విషయం అదరికీ తెలిసిన విషయమే. 70 సంవత్సరాల క్రితం స్వాతంత్ర్య సమయంలో 30 శాతం కూడా అక్షరాస్యత లేదని అందరికీ తెలిసిన విషయం. కానీ 1,500 సంవత్సరాలుగా ఆంధ్ర భాష తెలుగు భాష అద్భుతంగా విరాజిల్లుతోంది.

చదువు రాకపోయినా, అక్షరాస్యత లేకపోయినా భాష మనుగడ సాగిస్తూనే ఉన్నది. భాష మనుగడ సాగించడానికి కారణం బోధన కాదని, ఆ భాష పట్ల ఉన్న ప్రేమ, ఆ భాషను నేర్చుకోవాలన్న తపన తద్వారా సాహిత్య సృజన చేయడం ద్వారా భాష విరాజిల్లిందే తప్ప బోధన వల్ల మాధ్యమాన్ని స్వీకరించడం వల్ల కాదు.

సమగ్ర ఆంధ్ర సాహిత్యాన్ని రాసి, తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసి అజరామరమైన సంగీత రచనలు చేసిన మహాకవి సి.నారాయణ రెడ్డి గారు తన ప్రాథమిక విద్యను ఉర్దూలో చేశారు. ఉమ్మడి రాష్ట్రానికి ఆస్థాన కవిగా ఉండి 'ఓ నైజాము పిశాచమా, కానరాడు నిన్ను బోలిన రాజు మాకెన్నడేని, తీగలను తెంపి అగ్నిలోన వేసినావు నైజాము రాజు తరతరాల బూజు' అని మహాకవి దాశరథి కృష్ణమాచార్య ప్రాథమిక విద్య ఉర్దూలో చేశారు. సినీ జీవితాన్ని మరింత శోభాయమానం చేసిన వేటూరి సుందరామ్మూర్తి ఏంఏ ఎకనామిక్స్ చేశారు. సమగ్ర ఆంధ్ర సాహిత్యాన్ని రాసిన ఆరుద్ర బీఏ కూడా చదవ లేదు. తెనాలిలో నటరాజ్ అనే పేరు కలిగిన వ్యక్తి తమిళుడు శారదా అన్న పేరుతో అత్యద్భుతమైన తెలుగు నవలలు రాశాడు. వడ్డెర చండీదాస్, రావిశాస్త్రి రచనలు చేశారు. వీరు ఎవరూ కూడా తెలుగును పాఠ్యాంశంగా స్వీకరించిన వాళ్లు కాదు.

తెలుగు భాషకు అత్యంత సేవ చేసిన వాళ్లెవరూ కూడా తెలుగు భాషను మాధ్యమంగా స్వీకరించిన వాళ్లు కాదని ఈ సందర్భంగా మీద్వారా సభకు తెలియజేస్తున్నాను. ఈరోజు అవునను కున్నా, కాదనుకున్నా, మన దేశంతోపాటు అనేక దేశాలను బ్రిటీష్ వారు ఏలిన కారణంగా ఆ colonial countries అన్నీ కూడా ఇంగ్లీష్ భాష ప్రభావం వలన, ఇంగ్లీష్ అవసరం లేకపోతే మనుగడ సాగించటానికి వీలులేని పరిస్థితులు వచ్చాయి.

చైనాలో, జపాన్‌లో ఇతర అనేక దేశాల్లో ఆంగ్లం లేనేలేదు కదా అన్న ఈ విమర్శకులకు సమాధానం ఏమంటే, మనకు 70 సంవత్సరాల క్రితం వరకు 20 శాతం మందికి కూడా అక్షరాస్యత లేదు. కానీ ఆయా దేశాల్లో సాంకేతిక విద్యను ప్రాథమిక స్థాయిలోనే, వాళ్ల మాతృ భాషలోనే, చాలా పెద్దయెత్తున వాళ్లు చదివించుకున్న కారణంగా భాషాపరమైన సమస్యలు రాలేదు. కానీ మన దేశానికి ప్రాథమిక విద్యలోనే ఆంగ్ల మాధ్యమాన్ని గుర్తించిన వారు అత్యద్భుతమైన ప్రమాణాలతో ప్రవీణ్యం గడించిన వారు అన్న విషయాన్ని గుర్తుచేస్తున్నాను.

మహాకవి గురజాడ అప్పారావు కన్యాశుల్కం నాటకం మనందరికీ తెలిసిందే. కన్యాశుల్కానికి నాలుగు పీఠికలు గురజాడ అప్పారావు గారు ఆంగ్లంలోనే రాశారు. ఆయన ఆంధ్ర భాష చదవలేదు. వ్యక్తికి ఉన్న ఆసక్తి వల్ల నేర్చుకొని తెలుగు భాషను అజరామరం చేసిన వ్యక్తులు వీళ్లు. భాష పట్ల ప్రేమ వేరు, భాష పట్ల అనురక్తి వేరు, భాషకు సేవ చేయాలనుకున్న ఆశయం వేరు. కానీ జీవనానికి, మనుగడకు తప్పనిసరి పరిస్థితుల్లో భాష మాధ్యమాన్ని ఆంగ్లంగా స్వీకరించవలసిన పరిస్థితి వచ్చింది అన్న విషయాన్ని గుర్తించాలి.

మ.**1.00**

చాలామంది ఇంగ్లీషు మీడియాన్ని వ్యతిరేకించిన వాళ్లు, తమ పిల్లలనేమో ఖచ్చితంగా ఇంగ్లీషు మీడియం స్కూల్లో చేర్పిస్తారు. మీటింగులకు, వేదికలకు ఎక్కి ఆంగ్ల భాష అదమ భాష , ఆంగ్ల భాష అవసరమే లేదు, మాతృభాషలోనే విద్యాభోదన చేస్తేనే సరిగ్గా అర్థమౌతుంది అనే అర్థంలేని మాటలకు కాలం చెల్లింది. ఎందుకంటే చాలా మంది విమర్శకులు తెలుగుదేశం పార్టీ సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌద రిగారు మాట్లాడుతూ, ప్రభుత్వ బడుల్లో పనిచేసే అధ్యాపకులకు ఎంతమందికి వెంటనే ఇంగ్లీషు భోదించే పరిస్థితి ఉంది. నిజం చెప్పాలంటే ప్రైవేటు స్కూల్స్‌లో అధ్యాపకులకంటే ప్రభుత్వ బడుల్లో పని చేసే అధ్యాపకులకు విద్యార్హతలు ఎక్కువన్నది మనం గమనించాల్సిన అవసరముంది. వీళ్లకు ఏ ఒక్కరి కైనా సంధికాలమన్నది సహజంగా ఉంటుంది, ఆంగ్లం తెలియదు, ఇప్పుడు ఆంగ్ల భాష నేర్చుకోవడానికి చాలా కష్టపడాల్సిన పరిస్థితి. ఇది చిన్నపిల్లలకైనా, పెద్దపిల్లలకైనా ఇందులో మినహాయింపులు ఏమి ఉండవు. కానీ చిన్నతనంలోనే ఆంగ్లమాధ్యమాన్ని భోదిస్తే అతి తొందరగా ఆ మాధ్యమాన్ని తమ మెద డుల్లో నిక్షిప్తం చేసుకునేందుకు అవకాశమున్నది. నాకు ఏడు సంవత్సరాలు వయసున్న మనవడు ఉన్నాడు. చాలా అద్భుతంగా ఇంగ్లీషు మాట్లాడతాడు. నాలుగు సంవత్సరాల క్రితమే చాలా చక్కగా నేర్చు కున్నాడు. ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్లమాధ్యమాన్ని జగన్మోహన్‌రెడ్డిగారు ప్రవేశపెట్టగానే విద్యా ర్థులంతా తడబడిపోతారు. వాళ్లు తెలుసుకునే అవకాశమే లేదని, అర్థంపర్థం లేని వాదన. ఎవరికైనా కొద్దిరోజులు కష్టమన్నది సహజమైన విషయం. నిజానికి చిన్న వయస్సులోనే ఆ కష్టాన్ని అధిగమించా ల్సింది. పెద్ద అయిన తరవాత ఇలాంటివి నేర్చుకోవడం కష్టం. ఈరోజున పెరుగుతున్న మానవ సంబంధాల్లో తలఎత్తుకొని తిరిగే జీవనాన్ని సాగించాలంటే ఇక్కడున్న శాసనమండలి సభ్యుల పిల్లలు, మనవళ్లు, మనవరాళ్లతోపాటు బయట ఉన్న లక్ష లాదిమంది బడుగులు, దళిత వర్గాలు, దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న సామాన్యులతోపాటు సమానంగా ఉండాలనే మహోత్తరమైన ఆశయంతో జగన్మోహన్‌రెడ్డి గారు ఈరోజు ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమాన్ని తీసుకొచ్చేటువంటి సాహసోపేతమైన్న నిర్ణ యాన్ని తీసుకున్నందుకు జగన్మోహన్‌రెడ్డిగారికి జేజేలు పలకాలి. అలాగే ప్రైవేటు పాఠశాలల్లో చదువుకున్న సుమారు 70లక్షల మంది విద్యార్థుల్లో 60శాతం పైగా చదువుతున్న విద్యార్థుల్లో 50శాతానికి పైగా స్కూళ్లల్లో తెలుగు బోధన తప్పనిసరి కాదు. అక్కడ సంస్కృతం, హిందీ, ఫ్రెంచ్ ఇలాంటి భాషలను నేర్పిస్తున్నారు. జగన్మోహన్‌రెడ్డిగారు ఈరోజు తీసుకువచ్చిన ఈ చట్టంలో

మొత్తం ప్రైవేటు పాఠశాలల్లో ఖచ్చితంగా తెలుగు తప్పనిసరైన సబ్జెక్టుగా తీసుకురావడమంటే తెలుగు బ్రతకడానికి ఆయన చేసిన నిర్ణయం అంతా ఇంతాకాదనే విషయాన్ని ఈరోజు గుర్తుకు తెచ్చుకోవాలి. జగన్మోహన్‌రెడ్డిగారు తీసుకున్న నిర్ణయం మూలాన తెలుగు మరింత శోభిల్లుతోంది. శోభాయమానం అవుతుంది. నలభై యాభై ఏళ్ల క్రితం అమెరికా లాంటి ఇతర దేశాలకు పోయిన తెలుగు కుటుంబాలు ఇప్పటికీ తమ ఇళ్లల్లో తెలుగునేమాట్లాడుకుంటున్నారన్న విషయాన్ని మరచిపోకూడదు.

రెండువందల సంవత్సరాల క్రితం జీవనోపాధి కోసం మలేషియా, శ్రీలంక వంటి దేశాలకు వెళ్లిన తెలుగువాళ్లు వారి ఇళ్లల్లో ఇప్పటికి తెలుగును అత్యంత ఆనందంగా మాట్లాడుకుంటున్నారు. ఇంకా అక్కడ తెలుగు చావలేదన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటున్నాను. మాతృభాషపట్ల ప్రేమ,అందులోను లక్షలాది గ్రంథాలు, వేలాది శతకాలు లేక్కలేనంత సాహిత్యం ఉన్న తెలుగు భాష మర ణాన్ని ఎవరో చేస్తే వచ్చేది కాదు. దాదాపు ప్రపంచవ్యాప్తంగా 15కోట్ల మందికి పైగా తెలుగును మాతృభా షగా మాట్లాడే మనుషులు ఉన్నారు. ప్రపంచంలో ఇప్పటికీ మాధ్యమంగా గానీ, బోధనగానీ, కొన్ని వేల భాషలు గానీ మనుషుల అవసరాల కోసం పుట్టాయి. మనుషులకు ఇక అవసరం లేదనుకొని కొన్ని గతించాయి. మన కళ్లముందరే ఈరోజున గిరిజనులు మాట్లాడుకుంటున్న అనేక భాషలు లిపి లేకపో వడం వలన నశించిపోతున్నాయి. ఈ నశించిపోవడాన్ని మనం చూస్తూ ప్రేక్షకులుగా ఉండాల్సిందే తప్పభాషను బ్రతికించే ప్రయత్నం చేసినప్పటికీ అవసరం మాత్రమే బ్రతికిస్తుంది. ఇష్టత మాత్రమే బ్రతికి స్తుంది. అంతేతప్ప బలవంతంగా దాన్ని బ్రతికించాలనుకునే ప్రయత్నం చేస్తే బ్రతికే పరిస్థితి లేదు. దాదాపు రెండు వేల సంవత్సరాల క్రితం మాట్లాడే భాషగా ద్రవిడ భాష ఒక్కటే ఉంది. అది ఆంధ్రంగా తెలుగు, తమిళం, కన్నడం, మలయాళం అనే నాలుగు భాషలుగా విడిపోయాయి. ఒకప్పుడు ఈ దే శంలో ప్రాకృతం ఏలింది, తరవాత సంస్కృతం, పాలి ఏలింది. ఆ భాషలన్నీ ఏమై పోయాయి? ఈరోజున సంస్కృతాన్ని రాజభాషగా, దేవభాషగా గుర్తించాం, గౌర వించాం కాబట్టి ఇప్పటికి అది మనుగడ సాగించగలుగుతుంది. భాష ఒక జీవన ప్రవాహం. తెలుగు భాష "తెలుగు దేర ఎన్న దేశంబు తెలుగేను తెలుగు వల్లగుండ" అన్న మహానుభావుడు శ్రీకృష్ణదేవరాయల దగ్గర నుంచి, నన్నయ్య దగ్గర నుంచి అజరామంగా విరాజిల్లుతుంది, ప్రస్తుతం జగన్మోహన్‌రెడ్డిగారు తీసుకున్న నిర్ణయం మూలంగా పాఠశాల విద్యార్థుల్లో 60శాతానికి పైగా ప్రైవేటు పాఠశాలల్లో చదువు కుంటున్న ప్రతీ విద్యార్థి తెలుగును తప్పనిసరిగా చదవాలన్న నిర్ణయం తీసుకున్న తరవాత తెలుగుభాష ఆవశ్యకత ఎంతగా ఉన్నదని గుర్తించి ఈ తెలుగు మాధ్యమంగా ఆయన ప్రవేశపెట్టిన నిర్ణయం చాలా సాహసోపేతమైనది. తెలుగు భాషపట్ల ఏ ఒక్కరికి అనుమానం అవసరం లేదు. తెలుగుదేశం పార్టీ వారికి, చంద్రబాబునాయుడు గారికి, వారి మనవడు కూడా ఖచ్చితంగా ఆంగ్ల మాధ్యమమే చదువుతాడు అందులో సందేహం లేదు. నేను విమర్శించడం లేదు. మనకందరికి తప్పదు. కానీ మనం తప్పుగా తీసు కున్న నిర్ణయం ఏదో వ్యతిరేకించాలి కాబట్టి వ్యతిరేకించడంగా కాకుండా ఆహ్వానిద్దాం, అక్కున చేర్చు కుందాం. బయట ఉన్న లక్షలాది కుటుంబాల్లో ఉన్న సామాన్యుడు బడుగు వర్గాల వాళ్లు, దళిత వర్గాల

వాళ్లు, ఆర్థికంగా సంపన్నంగా లేని వాళ్లు, డబ్బుతో చదువును కొనలేని వాళ్లు, ప్రభుత్వమే డబ్బును పూర్తిగా వినియోగించి, ఉపయోగించి మీకందరికీ ప్రభుత్వ పాఠశాలలతో సమానంగా ఆంగ్లమాధ్యమంతో ఉన్నతమైన ప్రమాణాలు కలిగిన విద్యను అందిస్తామని ఒక బృహత్తర భగీరథ ప్రయత్నానికి శ్రీకారం చుట్టిన జగన్మోహన్‌రెడ్డిగారి నిర్ణయాన్ని మనందరం జేజేలు పలికి ఆహ్వానించవలసిన అవసరముందని మరొక్కమారు నొక్కి తెలుపుతూ ఇంత గొప్ప నిర్ణయాన్ని తీసుకున్న మా ముఖ్యమంత్రిగారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ప్రతిపక్షనేత దీన్ని మనస్ఫూర్తిగా స్వాగతించని పరిస్థితి ఉన్నా వారు ఆహ్వానించక తప్పదని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మ.1.10

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు(SRI KINJARAPU ATCHANNAIDU): ధన్యవాదాలు అధ్యక్షా, గౌరవసభ్యులు తెలుగు కవులకంటే బాగా పొగిడారు. నేను సంతోషిస్తున్నాను. ఈరోజు గౌరవ మంత్రి నాడు-నేడు అనే ఒక అంశంపై స్వల్పవ్యవధి చర్చను ప్రారంభించారు. అందులో ప్రధానమైనది పాఠశాల స్థాయి నుంచి ఇంగ్లీషు మాధ్యమాన్ని ప్రారంభిస్తున్నాం. దానిమీద అన్ని పార్టీల అభిప్రాయాలు తెలుసుకోవడానికి ఈ చర్చ పెట్టారు. అయితే ముందుగా ఇప్పుడే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం, ఇప్పుడే జగన్మోహన్‌రెడ్డిగారు ఆకాశం నుంచి దిగి వచ్చి ఇంగ్లీషు మీడియం ప్రవేశపెట్టినట్లు చెప్పడం మాత్రం నేను తప్పు పడుతున్నాను.

(అంతరాయం)

మీరు చెప్పండి. మీరు మాట్లాడండి. సైలెన్స్‌గా అంతా పొగడ్తలు పొగిడినా విన్నాం కదా, వినండి. నేను అన్నీ చెబుతాను. నేనేమైనా తప్పు మాట్లాడితే దానిని ఖండించమనండి. నేను చెప్పిన దానికి సభ్యులు మాట్లాడేటప్పుడు చెప్పమనండి.

(అంతరాయం)

అధ్యక్షా, మేము ఎక్కడ బాధపడుతున్నామంటే ఇప్పుడే వచ్చి ఇది ప్రవేశపెట్టినట్లుగా మాట్లాడడం ఒకటి. రెండవది గౌరవ మంత్రి ఇప్పుడు, నిన్న శాసనమండలిలోను, బయట అన్నిచోట్ల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఇంగ్లీష్ మీడియాన్ని వ్యతిరేకిస్తున్నారని ప్రతిచోట తప్పుడు ప్రచారాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లడంలో సిద్ధహస్తులుగా వ్యవహరిస్తున్నారు. అయితే నేను కొన్ని వాస్తవాలను ఈ సభ ద్వారా రాష్ట్ర ప్రజలకు తెలియచెయ్యాలనుకుంటున్నాను. ఇంగ్లీషుమాధ్యమాన్ని మేము మొట్టమొదటిసారి తేది 02.01.2017 నాడు ప్రవేశపెట్టాం. దానికి సంబంధించిన రికార్డులు, జీవోలన్నీ గౌరవ మంత్రిగారి దగ్గర ఉంటాయి, లేకపోతే అధికారులు లాబీల్లో ఉన్నారు తెప్పించుకుంటే తెలుస్తుంది. తేదీ 02.01.2017 నాడు G.O.Ms.No.14 రిలీజ్ చేశాం. మొదటి ఫేజ్‌లో పట్టణాలలోని మున్సిపల్ హైస్కూల్స్ క్రమంగా ఈ రాష్ట్రంలో ఇంగ్లీషు మీడియాన్ని కూడా ప్రవేశపెడదామని

మొట్టమొదట ఈ రాష్ట్రంలోకి తీసుకువచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీది, చంద్రబాబునాయుడుగారిదని గర్వంగా చెబుతున్నాను.

(ప్రతిపక్షసభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు)

ఇప్పుడు ఎందుకు బాధపడుతున్నామంటే రెండు నాలుకల ధోరణి ఎవరికీ ఉండకూడదు.

(అధికారపక్షసభ్యులు అభ్యంతరాలను వ్యక్తం చేయసాగారు)

ఎవరైనా సరే. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా మంచిని మంచని.(మైకు కట్ అయ్యింది)

డా. ఆదిమూలపు సురేశ్ **(DR. AADIMULAPU SURESH)**(ఎర్రగొండపాలెం): అచ్చెన్నాయుడు గారు ఈ జీవో నెం.85 వచ్చిన తరవాత ప్రతిపక్షనాయకుల భాష ఏవిధంగా మారిందో ఒక్కసారి గమనించుకోండి. రికార్డులు ఉన్నాయి. వాళ్లు ఎక్కడ మొదలు పెట్టారో, ఎక్కడ యూటర్న్ తీసుకున్నారో నేను చెప్పగలను. మీరు ఇంగ్లీషు మీడియాన్ని ప్రవేశపెట్టామని చెబుతున్నారు కదా! ఇంగ్లీషు మీడియం ప్రవేశపెడితే ఇప్పటివరకూ 65శాతం స్కూల్స్‌లో ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు తెలుగుమీడియం ఎందుకు ఉంది? 65,000 స్కూల్స్‌లో 65శాతం స్కూల్స్ తెలుగుమీడియంలో ఎందుకు ఉన్నాయో సమాధానం చెప్పమనండి.

(ప్రతిపక్షసభ్యులచే అంతరాయం)

ఊరికే చెప్పడం కాదు. వాళ్లు ఏమి చేశారు? వాళ్లు కేవలం ప్రైవేటు యాజమాన్యాలకు, కార్పోరేట్ కళాశాలలకు కొమ్ము కాసే విధంగా, ఇంగ్లీషు మాధ్యమాన్ని అందరికీ అందకుండా చేసి కేవలం ఒక వర్గం వారికే అందించాలనే ఉద్దేశ్యంతో ఆ కార్పోరేట్ కళాశాలలను ఒక వ్యాపారంగా వాళ్లు చూశారు తప్ప నిజంగా వాళ్లకి చిత్తశుద్ధి ఉండి వాళ్ల ఐదు సంవత్సరాల కాలంలో ఇంగ్లీషు మాధ్యమాన్ని ప్రోత్సహించి ఉంటే 65శాతం స్కూల్స్‌లో తెలుగుమీడియం ఎందుకు ఉందో సమాధానం చెప్పమనండి.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు**(SRI KINJARAPU ATCHANNAIDU)**: ఇక్కడ నేను అవాస్తవాలు మాట్లాడడంలేదు. జరిగిన సంఘటనలు మాట్లాడుతున్నాను. అయితే మంత్రిగారికి ఆత్రుత ఎక్కువ ఉంది. పనితనం తక్కువ ఉంది. అందుకే ఆయనే ఒప్పుకున్నాడు. ఎక్కువ మాట్లాడుతున్నాడు. మీకు ఇసుక కొడుతున్నాడు. ఆయన మాట్లాడితే సభలో ఉండడానికి కూడా ఇబ్బందవుతోంది. అధ్యక్షా, అయితే నేను చెప్పే విషయం ఏమంటే ఎవరైనా సరే ప్రతిపక్షం అయినా, అధికారపక్షమైనా ఇప్పుడున్న ప్రతిపక్షం అధికారంలోకి రావచ్చు. అధికారంలో ఉన్న పార్టీ ప్రతిపక్షంలోకి రావచ్చు.

(గోవిందా, గోవిందా అని అధికారపక్షసభ్యులు శ్రీ బియ్యపు మధుసూధన్‌రెడ్డి, మరియు కొంతమంది అధికారసభ్యులు అభ్యంతరాలు వ్యక్తం చేశారు)

ఏదైనా సరే ఒక ప్రభుత్వంలో ...

(ఆయన ఏమి మాట్లాడుతున్నాడని అధికారపక్షసభ్యులు శ్రీ బియ్యపు మధుసూధన్‌రెడ్డి అన్నారు)

ఆయనను సస్పెండ్ చెయ్యండి. మమ్మల్ని చంపేస్తున్నాడు.

(సభలో నవ్వులు)

అధ్యక్షా ఎవరైనా సరే ప్రభుత్వంలో ఉండి ఒక మంచి పనిచేస్తే సమర్థించాలి. రాష్ట్రానికి, రాష్ట్ర ప్రజలకు ఒక మంచి కార్యక్రమం ఎవరు చేసినా చంద్రబాబు చేస్తే జగన్మోహన్‌రెడ్డి దానిని అభినందించాలి. ఆయన చేస్తే మేము అభినందించాలి. ఇది చేయవలసిన అవసరం ఉంది. అయితే మేము ఎక్కడ బాధ పడుతున్నామంటే రెండు నాలుకల ధోరణిని అవలంభించడం పట్ల మేము బాధపడుతున్నాం.

(అంతరాయం)

ఆరోజు 2017వ సంవత్సరంలో జీవో తీసుకువస్తే అప్పుడు జగన్మోహన్‌రెడ్డిగారు ప్రతిపక్షంలో ఉన్నారు. ప్రతిపక్షంలో ఉండి ఇప్పటికిప్పుడే ఇంగ్లీషు మీడియమా? తెలుగును కాపాడుకుందాం. చంద్రబాబు ద్రోహి. మాతృభాషకి మరణశాసనం అని మాట్లాడడం, ఏదైతే మీ పాంప్లెట్ ఉందో సాక్షి పేపర్లో మీరు ముద్రించడం (సభలో సాక్షి పత్రికను చూపిస్తూ) ఇవన్నీ వాస్తవాలు. ఎవరం కూడా రికార్డు అనేది మార్చలేము. దానికి బాధపడుతున్నాం.

(అంతరాయం)

ఎందుకంటే ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకలాగా. అధికారంలోకి వచ్చిన తరవాత ఒకలాగా మాట్లాడటాన్ని మేము తప్పు పడుతున్నాం. అయితే ....

మిస్టర్ స్పీకర్: మీరు సబ్జెక్ట్‌పైన మాట్లాడండి.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు(SRI KINJARAPU ATCHANNAIDU): తెలుగుదేశంపార్టీ తరఫున...

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): మీరు దీనిని ఓకే చేస్తున్నారా లేదా చెప్పండి.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు(SRI KINJARAPU ATCHANNAIDU): తెలుగుదేశం పార్టీ తరఫున చంద్రబాబునాయుడుగారు గానీ, తెలుగుదేశం పార్టీ గానీ ఇంగ్లీషు భాషను ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకించడం లేదని శాసనసభా సాక్షిగా రాష్ట్రప్రజలకు తెలియజేస్తున్నాం.

(అంతరాయం)

అధ్యక్షా, దీనిని ప్రవేశపెట్టడానికి మాకు అభ్యంతరం లేదు. దీనిని మేము స్వాగతించామని తెలియజేస్తూ ఇంకొక ఆప్షన్ కూడా మంత్రిగారికి చెబుతున్నాను. పిల్లలు చదువుతారు. చదివించేవాళ్లు పిల్లల తల్లిదండ్రులు. వారికి స్వేచ్ఛ ఇవ్వాలి. వారి పిల్లలు ఏ మీడియంలో చదువుకోవాలో వారే నిర్ణయించుకునేట్లుగా ఒక స్వేచ్ఛ ఇవ్వవలసిన అవసరం ఉందని నేను ప్రభుత్వానికి ఒక సూచన చేస్తున్నాను. ఇంగ్లీషు వద్దని కాదు. పిల్లలకు చదువుకునే స్వేచ్ఛ, అవకాశం ఉండాలి. చదివించడానికి తల్లిదండ్రులకు స్వేచ్ఛ ఉంటుంది. వారిని ఇంగ్లీషుమీడియంలో చదవవద్దని మనం చెప్పొద్దు. లేకపోతే తెలుగుమీడియంలో చదవవద్దని మనం చెప్పొద్దు. వాళ్ల పిల్లలను ఏ మీడియంలో చదివించాలో, పిల్లలు ఏ మీడియంలో చదువుకోవాలో వారికే ఒక ఆప్షన్ ఇస్తే బాగుంటుందనేది నా సలహా. అదేవిధంగా రెండవ పాయింట్ ఏమంటే నాడు-నేడు ఏదో రాష్ట్రంలో ఇప్పుడే పాఠశాలలకు భవనాలు కడుతున్నాం. లేకపోతే పాఠశాలలన్నీ బాగుచేస్తున్నాం. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇస్తున్నామని చాలావరకూ చెప్పిందే చెబుతున్నారు. నేను అది కూడా గుర్తు చేస్తున్నాను. గత ప్రభుత్వంలోనే రూ.4000కోట్లతో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కొరకు ఒక ప్రాజెక్టు తీసుకుని టెండర్లను పిలిచి ప్రారంభించాం. అయితే ఈరోజు నాడు-నేడు పేరుతో అంటే ఏదో కొత్తగా వీళ్లు ఏదో కడుతున్నట్లుగా భ్రమ కల్పిస్తున్నారు. నేను ఒకటే తెలియజేస్తున్నాను. మేము కట్టిన భవనాలకు వీళ్ల పార్టీ రంగు వేసుకోవడం తప్ప ఎక్కడైనా ఒక్క భవనం కట్టిన సందర్భం ఉందా అని అడుగుతున్నాను.

మ.1.20

ఈ మధ్య గ్రామాల్లో తిరుగుతున్నప్పుడు తెలుసుకున్న విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలనుకుంటున్నాను. కాబట్టి మీరు కూడా ఆలోచించాలి. గ్రామంలోకి వెళ్తుంటే ప్రతి గ్రామంలో నూరుశాతం టాయిలెట్స్ కట్టారని, వంద శాతం టాయిలెట్లు ఉన్న గ్రామంగా జగన్మోహన్‌రెడ్డిగారి పెద్ద ఫోటోతో పెద్ద బోర్డు ఉంటుంది. వారు అధికారంలోకి వచ్చిన తరవాత గ్రామాల్లో ఒక్క టాయిలెట్ అయినా కట్టారా? కట్టకుండా బోర్డు పెట్టి స్వచ్ఛ గ్రామాలని, పాఠశాలలు నాడు-నేడు అని తప్పుడు ఆలోచనలు కాకుండా టాయిలెట్లు కట్టండి. నిన్న అసెంబ్లీ నుంచి కరకట్టమీదుగా విజయవాడ వెళ్తుంటే కరెంటు స్తంభాలకు కూడా నిచ్చెనలు వేసి మూడు రంగులు వేస్తున్నారు. ఏదైనా చేయండి కానీ, ఇటువంటి విధానాలను మానుకోవాలని తెలియజేస్తున్నాను. నేను మళ్లీ మళ్లీ చెబుతున్నాను, ఇంగ్లీష్ భాషకు తెలుగుదేశం పార్టీ వ్యతిరేకం కాదు. ఏ భాషలో చదువుకోవాలనే ఆప్షన్ విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఇవ్వాలని మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తూ ముగిస్తున్నాను.

డా. ఆదిమూలపు సురేశ్ (DR. AUDIMULAPU SURESH): అధ్యక్షా, గౌరవసభ్యులు అచ్చెన్నాయుడుగారు మాట్లాడుతూ మాధ్యమం ఎంచుకొనే అవకాశం విద్యార్థులకు, వారి

తల్లిదండ్రులకు ఇవ్వాలని సూచించారు. ఏమి స్వేచ్ఛ ఇవ్వాలి? వారు ఇచ్చిన స్వేచ్ఛవలనే గత అయిదు సంవత్సరాలుగా తెలుగు మీడియం పాఠశాలలను ఏవిధంగా నిర్వీర్యం చేశారో గణాంకాలతో సహా చెప్పగలను. వారు ఆ స్వేచ్ఛను ఇంతకు ముందు కేవలం మునిసిపల్ పాఠశాలలకే ఎందుకు ఇచ్చారు? అప్పటి మునిసిపల్ శాఖ మంత్రిగారి సంస్థలకు సంబంధించిన అనగా నారాయణ, శ్రీచైతన్య పాఠశాలలకు సంబంధించిన మెటీరియల్‌ను అనువదించి రూ.17కోట్లతో పంపిణీ చేయడం వాస్తవం కాదా అని అడుగుతున్నాను. వారికి చిత్తశుద్ధి లేదు. ఈరోజు ముఖ్యమంత్రిగారు చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకొని వారికి ఏవిధమైన ఆప్షన్ లేదు కాబట్టి ఆప్షన్ ఇవ్వాలని చెబుతున్నారు. వారు చెప్పిన ఒక పదం కూడా **highly objectionable**. నేను మాట్లాడుతుంటే గౌరవ సభ్యులు అచ్చెన్నాయుడుగారు ఇబ్బందిపడుతున్నారంట. నేను ఒక దళితుడిగా, విద్యాశాఖ మంత్రిగా ఈరోజు ఈ చర్చను ప్రారంభించే అవకాశంనాకు ఇచ్చిన వైనాన్ని నేను అదృష్టంగా భావిస్తుంటే నేను ఒక దళితుడిగా ఈ సభలో మాట్లాడుతుంటే వారు ఈ సభలో కూర్చోడానికి ఇబ్బందిపడుతున్నాడంటే నిజంగా ఇంతకన్నా దారుణం ఇంకేమీ లేదు. ఈ విషయాన్ని వారి విజ్ఞతకే వదిలేస్తున్నాను.

శ్రీ కొఠారి అబ్బయ్య చౌదరి **(SRI KOTHARI ABBAYYA CHOWDARY)**(దెందులూరు): అధ్యక్షా, ఈ చర్చలో పాల్గొనే అవకాశం కల్పించిన మీకు, యంగ్ అండ్ డైనమిక్ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. భారతదేశంలో కనీవినీ ఎరుగని రీతిలో ఏ రాజకీయ నాయకుడూ చేయలేని సాహసోపేతమైన పాదయాత్ర చేసి ప్రజల కష్టనష్టాలు తెలుసుకున్నారు. వారి పాదయాత్రలో చిన్నారులు అన్నా, మేం చదువుకోవాలని ఉన్నా చదువుకోలేకపోతున్నామని, తల్లిదండ్రులు అన్నా, మేం చదివించాలన్నా చదివించలేకపోతున్నామని, అన్నా, మేం చదువుకున్నాం గానీ మాకు కమ్యూనికేషన్ స్కిల్స్ లేకపోవడంవలన ఉద్యోగాలు రావడంలేదని అనేకమంది వారికి పాదయాత్రలో చెప్పారు. ఇవన్నీ విని విద్యావ్యవస్థ రూపురేఖలను పూర్తిగా మార్చాలని ఎంతో ప్రతిష్టాత్మకంగా ఎడ్యుకేషన్ ట్రాన్స్‌ఫర్మేషన్ చేస్తున్నారు. దేశవ్యాప్తంగా అక్షరాస్యతా రేటు 73శాతం ఉంటే మన రాష్ట్రంలో కేవలం 67శాతం మాత్రమే ఉండడం చాలా దారుణం. అంటే ఇంకా 33శాతం నిరక్షరాస్యులు మన రాష్ట్రంలో ఉన్నారు. వీటన్నింటి రూపురేఖలను మార్చే విషయంలో జగన్మోహన్‌రెడ్డిగారు ఎపుడూ మాకొకటే చెబుతుంటారు, మొన్న ప్రెస్ కాన్ఫరెన్స్‌లో కూడా చెప్పారు. భావితరాలకు మనం ఏమైనా ఆస్తి ఇవ్వగలమంటే అది కేవలం చదువు మాత్రమేనని చెప్పగలిగిన గొప్ప ముఖ్యమంత్రి మన రాష్ట్రానికి ఉండడం మనందరి అదృష్టం. అదే విధంగా ఎంతో ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాలుగా నాడు-నేడు కింద పాఠశాలల రూపురేఖలను పూర్తిగా మార్చివేస్తామని, ఇపుడు ఆ పాఠశాలలు ఎలా ఉన్నాయో ఫోటోలు తీసి రెండు సంవత్సరాల తర్వాత పూర్తిగా వాటి రూపురేఖలను మార్చివేస్తామని చెప్పిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారని మీద్వారా తెలియజేస్తున్నాను. పిల్లలందరూ పాఠశాలలకు వెళ్లాలని, అక్షరాస్యతను పెంచేందుకు అమ్మ ఒడి పథకంద్వారా విద్యార్థి తల్లికి రూ.15వేలు ఇస్తున్నది జగనన్నగారి ప్రభుత్వమని తెలియజేస్తున్నాను.

ప్రపంచంలో ఉన్న సుమారు 53దేశాలలో 400 మిలియన్ల జనాభా ఇంగ్లీష్ మాట్లాడుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా 7000 భాషలున్నా ప్రపంచమే గ్లోబల్ విలేజ్‌గా మారుతున్న సమయంలో ప్రభుత్వం భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఫ్యూచరాలజిస్ట్ థింకింగ్‌తో 20 సంవత్సరాల తరవాత ఈ ప్రపంచం ఏవిధంగా ఉండబోతుందో అనే ఆలోచనతో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెడితే దానిపైన కూడా ప్రతిపక్షం విమర్శ చేస్తుంటే ఆంగ్లం ఏమైనా అంటరాని భాషా అని మీద్వారా ప్రశ్నిస్తున్నాను. వారి మాటలు వింటుంటే ఏ పని చేసుకొనేవారు ఆ పనిలోనే ఉండాలి, చాకలి చాకలిగానే ఉండాలి, మంగలి మంగలిగానే ఉండాలనే దురుద్దేశంతో విమర్శలు చేస్తున్నట్లుగా ఉంది. సుప్రీంకోర్టులో, హైకోర్టులో చివరకు జిల్లా కోర్టులలో కూడా ఇంగ్లీష్ కాక తెలుగు మాట్లాడుతున్నారా అని ప్రశ్నిస్తున్నాను. వారికి 40 సంవత్సరాల అనుభవం ఉంది, కోర్టులు మేనేజ్ చేయడం కూడా వారికి బాగా తెలుసు. డాక్టర్లు, ఇంజనీర్లు వారు చదువుకున్న కోర్సులు ఇంగ్లీష్‌లోనే చేస్తున్నారనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని కోరుతున్నాను.

మన రాష్ట్రం నుంచి సుమారు రెండు లక్షలమంది విదేశాలకు వెళ్లి ప్రవాసాంధ్రులుగా సెటిల్ అవుతున్నారు. ఇంగ్లీష్ మీడియంలో చదివితేనే భవిష్యత్తు ఉంటుందనేందుకు నేనే ప్రత్యక్ష ఉదాహరణ. నేనొక చిన్న పల్లెటూరులో రాజశేఖరరెడ్డిగారి అభిమాన కుటుంబంలో పుట్టాను. అక్కడనుంచి ఏలూరు పట్టణంలో నేను విద్యాభ్యాసం పూర్తి చేశాను. ఆంగ్ల మాధ్యమంలో చదవడంవలన మంచి ఉద్యోగం వచ్చి లండన్‌లో 15 సంవత్సరాలు ఉండడమే గాకుండా అనేక దేశాలు తిరిగి పలు కాన్ఫరెన్స్‌లలో కాన్ఫిడెంట్‌గా మాట్లాడగలిగానంటే చిన్నతనం నుంచి కమ్యూనికేషన్ స్కిల్స్ ఉండడంవలనే అది సాధ్యపడింది. నాకు ఏడు సంవత్సరాల పాప ఉంది, ఆ పాప హ్యారీపోటర్-3 సిరీస్ కూడా చదివేసింది. మా పాపే కాదు మా దెందులూరు నియోజకవర్గంలోని ప్రతి చిన్నారి కూడా ఇంగ్లీష్ నేర్చుకోవాలి, పిల్లలందరూ కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకోవడానికి ఆంగ్ల మాధ్యమం ద్వారానే సాధ్యపడుతుంది. వారి విమర్శలు చూస్తుంటే నాకు ఒకటి అనిపిస్తుంది. చంద్రబాబు నాయుడుగారికి ఇంగ్లీష్ రాదని మేమనడంలేదు. కానీ ఆయనకు ఇంగ్లీష్ బాగా వచ్చి ఉంటే అమెరికాలో ట్రంప్‌కు పోటీగా నిలబడి ఉండేవారేమోనని అనిపిస్తుంది. ఆయనకు ప్రపంచ బ్యాంకు కూడా బాగా తెలుసు. ఈయనకు కమ్యూనికేషన్ స్కిల్స్ బాగా ఉంటే ప్రపంచ బ్యాంకుకు కన్నమేసేవారేమోననిపిస్తుంది. ప్రతిష్టాత్మకమైన ఇన్ఫోసిస్‌గానీ, విప్రో గానీ, టీసీఎస్‌లాంటి ప్రతిష్టాత్మకమైన కంపెనీలలో ఉద్యోగాలు రావాలంటే కమ్యూనికేషన్ స్కిల్స్ బాగుండాలి.

మ.**1.30**

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): చౌదరి గారూ, సబ్జెక్టుకు కన్‌ఫైన్ అవండి.

శ్రీ కొఠారి అబ్బయ్య చౌదరి (SRI KOTHARI ABBAYYA CHOWDARY): అధ్యక్షా, రెండవ ల్యాంగ్వేజీ అవడమనేది "to have another language is to possess a second soul. Learning a new language gives you the chance to be a different person if you want

to. Make the most of that chance. Tell me and I forget, teach me and I remember, involve me and I learn అని చాలా మంది పెద్దలు చెబుతున్నారు. నేను ఇందాకే చెప్పాను. భవిష్యత్తు ఆలోచనతో ఈరోజు జగన్మోహన్ రెడ్డి గారు ముందుకు వెళుతున్నారు. ఈ అడ్వాన్స్డ్ టెక్నాలజీ ఉన్న ప్రపంచంలో ఇప్పుడు రోబోటిక్స్ గానీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ గానీ మనమే తొందరలో చేయబోతున్నాము. సెల్ఫ్ డ్రైవింగ్ వెహికల్స్ రాబోతున్నాయి. ఇప్పుడు డ్రైవర్లుగా చేసే వాళ్లకు 20 సంవత్సరాల్లో వాళ్లు నిజంగా డ్రైవర్లుగా ఉండబోతున్నారో లేదో తెలియదు. అదేవిధంగా హైపర్ ట్రైన్స్ వస్తున్నాయి. స్పేస్‌కి వెళుతున్నాము. ఇవన్నీ కూడా రావాలంటే ఇంగ్లీషులో కమ్యూనికేషన్ స్కిల్స్ తప్పకుండా రావలసిన అవసరముందని నేను తెలియచేస్తున్నాను. అధ్యక్షా, ప్రతిపక్ష సభ్యులు విమర్శలు చేస్తున్నారు. ఇటీవల జగన్మోహన్ రెడ్డి గారి సమక్షంలో జరిగిన ఒక సమావేశంలో హారిక అనే విద్యార్థిని ఏమి మాట్లాడిందంటే మా నాన్నగారు ఆటో డ్రైవరు, ప్రతీ ఆటో డ్రైవరుకి రూ.10,000 ఇస్తున్నారు. మీకు కృతజ్ఞతలు.. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం ప్రవేశ పెడుతున్నందుకు చాలా ధన్యవాదాలు. మాకు ఇంగ్లీషు మీడియం చాలా అవసరం. మీరు ఈ నిర్ణయం తీసుకున్నందుకు థ్యాంక్యూ సార్ అని ఆ చిన్నారి చెప్పింది. కీర్తి అనే 9వ తరగతి పాప మాట్లాడుతూ మన రాష్ట్రాన్ని అభివృ ద్ధి చేయాలంటే ఇంగ్లీషు మీడియం తప్పనిసరి కానీ మాకు ప్రైవేటు స్కూలులో చదివే స్తోమత లేదని ఇప్పుడు మీరు ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం ప్రవేశ పెడుతున్నందుకు ధన్యవాదాలని చెప్పింది. మాకు ఇంగ్లీషు మీడియంలో చదువుకునే హక్కు లేదా కేవలం ప్రైవేటు స్కూలు విద్యార్థులు మాత్రమే ఇంగ్లీషు మీడియంలో చదవాలా అని చిన్నారులు మాట్లాడుతున్నారు.

అధ్యక్షా, నేను పర్సనల్‌గా మాట్లాడాలని అనుకోవడంలేదు. కానీ ఈ ప్రతిపక్షం వారు విమర్శిస్తున్నారు కాబట్టి వారి నీతిచంద్రిక ఒకసారి చదువుతాను. వాళ్ల పిల్లలు ఎక్కడ చదువుతున్నారో ఒక్కసారి చదువుతాను. నారా లోకేశ్ గారు జూబ్లీహిల్స్‌లోని భారతీయ విద్యాభవన్‌లో ఇంగ్లీషు మీడియంలో చదివారు. చంద్రబాబు నాయుడు గారి మనవడు కూడా ఈరోజు ఇంగ్లీషు మీడియంలోనే చదువుతున్నాడు. టిడిపి రాష్ట్ర శాఖ అధ్యక్షులు కళా వెంకట్రావు గారి కుమారుడు రామ్ మాలిక్ కూడా హైదరాబాద్‌లో ఇంగ్లీషు మీడియంలోనే చదువుతున్నాడు. ఈ విధంగా మాజీ కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజు గారు గానీ, గల్లా జయదేవ్ గారు గానీ, రామ్మోహన్ నాయుడు గారు గానీ, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గారు గానీ, ఈ రాష్ట్రంలో నేనే ఫేమస్ అనుకునే పవన్ కళ్యాణ్ గారి పిల్లలు కూడా ఈరోజు ఓక్రిడ్జ్‌లో చదువుతున్నారు. జనసేన ముఖ్యనేత అని భావించే నాదెండ్ల మనోహర్ గారు కూడా విదేశాల్లోనే చదువుకున్నారు. వీళ్లందరికీ ఒక న్యాయం కానీ వేరే వాళ్లకు ఒక న్యాయమని అంటే ఎలా అధ్యక్షా? ఈరోజు వీళ్లు రాజకీయ స్వార్థం కోసం దీనిని కూడా ఒక మతానికి అంటగడుతున్నారు. కులానికి అంటగడుతున్నారు. కొన్ని పార్టీలున్నాయి. కులం పేరు చెప్పుకుని బ్రతుకుతుంటాయి. వాళ్ల మాటలు వింటుంటే బాధ వేస్తుంది. ప్రతీ విషయాన్ని మతానికి లింకు చేసి మాట్లాడటం చాలా

బాధాకరమని వారికి ఈరోజు తెలియచేస్తున్నాను. తప్పకుండా జగన్మోహన్ రెడ్డి గారు తీసుకున్న ఈ నిర్ణయం ప్రతిష్టాత్మకమైనది. ఈరోజు జగన్మోహన్ రెడ్డి గారు తీసుకునే నిర్ణయం వలన తప్పకుండా రానున్న రోజుల్లో ప్రతీ చిన్నారి ఇంగ్లీషు మీడియంలో చదువుకోగలుగుతుంది. ఎందుకంటే ఇప్పుడు ఒక పాప పుడితే 20 సంవత్సరాలకు అంటే ఆ పాప డిగ్రీకి వచ్చేసరికి ఈ ప్రపంచం ఎక్కడకు వెళుతుందో మనం ఒక్కసారి ఆలోచించాలి. ఇప్పటికే మొబైల్ డివైజెస్‌లో యాపిల్ ద్వారా ఈ ప్రపంచం చాలా వేగంగా పరుగెడుతోంది. దీనిని క్యాచ్ చేయాలంటే తప్పకుండా ఇంగ్లీషు మీడియమ్ అవసరమని, ఇంత మంచి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి ముందుకు తీసుకెళుతున్న జగన్మోహన్ రెడ్డిగారిని అందరూ స్వాగతించాలని కోరుతున్నాను.

ఇందాక ప్రతిపక్ష సభ్యులు మాట్లాడుతూ మా ప్రభుత్వంలో కూడా స్కూల్స్‌ని చాలా బాగా చేశామని చెప్పారు. దెందులూరు నియోజక వర్గం గురించి చెబుతాను. దెందులూరు నియోజక వర్గంలో నేను అనేక స్కూళ్లు తిరిగాను. సుమారు 40 స్కూళ్లకు పైగా గుడ్‌మార్నింగ్ వాక్ అని ప్రతి స్కూల్‌కు వెళ్లి వాళ్లతో కూర్చుని భోజనం చేశాను. చాలా స్కూళ్లలో ఈరోజు టాయిలెట్స్ లేని పరిస్థితి. చాలా స్కూళ్లల్లో బల్లలు, బెంచీలు, బ్లాక్‌బోర్డులు కూడా లేకుండా పక్క ఇంటిలో టాయిలెట్స్ వాడుకునే పరిస్థితి. గత ఐదు సంవత్సరాల్లో మా నియోజక వర్గంలో కేవలం రెండు రూములు మాత్రమే కట్టారని అంటే దానికి సమాధానం ఎవరు చెబుతారని ఈరోజు తెలుగుదేశం నాయకులని ప్రశ్నిస్తున్నాను. మంచి పని చేస్తున్నప్పుడు ఈ ప్రభుత్వాన్ని స్వాగతించమని తప్పకుండా జగన్మోహన్ రెడ్డి గారు తీసుకునే ఈ చరిత్రాత్మకమైన నిర్ణయంతో తప్పకుండా రానున్న రోజుల్లో చిన్నారుల భవిష్యత్తును జగన్మోహన్ రెడ్డి గారు ముందుకు తీసుకు వెళుతున్నారని, English education for all అని "Right to English Education" అని we are going to bring a Level Playing Field అని మీకు తెలియచేస్తూ తప్పకుండా పేదరికాన్ని కూడా రూపుమాపబోతున్నామని తెలియచేస్తూ ఇంత చక్కటి నిర్ణయం తీసుకున్న జగన్మోహన్ రెడ్డి గారికి మరొక్కసారి కృతజ్ఞతలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కడుబండి శ్రీనివాస రావు (SRI KADUBANDI SRINIVASA RAO)(శృంగవరపుకోట): అధ్యక్షా, మన గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రభుత్వ స్కూళ్లలో ఇంగ్లీషు మీడియాన్ని ప్రవేశపెట్టాలని తీసుకున్న నిర్ణయం గత ఆరు నెలల్లో మన ముఖ్యమంత్రి గారు తీసుకున్న అనేకమైన thoughtful and constructive decisions లో ఇదొకటి. ఈ పాలసీ వలన రాష్ట్రంలోని యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడంలో it will bring a significant positive impact. కానీ మన అపోజిషన్ పార్టీ లీడర్ అచ్చెన్నాయుడు గారి గొంతు కొంత డిఫరెంట్‌గా ఉన్నది. చాలా మంది టీడీపీ లీడర్లు మీడియాలో కూడా ఇంత మంచి డెసిషన్‌ని, ఇంత మంచి పాలసీని నెగటివ్ లైట్‌లో పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు. It is obviously an utter disservice to backward area people. ఉదాహరణకు నేనైతే విజయనగరం జిల్లాలో చాలా వెనుకబడిన ప్రాంతం నుంచి వచ్చాను. I belong to backward caste. నేను నాలుగు కిలోమీటర్లు నడచి ప్రభుత్వ జిల్లా పరిషత్ హైస్కూలుకు వెళ్లేవాడిని. మా స్కూలులో మంచి

టీచర్లు ఉండటం వలన 1981 లో పదవతరగతిలో 500 మార్కులు వచ్చాయి. ఇంగ్లీషులో 90 మార్కులు వచ్చాయి. అయినా కూడా ఇంజనీరింగ్‌కు వెళ్లాక ఇంజనీరింగ్ సబ్జెక్టులు ఇంగ్లీషులో ఉండటం వలన ఆ టైములో కొంచెం ఇబ్బంది పడ్డాను. ఆ తరువాత 1990లో అమెరికా వెళ్లాను. గత 30 సంవత్సరాలలో అమెరికాలో నేను గమనించింది ఏమిటంటే మన ఇండియన్స్ అందరికీ హైటెక్ జాబ్స్‌లో మంచి ఉద్యోగావకాశాలు ఎక్కువగా వచ్చేవి. దానికి కారణం మన ఇండియన్స్‌కి అమెరికాలో ఉన్న విదేశీయులందరిలోకి కూడా ఇంగ్లీషు బాగా రావడం. ఇంగ్లీషు మీడియమ్ అనే నిర్ణయం ఈ రాష్ట్ర ప్రజానీకానికి ఉన్న అవసరాలను దృష్టిలోపెట్టుకుని మన గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయం ఇది. అయితే మన మీడియాన్ని గానీ, మన అపోజిషన్ లీడర్‌ని గానీ దీనిని సింపుల్‌గా a speech in debate competition లో ఒక టాపిక్ లాగా దీనిని చులకనగా చూడవద్దని కోరుతున్నాను. ఈ రాష్ట్ర భవిష్యత్తును ముఖ్యంగా బ్యాక్‌వర్డ్ ఏరియాల్లో ఉన్న వారికి, సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వారికి this is definitely an extra-ordinary opportunity. అయితే గత రెండు వారాల్లో కొంత మంది మీడియా వాళ్లు, కొంత మంది టిడిపి నాయకులు చైనాలోని కొన్ని యూరప్ దేశాల్లో మాతృభాషకు ఇస్తున్న ప్రాధాన్యతను మనమందరం గమనించాలని మనం కూడా వాళ్లలాగే ఆలోచించాలని మీడియాలో చాలా చర్చలు జరిగాయి. అయితే మన దేశ పరిస్థితులు వేరు, ఆ దేశ పరిస్థితులు వేరు. ఈ భూగోళం మీద 750 కోట్ల జనాభా ఉంటే మన దేశంలో 130 కోట్ల జనాభా ఉన్నాము. 130 కోట్ల జనాభాకు ప్రభుత్వ ఉద్యోగాలివ్వడమంటే అసాధ్యం. కాబట్టి కచ్చితంగా అందరూ ఉద్యోగావకాశాల కోసం ఈ గ్లోబల్ ఎకానమీలో ప్రతీవాళ్లు ప్రైవేటు సెక్టార్ కొరకు ప్రయత్నిస్తారు. ప్రైవేటు సెక్టార్‌లో ఉద్యోగాలు రావాలంటే తప్పనిసరిగా ఇంగ్లీషు రావాలి. జర్మనీ, జపాన్ లాంటి దేశాల్లో వాళ్ల మాతృభాషలో వాళ్లు చెప్పుకోవచ్చు. ఎందుకంటే వాళ్లు బయట దేశాలకు వెళ్లి ఉద్యోగాలు చేయవలసిన అవసరం లేదు. చైనీస్‌కు వాళ్ల మాతృభాషలో మీడియమ్ ఆఫ్ ఇన్‌స్ట్రక్షన్ వాళ్లకు అలాగే ఉంటుంది. దానివలన అదృష్టం ఏమిటంటే అమెరికా వెళ్లిన మాలాంటి ఇండియన్స్ అందరికీ బ్రహ్మాండంగా ఉద్యోగాలు వస్తుంటాయి. ఎందుకంటే చైనీస్ మనకంటే చాలా మంది నేతలు స్ట్రాంగ్‌గా ఉన్నా కూడా కమ్యూనికేషన్ స్కిల్స్‌లో బలహీనంగా ఉండటం వలన ఈరోజు ఇండియన్స్‌కు ఎక్కువ ఉద్యోగాలు వస్తున్నాయి. ఇది స్పీచ్ డిబేట్ కాకుండా ఉండాలి. ఎందుకంటే దేశంలో ముఖ్యంగా మన రాష్ట్రంలో అన్నంతో మంచి కూర పెట్టుకోలేని చాలా మంది జీవితాలకు వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు వెలుగు చూపించారు. ఎంతో మంది పేదపిల్లలకు ఫీజు రీయింబర్స్‌మెంటు పథకం ఉపయోగపడుతున్నది. ముఖ్యంగా పేదరికం నుంచి ఎవరైనా బయటకు రావాలంటే మంచి ఉద్యోగాలు తెచ్చుకుని ఆ కుటుంబాలన్నీ పేదరికం నుంచి బయటకు వచ్చారంటే కారణం దివంగతనేత ప్రియతమ నాయకుడు వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు పెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంటు పథకం.

మ.1.40

అధ్యక్షా మన గౌరవ ముఖ్యమంత్రిగారు వైఎస్ రాజశేఖరరెడ్డి గారి కంటే ఒక నాలుగడుగులు ముందుకేసి అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే యువతకు నాలుగు లక్షల జాబులను ఇచ్చారు. ఇది దేశ చరిత్రలో ఫస్ట్ టైమ్. అయితే ఈరోజు ఇంగ్లీష్ మీడియాన్ని ప్రవేశపెట్టాలని తీసుకున్న నిర్ణయం వలన బహుశా భవిష్యత్తులో ఈ నాలుగు లక్షలతోబాటు మరో నలభై లక్షల జాబులు మన తెలుగు ప్రజలకు వస్తాయని నేను ఆశిస్తున్నాను. ఇదొక్కటే కాకుండా మన ముఖ్యమంత్రిగారిలో మనం గమనించాల్సిన అంశమేమంటే, ఈ ఆరు నెలల్లో ముఖ్యమంత్రి గారు ప్రజలకు ఇచ్చిన పథకాల్లో గానీ తీసుకునే నిర్ణయాల్లోగానీ, చిత్తశుద్ధి దూరదృష్టి అనేది మనం చూశాము. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రోజున మనకు రెండున్నర లక్షల కోట్ల అప్పు ఉంది. రోడ్డంతా అవినీతి ఉన్నది. గౌరవ ముఖ్యమంత్రిగారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల ఫస్ట్ మీటింగ్‌లో మూడు రిమార్కబుల్ స్టేట్‌మెంట్స్ ఇచ్చారు. వచ్చే అయిదు సంవత్సరాల్లో అవినీతి రహిత పరిపాలనను అందిస్తాము, ప్రక్షాళన చేస్తాము, తప్పు చేస్తే మన ఎమ్మెల్యేలైనా మన ఎంపీలైనా క్షమించనని మూడు రిమార్కబుల్ స్టేట్‌మెంట్స్ ఇచ్చారు. The third statement is truly remarkable because obviously, change will not come when we condone bad behaviour of our relatives, our friends and of course, in our case, our party members. దానికి ప్రూఫ్ ఏమంటే మొన్న జరిగిన విలేజ్ సెక్రటేరియట్ ఉద్యోగాల్లో 1.33 లక్షల ఉద్యోగాల్లో ఒక రూపాయి కూడా లంచం లేకుండా ఒక్క recommendation లేకుండా ఇచ్చారంటే, ఇంతవరకు భారదేశ చరిత్రలో ఏ ఒక్క ప్రభుత్వం కూడా ఈ విధంగా ఇచ్చి ఉండదు. ఎంత లేదన్నా ఎమ్మెల్యేలు, ఎంపీలు, గవర్నమెంటు అధికారులు ఎంతో కొంత, ఎన్నో కొన్ని జాబుల్లో అయితే ఖచ్చితంగా అవినీతి చేస్తారు. కాబట్టి అవినీతి రహిత పరిపాలనను అందిస్తామని మొట్టమొదటిరోజు మా ఎమ్మెల్యేల మీటింగ్‌లో జగన్‌మోహన్‌రెడ్డిగారు చెబుతున్నప్పుడు, ఇది నిజంగా సాధ్యమా అని నేను కొంచెం డౌట్ పడ్డాను. అయితే అవినీతి రహిత పరిపాలనను అందించడమనేది ఒక్క జగన్‌మోహన్‌రెడ్డి గారికే సాధ్యమని ఆయన చేసి చూపించారు. ఇలాంటి ప్రభుత్వంలో భాగస్వామినైనందుకు నేను ఎంతో గర్వపడుతున్నాను. ఇంత గొప్ప పరిపాలనను అందిస్తున్న సమయంలో irony ఏమంటే, మీడియా ప్రాపగాండ అంతా శాండ్ గురించి చూపించారు. కరెంటు ఛార్జీల గురించి మాట్లాడారు. మరొకటి ఏమంటే కృష్ణనదికి కరకట్టకు మధ్య అడ్డగోలుగా కట్టిన బిల్డింగును గురించి పదేపదే చూపిస్తున్నారు. అంటే ఈ రోజు విద్యను వైద్యాన్ని వ్యాపారంగా చేసుకుంటున్న కాలంలో ఈరోజు జగన్‌మోహన్‌రెడ్డిగారు He is putting a stop to this day light robbery today. ఎందుకంటే గత 10 సంవత్సరాల్లో మనం చూస్తునే ఉన్నాము. Day light robbery కొనసాగుతూనే ఉన్నది. But there is no action. కాబట్టి ఈరోజు మన గౌరవ ముఖ్యమంత్రిగారు తీసుకున్న ఈ నిర్ణయం వలన ప్రజల అభివృద్ధి సంక్షేమం ధ్యేయంగా తీసుకున్న ఈ గొప్ప నిర్ణయం వలన, ఈ రాష్ట్ర భవిష్యత్తు ఖచ్చితంగా మారి తీరుతుంది. ఇంతకు ముందు నాడు నేడు బడి గురించి మాట్లాడారు. ఆ విషయంలో మా నియోజకవర్గం గురించి నేను ఖచ్చితంగా మాట్లాడాలి. ఎందుకంటే నేను ఎమ్మెల్యేనైన మూడు నెలలకే ఒక కళాశాల భవనం కూలిపోయింది. అదృష్టవశాత్తు విజయదశమి

రోజు కూలిపోయింది కాబట్టి, ఎవరికీ ఏమి నష్టం జరగలేదు. లేదంటే ఒక 200 మంది పిల్లలు చనిపోయేవారు. గత 5 సంవత్సరాల్లో ఎస్-కోట నియోజకవర్గంలో ఒక్క స్కూల్ మీద గత ప్రభుత్వం శ్రద్ధ పెట్టలేదు. ఏ స్కూల్‌కి వెళ్లినా, స్కూళ్లే కాదు ఈవెన్ ఆసుపత్రులు కూడా ఎప్పుడు పడిపోతాయోననే భయం ఉంటుంది. గత అయిదు సంవత్సరాల్లో ఒక్క స్కూళ్ల విషయంలోకాదు, ఆసుపత్రుల విషయంలో కూడా శ్రద్ధ చూపలేదు. ఈరోజు ఈ నాడు నేడు అనే కార్యక్రమం అయితే మా నియోజకవర్గానికి బాగా అవసరం. ఆఖరిగా కొంత మంది మీడియా మిత్రులకు, టీడీపి నాయకులకు అంటే అచ్చెన్నాయుడు గారు వేరే విధంగా చెబుతున్నారు. ఇప్పటి వరకు ఒకలా చెప్పారు. ఇప్పుడు మేము సపోర్టు చేస్తున్నామంటున్నారు. ముఖ్యంగా మన పవన్ కళ్యాణ్ గారు ఉన్నారు. మీ (పవన్ కళ్యాణ్ గారిని ఉద్దేశించి) **Hypocrisy** కి ఒక నమస్కారం. ఎందుకంటే ఈ రోజు ఇంతకు ముందు అచ్చెన్నాయుడు గారు చెప్పారు. నేను వినడం ఇదే ఫస్ట్ టైమ్. మునిసిపల్ స్కూల్స్‌లో మేము ఇంగ్లీష్ మీడియాన్ని ప్రవేశపెట్టామని. ఆ వాదనను మీరు ఎప్పుడు వినిపించలేదు. ఇప్పుడే చెబుతున్నారు. ఎవరికీ తెలియదు. ప్రవేశపెట్టారు కానీ దాని గురించి ఎవరు ఎక్కడా మాట్లాడలేదు. ఈరోజు ఎందుకు మనసు మార్చుకుని చెప్పుకుంటున్నారో నాకు అర్థంకావడం లేదు. ఏదేమైనా పవన్ కళ్యాణ్‌గారు మాత్రం చక్కగా ఆయన **Hypocrisy** ని మీడియాలో ప్రదర్శిస్తున్నారు. అయితే ఆయన రాజకీయాల్లోకి వచ్చి చేసిన మేలేమంటే **Hypocrisy**కి అర్థమేమంటే పవన్‌కళ్యాణ్‌గారిని మాత్రమే ఈరోజు మీడియాలో చూపిస్తున్నారు. కాబట్టి ఏదేమైనా ఈరోజు జగన్‌మోహన్‌రెడ్డిగారు తీసుకున్న ఈ ప్రతిష్ఠాత్మకమైన నిర్ణయం ఈ రాష్ట్ర భవిష్యత్‌ను ఖచ్చితంగా మారుస్తుంది. **And I thank you for giving me this opportunity. I thank you, Speaker Sir and I thank you, C.M. Sir.**

శ్రీ బియ్యపు మధుసూదన్ రెడ్డి **(SRI BIYYAPU MADHUSUDHAN REDDY)** (శ్రీకాళహస్తి): స్పీకర్ గారికి నమస్కారాలు. అదేవిధంగా జగనన్న గారికి నమస్కారాలు. ప్రతిపక్ష నాయకుడి గారికి కూడా నమస్కారం పెడుతున్నాను. ఎందుకంటే ఒప్పుకున్నారు కాబట్టి. ఇన్ని రోజులు అబద్దాలు చెప్పి యూటర్న్ తీసుకుని అచ్చెన్నాయుడు గారు ఒప్పుకున్నారు కాబట్టి. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం. పాఠశాలల్లో ఈ రోజు ఇంగ్లీష్ మీడియం అవసరం ఎందుకు వచ్చింది? ప్రతి వ్యక్తి తన బిడ్డను గురించి ఆలోచిస్తాడు. ముఖ్యంగా పేద ప్రజలు వాళ్ల జీవితాల్లో చదువుకోవడానికి చాలా కష్టపడుతుంటారు. డబ్బు లేక బాధలతో, ఇబ్బందులు పడుతుంటారు. అప్పులు చేసి పొలాలమ్మి టౌన్‌లో ఇల్లు అద్దెకు తీసుకుని బిడ్డలను ఇంగ్లీష్ మీడియంలో చదివిస్తుంటారు. ఆ టైమ్‌లో ఆటోల్లో ప్రయాణిస్తూ చాలా మంది చనిపోతుంటారు. ఎందుకంటే ఇంగ్లీష్ మీడియంలో చదువుకోవాలనే ఉద్దేశంతో గ్రామీణ ప్రాంతాల నుంచి ఆటోలు, బస్సుల్లో ప్రయాణిస్తూ యాక్సిడెంట్లలో చనిపోయినవారు చాలా మంది ఉన్నారు. ఈ విషయాన్ని మనం చాలా సీరియస్‌గా తీసుకోవాలి. ఎందుకంటే ఇంగ్లీష్ నేర్చుకోవడమనేది చాలా ఇంపార్టెంట్. విద్యార్థుల్లో పోటీతత్వం ఉంటుంది. పిల్లలు చదువుకోవాలని తల్లిదండ్రులు ఆశ పడుతుంటారు. ఈ రోజు జగనన్న ప్రవేశపెట్టిన ఇంగ్లీష్ మీడియం వలన గ్రామీణ ప్రాంతాల నుంచి విద్యార్థులు పట్టణాల వైపు ఆటోల్లో ప్రయాణించకుండా మంచి భవిష్యత్తు పిల్లలకు

ఉంటుందని తెలియజేస్తున్నాను. చాలా మంది పేద, కూలి, కార్మికులకు వారి పిల్లలను ఇంగ్లీష్ మీడియంలో చదివించాలనే కోరిక ఉన్నా ఆర్థిక స్తోమత లేక ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగు మీడియంలోనే చదివించుకోవడం జరుగుతోంది. కొన్ని కుటుంబాల్లో ఇద్దరు బిడ్డలు ఉంటే ఒక బిడ్డను మాత్రమే ఇంగ్లీష్ మీడియంలో చదివించుకుని మిగిలిన బిడ్డను తెలుగు మీడియంలో చదివిస్తారు. దాంట్లో నేను కూడా ఒకడ్ని. మా అమ్మ మా అన్నలు ఇద్దర్ని ఇంగ్లీష్ మీడియంలో చదివించారు. నన్ను మాత్రం తెలుగు మీడియంలో చదివించారు. అందుకనే నా భాషలోనే నేను మాట్లాడతాను.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): మీ నాన్న గారిని కూడా ఇక్కడలాగే అల్లరి పెట్టుంటావు.

శ్రీ బియ్యపు మధుసూదన్ రెడ్డి (SRI BIYYAPU MADHUSUDHAN REDDY): మా అన్న డాక్టరు, మా తమ్ముడు బిజినెస్ మ్యాన్. ఇంగ్లీష్ మీడియంలో చదివారు. ఈ మధ్య జగనన్న అమెరికాకు వెళ్లినప్పుడు నేను కూడా వెళ్లడం జరిగింది. అక్కడ Immigration లో ఒకటి అడిగారు. అమెరికాకు ఎందుకు వచ్చావు అని? నాకు తెలిసి తెలియని భాషలో It is a big meeting. Coming. Gathering. Sir, I am going to meeting సార్ అన్నాను.

(సభలో నవ్వులు)

వాళ్లకు అర్థంకాక నన్ను ఎత్తి రెండు గంటలు ప్రక్కన కూర్చోబెట్టారు. Big Gathering అన కూడదంట నాకు తెలియదు. మీరు నమ్ముతారో నమ్మరో నాకు చెమట పట్టింది. వాసుదేవ్ అనే డాక్టర్ ఉంటే ఏమి చెప్పాలని ఫోన్ చేసి కనుక్కున్నాను. అప్పుడు వాళ్లు చెప్పారు బంధువుల ఇంటికి వచ్చానని చెప్పమని చెప్పారు. మీరు నమ్ముతారో నమ్మరో నేను ఎంత టెన్షన్ పడ్డానో అంత టెన్షన్ పడ్డాను. దానిని మళ్లీ ఎట్లాగో రెండు గంటల తర్వాత నాకు వచ్చిన భాషలో, నాతోబాటు వచ్చిన వాడు కూడా అంతంత మాత్రం ఇంగ్లీష్ వచ్చిన వాడే.. ఇద్దరి పరిస్థితి అదే.. కాబట్టి అమెరికాకు పోయినప్పుడు లైఫ్‌లో జరిగిన పరిస్థితులు. చికెన్ తింటూ మరొకటి తినకూడదు. నాకు చికెన్ ఇచ్చేశారు చెప్పడం తెలియక, నేను లైఫ్‌లో చూశాను. అందుకని జీవితంలో ఇంగ్లీష్ అనేది చాలా ప్రాముఖ్యమైనది.

మ.**1.50**

ఈమధ్యన జగన్మోహన్ రెడ్డి గారు అధికారంలోకి వచ్చిన తరువాత పదివేల మందికి ఉద్యోగాలు కల్పించే టీసీఎల్ కంపెనీ వారికి భూ సమస్య వచ్చి ఆ కంపెనీకి చెందిన చైనా దేశీయులు, వారితోపాటుగా వారు మాట్లాడే భాషను అనువాదం చేసేందుకు ఇంగ్లీషు అనువాదకురాలు వచ్చారు. నాకు అరకొర ఇంగ్లీషు మాత్రమే వచ్చు. నా దగ్గరకు వచ్చిన వారు పూర్తి స్థాయి ఇంగ్లీషు మాట్లాడుతారు.. వారు నాకు విషయాన్ని చెప్పడానికి రెండు గంటలు పట్టింది. నేను నాకు వచ్చిన అరకొర ఇంగ్లీషుకు తోడు చేతి సైగలు, హావ భావాలు, బాడీ లాంగ్వేజ్‌తో వారికి సమాధానం చెప్పడానికి నాకు ఒక గంట సమయం

పట్టింది. పోటీ ప్రపంచంలో చైనీస్ కూడా ఇంగ్లీషు నేర్చుకుంటున్నారు. గౌరవ ప్రతిపక్ష నాయకులు చంద్రబాబు నాయుడు గారు వారి మనవడికి చైనీస్ భాషను నేర్పిస్తున్నారో లేదో గుండె మీద చెయ్యి వేసుకుని చెప్పమనండి, అడగండి. రాబోయే రోజులలో వారు చైనా కూడా కావాలని అనుకున్నారో ఏమో నేర్పిస్తున్నారు. (సభలో నవ్వులు) మన పవన్ కళ్యాణ్ హీరో గారు ఉన్నారు, పాపం ఆయన అడిగే దానిలో తప్పేమి లేదు. ఎందుకంటే వారి మొదటి భార్య హింధీ భాష మాట్లాడుతుంది తెలుగు రాదు. మొదటి భార్య తెలుగు మాట్లాడుతుందేమో, రెండవ భార్య కూడా హిందీ ఆవెడే, బెంగాలీ లేదా ఇంగ్లీషు మాట్లాడుతుంది. పాపం వారి గురించి ఎందుకులే.. మూడవ భార్య మాట్లాడేది కూడా ఇంగ్లీషు భాషనే. వారి పిల్లలు ఎక్కడ చదువుకుంటున్నారు? వారికి భార్య మాత్రం ఇంగ్లీషు మాట్లాడే భార్య కావాలి.

(ప్రతిపక్ష సభ్యులు సభలో లేని వారి గురించి మాట్లాడ వద్దు అన్నారు)

మన రాష్ట్రంలో పిల్లలు రాజశేఖరరెడ్డి గారి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి అధికంగా ఇంజనీరింగ్ డిగ్రీలు పొందుతున్నారు. ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూ దాకా వెళ్లి కూడా ఉద్యోగాలు పొందలేక వెనుదిరుగుతున్నారు. ఎందుకంటే తెలివితేటలు ఉన్నప్పటికీ ఇంగ్లీషు పూర్తి స్థాయిలో రానందున ఉద్యోగాలు పొందలేకపోతున్నారు. సంవత్సరం పాటు ఫీజులు వెచ్చించి ఇంగ్లీషు భాష, వృత్తి నైపుణ్యాలపై శిక్షణ తీసుకుంటేనే ఉద్యోగాలకు ఎంపిక కాబడుతున్నారు. చిన్నచిన్న ఉద్యోగాలు దొరుకుతున్నాయి. కాబట్టి ఇంగ్లీషు మీడియంలో విద్యా బోధన చాలా ముఖ్యం. మాట్లాడేందుకు ఇంగ్లీషు రాదని ఎంతో బాధపడుతుంటారు. అలాగే చంద్రబాబు నాయుడుగారి కుమారుడు కూడా తెలుగు సరిగ్గా మాట్లాడ లేరు. సరిగా అర్థం చేసుకోండి, చంద్రబాబు నాయుడు గారు ఏంటి నా కుమారుడు తెలుగులో సరిగా మాట్లాడలేరని బాధపడుతుంటారు. కాబట్టి ఇంగ్లీషు మీడియంలో చదువుకోని వారు ఎంత ఇబ్బంది పడుతున్నారో, నా బిడ్డకు తెలుగు సరిగా మాట్లాడ లేక ఇబ్బంది పడుతున్నారో వారు ఆలోచించుకోవాలి. ప్రతి మండలంలో ఐదు, ఆరు సైన్స్ స్కూల్స్ ఉన్నాయి. ఎక్కువ మంది విద్యార్థులు ఇంగ్లీషు మీడియం విద్యలో చేరి మంచి స్థితిలోకి చేరుకుంటున్నారు. ఇటీవల కాలంలో చాల మందికి తెలుగు మీడియంలో చదువుకుని ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న వారు ఇంగ్లీషు మీడియంలో ఎలా బోధించగలరని సందేహం ఉంది. ఎవరైతే ఇంటర్వ్యూలకు వెళ్లి ఉద్యోగాలు పొందలేకపోతారో వారే ప్రైవేట్ స్కూల్స్‌లో ఉపాధ్యాయులుగా చేరుతుంటారు. కానీ ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు చాలా బాగా చెబుతారు. వారికి గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశాల మేరకు శిక్షణ ఇస్తున్నారు. ఇంగ్లీషు మీడియం స్కూల్స్‌లో పనిచేసి పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులను కూడా తీసుకోవాల్సిందిగా గౌరవ ముఖ్యమంత్రి గారు చెబుతున్నారు. ఎందుకంటే మొక్కై ఒంగనిది మానై ఒంగుతుందా అన్నట్లుగా విద్యార్థి దశలోనే నేర్చుకోవాల్సి ఉంటుంది. 10వ తరగతి వరకు తెలుగు మీడియంలో చదువుకుని తరువాత ఇంగ్లీషు మీడియంలో చదువుకోవాలంటే కష్టంగా ఉంటుంది. నాలాగే ఉంటుంది చెక్కు మీద సంతకం చేస్తాను మిగిలిన రాతలు మా భార్య రాస్తుంది, నేను రాయలేను. నేను బీఏ చదువుకున్నాను చంద్రబాబు నాయుడు గారు నేను ఒకటిగానే ఉంటుంది. నేను

ఇటీవల కర్ణాటకకు వెళ్లాను ఆటోలో జగన్మోహన్ రెడ్డి గారి ఫొటో పెట్టుకున్నారు. ఎందుకంటే ఆటో కార్మికులకు కూడా రూ.10,000/- ఇచ్చి వారిని ఆదుకుంటున్నందుకు కృతజ్ఞులుగా అలా పెట్టుకున్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక్కొక్క పథకం తీసుకు వస్తుంటే ప్రతిపక్షపార్టీల వారుభయపడుతున్నారు. మూడు లక్షల కోట్ల దాకా ముంచేసి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ప్రభుత్వాన్ని అప్పగించారు. వారి బిడ్డకు లక్షల కోట్లు మిగిల్చి ఇచ్చారు. అందరూ నా బిడ్డలతో సమానమే అంటారు. ఐనప్పటికీ జగన్మోహన్ రెడ్డి గారిది అదేమి గుండెకాయో నాకు అర్ధం కావడం లేదు. మనం ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని భయపడుతున్నాం. చెప్పిన మాట తప్పకుండా ప్రతీది చేస్తున్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారు ఇన్ని కార్యక్రమాలు చేస్తుంటే పెద్దాయన అక్కడ కూర్చొని ఎప్పుడూ బాధపడుతున్నారు. కాని గౌరవ ప్రతపక్ష నాయకులు గారు ఈరోజు ఓపికగా సభలో కూర్చొని ఉన్నారు. ఎందుకంటే సభలో ఉండకపోతే జగన్మోహన్ రెడ్డి గారు పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం విద్యను ప్రవేశపెడుతున్నందున ఈ రోజు కూడా ప్రతిపక్ష నాయకులు సభలో ఉండకపోతే ప్రజల నుండి వ్యతిరేకత వస్తుందని కూర్చున్నారు. (సభలో నవ్వులు) అధ్యక్షా, ఈమధ్య మా ఇల్లు కూల్చుతారేమోనని భయం వారికి ఏర్పడింది. వారికి భయం ఎందుకు ఆ ఇల్లు వారి సొంతం కాదు, అద్దె ఇల్లు. అధ్యక్షా, మా గ్రామం నెలబాలెం ఆ గ్రామంలో మాకు భూమి ఉంది. ఆ భూమిలో దిగువన మా తండ్రి గారు ఉన్నారు. చట్టప్రకారం అటువైపున నాకు ఓట్లు వేసేవారు లేరు. అయినప్పటికీ నాకు చెందిన భూమి కోల్పోవాల్సి వచ్చినా ఫర్వాలేదు. అలాగే విజయవాడ పట్టణానికి నీరు లేకపోయినా ఫర్వాలేదు ప్రతిపక్ష నాయకులు నివశించే ఇల్లు మునిగిపోకూడదు ఇల్లు కొట్టేయవద్దంటున్నారు. అసలు మీ ఇల్లే కాదు అన్నప్పుడు భయమెందుకు? పక్కకు వచ్చి మరో ఇంట్లో ఉండొచ్చు కదా! అంటే మన ఆలోచనా విధానాలు మారాలి. (ప్రతిపక్ష సభ్యులు వ్యక్తిగతంగా మాట్లాడ వద్దన్నారు.) మీకన్నా వ్యక్తిగతంగా ఈ సభలో ఎవరూ మాట్లాడటం లేదు. జగన్మోహన్ రెడ్డి గారు ప్రవేశ పెడుతున్న పథకాలను మెచ్చుకోవడం లేదు వారి మనసులో ఏమి ఉందో, ఏమి మాట్లాడతారో చూడాలి. భవిష్యత్తులో క్వాలిటీ విద్యను అభ్యసించే విధంగా గౌరవ ముఖ్యమంత్రిగారు పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం విద్యను ప్రవేశ పెడుతున్నారు. ఇటీవల తిరుమలలో స్పోర్ట్స్ మీటింగ్‌కు హాజరు అయ్యాను ఇంగ్లీషులో మాట్లాడలేక ఇబ్బంది పడ్డాను. రామచంద్రా రెడ్డి గారు చంద్రబాబు నాయుడు గారు మాట్లాడే ఇంగ్లీషు వంటి ఇంగ్లీషు కాదు మంచి ఇంగ్లీషు మాట్లాడారు. కాబట్టి గౌరవ ప్రతిపక్ష నాయకులు మంచికి సహకరించండి మీ ప్రభుత్వంలో ఏర్పడిన ఆర్థిక భారం విషయంలో ఏమి చెయ్యాలో ఆలోచిస్తున్నారు. రాష్ట్రంలో మంచి జరగాలని కోరుకునే మంచి బుద్ధి తెచ్చుకోవాలని కోరుకోండి.

డా.మొండితోక జగన్మోహన రావు (DR. MONDITHOKA JAGANMOHANA RAO)(నందిగామ) : అధ్యక్షా, నమస్కారాలు. సింగపూర్ అంటే మనందరకూ తెలిసిందే. Father of Singapore అంటే ఎవరన్నా చెబుతారు. Sir Harry Lee or Lee Kuan Yew (LKY) అంటారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత పాఠశాలల్లో ఏ మీడియం అయితే బాగుంటుంది ఇంగ్లీషు మీడియం

ప్రవేశపెట్టిన తరువాత కొన్ని పాఠశాలలో స్థానిక భాషను కూడ ప్రవేశ పెట్టారు **because Singapore comprises of Chinese, Malays, Indians (Tamilians).** ప్రవేశపెట్టిన తరువాత కొంత కాలానికే స్థానిక భాషల్లో ప్రారంభించిన పాఠశాలలు మూసివేయబడ్డాయి. 1966 నాటికి సింగపూర్ మూడవ ప్రపంచ దేశమని అందరకీ తెలిసిందే. ప్రస్తుతం సింగపూర్ మొదటి ప్రపంచ దేశం. ఎక్కువగా ఇంగ్లీషు మీడియం స్కూల్స్ ఉన్నాయి. ఇంగ్లీషు మీడియం ప్రవేశ పెట్టాము అని చెప్పినప్పటికీ ముఖ్యమంత్రి గారు విద్యా విధానాన్నే మార్పు చేస్తున్నారు.

మ. **2.00**

యాక్చ్యువల్‌గా మీడియం అని చెబుతున్నారు గానీ ముఖ్యమంత్రిగారు ఎడ్యుకేషన్ సిస్టాన్నే మార్చేశారు. దీనికి ఉదాహరణ ఏంటంటే, స్కూల్స్‌ను వాటి పర్యావరణాన్ని మొత్తం అన్నింటినీ మార్చారు. ఎందుకు ఇది చెప్పుకోవాల్సి వస్తుందంటే యాక్చ్యువల్‌గా ఎడ్యుకేషన్ అంటే చాలామంది దాని పర్యాయ పదాన్ని చదువునే ఎడ్యుకేషన్‌గా తీసుకుంటున్నారు. కానీ ఎడ్యుకేషన్ అనేది **it is facilitating process of learning.** నేర్చుకోడానికి అనుకూలించే విధంగా ఏమి నేర్చుకుంటాం? నాలెడ్జ్ నేర్చుకుంటాం, స్కిల్స్ నేర్చుకుంటాం, హాబిట్స్ నేర్చుకుంటాం, వాల్యూస్ నేర్చుకుంటాం, బిలీఫ్స్ నేర్చుకుంటాం. ఇవన్నీ కలిపితేనే ఇంటిగ్రేటెడ్‌గా **we call it as education.** ఎడ్యుకేషన్ అంటే ఇవన్నీ కలిస్తే ఎడ్యుకేషన్. ఓన్లీ అకడమిక్‌గా నాలెడ్జ్ కోసం పుస్తకాలు చదివితే **it is not education.** అది కాంప్రిహెన్సివ్ వర్డ్. దాంట్లో చాలా ఉన్నాయి. నైపుణ్యాలు ఉన్నాయి, మంచి అలవాట్లు ఉన్నాయి, అలాగే మంచి నమ్మకాలు వస్తాయి, విలువలు వస్తాయి. **This is the education system.** ఇంగ్లీషు మీడియంలో అంటే ఇక్కడ జగన్మోహన్‌రెడ్డిగారి ఉద్దేశం ఉన్న పుస్తకాలను ఇంగ్లీషులో ట్రాన్స్‌లేట్ చేయటం కాదు, కంప్లీట్ కరికులమ్‌నే చేంజ్ చేస్తున్నారు. ఒకటి నుంచి ఐదవ తరగతి వరకు పరీక్షలు ఉండకపోవచ్చు. పర్టిక్యులర్‌గా ఇంగ్లీషు గురించి ప్రైమరీ ఎడ్యుకేషన్ గురించి నేర్చుకోవాల్సింది ఏంటంటే, ఎక్కువగా మాట్లాడటం ద్వారా, వినటం ద్వారానే బాగా నేర్చుకుంటాం. తరవాత కాంప్రెహెన్సివ్ మోడ్‌లో, ఎక్స్‌ప్రెషన్ మోడ్‌లో వెళ్తుంది. ఇక్కడ మన ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం దాదాపు 30శాతం ఉంది.అదే ప్రైవేటు పాఠశాలల్లో 96శాతం ఉంది. ఇంతకుముందే కరుణాకర్‌రెడ్డిగారు చెప్పారు. ఈ గవర్న్‌మెంట్ స్కూల్స్‌లో ఎవరు ఎక్కువగా చదువుతున్నారనే వివరాలను క్లాస్‌వైజ్ చూస్తే ఎస్సీ పాపులేషన్‌లో ఉన్న పిల్లలు 13లక్షల్లో దాదాపుగా 10లక్షల మంది గవర్న్‌మెంట్ స్కూల్స్‌లో చదువుతున్నారు. అలాగే ఎస్టీ పాపులేషన్‌ను తీసుకుంటే దాదాపు 4.80లక్షల మంది పిల్లల్లో నాలుగు లక్షల మంది గవర్న్‌మెంట్ స్కూల్స్‌లో చదువుతున్నారు. అలాగే బీసీ పాపులేషన్ తీసుకుంటే 36లక్షల మంది పిల్లల్లో 21లక్షల మంది గవర్న్‌మెంట్ స్కూల్స్‌లో చదువుతున్నారు. అలాగే ఓసీ పాపులేషన్‌ను తీసుకుంటే ఉన్న 15లక్షల్లో ఐదు లక్షల మంది గవర్న్‌మెంట్ స్కూల్స్‌లో చదువుతున్నారు. మిగిలిన పదిలక్షల మంది ప్రైవేటు స్కూల్స్‌లో చదువుతున్నారు. టోటల్‌గా మనం

అర్థం చేసుకోవాల్సిందేమంటే మా చిన్నతనంలో స్కూల్స్ అంటే అది సోషల్ ప్లాట్‌ఫాం. ఆ స్కూల్లో డబ్బులున్నవాళ్లూ అదే స్కూలు, డబ్బులు లేనివాళ్లూ అదే స్కూలు, మధ్యతరగతి వాళ్లూ కూడా అదే స్కూలు. Unfortunately, ఇప్పుడు స్కూల్స్ డివైడ్ అయ్యాయి. డబ్బులున్నవాళ్ల స్కూల్స్ వేరు, డబ్బులు లేనివాళ్ల స్కూల్స్ వేరు. మరి ప్రైవేటు స్కూల్స్ అన్నీ డబ్బులతో ఉన్న స్కూల్సే కాబట్టి ఆ స్కూల్స్‌లో 96శాతం ఇంగ్లీషు మీడియం ఉంది. మిగతా low socio economic group లో కంప్లీట్‌గా దాదాపు 70శాతం తెలుగు మీడియం ఉంది. ఇప్పుడు విమర్శ ఇంగ్లీషు మీడియం చదవడం వల్ల తెలుగు భాషకు ఏమైనా ప్రమాదం వస్తుందా అని. ఇంతకాలం రాని ప్రమాదం ఇప్పుడు వస్తుందా ఒకటి.

రెండవది, ఈ భాషను కాపాడేది, ఇప్పుడున్న స్కూల్స్‌లో మనమంతా తెలుగు మీడియాన్ని ప్రవేశపెట్టాం కదా. ఈ తెలుగు భాషను, సంస్కృతిని కాపాడేది గవర్న్‌మెంట్ స్కూల్స్‌లో చదువుకునే పిల్లలేనా? Low socio economic group లో ఉన్న పిల్లలేనా? ఇది విమర్శించేవాళ్లు ఆలోచించుకోవలసిన మొట్టమొదటి ప్రశ్న. ఈ భాషను, సంస్కృతిని కాపాడేది వీళ్లేనా? గవర్న్‌మెంట్ స్కూల్‌లో ఉన్నవాళ్లేనా? బయటివాళ్లు కాదా? ఇది ఒక ప్రశ్న అయితే రెండవది, ఎక్కడైతే ఎకనామికల్‌గా బాగున్నారో ఆ స్కూల్స్‌లో ఇంగ్లీషు మీడియం ఉంచి, low socio economic group school లో తెలుగుమీడియం కావాలని అడగటం భావ్యమేనా? ఇవి ఒక యాస్పెక్ట్. కచ్చితంగా ఇది ఆలోచించాల్సిందే. అదేవిధంగా స్కూల్స్ transformation. ఎందుకు schools transformation? Ambience బాగుండాలి, పిల్లలు బాగా చదువుకోవాలి, మంచి అలవాట్లు రావాలి. వీటికోసం ఉద్దేశించింది. టోటల్‌గా ఇదంతా కూడా దేనిని ఉద్దేశించి చేస్తున్నారు? ఎడ్యుకేషన్ సిస్టాన్ని చేంజ్ చేయడానికి ప్రపంచంలో ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చే పిల్లలు కాంపిటిటివ్‌గా ఉండడానికి ఎవరికీ తగ్గకుండా సమానమైన విద్య ఇవ్వడానికి ఈ ఉద్దేశంతోనే స్కూల్స్‌ను transform చేస్తున్నారు. కరికులమ్ గాని, స్కూల్ స్ట్యాటస్‌ను గాని. రానున్న రోజుల్లో మా పూర్వంలాగా కూడా గవర్న్‌మెంట్ స్కూల్స్, అన్ని స్కూల్స్ కన్నా మిన్నమైన స్కూల్స్‌గా వచ్చే రోజులు ఈ ప్రభుత్వం జగన్మోహన్‌రెడ్డిగారి ఆధ్వర్యంలో వచ్చే ప్రభుత్వంలో కచ్చితంగా ఉంటుందని నేను బలంగా నమ్ముతున్నాను.

ఇంకొక చిన్న మాట. చాలామందికి గవర్న్‌మెంట్ స్కూల్స్‌లో పనిచేస్తున్న టీచర్లు ఇంగ్లీషు మీడియంలో బోధించగలరా అనే సందేహం ఉంది. వాళ్లందరికీ ఒకటే సూటి ప్రశ్న. బిఈడీ చదువుకున్నవాళ్లు గవర్న్‌మెంట్ స్కూల్స్‌లో పనిచేస్తారా అవకాశం వస్తే ప్రైవేటు స్కూల్స్‌లో పని చేస్తారా? గవర్న్‌మెంట్ స్కూల్స్‌లోకి రావడానికి చాలా ఎంట్రన్స్ ఎగ్జామ్స్ పోటీ పరీక్షలు రాసి లోనికి వస్తారు. చదివిన ప్రతివాళ్లు పదవ తరగతి వరకూ ఇంగ్లీషును ఒక సబ్జెక్టుగా చదవడం వలన చక్కగా ఇంగ్లీషు మీడియంలో చెప్పగలరు. దాంట్లో ఆలోచించాల్సిన అవసరం లేదు. అలాగే ఇంగ్లీషు మీడియంలో టీచ్ చేయడానికి గవర్న్‌మెంట్ టీచర్లకు ఇంగ్లీష్ ప్రొఫిషియన్సీ కోర్సును ఇంట్రడ్యూస్ చేస్తూ ప్రభుత్వం సబ్జెక్టు ఓరియెంటేషన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తుంది. కాబట్టి కచ్చితంగా ప్రతిఒక్కరు ఈ రాష్ట్రంలో ఉన్న ఏ economic group అయినా, low socio economic group కావచ్చు, మిడిల్ ఎకనామిక్

గ్రూప్ కావచ్చు, హై ఎకనామిక్ గ్రూప్ కావచ్చు. వారికి సమానమైన విద్య అందినప్పుడే కచ్చితంగా ఈ దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొదటిస్థానంలో ఉంటుందని తెలియజేస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు అందరికీ ధన్యవాదాలను తెలియజేస్తున్నాను.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

శ్రీమతి కె.వి. ఉషశ్రీచరణ్ (SMT. K.V. USHASRICHARAN) (కళ్యాణదుర్గం): Hon'ble Speaker Sir, సైన్స్ మరియు సైకాలజీ పరిశోధన ఏమి చెబుతోందంటే మాతృభాషతో ఇంకొక భాష నేర్చుకుంటే పిల్లల్లో సమస్య పరిష్కారం చేసే శక్తి పెరుగుతుంది. క్లిష్టమైన ఆలోచనలు, వినికిడి నైపుణ్యం, జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, మల్టీ టాస్కింగ్ సామర్థ్యం పెరుగుతుందని చెబుతారు. Research have shown that the languages learnt by the students in early age will boost problem solving, critical thinking, listening skills in addition to improving memory. ఇది నేను కాదు సైన్స్ మరియు సైకాలజీ పేపర్స్ చెబుతున్నాయి. దీనిని ఆధారంగా చేసుకుని వేర్వేరు దేశాల్లో ఈరోజు లాంగ్వేజ్ పాలసీ పైన రూల్స్‌ను తయారుచేసుకున్నారు.

For example DLL(Dual Language Learners) is the Diversity of languages in early education. ఇది యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా పాలసి. MELT అంటే Multilingual Early Language Transmission. This policy is introduced in Europe. ఇప్పుడు క్వశ్చన్ అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు. గవర్న్‌మెంట్ స్కూల్స్ పిల్లలకు break through 8వ తరగతిలో ఇస్తామా, డిగ్రీలో ఇస్తామా, ఇంటర్‌లో ఇస్తామా, ఇంజనీరింగ్‌లో ఇస్తామా, మెడిసిన్‌లో ఇస్తామా అనేది కాదు. ప్రైమరీ ఎడ్యుకేషన్‌లో మనం ఇంగ్లీషు మీడియం ఆఫ్ ఇన్‌స్ట్రక్షన్‌ను మనం అమలుచేస్తే విద్యార్థులు చాలా త్వరగా ఇంగ్లీషును నేర్చుకుంటారు. చాలా సులభంగా నేర్చుకుంటారనే అభిప్రాయంతో ఈరోజు ఇంగ్లీషు మీడియంను ప్రవేశపెడుతున్నారు.

అదేవిధంగా మీరే చెప్పండి స్పీకర్‌గారూ, మొక్కై వంగనిది మ్రానై వంగునా? ఎందుకంటే స్టూడెంట్స్ చిన్న వయసులో ఏదైతే వాళ్లు అలవాటు పడతారో అది లైఫ్‌లాంగ్ వాళ్లకు సులభమయిపోతుంది కాబట్టి అబ్దుల్‌కలాంగారు కూడా creativity is the key to success and that creativity should be brought by teachers into the mind of students through primary education అని చెబుతారు. అదేవిధంగా ఈరోజు మనం చూస్తున్నాం, majority of the children who have done their education in Government Schools could not do well in competitive exams. వాళ్లు ఎక్కువ ప్రొఫైల్ జాబ్స్‌కు వెళ్లాలంటే కూడా English is hindrance. అట్లా అని గవర్న్‌మెంట్ స్కూల్స్‌లో చదివే పిల్లలు అలాగే ఉండిపొమ్మంటారా అధ్యక్షా? అదేవిధంగా artificial intelligence యుగం ఇది కాబట్టి knowledge is based in English. గవర్న్‌మెంట్ స్కూల్స్ పిల్లలకు ఈ నాలెడ్జ్ వద్దని అంటారా? గవర్న్‌మెంట్ స్కూల్స్‌లో ఉండే పిల్లలందరి బ్యాక్‌గ్రౌండ్ farmers, artisans, economically weaker sections ఉంటారు కాబట్టి చాలామంది

ఎకనామికల్‌గా వీకర్ సెక్షన్స్ అన్‌స్కిల్డ్ జాబ్స్ చేస్తూనే మిగిలిపోతారు. Are we not feeling bad for this? There are people who are opposing English. అయితే వాళ్ల కొడుకులు, కూతుళ్లు అందరూ ఇంగ్లీషు మీడియంలో చదువుతూ గవర్న్‌మెంట్ స్కూల్స్‌లో చదివే పిల్లలకు వాళ్లు నిజంగానే చాలా అన్యాయం చేస్తున్నారని నేను నమ్ముతున్నాను. ఈరోజు గౌరవ ముఖ్యమంత్రిగారు చాలా స్పష్టంగా చెబుతున్నారు. తెలుగు భాష అనేది కేవలం కమ్యూనికేషన్ కోసం కాకుండా తెలుగు మన సంస్కృతి, మన భావన, మనం ఎలా బ్రతుకుతున్నామని చూపిస్తుంది. We have a great respect to Telugu knowledge which beholds culture, tradition and emotions.

మ.**2.10**

తెలుగు మన రక్తంలోనే ఉంది. It will not be affected or it will not be affected in future also. Wealth of knowledge is always originated in English. Robotic commands, artificial intelligence ఈరోజు ఇంగ్లీష్‌లో ఉన్నాయి. ప్రపంచంలో ఇండియాను చూస్తే Globally wherever we see, the private sectors or the public sectors, in most private sectors మన పిల్లలు ఛాలెంజ్‌గా ముందుకు పోవాలంటే English efficiency is must. For successful and perspective career, they have to go through English Medium. At the end of the day English Medium is for livelihood of Indian అనేది రుజువు అయ్యింది. Because today is a device world. ఈరోజు మనం క్షేత్రస్థాయిలో చూస్తే English Medium introduce చేస్తామని చెప్పిన తరువాత చాలామంది ప్రభుత్వ పాఠశాలల పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడితే they were feeling very happy. The reason for their happiness is వాళ్ల పిల్లలు ప్రయివేట్ స్కూల్ పిల్లలతో compete చేసి వాళ్లు కూడా చదువుతున్నారు కాబట్టి they are feeling happy. చిన్న వయస్సులోనే పిల్లలు టెక్నాలజీకి expose అవుతున్నారని ఆనందంగా ఉన్నారు. This will really change the game plan of Andhra Pradesh in the coming years because of flagship programme of Amma Vodi, Nadu-Nedu and English Medium of Instruction in schools.

ఈనాడు మన ముఖ్యమంత్రి గారు తెలుగు భాషను సంరక్షిస్తూ ఇంగ్లీష్ భాషను ఒక 'Medium of Instruction' గా చూడాలని చెబుతున్నారు. Our Chief Minister has become the guru of Andhra Pradesh Education. చాలామంది ఒక సామెత చెబుతుంటారు 'Empty vessels make more noise'. But today in Andhra Pradesh, an empty glass is making more noise which is not acceptable today. Likewise, people say that Dharma and politics do not go together. అంటే ధర్మము, రాజకీయం రెండూ కలిసి నడవవని చెబుతారు. Today a live example in Andhra Pradesh, our Hon'ble Chief Minister Jagan Mohan Reddy is a Dhaarmic Politician who has done lot of programmes for the welfare of the people. Thank you Hon'ble Chief Minister Sir, thank you Hon'ble Speaker Sir for giving me this opportunity.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRA BABU NAIDU): అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ ఇంగ్లీష్ భాషకు వ్యతిరేకం అని మాట్లాడుతున్నారు, చాలా సందర్భాల్లో చాలా స్పష్టంగా చెప్పాం. ఇంగ్లీష్ మీడియానికి తెలుగుదేశం పార్టీ వ్యతిరేకం కాదని చాలా స్పష్టంగా చెప్పాం.

(వ్యతిరేకమని మీరు అన్నారు కదా! అని సభ్యులు కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు)

రెండో విషయం అందరూ గుర్తు పెట్టుకోవాల్సింది హిస్టారికల్‌గా చూస్తే.. ఏదో జగన్మోహన్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా వస్తూనే ఇంగ్లీష్ మీడియం వచ్చిందనేది సరైనది కాదు. దానికి సాక్షాధారాలు మనం గమనిస్తే జీవో ఎం.ఎస్.నం.23, తేది:29-04-2015 న 352 Kasturba Gandhi Balika Vidyalaya (KGBV) స్కూల్స్‌ల్లో సర్వశిక్షా అభియాన్‌లో ఉంటే వాటిల్లో ఇంగ్లీష్ మీడియం ప్రవేశ పెట్టమని చాలా స్పష్టంగా జీవో ఇచ్చాం.

ఇంగ్లీష్ అనేది ఇప్పుడే కాదు 10-06-2008 నుండి Government Success Schools, strengthening and universalization, quality and access to secondary schools కింద 6,500 స్కూల్స్ ఉంటే వాటిల్లో 3,428 స్కూల్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్స్‌గా చేయాలనుకున్నారు.

(అవి పెట్టింది వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు అని విద్యాశాఖ మంత్రి డా. ఆదిమూలపు సురేశ్ అన్నారు)

తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన వెంటనే ఒక ఆర్డర్ మంజూరు చేసి జీవో ఎమ్.ఎస్.నం.53, తేది:14-08-2015 ప్రకారం చాలా స్పష్టంగా all English Medium Schools గా convert చేయాలని మంజూరు చేశాం. 31.36 శాతం English Medium Schools, Success School లో వచ్చాయని ఇక్కడున్న సభ్యులు మాట్లాడుతున్నారు.

జీవో ఎం.ఎస్.నం.78, తేది:05-10-2010 all residential schools managed by Welfare societies, primary level అంతా కూడా ఇంగ్లీష్ మీడియం పెట్టాలని చాలా స్పష్టంగా ఆనాడు ఒక జీవోను ఇచ్చి అన్ని స్కూల్స్‌ల్లో అమలుచేశాం. జీవో ఎం.ఎస్.నం.28, తేది: 01-06-2018 DIET (District Institutions of Educational and Training) లో మొత్తం English Medium పెట్టాలని చాలా స్పష్టంగా ఆనాడు జీవోను ఇచ్చాం.

ప్రస్తుత ప్రభుత్వం ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు జీవో ఎం.ఎస్.నం.81, తేది:05-11-2019న ఇష్యూ చేశారు. అదే సమయంలో చాలామంది నుంచి ఒత్తిడి వస్తే జీవో ఎం.ఎస్.నం.85, తేది:20-11-2019 ఇచ్చిన ఒకటో తరగతి నుంచి ఆరో తరగతి వరకు పెడతామని జీవో ఇష్యూ చేశారు.

ప్రభుత్వం వాస్తవాలు చెబితే మాకు ఏమి అభ్యంతరం లేదు. మీరు ఇంగ్లీష్‌ను ప్రిఫర్ చేస్తున్నారు చేయండి, నేను కాదనడంలేదు, కానీ అదే సమయంలో ద్వంద వైఖరిని అవలంబిస్తే చరిత్ర మరిచిపోదు. ఆ విషయం కూడా గుర్తుపెట్టుకోవాలి.

జీవో ఆర్.టి.నం. 332, తేది:04-06-2016 మొత్తం మునిసిపల్ స్కూల్స్‌లో ఇంగ్లీష్ మీడియాన్ని ప్రవేశపెట్టాలని కమిటీని నియమిస్తే, ఆ కమిటీ రిపోర్ట్ ఇచ్చింది జీవో ఆర్.టి.నం. 262, తేది:25-10-2016 మొత్తం అన్ని స్కూల్స్‌లో, అన్ని క్లాసెస్‌లో ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం పెట్టాలని చాలా స్పష్టంగా ఆదేశాలిచ్చాం. ఆదేశాలు, మార్గదర్శకాలు ఇస్తే, ఆనాడు కొన్ని రియాక్షన్స్ వస్తే ఒక **phased manner** లో వెళ్లాలని జీవో ఇష్యూ చేసి ముందుకు పోయాము.

(మాకు ఒకటి చెబుతారు, ఆయన రెండు చేస్తాడు అని పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీ వెంకటేశ్వర రావు (నాని) గారు అన్నారు)

27-06-2017న మీ సాక్షి పత్రికలో 'పురపాలక పాఠశాలల్లో 70 శాతం మందికి పైగా విద్యార్థులు తెలుగు మాధ్యమంలో చదువును కొనసాగిస్తున్నారు, ఇప్పుడు ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెడితే, విద్యార్థులకు ఆంగ్లం అర్థంకాక మధ్యలోనే చదువు మానేస్తే తగ్గిపోయిన సంఖ్యను చూపి **deregulation** పేరిట స్కూల్స్ మూసివేసి కార్పోరేట్ సంస్థలకు అప్పగించే వ్యూహంలో ప్రభుత్వం-మునిసిపల్ శాఖలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు' అని రాశారు.

(అది జగన్మోహన్ రెడ్డి గారి అభిప్రాయం కాదని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి పినిపె విశ్వరూపు గారు అన్నారు)

అవి ఎవరి అభిప్రాయాలో తెలీదు, అదే అడుగుతున్నాను.

(అధికారపక్ష సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు)

(మీరు అమలు చేశారా అని కొంతమంది అధికారపక్ష సభ్యులు అన్నారు)

రికార్డులు మార్చలేం, ప్రింట్స్ మార్చలేం, మేము అమలుచేశామా లేదా అనే దానికి కూడా వస్తాను, మాట్లాడుతాను.

(మైక్ కట్ చేయబడింది)

(గౌరవ ఆర్థిక శాఖామంత్రి గారు తాను మాట్లాడడానికి అవకాశం ఇవ్వాల్సిందిగా గౌరవ సభాపతిని కోరసాగారు)

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH): అధ్యక్షా, అప్పట్లో సాక్షి పేపర్‌లో, ఇప్పట్లో ఈనాడు పేపర్‌లో ఏమి రాశారు, ఇది కాదు కదా! ఇప్పుడు కావలసింది ఉపయోగపడే సూచనలు ఉంటే చెప్పాలి గానీ ఎప్పుడో పేపర్, ఎప్పుడో క్లిప్పింగ్ తీసి సభకు అంతరాయం కలిగించడం కాకుండా ఏదైనా నిర్మాణాత్మకమైన సూచనలు ఉంటే చెప్పాలి.

(అప్పుడు వాళ్లు చేయలేకపోయారు, ఇప్పుడు మేం చేస్తున్నామని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి పినిపె విశ్వరూపు గారు అన్నారు)

(మీరు రాసివ్వండి, మేము చదువుతాం అని సభ్యులు అచ్చెన్నాయుడు గారు అన్నారు)

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRABABU NAIDU): నేను చెబితే నిర్మాణాత్మకంగా ఉండదు, మీరు చెబితేనే నిర్మాణాత్మకంగా ఉంటుంది.

మ.2.20

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (SRI Y.S. JAGAN MOHAN REDDY): అధ్యక్షా, చంద్రబాబునాయుడు గారు చేస్తున్న తప్పు ఏంటంటే, సాక్షి పేపర్‌లో ఏం రాశారన్న టాపిక్‌లోకి పోయేటప్పుడు, అసెంబ్లీ it is not to be discussed about what Sakshi has written or what Eenadu has written. సాక్షి పేపర్ గురించో, ఈనాడు పేపర్ గురించో మాట్లాడే దానికి ఈ అసెంబ్లీ లేదు. మీరేమి చేశారో, నేనేమి చేశానో మాట్లాడటానికి ఇక్కడ ఉన్నాం. మీరేమి చేశారో చెప్పండి, నేనేమి చేయబోతున్నానో చెప్తాను. దీనికి సంబంధించినంతవరకు డిస్కస్ చేస్తే బాగుంటుంది. సాక్షి పేపర్ ఎడిటోరియల్లో ఏదో రాశారనో, ఇంకొటేదో రాశారనో ఇక్కడ డిస్కషన్ జరగడం లేదు. నేను ఏదైనా మాట్లాడితే చెప్పండి that makes some sense. అంతేగాని, సాక్షి పేపరు గురించి మీరు మాట్లాడి, ఈనాడు పేపర్ గురించి నేను మాట్లాడితే we are not going ahead anywhere.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRABABU NAIDU): మీ ట్విటర్‌లో 30.08.2016 పెట్టింది. మన మాతృభాష, మన ప్రాచీన సంపద అని ఎట్టి పరిస్థితుల్లో దీన్ని కాపాడుకోవాలని వైకాపా అధ్యక్షుడు భాషాదినోత్సవం సందర్భంగా చాలా స్పష్టంగా చెప్పారు.

(శ్రీ మేరుగు నాగార్జున, శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డితోబాటు మరికొంతమంది అధికార పక్ష సభ్యులు అభ్యంతరాలను వ్యక్తం వెలిబుచ్చసాగారు)

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH): నిన్న చెప్పాను. ఈరోజు మళ్లీ చెబుతున్నాను. ప్రతీసారి ఇంతే is it double two double two double two అంటే వాళ్లు ఖచ్చితంగా రాంగ్ నెంబర్ అని అంటారు. నెంబర్ ఎంతా అంటే triple two triple two అని అంటారు. తెలుగు చాలా ముఖ్యమని, తెలుగు కంపల్‌సరిగా ఉండాలని చెబుతున్నాం. మళ్లీ వాళ్లు అదే మాట

చెబుతున్నారు. ఈరోజు పొద్దున ఏమన్నారు. మీరు ప్రత్యేక హోదా కోసం పోరాడారన్నారు. ఎస్ మీరు పోరాడారన్నారు. ఈ ప్రత్యేక హోదా కోసం పోరాడటమే ఒక తప్పు అనేటట్లు ఈరోజు పొద్దున చెప్పారు. సేమ్ మేము కూడా అదే చెబుతున్నాం. తెలుగు ఇంపార్టెంట్. మన మాతృభాషను ప్రొటెక్టు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దాంతోపాటు మన తెలుగు పిల్లలందర్నీ కూడా ప్రపంచంలో ఎక్కడికైనా రానించేందుకు వాళ్లను ప్రిపేర్ చేయాల్సిన బాధ్యత కూడా మన మీద ఉందని తెలియజేసుకుంటున్నాను.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRABABU NAIDU): అధ్యక్షా, మంత్రిగారు కానీ ముఖ్యమంత్రిగారు కానీ గుర్తుపెట్టుకోవాల్సింది మేము ఇంగ్లీషు మీడియం ప్రవేశపెట్టడానికి వ్యతిరేకం కాదని పదే పదే చెప్పాం. మేమే ఇంగ్లీషు ప్రమోట్ చేశాం. దానికి అనేక జివోలు ఇచ్చారు. అనేక డాక్యుమెంట్ ఎవిడెన్స్‌లు ఉన్నాయి. ఇంగ్లీషుని వీళ్లేమి కొత్తగా కనిపెట్టలేదు. ఇంకా రెండురోజులుపోతే వారి సభ్యులందర్నీ చూస్తుంటే మా జగన్మోహన్‌రెడ్డే ఇంగ్లీషు కనిపెట్టారనే పరిస్థితిలో ఉన్నారు. ఆయనేమి ఇంగ్లీషును కనిపెట్టలేదు. 2017 ఏప్రిల్‌లో British Council Examination and English Services India Limited తో Andhra Pradesh State Council of Higher Education ఒక ఎంఓయూ కుదుర్చుకుంది. బ్రిటన్ అనగానే ఇంగ్లీషు గుర్తుకు వస్తుంది. ఒక లక్ష మందికి ట్రైనింగ్ ఇప్పించి. ఆవిధంగా ప్రభుత్వ స్కూల్స్‌లో ఇంగ్లీషును ప్రమోట్ చేసింది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం.

డా.ఆదిమూలపు సురేశ్(DR. AADIMULAPU SURESH): అధ్యక్షా, హైయర్ ఎడ్యుకేషన్‌లో లక్ష మందికి ట్రైనింగ్ ఇచ్చాం. గవర్నమెంట్ ఆఫ్ బ్రిటన్ British Council ద్వారా లక్షమందికి ట్రైనింగ్ ఇవ్వాలని చెప్పారు. British Council అనేది ప్రైవేటు కంపెనీ. It is nothing do with British Government. లక్షమందికి ట్రైనింగ్ ఇప్పించేందుకు బ్రిటిష్ కౌన్సిల్‌కి ముందుగానే డబ్బులు ఇచ్చేసి ఆన్‌లైన్ ట్రైనింగ్ ఇప్పించాలని without even identifying the students. ఫలానా కాలేజీలో ఇంత మంది స్టూడెంట్స్ ఉంటారు. ఇంజనీరింగ్ కాలేజిలో, ఎంబిఏ కాలేజీలో, ఎంసిఏ కాలేజీలో లక్ష మందికి ట్రైనింగ్ ఇస్తామని చెప్పి ముందుగానే డబ్బులు ఇచ్చారు. తీరా ఎన్‌రోల్ చేసుకున్న స్టూడెంట్స్ 60వేల మంది అయ్యారు. తీరా పరీక్షలు రాసే స్టూడెంట్స్ 30వేల మంది అయ్యారు. 30వేల మందికి గానూ వారు లక్ష మంది స్టూడెంట్స్ అని చెప్పి British Council కి డబ్బంతా ఇచ్చి దుర్వినియోగం చేసి, తీరా 30వేల మందే ట్రైనింగ్‌కి వచ్చారని ఆ డబ్బులు వెనక్కి ఇవ్వమని అడిగితే బ్రిటీష్ కౌన్సిల్ వాళ్లు ఏవో లెక్కలు చెప్పి జిఎస్టీ అని పూర్తిగా దుర్వినియోగం చేశారు. గౌరవ ముఖ్యమంత్రిగారి నోటీసులో అది ఉంది. దానిపై విచారణ చేస్తున్నాం. అది టోటల్ ఫెయిల్యూర్ ప్రోగ్రాం.

(అధికార పక్ష సభ్యులు ఫ్రాడ్ అని అన్నారు)

ఈ బ్రిటీషు కౌన్సిలంటే ఏమిటి? దానికి, వీరికి సంబంధమేమిటి? అప్పట్లో ఉన్న విద్యాశాఖామంత్రికి, ఆ బ్రిటీషు కౌన్సిల్‌కి మధ్య ఏముందనేది నిగ్గు తేల్చాల్సిన అవసరం ఉంది. లక్ష మందికి ట్రైనింగ్ ఇచ్చామని చెబుతున్నారు. ఆ మాట మీద నిలబడమని వారిని మీ ద్వారా కోరుతున్నాను. ఎంతమందికి ట్రైనింగ్ ఇచ్చారు? ట్రైనింగ్ ద్వారా లబ్ధిపొందిన వారు ఎంతమంది? ఆ లాగిన్స్ ఎన్ని క్రియేట్ చేశారు? ఎంత మంది ఎగ్జామ్స్ పాస్ అయ్యారు. అది ఒక పెద్ద ఫ్రాడ్. I am going on record and I am using this word. ఆ ఎగ్జామినేషన్ పాస్ అవుతారు. ELTC(English Language Teaching Centre) కి substitute అని చెప్పి అదొక ఫెయిల్యూర్ ప్రోగ్రాం వాళ్లంతా పైలేటింగ్ ప్రోగ్రామ్ అని high range of computerization, ఈ కంప్యూటరైజేషన్, ఈ మోడరనైజేషన్ చేసి పూర్తిగా డబ్బులు దుర్వినియోగం చేశారు. వాళ్లకు ఎప్పుడూ చిత్తశుద్ధి లేదు. మానాయకుడు ఈరోజు ఇంగ్లీషు మీడియం తప్పనిసరి చేశారని మొదట ఈ జీవో వచ్చిన తరవాత ఏవిధంగా వారి టోన్ ఉంది. ఈరోజు ఏవిధంగా మాట్లాడుతున్నారో పేపర్ తెప్పించి చర్చిద్దాం.

(యూటర్న్ తీసుకుంటున్నారని అధికార పక్ష సభ్యులు అన్నారు)

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRABABU NAIDU): ఏదైనా ఎవిడెన్సు ఉంటే యాక్షన్ తీసుకోవచ్చు, ఎవరూ అడ్డం రావడం లేదు. బ్రిటీషు కౌన్సిల్ అనేది బ్రిటీషు గవర్నమెంట్‌లో పనిచేస్తుంది. ఇది వాళ్ల ఆర్గనైజేషన్. ఒకవేళ బ్రిటీషు గవర్నమెంట్‌లో అవినీతి ఉంది. సింగపూర్ గవర్నమెంట్‌లో అవినీతి ఉంది. అవినీతి ప్రభుత్వంలో అవినీతి ఉంది. మా ప్రభుత్వంలో మాత్రం అవినీతి లేదు. అందరిపైన మీరు యాక్షన్ తీసుకోండి. నేను యాక్షన్ తీసుకోవద్దని చెప్పలేదే.. ఆరోజును ఇంగ్లీషుని ప్రమోట్ చేయడానికి ఎంఓయూ చేశామని చెప్పాం, తప్ప అవినీతి ఉంటే యాక్షన్ తీసుకోమని అంటున్నాను. మేము కూడా డిమాండ్ చేస్తున్నాం. మీరు యాక్షన్ తీసుకోమనే అంటున్నాం. కాబట్టి ఇక్కడ ఇష్యూ ఏమంటే 2017లో మేము ప్రవేశ పెట్టినప్పుడు మీరు అపోజ్ చేశారు. అప్పుడు మీ పిల్లలు ఎక్కడ చదివారు? ఇప్పుడు మీ పిల్లలు చదువుతున్నది ఇంగ్లీషు మీడియం కాదా, మీరు చదివింది ఇంగ్లీషు మీడియం కాదా, మీ కుటుంబ సభ్యులంతా చదివింది ఇంగ్లీషు మీడియం కాదా? ఈ విషయం మీరు గుర్తు పెట్టుకోవాలి. తెలుగు కూడా పెట్టండని చెబుతుంటే ... మీకెంతమంది భార్యలని మాట్లాడటం ఏమిటండి. Is this the correct way of language? అందుకనే విమర్శలు చేయడం కాదు.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH): పదే పదే మేము అపోజ్ చేశామని చెప్పడం భావ్యం కాదు. ఎవరు అపోజ్ చేశారు. ఎప్పుడు అబ్జెక్ట్ చేశారు. అట్లా అంటే వాళ్ల చిత్తశుద్ధి ఎంతుందో నేను చెబుతాను.

University of California, Berkeley, June 15, 2019 it is not only pertaining to the language but also pertaining to various other things. ఏమనిరాశారంటే, Solomn Darwin,

Executive Director at Centre for Corporate Innovations, Centre for growth markets. University of California, Berkeley –

June 15th, Dear Hon'ble Chief Minister, this is to request a meeting with you in early July at your availability.

We started our work two and half years ago in your State. However, the former Andhra Pradesh Government did not leverage the network of our Companies knowledge and work brought to the table. We are glad to know that under your leadership, several programs from your father's administration are being reinstituted to reach the last mile in the State. మాకు సంతోషంగా ఉంది. మీ తండ్రిగారు లేట్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డిగారు ఉన్నప్పుడు ఉన్న ప్రోగ్రామ్స్ ఇనీషియేట్ రీ-కాన్‌స్టిట్యూట్ చేశారో ఆ ప్రోగ్రామ్స్‌ని మీరు మళ్లీ తీసుకువస్తున్నారని మాకు చాలా సంతోషంగా ఉందని చెబుతూనే గత ప్రభుత్వం మాదగ్గర ఉన్న కేపాసిటీని వాడుకోలేకపోయారని చెప్పారు. ప్రతిపక్ష నాయకుడు మాట్లాడుతూ మొత్తం మేమే టెక్నాలజీ నేర్పించాం, మేమే కంప్యూటర్‌ని కనిపెట్టాం. ప్రతీఒక్కటి మేమే చూపించామన్నారు. యూనివర్సిటి ఆఫ్ కాలిఫోర్నియా, బర్కిలీ చివరిగా, we are ready to establish our operations and collaborations with Government of Andhra Pradesh with your support to crave. ఇంత క్లియర్‌గా చెబుతుంటే వాళ్లు ప్రతీదానిని వక్రీకరించి, ఈ విధంగా చేసి ఏవిధంగా చిత్రీకరిస్తున్నారో అసలు మేమే అభివృద్ధి, మేము టెక్నాలజీ, మేమే ప్రొగెస్ అని మాట్లాడుతున్నారు. సమయం వచ్చింది కాబట్టి ఒక్క నిమిషం చెబుతాను. ప్రతీసారీ దావోస్‌కి పోతారు. దాదాపు 9సంవత్సరాలనుంచి దావోస్‌కి వెళుతుంటారు. ఒకసారి ఇప్పటి ప్రతిపక్ష నాయకులు అప్పటి ముఖ్యమంత్రిగారు దావోస్‌కి వెళ్లినప్పుడు ప్రపంచంలో ఉండే వివిధ వ్యాపార సంస్థల నుంచి వ్యక్తులు వస్తారు. తనతోపాటు వచ్చిన ఆఫీసర్లతో పాటు కూర్చొని సడెన్‌గా అన్నాడంట I want F-16 అని అన్నాడంట. సడెన్‌గా పక్కన ఉన్న ఆయన బయపడ్డాడంట. ఈయన ఎఫ్-16 అంటే ఏమిటి?

(అధికార పక్ష సభ్యులు ఫెడరల్ ఇన్‌కం అని అన్నారు)

అరే ఎఫ్-16 తీసుకొని ఈయనేమి చేస్తాడని ఆశ్చర్యపోయారట. తీరాచూస్తే ఆయన ఉద్దేశమేమంటే ఎఫ్ 16 అనే సంస్థతో మాట్లాడి ఆంధ్రప్రదేశ్‌లో వారి కంపెనీ పెట్టించాలనే ఆలోచనట , వారి మాటాల్లో ఎంత వ్యత్యాసం ఉందో చూడండి.

మ.2.30

ఇదంతా ఎందుకు వచ్చిందంటే భాషను సరిగ్గా అర్థం చేసుకోకపోవడంవలన వచ్చింది. ఇటువంటి సమస్యలు ఉండకూడదని క్షేత్రస్థాయి నుంచి ప్రతి ఒక్కర్ని ప్రిపేర్ చెయ్యాలని చెబుతున్నాం. మీరు తప్పు . మీరు వ్యతిరేకం, మీరు కాదు, మీరు లేదు ఇవన్నీ ఎందుకు. ఎడిటోరియల్‌లో హిందుస్థాన్‌టైమ్స్‌లో ఇంకోటేదో రాసి ఉండొచ్చు. హిందూలో ఇంకోటేదో రాసి ఉండొచ్చు. దానికి దీనికి ఏమి సంబంధం. The bearing will be there, who opposed దీనిద్వారా కొత్తగా చిత్రీకరించాలని

ఏదో అపోజ్ చేశారు. **Nobody opposed**. ఎప్పుడైనా గానీ అప్పటి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కానీ అధికారికంగా లేదా లీడర్ ఆఫ్ ద హౌస్ అండ్ పార్టీ వ్యవస్థాపకుడు జగన్మోహన్‌రెడ్డిగారు ఏదన్నా కానీ తనకై తను ఒక నిర్ణయం తీసుకుంటే అప్పుడు అవుతుంది కానీ **from Day-1 we always want to** మన తెలుగు పిల్లల్ని అందర్నీ **we want to prepare them for the world** అలాగే మాతృభాషను ప్రొటెక్ట్ చేస్తూ దాని ద్వారా వచ్చే కల్చర్ **instil** చేయాలన్నది ఈపార్టీకి మొట్టమొదటి నుంచి ఉండే పద్ధతి, మన ఐడియాలజీ. దయచేసి మీరు అపోజ్ చేశారని మళ్లీ మళ్లీ చెబుతున్నాం.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి **(SRI Y.S.JAGANMOHAN REDDY)**: అధ్యక్షా, ఆ పెద్దమనిషి ఇట్లా అబద్ధాలు ఆడకూడదు. నలభై ఏళ్ల ఇండస్ట్రీ అంటారు. నేను రాసి ఇస్తున్న. జగన్మోహన్‌రెడ్డి అనే వ్యక్తి ఏరోజైనా ఇంగ్లీషు మీడియంను అపోజ్ చేశాడని నువ్వు(ప్రతిపక్షనాయకున్ని ఉద్దేశించి) ప్రూవ్ చెయ్యగలవా, సిద్ధమా? సిద్ధమంటే చెప్పు. ఊరికే ఎందుకు అబద్ధాలు ఆడతావు.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరుస్తూ షేమ్, షేమ్ అని అన్నారు)

మీకు అవకాశం ఉంది. మీరు ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నారు. మీరు ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మీరు ఇంగ్లీష్ మీడియంని ఎన్‌ఫోర్స్ చేసి మొత్తం 45,000 గవర్నమెంట్ స్కూల్స్‌లో ఇంగ్లీషు మీడియం తీసుకువచ్చి, మొత్తం స్కూల్స్‌ని మార్చే సువర్ణవకాశం మీ చేతుల్లో ఉన్నప్పుడు మీరు చెయ్యలేకపోయారు. మీరు చేసింది 45,000 గవర్నమెంట్ స్కూల్స్‌లో కేవలం 34శాతం మాత్రమే ఇంగ్లీషు మీడియం స్కూల్స్‌గా ఉన్నాయంటే 66శాతం మీ హయాంలో గవర్నమెంట్ స్కూల్స్ అన్నీ తెలుగుమీడియంలో ఉండే పరిస్థితికి మీరు తీసుకువచ్చారంటే సిగ్గుతో తలవంచుకోవాలి. నిజంగా అలా చెయ్యకుండా ప్రైవేట్ స్కూల్ యాజమాన్యమైన నారాయణ, శ్రీ చైతన్య స్కూల్స్‌తో మీరు భాగాలు పెట్టుకుని వారికి మేలు చెయ్యడం కోసం మొత్తం గవర్నమెంట్ స్కూల్స్ విధానాన్ని పూర్తిగా భ్రష్టు పట్టించిన వారు ఈరోజు సత్యదూరమైన మాటలు మాట్లాడుతున్నారంటే నిజంగా నలభై ఏళ్ల అనుభ వం అని చెప్పుకునే వారు సిగ్గుతో తల వంచుకోవాలి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు **(SRI NARA CHANDRABABU NAIDU)**: అధ్యక్షా, నేను తలవంచుకోవడం కాదు. ఆయన సిగ్గుతో తల వంచుకోవాలి. ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి క్షమాపణ చెప్పాలి. నా సాక్షి పేపర్ మిమ్మల్ని మోసం చేసింది. నేను కాదు మిమ్మల్ని మోసం చేసింది అని ఆయన చెప్పాలి. అంటే సాక్షి ఒకటి, ఈయన ఒకటా? సాక్షిలో రాస్తే మాత్రం ఈయనకి సంబంధం లేదు. ఆరోజున ఏమి రాశారు నారాయణ స్కూల్స్‌ని ప్రమోట్ చెయ్యడానికి ఇంగ్లీషు మీడియం పెట్టారని. ఇప్పుడు ఏమి మాట్లాడుతున్నారు తెలుగు మీడియం ఎందుకు వచ్చిందంటే నారాయణ స్కూల్స్‌కి పోవడం కోసం తెలుగుమీడియం పెట్టారని మాట్లాడుతున్నారు. (మైకు కట్‌అయ్యింది) రెండు నాలుకల ధోరణి.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (SRI Y.S.JAGANMOHAN REDDY): అధ్యక్షా, ఈ మనిషి ఎలా మాట్లాడుతున్నారు ఈ మనిషికి *** ఏమైనా ఉందా? ఉందా ఏమైనా? ఉందా ఏమైనా?

(అంతరాయం)

ఈనాడులో రాసినవి ఇక్కడికి వచ్చి మాట్లాడితే ఎలా ఉంటుంది?

(అంతరాయం)

ఎలా ఉంటుందయ్యా? *** ఉందా ఏమన్నా? కళ్లు పెద్దవి చేస్తే భయపడతామా? *** ఉందా ఏమైనా? వయసు పెరుగుతోంది. *** కూడా పెరగాలి.

(తీవ్ర అంతరాయం)

పొద్దున ఈనాడులో రాసిన ఐటెమ్ తీసుకువచ్చి మాట్లాడితే ఎలా ఉంటుంది? ఏం మాట్లాడతారయ్యా? *** ఉందా?

(తీవ్ర అంతరాయం)

అధ్యక్షా ఈనాడులో రాసిన ఐటెమ్స్ మీద, ఈనాడులో రాసిన బ్యానర్ స్టోరీస్ ఐటెమ్స్ మీద ఈ అసెంబ్లీలో చర్చ జరగడం మొదలుపెడితే ఏరకంగా ఉంటుంది? ఈనాడులో రాసే స్టోరీస్, చంద్రబాబునాయుడిగారి పాంప్లెట్ పేపర్ అయిన ఈనాడులో రాసిన ఐటమ్స్‌పై ఇక్కడ చంద్రబాబునాయుడు గారు చెప్పినట్లుగా నేను మాట్లాడటం మొదలుపెడితే అసలు దీనికి డిస్కషన్ అనేది ఎక్కడా ఉండదు. పేపర్ అనేది ఒక బేసిక్ వ్యవస్థ. ఈనాడు వాళ్లకి ఉంటుంది. సాక్షి అనే పేపరు ఈనాడుకి ఆపోజిట్‌గా ఇంకొక వ్యవస్థ ఉంటుంది. అదొక మీడియా వ్యవస్థ. మీడియా వ్యవస్థలో వాళ్లకి అనుకూలమైన పేపర్లు, అనుకూలమైన ఛానల్‌లు వాళ్లకి ఉంటే మాకు అనుకూలమైన పేపర్లు అనుకూలమైన ఛానళ్లు మాకు ఉంటాయి. అంతేగానీ దానికి సంబంధించినంతవరకు మీడియా వ్యవస్థలను పట్టుకుని ఆ వ్యవస్థల్లో ఏదైతే రాస్తారో రాసినవి అన్నీ మనకు ఇష్టం వచ్చినట్లుగా తిప్పుకుంటూ మాట్లాడటం మొదలుపెట్టి అది మేమే చేశాము మేమే మాట్లాడాము అని చెప్పి ఆయన ఇష్టం వచ్చినట్టు మాట్లాడటం మొదలు పెడితే ఎట్లా కుదురుతుంది. ఏదైనా మాట్లాడాడు అనేసరికి జగన్మోహన్‌రెడ్డి అనే వ్యక్తి మాట్లాడాలి కదా. జగన్మోహన్‌రెడ్డి అనే వ్యక్తి మాట్లాడాడంటే నీకు దమ్ము, ధైర్యం, నిజాయితీ, సిగ్గు ఏమన్నా ఉంటే చూపించమని అడుగుతున్నాం. నా ముందు చెప్పలేనప్పుడు ఎందుకు మాట్లాడుతున్నారని అడుగుతున్నాం.

(అంతరాయం)

*** Expunged as ordered by the Chair

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRABABU NAIDU): అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ పుట్టక మునుపు ఈనాడు దినపత్రిక పుట్టింది. మేము రాజకీయాలలోకి రాకముందు ఈనాడు పుట్టింది. (సాక్షి పేపరును సభకు చూపిస్తూ) ఇది వారి మానస పుత్రిక. వారితోనే పుట్టింది. అవినీతి డబ్బులతో వారే పుట్టించారు. ఆ విషయం మర్చిపోతే ఎట్లా? ఇది పేపర్ కాదని ఎట్లా అంటారు వారు?

(అంతరాయం)

కానీ మీ పరిస్థితి చూస్తుంటే మీ కన్వీనియన్స్ కోసం రాజకీయాలు రాస్తారు. మీ పేపర్‌కి విశ్వసనీయత లేదా? రకరకాలుగా తీసుకుంటున్నారు. అది పేపరా, చెత్త పేపరా?

(ప్రతిపక్షసభ్యులు బల్లలు చరిచారు, అధికారపక్షసభ్యులు అభ్యంతరం వ్యకం చేయసాగారు)

చెత్త పేపరు పెట్టుకుని మీరు మా మీద ఇవన్నీ మాట్లాడతారా. మీరు చేస్తే రైటు. మేము చేస్తే తప్పా..

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): సబ్జెక్ట్‌కి కన్‌ఫైన్ అవ్వండి.

SRI NARA CHANDRABABU NAIDU: No I am telling you only one thing. నేను సాక్షి పేపరు గురించే మాట్లాడాను. ముఖ్యమంత్రి గురించి మాట్లాడలేదు.

(అంతరాయం)

ఆయన నాకు *** ఉందా అన్నాడు. సాక్షి పేపర్‌కి *** ఉందా?

(అధికార, ప్రతిపక్షసభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

వారు మాట్లాడితే ఒక పద్ధతి ఉండాలి.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): న్యూస్ పేపర్ల గురించి దేనికండీ. సబ్జెక్ట్‌కు కన్‌ఫైన్ అవ్వండి. మీ అడ్వైజెస్ ఇవ్వండి. అవన్నీ ఎందుకు.

(అంతరాయం)

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRABABU NAIDU): అడ్వైజ్ ఇస్తున్నాం. తెలుగుదేశం పార్టీ ఎప్పుడు కూడా అవకాశవాద రాజకీయం చెయ్యదు. మేము తప్పుడు డబ్బులతో పేపర్లు పెట్టలేదు. అవినీతి డబ్బులతో పేపర్లు పెట్టలేదు.

*** Expunged as ordered by the Chair

(అధికారపక్షసభ్యులచే సభకు అంతరాయం)

ఛానల్స్ కూడా పెట్టలేదు. మేము మీలాగా ద్వంద పరిణామాలతో రాజకీయం చేయడానికి సిద్ధంగా లేము. మీది అవకాశవాద రాజకీయం.

(అంతరాయం)

మాతృభాషకు మంగళం అంటారు. ఇంకొక పక్క మీ మనుషులు మాట్లాడతారు. మాతృభాషకు మరణశాసనం అని మీ ఏబికే ప్రసాద్ మీ అధికార ప్రతినిధి మాట్లాడతాడు. ఏపిలో తెలుగుకి దౌర్భాగ్యపరిస్థితి అని మమ్మల్ని తిడుతూ ఆయన్ని ఈరోజు అధికార భాషా చైర్మన్‌గా చేస్తారు. ఇవన్నీ కూడా మీరు మాట్లాడే మాటలు తప్ప నేను ఆరోజు, ఈరోజు, రేపు కూడా ఇంగ్లీషుకి వ్యతిరేకం కాదని మరొక్కసారి స్పష్టం చేస్తున్నాను.

(అంతరాయం)

మీరు మాత్రం రోజుకొక మాట మాట్లాడుతున్నారు. మీది రెండు నాలుకల ధోరణి.

(అంతరాయం)

మేము అధికారంలో ఉంటే మీరు అపోజ్ చేస్తారు. ఈరోజు మేము అపోజిషన్లో ఉంటే మీరే ఇన్నోవేట్ చేసినట్టు మాట్లాడతారు.

(అంతరాయం)

అధ్యక్షా, అందుకే మేము ఒకటే కోరుతున్నాం. నేను ఈరోజు ఈ భాషని ఇంగ్లీషుని ఎక్కడా కూడా వ్యతిరేకించడం లేదు. అదేసమయంలో నేను ఒకటే కోరుతున్నా. ఈ ఇంగ్లీషు భాషను అమలు చేస్తున్నప్పుడు. (మైకు కట్ అయింది)

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (**SRI BUGGANA RAJENDRANATH**): అధ్యక్షా, ప్రసంగం అప్పటి నుంచి వింటున్నాం. ఎంతసేపు డిఫెన్సే. నేను వ్యతిరేకించలేదు. నేను వ్యతిరేకించలేదు. నేను వ్యతిరేకించలేదు అంటే సబ్జెక్ట్ ఏమైనా వచ్చిందా? ఇది ఎట్లా ఉందంటే అప్పుడు బాలగంగాధర్ తిలక్‌గారు చెప్పారు స్వరాజ్యమే మా జన్మహక్కు అని. యూటర్నే మా జన్మహక్కు అన్నట్టు ఉంది వాళ్ల ధోరణి. మొన్నటివరకు వద్దని ఇప్పుడు బయట ప్రపంచమంతా చూసి ఇది కరెక్టుకాదని వాళ్ల ఐడియాలజీ కనుక్కున్న తరవాత అసెంబ్లీ వేదికగా how to examinate himself from inside దీని నుంచి ఎట్లా బయటపడాలని ఎప్పుడో నాలుగు సంవత్సరాల క్రితం ఏదేదో పేపర్లో రాసిన ఒకటొకటి చదువుకుంటూ అదా సందు. ఈ విధంగా తీసుకుంటే ఎన్ని పేపర్లు ఉంటాయి. దానికి, దీనికి ఏమి సంబంధం? ఎవరో ఎడిటోరియల్‌లో ఏదో రాసి ఒకటి అంటే సాక్షి పేపర్లో స్పోర్ట్స్‌లో ఈరోజు ఎవరో

గెలిచారంటే అది కూడా జగన్మోహన్‌రెడ్డిగారు చెప్పినట్లా? ఎక్కడో ఎవరో కబడ్డీ గెలిచారు, ఎక్కడో ఎవరో క్రికెట్ గెలిచారు, ఏమన్నా సంబంధమా? ఎక్కడైనా కానీ మనం అంటే మన పార్టీ ఐడియాలజీ అయితేనే మన మేనిఫెస్టోలో ఉంటేనో మాట్లాడాలి.

మ.2.40

అసలు విషయం మేనిఫెస్టో. దాని గురించి కాదు కానీ ఎక్కడో అనుకూలమైన ఒక స్లిప్పు తీసుకొచ్చారు. అలా స్లిప్పులు వెతుక్కుంటూ పోతే భారతదేశంలోని 14,000 పేపర్లలో అన్ని ఐటెంలు కలిపితే ఎన్నో లక్షల ఐటెంలు వస్తాయి? ఇలా చేయడం చాలా అన్యాయం, దారుణం.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRABABU NAIDU): అధ్యక్షా,ఈరోజు కొన్ని పేపర్లు వారి ఐడియాలజీ ప్రమోట్ చేసుకోవడానికి పెట్టుకుంటారు. మేం 22 సంవత్సరాలు అధికారంలో ఉన్నా మాకు న్యూస్ పేపర్ లేదు, టీవీ ఛానల్ లేదు. వారికి సాక్షి పేపర్, టీవీ ఛానల్ ఉంది. టీఆర్ఎస్ పార్టీకి ఒక పేపర్, ఛానల్ కూడా ఉంది. శివసేనకు సామ్నా పేపర్ ఉంది. ఈ విధంగా వారి పేపర్లు టీవీలు నడుపుకోవడంలో తప్పు లేదు. కానీ అవకాశవాద రాజకీయం చేయడం తప్పు. మాకు ఆ పేపర్‌తోనే సంబంధం లేదు, ఆ పేపర్ వేరు, నేను వేరని సభకు తప్పుడు సమాచారం ఇవ్వడం రెండు నాల్కల ధోరణి, ద్వంద్వ ప్రమాణాలు కాకపోతే ఏమంటారో చెప్పమనండి. ఇపుడు మంత్రిగారు నాగురించి మాట్లాడుతున్నారు. నేను ఆరోజూ, ఈరోజూ చెప్పాను. వారి వెనుకనున్న మంత్రి నేను ఇంగ్లీష్ మీడియాన్ని అపోజ్ చేశానని నాగురించి మాట్లాడుతున్నారు. (మైక్ కట్ అయింది)

శ్రీ కురసాల కన్నబాబు(SRI KURASALA KANNABABU): అధ్యక్షా, గౌరవనీయులు చంద్రబాబు నాయుడుగారు మా పార్టీకి పేపర్ లేదు, టీవీ లేదు................

(ప్రధాన ప్రతిపక్ష నాయకుడు తనకు మైక్ కొనసాగించాలని కోరారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): మీరు సబ్జెక్ట్‌కు కన్‌ఫైన్ కావాలి. పేపర్లు, మీడియాలు, ఏమిటి? ఎవరికి ఉండాల్సినవి వారికి ఉన్నాయని వారు చెప్పారు కదా! మీరు సబ్జెక్టుకు రండి.

(ఇప్పటికే మూడు గంటలైనదని ప్రతిపక్ష సభ్యులు అన్నారు)

మూడు కాకపోతే ఆరు అవుతుంది. Literally you are wasting the time.

శ్రీ కురసాల కన్నబాబు (SRI KURASALA KANNABABU): అధ్యక్షా, చంద్రబాబు నాయుడుగారు మాకు పేపర్ లేదు, టీవీ ఛానల్ లేదని మాట్లాడుతున్నారు. నాకొక సామెత గుర్తుకు వస్తుంది. వండుకున్నామెకు ఒక కూర, దండుకున్నామెకు పది కూరలు అని సామెత ఉంది. ఇక్కడ సాక్షి ఒకటే ఉంది. వారికి ఎన్ని పత్రికలు, ఎన్ని ఛానళ్లు సపోర్ట్ చేస్తున్నాయో అందరికీ తెలుసు.

(చంద్రబాబు నాయుడుగారు అవినీతి చక్రవర్తి అని ఎన్టీఆర్ చెప్పారు అని శ్రీ కొడాలి వెంకటేశ్వరరావు అన్నారు)

చంద్రబాబు నాయుడుగారు మేడిన్ మీడియా, జగన్మోహన్‌రెడ్డిగారు మేడిన్ పబ్లిక్. అది వారిద్దరికీ ఉన్న తేడా. కాదని చెప్పమనండి.

(శ్రీ బియ్యపు మధుసూదన్ రెడ్డిచే అంతరాయం)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): మధుసూదన్ రెడ్డిగారూ, కూర్చోండి. చంద్రబాబు నాయుడుగారూ, మీరు కన్‌క్లూడ్ చేయాలి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRABABU NAIDU): అధ్యక్షా, వారి పార్టీ సభ్యులే కాంట్రడిక్షన్ చెబుతున్నారు. నేను మరలా చెప్పనక్కరలేదు. కాన్‌ఫ్లిక్ట్స్, కాంట్రడిక్షన్స్ చెబుతున్నారు. ఫైనల్‌గా జగన్మోహన్‌రెడ్డిగారు పెద్ద మేధావినని, నేను ఎక్కడో చదువుకొని వచ్చానని చెప్పేవారు కనీసం వారు చదివిన కాలేజీ పేరు కూడా చెప్పలేకపోయారు. నేను మీద్వారా ఈ ప్రభుత్వాన్ని కోరేది. నేను అడిగినవాటికి ఆయన సమాధానం చెప్పలేదు, అది అయిపోయింది. ఈ అంశంమీద ప్రభుత్వానికి రెండు సూచనలిస్తున్నాను. వారు ఇంగ్లీష్ మీడియం పెట్టడానికి మేం పూర్తిగా సహకరిస్తున్నాం, మా పార్టీ కూడా సమర్థిస్తుంది. అదే సమయంలో ఇంగ్లీష్ మాధ్యమం ప్రవేశపెట్టినపుడు ప్రిపరేటరీ వర్క్ చాలా ఉంటుంది. టీచర్లు అందరికీ సరైన ట్రైనింగ్ ఇవ్వాలి. అదేవిధంగా పాఠ్యపుస్తకాలన్నీ ఇంగ్లీష్‌లో ముంద్రించాల్సి ఉంది. ఇవన్నీ చేయడంతోబాటు కంటెంట్ కూడా చాలా ముఖ్యం. అదే మాదిరిగా స్కిల్, నాలెడ్జ్ కావాలి. ఈ రెండూ బ్యాలెన్స్ కావాలి. ఇంగ్లీష్ మీడియంలో చదివినవారికి ఇంగ్లీష్ వచ్చి అసలు కంటెంట్, నాలెడ్జ్ లేకపోతే చదువు నిరర్థకమవుతుంది. ఆ విషయం కూడా గుర్తుంచుకోవాల్సిన అవసరముంది. ఈరోజు అమెరికాలో మన పిల్లలు చాలామంది తెలుగు మీడియంలో చదువుకుని వెళ్లినవారే ఉన్నారు. ప్రపంచంలో అన్ని దేశాలలో ఐటి రంగంలో మన తెలుగువారే ఎక్కువగా ఉన్నారు. అదుకు నేను గర్వపడుతున్నాను. అదే సమయంలో అమెరికాలో ఇతర భాషలవారు ఎవరైనా పెరిగారంటే అది తెలుగువారు మాత్రమే. తెలుగువారు అమెరికాలో 75శాతం పెరిగారు. ఇంగ్లీష్ మీడియం పెట్టినా నాలెడ్జ్‌ను శాక్రిఫై చేయవద్దని కోరుతున్నాను. క్వాలిటీ విషయంలో రాజీపడవద్దు. (మైక్ కట్ అయింది)

శ్రీ అబ్దుల్ హఫీజ్ ఖాన్ (ABDUL HAFEEZ KHAN): అధ్యక్షా, మన రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మాధ్యమాన్ని ప్రవేశపెట్టడం మాతృభాష అయిన తెలుగుభాషను పక్కన పెట్టినట్లు కాదు.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): హఫీజ్ ఖాన్‌గారూ, ఒక్క నిమిషం ఆగండి. చంద్రబాబు నాయుడుగారూ, ముగించండి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRABABU NAIDU): అధ్యక్షా, ఇది ట్రాన్సిటరీ పీరియడ్. 65శాతం విద్యార్థులను తెలుగు మాధ్యమం నుంచి ఇంగ్లీష్ మాధ్యమానికి మార్చాలి. ఆ సమయంలో విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఆప్షన్ ఇవ్వండి. వారికి ఏ మాధ్యమం కావాలనుకుంటే ఆ మాధ్యమంలో చదువుకోమని చెబుతాం. పిల్లలను ఇబ్బంది పెట్టకూడదు, వారి తల్లిదండ్రులను కూడా హర్ట్ చేయకూడదు. రెండు మాధ్యమాలు పెట్టి ట్రాన్సిషన్ పీరియడ్ అయిన తరవాత పూర్తిగా ఆంగ్లంలో పెట్టినా నష్టం లేదు. ఈ విషయం గుర్తుపెట్టుకోవాల్సిందిగా కోరుతున్నాను. తెలుగు మాత్రం తప్పనిసరిగా ఉండాలి. మాండరిన్ భాష గురించి కొంత మంది సభ్యులు చెప్పారు. మాండిరిన్ కాకుండా అన్ని భాషలు నేర్చుకోవాలి. మాతృభాషను త్యాగం చేస్తే చాలా సమస్యలు వస్తాయి. రాబోయే రోజుల్లో బాధపడతారు. తెలుగుకు కూడా తగిన ప్రాధాన్యతను ఇవ్వాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): హాఫీజ్ ఖాన్‌గారూ, తొందరగా ముగించండి.

శ్రీ అబ్దుల్ హాఫీజ్‌ఖాన్ (ABDUL HAFEEZ KHAN): అధ్యక్షా, ఎపుడూ నావద్దకు వచ్చినపుడె తొందరగా ముగించాలంటున్నారు. ఆయన అలా చేశారు, మీరు కూడా ఇలా చేస్తే ఎలా సార్? ఉదయం నుంచి చాలా మంది చెప్పారు, కరుణాకర్‌రెడ్డిగారు చాలా బ్యూటిఫుల్‌గా చెప్పారు. తెలుగు భాషకు న్యాయం జరుగుతున్నదంటే గౌరవ ముఖ్యమంత్రిగారి హయంలో రాష్ట్రంలోని వేలాది ప్రైవేట్ పాఠశాలల్లో ఎక్కడైతే ఇంగ్లీష్ ఫస్ట్ లాంగ్వేజ్‌గా లేదో అక్కడ ఫస్ట్ లాంగ్వేజ్‌గా తీసుకురాబోతున్నందుకు అబభినందనలు తెలుపుతున్నారని చెప్పారు. అది వారు విన్నారో, లేదో నాకు అర్థం కావడంలేదు. 40సంవత్సరాల అనుభవం నుంచి ఏమైనా తెలుసుకుందామనుకుంటే వారికన్నా మేమే బాగున్నామేమోనని నాకు అనిపిస్తుంది. వారికి సమయమిస్తే వారేమి మాట్లాడతారో వినాలని మాకు ఉంటుంది. కానీ సమయమిస్తే జిలేబి లెక్కన చుట్టూ వేసుకుంటూ కూర్చుంటారు కానీ పాయింట్‌పైన మాట్లాడరు. మీరు సమయమిచ్చినపుడు వారు సూటిగా రెండు నిమిషాలలో చెప్పడానికి వారు 15, 20 నిమిషాలు తీసుకుంటారు. మేం కూడా ప్రజలచే ఎన్నికకాబడి వచ్చినవారమే, మాకు కూడా మాట్లాడాలని ఉంటుంది. ఆయన సభాసమయం మొత్తం వృథా చేస్తారు కానీ పాయింట్ మాత్రం చెప్పరు. వారి దగ్గర పాయింటే లేదు. జగన్మోహన్‌రెడ్డి గారు సంక్షేమ పథకాలతో, నిర్ణయాలతో ప్రతి బాల్‌కు సిక్సర్ కొడుతుంటే వారికి దిమ్మతిరిగి మైండ్ బ్లాక్ అవుతున్నది. ఆంధ్రప్రదేశ్ భారతదేశంలో మొదటి రాష్ట్రంగా తయారవుతుంది చూడమనండి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు బడుగు బలహీనవర్గాల పిల్లలకు కేరాఫ్ అడ్రస్‌గా ప్రభుత్వ పాఠశాలలు మారిపోయాయి. కానీ ఇది ఇలా ఉండేది కాదు. మా నాన్నగారు కూడా ప్రభుత్వ పాఠశాలలోచదివారు. చాలా గొప్పవారు కూడా ప్రభుత్వ పాఠశాలల్లో చదివారు. ఈరోజు ప్రభుత్వ పాఠశాలలు అంటేనే పేదవారి పాఠశాలలుగా మారాయి. పేదవారు ఎవరైనా ఫీజు కట్టుకునే స్తోమత ఉంటే వారు ప్రభుత్వ పాఠశాలలకు పంపించరు.

మ.2.50

అధ్యక్షా, స్కూల్ ఎడ్యుకేషన్‌లో ఫెయిల్యూర్ వచ్చిందంటే దానిని సరిదిద్దాలనే మంచి ఆలోచనతో ఈ ప్రభుత్వం ముందుకు వెళుతున్నది. చాలా సంతోషకరము. అసలు గవర్నమెంటు స్కూల్ ఎడ్యుకేషన్ ఫెయిల్ కాకపోయి ఉంటే 15,000 ప్రైవేటు స్కూల్స్ రాకుండా ఉండేవి. ఆ 15,000 స్కూల్స్‌లో లక్షలాది మంది పిల్లలు ఈరోజు చదువుకుంటున్నారు. కచ్చితంగా మన గవర్నమెంటు స్కూల్స్‌ని నాడు నేడు ప్రోగ్రామ్ ద్వారా ఇంగ్లీషు మీడియం ద్వారా కచ్చితంగా చాలామందికి ప్రైవేటు స్కూల్స్ నుంచి గవర్నమెంటు స్కూల్స్‌కి వచ్చే అవకాశం ఇస్తున్న మన గౌరవ ముఖ్యమంత్రి గారికి వాళ్లందరి తరఫున నేను ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. మన ముఖ్యమంత్రి గారు తెలుగుకి గానీ ఉర్దూకి గానీ సముచిత స్థానం ఇస్తూ, తగు ప్రాధాన్యత ఇస్తూ ఇంగ్లీషు మీడియాన్ని తీసుకురావడమనేది చాలా సంతోషకరము. నేను చాలా మంది నియోజక వర్గంలో ఉండే ఉర్దూ స్పీకింగ్ టీచర్లతో, ఉర్దూ స్కూళ్లకు పంపిస్తున్న పేరెంట్స్‌తో మాట్లాడాను. ఉర్దూ స్కూల్ టీచర్లు గానీ, తెలుగు స్కూల్ టీచర్లు గానీ కొన్నిచోట్ల ఏమని చెప్పారంటే ప్రతీరోజు స్టూడెంట్ టీచర్ రేషియోలో చూసుకుంటే స్టూడెంట్స్ తగ్గిపోతున్నారు. టీచర్లే ఆటోలు పెట్టుకుని స్టూడెంట్స్‌ని పిలుచుకుని రావాల్సిన పరిస్థితి. నేను పేరెంట్స్‌ని అడిగాను. ఉర్దూ మీడియం పెడితే బాగుంటుందా, ఇంగ్లీషు మీడియం పెడితే బాగుంటుందా అని అడిగితే ఇంటికి దగ్గర ఉంది, మా దగ్గర డబ్బులు లేవు. ఆటోలకు డబ్బులు పెట్టలేము. దగ్గర ఉంది కాబట్టి పంపిస్తున్నాము. మా దగ్గర డబ్బులు ఉండి ఉంటే కచ్చితంగా ప్రైవేటు స్కూలులో ఇంగ్లీషు మీడియంలో చదివిస్తామని చెప్పారు. అంటే ప్రజలకు ఏది కావాలో అది ప్రభుత్వం చేయాలి. అది గౌరవ ముఖ్యమంత్రి గారు చేస్తున్నారు. చాలా సంతోషంగా ఉంది.

అధ్యక్షా, ముఖ్యంగా ఉర్దూ మీడియం స్టూడెంట్స్ అయితే ఇవాళ అత్యధిక డ్రాపవుట్స్ ముఖ్యంగా ఇంజనీరింగ్ అయినా మెడిసిన్ అయినా ఇంటర్మీడియట్‌లో ఉర్దూ మీడియంలో కాలేజీలు లేనందు వలన హయ్యస్ట్ డ్రాపవుట్స్ ఉర్దూ మీడియంలో ఉన్నారు. అలాగే తెలుగు మీడియంలో కూడా ఉన్నారు. ఈరోజు గ్లోబలైజేషన్ నేపథ్యంలో మన పిల్లలు ఇంగ్లీషు మీడియం చిన్నప్పటి నుంచే చదువుకుంటే వాళ్లు మొత్తం ప్రపంచంలోనే వాళ్ల టాలెంట్‌ని చూపించుకోగలుగుతారు. హయ్యర్ ఎడ్యుకేషన్ ఇంగ్లీషు మీడియంలోనే ఉంది. అది ఇంజనీరింగ్, మెడిసిన్, ఎంబీఏ, ఎంసిఏ, లా, బిజినెస్ మేనేజిమెంటు ఏదైనా ఇంగ్లీషు మీడియంలోనే ఉంది. ఎక్కడో ఒకచోట ట్రాన్స్‌ఫర్మేషన్ రావాలి. ఆ ట్రాన్స్‌ఫర్మేషన్ చిన్నప్పటి నుంచే వస్తే వారి నైపుణ్యం బాగుంటుందని ముఖ్యమంత్రి గారు నమ్ముతున్నారు కాబట్టే ఆ పిల్లలందర్నీ కాంపిటీటివ్ ఎగ్జామ్స్‌లో ఉండనీయండి, కార్పోరేషన్ సెక్టార్‌లో జాబ్స్ కాని, ఇతర రాష్ట్రాల్లో ఉద్యోగాలకు పోయినప్పుడు గానీ ఇతర దేశాలకు ఉద్యోగాలకు పోయినప్పుడు గానీ వాళ్లకు కమ్యూనికేషన్ స్కిల్స్ బాగుంటే, ఇంగ్లీషు మీద పట్టుంటే వాళ్లకు కాన్ఫిడెన్స్ ఉంటుందని నమ్మి ఈరోజు ఇంగ్లీషు మీడియమ్‌ని ప్రవేశపెడుతున్నందుకు చాలా సంతోషంగా ఉంది. దాదాపు రెండు వందల సంవత్సరాల క్రితం బ్రిటీషర్స్ హయాంలో పార్సీ, పెర్షియన్ లాంగ్వేజీ

గవర్నమెంటు మరియు కోర్టులలో నుంచి తీసి ఇంగ్లీషు మాధ్యమం పెడుతున్నప్పుడు సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్ గారు ఒక సోషల్ రిఫార్మర్ ఆయన అలీగఢ్ ముస్లిమ్ యూనివర్సిటీ స్థాపించాలని చెబితే అప్పుడు కూడా చాలామంది వ్యతిరేకించారు. కానీ ఆయన చేసిన పనికి ఈరోజు ఆయనను the greatest social reformer of our times అని ఈరోజు అనుకుంటున్నారు. అంటే పరిస్థితిని బట్టి కాలాన్ని బట్టి మనం చేసుకోవలసిన మార్పులు చేయకపోతే మనం వెనకపడిపోతాం. ఈరోజు చారిత్రాత్మక అవసరం ఇంగ్లీషు మీడియం అనేది మనమందరం గుర్తు పెట్టుకోవాలి. అలాగే నిజంగా చెప్పాలంటే వాళ్లకు ఐదు సంవత్సరాలు అవకాశం వచ్చింది. వాళ్లు ఒక బిల్డింగు కూడా కట్టలేదు కదా మీరు ఏమీ చేయలేదని చెబుతున్నారు. మరి నాడు నేడు అనేది బ్రహ్మాండమైన ప్రోగ్రామ్. నాడు నేడులో కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ గానీ బెంచెస్ గానీ, టేబుల్స్ గానీ, బ్లాక్‌బోర్డులు గానీ, ఫ్యాన్లు గానీ ప్రతీదీ కూడా ఏదైతే పిల్లలకు అవసరం ఉంటుందో అవన్నీ మేము చేస్తాము. అంటే స్కూల్ ఎడ్యుకేషన్‌ని పూర్తిగా మారుస్తాము, not only school infrastructure, school education system, medium, text books, the whole system is being overhauled and that is really appreciable. అలాగే మదరాసి పిల్లలకు కూడా మదరాసి బోధన చేసుకుంటే అమ్మఒడి పథకం వర్తింప చేస్తామని చెప్పడం పట్ల ముఖ్యమంత్రి గారికి నేను ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

(గౌరవ ఉపసభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

అధ్యక్షా, నేను గల్ఫ్ దేశాల్లో పనిచేస్తున్న హౌస్‌మేడ్‌తో మాట్లాడాను. ఆమెను బాగున్నావా అని అడిగాను. అంతా బాగుంది సార్, నేను పేపర్‌లో చూశాను ప్రభుత్వ స్కూళ్లల్లో ఇంగ్లీషు మీడియమ్‌ను పెడుతున్నందుకు మీరు ముఖ్యమంత్రి గారిని కలిస్తే ధన్యవాదాలు చెప్పండి అన్నది. నీకేమి పని దానితో అని అడిగాను. ఇంగ్లీషు నాకు రాదు కాబట్టి నేను పనిచేస్తున్న యజమానుల దగ్గర నాకు గౌరవం లేదని చాలా బాధగా చెప్పింది. ఒకవైపు గౌరవం లేదు మరొక వైపు వేతనం కూడా తక్కువ ఇస్తారని చెప్పింది. అంటే అంత కింది స్థాయి ఉద్యోగాల్లో కూడా ఇంగ్లీషు అవసరమా అని నేను తెలుసుకున్నాను. ఆమె ఏమి చెప్పిందంటే ఫిలిప్ యూనివర్సిటీ గానీ ఇతర దేశాల నుండి వచ్చిన వాళ్లకు ఇంగ్లీషు వస్తే వాళ్లకు ఎక్కువ గౌరవం, ఎక్కువ వేతనం వస్తుందని చెప్పడం జరిగింది. మనం గ్లోబల్ లెవల్లో చూసుకుంటే చైనా వాళ్లు కూడా ఈరోజు చెబుతున్నారు. చైనాలో ఇంగ్లీషు మీడియమ్ అమెరికన్ యాక్సెంట్‌లో వాళ్లకు నేర్పిస్తున్నారు. మనకు ఒకటే ఎడ్జ్ గత 200 సంవత్సరాలలో ఇంగ్లీషు అనే కమ్యూనికేషన్ స్కిల్స్ మనకు ఉన్నాయి కాబట్టి మనవాళ్లు అమెరికాలో గానీ, యూరప్‌లో గానీ, కెనడాలో గానీ, ఆస్ట్రేలియాలో గానీ, గల్ఫ్ దేశాల్లో గానీ మనం పనిచేయగలిగాము. కానీ చైనీస్ మనకు పోటీనే కాదు. ప్రపంచదేశాలతో పోటీపడే విధంగా చైనీస్ ముందుకు వస్తున్నప్పుడు ఈ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నందుకు ముఖ్యమంత్రి గారికి మరొక్కసారి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ (MR.DEPUTY SPEAKER): కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ అబ్దుల్ హఫీజ్ ఖాన్ (ABDUL HAFEEZ KHAN): అయిపోయింది అధ్యక్ష. నా నియోజక వర్గంలో సోషల్ మీడియాలో వాటర్‌బెల్ కాన్సెప్ట్ చూశాను. నేను నా నియోజక వర్గంలో అమలు చేశాను. చాలా మంచి రిజల్ట్స్ వస్తున్నాయి. స్టూడెంట్స్‌లో గానీ, టీచర్లలో గానీ మంచి స్పందన ఉందని తెలుసుకున్న తరువాత ప్రభుత్వాన్ని ఇది చేస్తే బాగుంటుందని కోరాను. మొదటిసారి ఎంఎల్ఏగా ఒక నియోజక వర్గంలో అమలైంది. ప్రభుత్వాన్ని అడిగితే ముఖ్యమంత్రి గారి లెవల్ వరకూ వెళుతుందా మా విద్యాశాఖ మంత్రి గారు చేస్తారా, చేయరా అని ఒక ఆలోచన ఉంది. కానీ ఏ మంచి పని ఉన్నా స్కూల్ ఎడ్యుకేషన్‌లో పిల్లలకు అవసరమవుతుందంటే అప్పటికప్పుడే జీవో జారీ చేసి ముఖ్యమంత్రి గారు, మంత్రి గారు వాటర్ బెల్‌ను అమలు చేసినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. అంటే ప్రతీ మంచిని తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నాము. కొంత మందికైతే ఏ మంచి పనిచేసినా దానిని వక్రీకరించి ఏదో ఒకటి చెప్పాలి అన్న రీతిలో పోవడం చాలా బాధాకరం. టైము తక్కువ ఉంది కాబట్టి ఒక మాట చెప్పాలనుకుంటున్నాను ఈ ఆరు నెలల్లో ఎన్నో స్కీములు వచ్చాయి. గత 70 సంవత్సరాల్లో ఎప్పుడూ లేని విధంగా గ్రౌండ్ రియాల్టీకి దగ్గరలో ఉండీ ప్రతీది ప్రాక్టికల్‌గా ఏదైతే అవసరం ఉందో అది ప్రతీ డిపార్ట్‌మెంటులో మార్చుకుంటూ పోవడం చాలా సంతోషకరం. అయితే మీరు అవకాశమిస్తే ఈ మధ్య వచ్చిన ఒక సినిమా డైలాగు చెప్పాలని అనుకుంటున్నాను. అది మా ముఖ్యమంత్రి గారికి సరిగ్గా సరిపోతుంది. ప్రతీ 30 సంవత్సరాలకు ఆలోచన మారిపోతుంది. దానిని సినిమా వాళ్లు ట్రెండ్ అంటారు. వ్యాపారవేత్తలు ఫ్యాషన్ అంటారు. రాజకీయ నాయకులు తరం అంటారు. మామూలు జనం జనరేషన్ అంటారు. కానీ ప్రతీ జనరేషన్‌లో ఒక కొత్త ఆలోచనను ముందుకు తీసుకు వెళ్లేవాడు ఒకడొస్తాడు అతడినే టార్చ్‌బేరర్ అంటారు. అధ్యక్షా, మీరు చూస్తున్నారు. ఈ జనరేషన్ పాలనలో సరికొత్త ఆలోచనలతో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళుతున్న టార్చ్ బేరర్ మన ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారని గర్వంగా చెబుతున్నాను. నేను అమెరికాలో 11 సంవత్సరాలు ఉండి వచ్చాను. ప్రజాసేవ చేయాలని అనుకున్నాను. కానీ ప్రజా సేవలో ఇన్ని మార్పులు తేగలుగుతామా ఇంత మంచిగా చేయగలుగుతామా లక్షలాది మందికి మేలు చేసే విధంగా ఒక ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో నేను ఒక ఎంఎల్ఏగా పనిచేయగలుగుతున్నందుకు నేను ఈరోజు గర్వపడుతున్నాను.

మ.3.00

మా లాంటి వాళ్లకు నిజంగా మా పార్టీ ఒక మోస్ట్ ఎడ్యుకేటెడ్, మోస్ట్ ఎంగెస్ట్ పార్టీ ఇన్ ఇండియా అని చెప్పడానికి గర్వంగా ఉంది. ఈ రోజు ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో పని చేస్తున్నందుకు గర్వంగా ఉంది. ఇంత మంచి కార్యక్రమాలను చేస్తున్నందుకు ఇంత మంచి బిల్లులను, చట్టాలను తీసుకువస్తున్నందుకు నేను హృదయపూర్వక ధన్యవాదాలను ముఖ్యమంత్రిగారికి తెలుపుకుంటూ ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలను తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

డా.ఉండవల్లి శ్రీదేవి (SMT. UNDAVALLI SRIDEVI) (తాడికొండ): Thank you Speaker Sir, Good afternoon. All the House Members and my dear colleagues, I pay my humble respects to our dynamic and young Hon'ble Chief Minister Sri Y.S.Jaganmohan Reddy garu. Thank you for the opportunity you have given to me to speak on English medium and now we are talking about its importance in "Nadu-Nedu".

అధ్యక్షా రాష్ట్రంలో ప్రజలుండాలి కానీ ప్రజలకు సమస్యలు ఉండకూడదు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఎలాంటి నిర్ణయాలను తీసుకోవడానికైనా నేను రెడీగా ఉన్నానని భయం లేని ఒక వ్యక్తి మన రాష్ట్రంలో ఉన్నారు, రాష్ట్రాభివృద్ధిని తన భుజం మీద వేసుకుని మోస్తున్న వ్యక్తి ఆయన. మరి రాజకీయాలంటే ఇలా కాదు రాజకీయ నాయకుడు ప్రజా నాయకుడు కావాలంటే చేయాల్సిన పథకాలు ఇవని నవరత్నాలతో మన ముందుకు వచ్చిన మన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గారికి ఈ సభాముఖంగా ధన్యవాదాలను తెలియజేస్తున్నాను. ఈ యొక్క విద్యా రంగంలో ప్రాథమిక విద్యలో ఇంగ్లీష్ మీడియాన్ని అంటే ఒకటి నుంచి ఆరు తరగతుల వరకు 2020 నుంచి ప్రారంభిస్తూ తర్వాత 7,8,9,10 తరగతులకు అమలు చేస్తానని, గట్టి నమ్మకంతో గౌరవ ముఖ్యమంత్రిగారు ముందుకెళుతున్నారు. మనకు అన్నీ తెలుసు, Education is for all అంటారు Dr.B.R.Ambedkar garu, Education is a weapon which can transform this world అని అంబేడ్కర్ గారు చెబుతారు. ఇక ఏపీజే అబ్దుల్ కలాం గారు ఏమి చెప్పారో చూసుకుంటే, You should dream big before your dreams come true అని చెబుతారు. మరి ఈ పెద్దలంతా చెప్పేదేమంటే పేద బడుగు బలహీన వర్గాలకు సామాజిక న్యాయం జరగాలంటే వాళ్లందరూ చదువుకోవాలి. చదువే వీళ్లకు పెద్ద ఆస్థి అనే మాదిరిగా ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిగారు – మీరందరూ చదవాలి – ఈ రాష్ట్రంలో ఉన్న మీరందరూ ఎదగాలి అనే భావనతో ముందుకెళుతున్నారు. ఇక చిన్న పిల్లలు When they are around two years బ్రెయిన్ కూడా అప్పుడే ఇమ్మెచ్యూర్‌గా ఉండి, మెచ్యూర్ కావడానికి స్టార్ట్ చేస్తుంది. ఆ టైమ్‌లో గనుక మనం ఏ భాషను బోధించినా వాళ్లు సులభంగా నేర్చుకోగలరు. ఇంతకు ముందు చాలా మంది గౌరవ సభ్యులు మాట్లాడుతూ చెప్పారు. మొక్కై వంగనిది మ్రానై ఒంగుతుందా అని, కనుక చిన్నతనంలోనే ఇంగ్లీష్ మాధ్యమాన్ని గనుక నేర్పించినట్లయితే వాళ్లు అన్నీ నేర్చుకోగలరని యాజ్ ఏ డాక్టర్‌గా నేను చెబుతున్నాను. Now we are in an era of robotics. నేను కూడా ఒక సర్జెన్‌ని పాత కాలంలో ఓపెన్ సర్జేరీ చేసినప్పుడు కుట్లు వేసి వాళ్లను ఏడు నుంచి 10 రోజుల వరకు రెస్ట్ తీసుకోమని చెప్పి పంపించేసేవాళ్లం. కానీ తర్వాత ల్యాప్రోస్కోపీ వైద్య విధానాలు వచ్చాయి. Now it's come to the robotic era. ఇప్పుడు గనుక నేను ఇదే నేర్చుకుంటాను అడ్వాన్స్‌డ్ టెక్నిక్స్ అండ్ Innovative things ని నేను నేర్చుకోలేను అంటే we are no more. So we all have to cooperate with our Chief Minister Sri Y.S.Jaganmohan Reddy garu and we should proceed for that and accept this English Medium. ఇంకా నేను ఏమి చెప్పాలనుకుంటున్నానంటే, ఈ ఇంగ్లీష్ మీడియం విధానాన్ని ప్రవేశపెట్టడాన్ని నచ్చని కొన్ని శక్తులు రాష్ట్రంలో ఉన్నాయి. వాళ్లు ఒక కొత్త సిద్ధాంతాన్ని

తీసుకొస్తున్నారు. అదేమంటే ఇంగ్లీష్ మీడియంలో ఎవరైతే చదువుతారో వాళ్లందరు క్రిష్టియన్స్ అయిపోతారంట. ఇది అందరికీ షాకింగ్ న్యూస్‌గా ఉంది. అదేమంటే అమరావతిలో తిష్టవేసిన సంపన్నుల సంగతి ఏమిటి? వాళ్లు ఇంగ్లీష్ మీడియంలో చదివారు కదా, జుబ్లీహిల్స్ అండ్ బంజారాహిల్స్‌లో చదివిన మేధావులు **scientist** ల సంగతేమిటి? మరి వాళ్లందరూ ఇంగ్లీష్ మీడియంలో చదవలేదా? ముంబాయి దగ్గర నుంచి న్యూ ఢిల్లీ నుంచి స్కై టవర్స్ దగ్గర ఉంటున్నారు. మెరైన్ బీచ్‌లో ఢిల్లీలో మీరు చూసుకుంటే, వాళ్లందరూ ఇంగ్లీష్‌లో మాట్లాడుతున్నారు. కానీ వాళ్లెవ్వరు వాళ్ల ఇంట్లో జీసస్ క్రైస్ట్ ఫొటో లేదు కదా. మరిముఖ్యంగా ఈ మధ్యనే సీపీఐ, సీపీఎం వాళ్లు కూడా నేషనల్ మీడియాలో **they are all speaking in English**. మరి ఇంగ్లీష్‌లో మాట్లాడుతున్నప్పుడు, మీటింగ్స్‌లో ఇంగ్లీష్ నానుడిగా పెట్టుకున్నప్పుడు, వాళ్లు క్రైస్తవులుగా కన్‌వర్ట్ అయ్యారా? వాళ్లెందుకు సుత్తి కొడవలి మార్కును పెట్టుకుంటారు? వాళ్లు కూడా జీసస్ క్రైస్ట్ ఫొటోస్‌ను పెట్టుకోవచ్చు కదా. కనుక ఇప్పుడు నేను ఏమి చెబుతున్నానంటే, ఇంగ్లీష్ మద్యమంలో చదివినంత మాత్రాన వాళ్లు క్రిష్టియన్స్‌గా కన్‌వర్ట్ కారని నేను చెబుతున్నాను. మరి వీళ్లందర్నీ ఎవరు రక్షిస్తారు కారల్ మార్క్స్ కూడా రక్షించలేడు. ఇలా మాట్లాడిన వాళ్లను దేవుడే రక్షించాలి.

ఇక పూనే గనుక చూసుకుంటే **Fergusson** అనే కాలేజీ ఉంది. ఆ కాలేజీలో చదివిన వాళ్లు ఎవరంటే పెద్ద వాళ్లు, తిలక్ గారు చదువుకున్నారు, ***Syama Prasad Mukherjee*** గారు చదువుకున్నారు. ఈ చదివిన వాళ్లందరూ బిషప్స్‌గానీ పాస్టర్లు గాని అవ్వలేదు కదా. కనుక ఇంగ్లీష్ మీడియంలో చదువుకున్నంత మాత్రనా వాళ్లు క్రిస్టియన్స్ కారు. ఇప్పుడు వీళ్ల బాధ ఏమంటే ఇంగ్లీష్ మీడియంలో గనుక బడుగు బలహీన వర్గాల వారు చదివినట్లయితే సమానత అనే భావం వస్తుంది. అప్పుడు వాళ్లు సంపన్నులుగా ఎదుగుతారు. ఇప్పుడున్న సంపన్నులతో సమానంగా వాళ్లు ఫైట్ చేస్తారని ఈ భావాన్ని ఆపుతున్నారు. బీజేపీ, టీడీపీ, సీపీఐ, సీపీఎం పార్టీలను ప్రక్కన పెట్టండి. బడుగు బలహీన వర్గాల వారు ఇంగ్లీష్ మీడియంలో చదువుకుని సంపన్నులుగా ఎదుగుతారనే ఈ భావం వల్లనే వాళ్లు భయపడుతున్నారు. నేను కూడా లిబియాలో పని చేశాను. అక్కడ బెంగాలీలో, ట్రిపోలీలో నేను పని చేశాను. అక్కడ కల్నల్ గడాఫీ గారు ఉండేవారు. ఆయన టైమ్‌లో ఎవరు కూడా చదువుకున్న వాళ్లు లేరు. డాక్టర్లందరు కూడా ఈజిప్ట్ నుంచి సిరియా నుంచి వివిధ దేశాల నుంచి వచ్చే వాళ్లు తప్ప అక్కడ డాక్టర్లు ఉండేవారు కాదు. ఎందుకు ఇక్కడ డాక్టర్లు లేరు లిబియన్స్ ఏమైయ్యారు అంటే అక్కడ కల్నల్ గడాఫీ గారు 150 లిబియా దీనార్స్‌నిచ్చి వాళ్లందర్నీ పెంచి పోషించే వాడు తప్ప, వాళ్లకు అక్కడ హౌస్ ఇచ్చేవాడు, కారు ఇచ్చేవాడు, కానీ చదువు మాత్రం చెప్పించేవాడు కాదు. ఎందుకంటే వీళ్లు గనుక చదువుకుంటే రెవల్యూషన్ వస్తుంది. ఈ దేశంలో రెవల్యూషన్ వస్తే మనం అణచివేయలేమనే విధంగా ఆయన బిహేవ్ చేశాడు. కానీ మన ముఖ్యమంత్రి గారికి దళితులన్నా బీసీ, ఎస్టీ మైనారిటీలన్నా ఎంత ప్రేమంటే, మిగిలిన వాళ్లు చిన్న చూపు చూస్తుంటే ఆయన మాత్రం ఎంతో మమ్మల్ని పల్లకీలు ఎక్కించి, ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మాధ్యమంలో చదువుకునే వారు బడుగు బలహీన

వర్గాలు మాత్రమే. నాలుగు రకాల విద్యా వ్యవస్థలు ఉన్నాయి. అందులో నెంబర్-1 సంపన్నులు ఇంగ్లీష్ మీడియంలో చదివిస్తారు. ఎగువ మధ్య తరగతి వాళ్లు 45 కిలో మీటర్ల దూరమైనా ఆటోల్లో పంపించి చదివిస్తారు. పేదలైతే తెలుగు మీడియంలోనే చదివిస్తారు. మరి కొంత మంది ఉన్నారు. సంచార జాతుల వారైతే అసలు చదివించలేరు. మరి ఇలాంటి వాళ్లు గనుక కాంపిటేటివ్ వరల్డ్‌కు వెళితే వీళ్లలో ఎవరు మర్కులు తెచ్చుకుని ఉద్యోగాలను తెచ్చుకుంటారు? కనుక ఈ రోజుల్లో ఇక్కడ మన స్కిల్స్ డెవలప్ కావాలన్నా విదేశాలకు వెళ్లి మా ఆంధ్రప్రదేశ్‌లో ఇంగ్లీష్ మీడియం పెట్టారు. జగనన్న నన్ను చదివిస్తే వచ్చాను అనే మాదిరిగా ప్రతి ఒక్కళ్లు ఇంగ్లీష్ మీడియంలో చదువుకుని ఈ ఆంధ్రప్రదేశ్‌కి సేవ చేయాలని నేను కోరుకుంటున్నాను. హైదరాబాద్‌లో మా క్రింద అపార్ట్‌మెంటులో ఒక వాచ్‌మెన్ ఉండేవాడు ఆయన ఆంధ్రా నుంచే వచ్చాడు. వాళ్ల పిల్లలందరూ ఇక్కడే చదువుతున్నారు. ఆయనకు రూ.4 వేలు జీతం వచ్చినా ఆయన రూ.600 పెట్టి పిల్లల్ని ఇంగ్లీష్ మీడియంలో చదివించేవాడు. ఎందుకంటే అక్కడ ఇంగ్లీష్ మీడియంలోనే చదువులు బాగుంటాయి. తెలుగు మీడియంలో సరిగ్గా చెప్పరనే భావన ఉంది. చంద్రబాబు నాయుడు గారు చెబుతున్నారు. ఆయన అసలు ఏం చేశారు ఇంగ్లీష్ మీడియం కార్పొరేట్ స్కూల్స్‌ని ఆయన పెంచారు గానీ గవర్నమెంటు స్కూల్స్‌లో చాలా చోట్ల విద్యార్థులు లేరని మూసి వేయడం జరిగింది. ప్రతి ఒక్కళ్లు ఇప్పుడు చెబుతున్నదేమంటే ఈ వ్యవస్థ మారాలి, రోబోటిక్ ఎరాలో మనం వెళుతున్నాము గనుక మనం దానికి సహకరించాలి. సమానత్వం చాలా ప్రాముఖ్యమైనది. మరి ముఖ్యంగా చాలా కాలంగా పాత కాలంలో భూ-పోరాటాలు జరిగాయి. తెలంగాణాలో కానివ్వండి, శ్రీకాకుళంలోకానివ్వండి, కానీ వాళ్లేమి సాధించలేకపోయారు. కానీ విద్యా రంగంలో గనుక మార్పులు వస్తే ఒక కంప్యూటర్ కానివ్వండి, ఇంటర్‌నెట్ వ్యవస్థ కానివ్వండి, మన చదువులతో వస్తుంది గనుక చదువు అనేది ప్రతి ఒక్కళ్ల ఆస్తి గనుక అందరూ చదువుకోవాలని చెబుతున్నారు. ఫైనల్‌గా బాబాసాహెబ్ అంబేద్కర్ గారు చెబుతారు - బోధించు సమీకరించు పోరాడు, మన హక్కుల కొరకు మనం పోరాడాలి. మనమందరం ఈ నవ్యాంధ్రప్రదేశ్ నవశకానికి నాంది పలికిన జగన్‌మోహన్‌రెడ్డిగారికి we are all with him అని చెప్పడానికి నేను ఎంతో సంతోషపడుతున్నాను. నేను కూడా 12 వరకు తెలుగు మీడియంలో చదువుకున్నాను. ఇంటర్మీడియట్ ఇంగ్లీష్ మీడియంలో చదువుకున్నాను. ఒక్కసారిగా నేను ఎంబీబీఎస్‌కి వెళ్లగానే, It's my testimonial and its my personal experience. నాకు పెద్ద పెద్ద బుక్స్ గైటన్ అని, గ్రైయిన్ ఎనాటమి అని ఇంతింత పెద్ద బుక్స్ ఉంటే, వీటిని ఎలా చదవాలని నేను ప్రక్కన వాళ్ల వైపు చూసేదానిని. నేను ఎంబీబీఎస్ బెంగుళూరులో చదువుకున్నాను. అందరు కూడా ఇంగ్లీషులో మాట్లాడుతుంటే ఇంత సేపు ఇంగ్లీష్ మాట్లాడాలా, ఇన్ని బుక్స్ చదవాలా అనిపించేది. అంటే మొట్టమొదట నుంచి ప్రాథమిక విద్య గనుక మనం ఇంగ్లీష్ మీడియంలో చదువుకుంటే అటువంటి ఫీలింగ్ నాకైతే వచ్చేది కాదు.

మ.3.10

That is my feeling. It reflects to all Andhra Pradesh people. కనుక ప్రతివాళ్లు కూడా మొదటి నుంచీ ఇంగ్లీషు మీడియం చదివినట్లయితే ఈ కాంపిటీటివ్ వరల్డ్‌లో వాళ్లు తప్పకుండా ఈ **skill development trainings** పెట్టారు గనుక వాళ్లు ఉద్యోగాలు తెచ్చుకుని, నిరుద్యోగ సమస్య పారదోలాలని నేను అనుకుంటున్నాను. ఇంతకాలం వరదలు అన్నారు, ఇసుక అన్నారు, తర్వాత రాజధాని అన్నారు, ఇప్పుడు ఇంగ్లీషుమాధ్యమం మీద పడ్డారు. కానీ ఏదేమీ చేసినా ఇందాక సభ్యులు హాఫీజ్‌ఖాన్‌గారు ఒక డైలాగ్ చెప్పారు. నేను కూడా నాకు తెలిసిన ఒక డైలాగును చెబుదామనుకుంటున్నాను. మహేష్‌బాబుది "అతడు" అనే సినిమా ఉంటుంది. ఆ సినిమాలో బ్రహ్మాజీ మహేష్‌బాబుని చంపాలని ట్రై చేస్తాడు. ఆయన అంటాడు, "చూడండి వీరమ్మ చెరువు దగ్గర నాలుగు సుమోలు ఉంటాయి, గట్టు దాటుతుంటే వేసేస్తాం, లక్కీగా మిస్సయ్యాడే అనుకో చుక్కలకుంట దగ్గర మూడు సుమోలు ఉంటాయి, ఒకవేళ అక్కడా మిస్సయ్యాడే అనుకో, సరిగతోపు చివర్లో ఈసారి ఐదు సుమోలు పెడతా, సరిగతోట దగ్గరకు వచ్చి అక్కడ చంపేస్తానని అంటాడు. ఏమి చేస్తావురా, ఇన్ని సుమోలు ఎందుకురా బుజ్జి అంటే దీనంగా చూస్తాడు". ఆవిధంగా ఇసుక అని, ఇంగ్లీషు అని, ఎన్ని రకాలుగా జగన్మోహన్‌రెడ్డిగారిని వేధించినా అవేమీ చేయలేవు. We are very proud to be a Jagan Army. తప్పనిసరిగా we are all with him and I really thank our young Chief Minister Sri Y.S.Jaganmohan Reddy garu for giving me this opportunity and thanks a lot.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

శ్రీమతి పాముల పుష్ప శ్రీవాణి (SMT. PAMULA PUSHPA SRIVANI) : ధన్యవాదాలు అధ్యక్షా. ఈరోజు ఆంగ్లభాషలో బోధనా అనే చర్చలో భాగంగా అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు. అధ్యక్షా, టాలెంట్‌కు, చదువుకు ఎప్పుడూ పేదరికం అడ్డు కాకూడదన్న ఉద్దేశంతో మా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు ఒక విప్లవాత్మకమైన నిర్ణయాన్ని ఈరోజు తీసుకురావడం జరిగింది. ఇంగ్లీషు అవసరం ఎంత, ఇంగ్లీషు రాకపోతే కలిగే ఇబ్బందుల గురించి ఒకసారి చర్చిస్తే, ఇందాక సభ్యులు మధుసూధనరెడ్డిగారు చెప్పారు. అదేవిధంగా నాకు కూడా నా లైఫ్ ఒక ఉదాహరణ అని నేను అనుకుంటున్నాను. ఎందుకనంటే 10వ తరగతి వరకూ నేను ట్రైబల్‌వెల్ఫేర్ స్కూల్‌లోనే చదవడం జరిగింది. తర్వాత ఇంటర్మీడియట్ సెయింట్ థెరిస్సా ఏలూరులో జాయిన్ అయినప్పుడు నాకు ఇంగ్లీషు రాక మూడు నెలలు పాటు అన్ని సబ్జెక్టులూ ఫెయిల్ అయిపోతూ వచ్చేదాన్ని. నాకు భయమేసింది. నేను ఫెయిల్ అయిపోతానేమో, చదువులో ముందుకెళ్లలేనేమోనని భయమేసి అక్కడ మానేసి మళ్లీ జంగారెడ్డిగూడెంలో తెలుగుమీడియంలో జాయిన్ అవ్వడం జరిగింది. అప్పటికే అక్కడ చాలా సిలబస్ అయిపోయి వెనకబడిపోయి తర్వాత మొత్తం ఎడ్యుకేషన్ అంతా వెనకబడిపోయి సెకెండ్ పొజిషన్‌లోకి వెళ్లిపోయిన పరిస్థితి వచ్చింది. 10వ తరగతి వరకూ ఫస్ట్‌క్లాస్ స్టూడెంట్‌ని. తర్వాత డిగ్రీకి వచ్చేసరికి ఇంగ్లీషు మీడియం తీసుకున్నాను. మూడు సంవత్సరాలు ఇంగ్లీషు మీడియం చదివాను. మూడు సంవత్సరాలు ఇంగ్లీషు మీడియం చదివాను కాబట్టి నాకు ఇంగ్లీషు అర్థం అవుతుంది గానీ,

నాకు ఇంగ్లీషు మాట్లాడటం రాదు. ఈరోజు ఒక ట్రైబల్‌వెల్ఫేర్ మినిస్టర్‌గా, మా గురుకుల పాఠశాల గిరిజన విద్యార్థులు మొన్న సైన్స్‌ఫేర్ జరిగిన సందర్భంలో అక్కడికి వెళితే పిల్లలందరూ కూడా మొత్తం అక్కడ జరిగిన ప్రయోగాలన్నీ ఇంగ్లీషులో వివరిస్తుంటే నాకు అర్థం అవుతోంది గానీ నేను వాళ్లకు తిరిగి సమాధానం చెప్పలేనప్పుడు చాలా బాధపడ్డాను. ఈరోజు ఈ విషయం చెప్పడానికి నేను సిగ్గుపడటం లేదు. చాలామంది ఇంగ్లీషు రాదని చెప్పటానికి చాలా సిగ్గుపడుతూ ఉంటారు. నాకు ఏదో ఇంగ్లీషు వచ్చు అని మాట్లాడుతుంటారు పెద్దలు. కానీ బాధపడుతున్నాను. ఎందుకనంటే మేము చదువుకునే టైంలో ఇంత మంచి ముఖ్యమంత్రి బడుగు, బలహీనవర్గాల వాళ్ల కోసం ఆలోచించి, సామాన్య పిల్లలు కూడా మంచిగా చదువుకోవాలని ఆలోచించే జగన్మోహన్‌రెడ్డిగారిలాంటి ముఖ్యమంత్రి ఆరోజు మాకుంటే ఈరోజు మేము కూడా ఇంగ్లీషులో చాలా బాగా మాట్లాడి పేరు తెచ్చుకునేవాళ్లమేమోనని అనిపిస్తుంటుంది.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, ఈరోజు ఒక ఆటో డ్రైవరు కావచ్చు, ఒక కూలీ కావచ్చు, ఒక చిరుద్యోగి కావచ్చు, ఒక పేదవాడు కావచ్చు. ప్రతిఒక్కరూ రోజుకి వాళ్లు సంపాదించింది తినడానికి, ఉండడానికే సరిపోతుంది. కానీ ఒకపూట కడుపు మాడ్చుకుని కొంత డబ్బులు దాచుకుని ఈరోజు చాలామంది పేద తల్లిదండ్రులు వాళ్ల పిల్లల్ని చిన్న చిన్న ఇంగ్లీషు మీడియం స్కూల్స్‌లో చదివిస్తున్నారు. ఎందుకూ అని అంటే, డబ్బున్న వాళ్లు వాళ్ల పిల్లలకి డబ్బుని, లేకపోతే స్థలాల్ని ఆస్తులుగా ఇస్తారు. కానీ పేదవాళ్ల తల్లిదండ్రులు పిల్లలకు విద్యను మాత్రమే ఆస్థిగా ఇచ్చే పరిస్థితులున్నాయి.

అధ్యక్షా, ఈరోజు చాలామంది తెలుగుమీడియంలో చదివి ఏదో ఒక స్టేజ్‌లో ఇంగ్లీషును పికప్ చేయాలి. అది ఇంటర్మీడియట్ కావచ్చు, డిగ్రీ కావచ్చు, లేకపోతే ఇంజనీరింగ్ కావచ్చు. చదువుతారు, చాలామంది ఇంటర్వ్యూలకు వెళతారు. వెళ్లినప్పుడు వాళ్లు ఇంటర్‌లోనో, లేకపోతే డిగ్రీలోనో, లేకపోతే ఇంజనీరింగ్‌లోనో ఇంగ్లీషును పికప్‌చేసినప్పుడు అక్కడివరకూ రిటన్ ఎగ్జామ్స్ వరకూ మొత్తం పాస్ అవుతారు. కానీ లాస్ట్‌కు వచ్చేసరికి గ్రూప్ డిస్కషన్ ఒకటి ఉంటుంది. ఆ గ్రూప్ డిస్కషన్ వచ్చేసరికి మొత్తం ఇంగ్లీషులోనే మాట్లాడాలి. ఆ టైంలో ఇంగ్లీషు మాట్లాడలేక అంటే అక్కడ తెలుగుమీడియం చదివే వాళ్లకన్నా మార్కులు తక్కువ వచ్చినా ఇంగ్లీషు బాగా మాట్లాడినవాళ్లకు ఉద్యోగాలు వస్తున్నాయి. గ్రూప్ డిస్కషన్‌లో ఫెయిల్ అయి వెనక్కి వచ్చేసిన తెలుగుమీడియం విద్యార్థులు ఎంతోమంది ఉన్నారన్న విషయాన్ని మీ దృష్టికి తీసుకొస్తున్నాను.

అధ్యక్షా, ఈ దేశంలో కలెక్టర్ పిల్లలకు ఏ చదువు దక్కుతుందో, కలెక్టరు ఇంట్లో పనిచేసే పనివాళ్లకు కూడా అదే చదువు చదివే హక్కు ఉంది. మంత్రి ఇంటిలోని పిల్లలకు ఏ విద్య దక్కుతుందో మంత్రి ఇంట్లో పనిచేసే పనివాళ్ల పిల్లలకు కూడా అదే విద్య అభ్యసించే హక్కు ఉంది. కానీ ఆ హక్కును ఈ దేశంలో మొట్టమొదటిసారి అమలుచేస్తున్నది మాత్రం మన గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు

మాత్రమే అని చాలా సగర్వంగా తెలియజేస్తున్నాను. అందుకే వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషుమీడియం విద్యను ప్రవేశపెడుతున్నారన్న విషయాన్ని మీకు తెలియజేస్తున్నాను. ఇకమీదట ఈ రాష్ట్రంలో ప్రతి కూలి, కార్మికుడు, వ్యవసాయ కూలి, ఆటో డ్రైవర్, రిక్షా డ్రైవర్, టైలర్, బార్బర్ కొడుకు కూడా ఇంగ్లీషు మీడియం విద్యనే అభ్యసించబోతున్నారన్న విషయాన్ని తెలియజేస్తున్నాను. కులం లేదు, మతం లేదు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసీ వర్గాల్లోని ప్రతి పేద బిడ్డ కూడా ఇక ఇంగ్లీషుమీడియం విద్యను పొందే హక్కును కల్పిస్తున్నది ఒక్క మన గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు మాత్రమే అన్న విషయాన్ని తెలియజేస్తున్నాను. నూటికి నూరు శాతం ఇంగ్లీషు మీడియం విద్యను అందించే రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ సువర్ణాధ్యాయానికి శ్రీకారం చుట్టబోతుందన్న విషయాన్ని కూడా తెలియజేస్తున్నాను. ఇంగ్లీషు మీడియం విద్య అనగానే పేదలు చదువుకోవడం ఇష్టంలేని ప్రతిపక్ష నాయకులు నానా రాద్ధాంతం చేస్తున్నారు. ఇంగ్లీషు మీడియం విద్య పేరుతో తెలుగును చంపేస్తున్నారంటూ వితండవాదం చేస్తున్నారు. తెలుగు భాష మన మాతృ భాష. ఈ సృష్టిలో తల్లి ఉన్నంతవరకూ ఈ తెలుగు గడ్డ మీద తల్లి భాష కూడా ఉంటుందన్న విషయాన్ని మరిచిపోతున్నారు. భాష వేరు, బోధన వేరు. ఈ విషయాన్ని కూడా వక్రీకరించేందుకు ప్రయత్నించడం చాలా దుర్మార్గం. చంద్రబాబునాయుడుగారు, లోకేశ్‌గారు, పవన్‌కల్యాణ్‌గారు వాళ్ల పిల్లలందరికీ ఇంగ్లీషు మీడియం కావాలంటూ, వీళ్లు మాత్రం తెలుగు భాషను ఉద్ధరిస్తామని ఈరోజు చెబుతున్నారు.

అధ్యక్షా, ఈరోజు వీళ్ల రాజకీయాల కోసం జగన్మోహన్‌రెడ్డిగారిపై ఒత్తిడి తేవాలని చూస్తే భయపడిపోయే వ్యక్తి మా జగన్మోహన్‌రెడ్డిగారు కాదన్న విషయాన్ని వాళ్లు గుర్తుపెట్టుకోవాలని మేము సూచిస్తున్నాము.

అధ్యక్షా, నిన్న బుచ్చయ్య చౌదరిగారు మాట్లాడుతూ తెలుగు భాష అంతరించిపోతుందని మాట్లాడారు. అధ్యక్షా, వాళ్ల బాధ ఇంగ్లీషుమీడియం విద్యా బోధన అమలైతే తెలుగు భాష అంతరించిపోతుందని కాదు. తెలుగుదేశం పార్టీ అంతరించిపోతుందని వీళ్ల ఆందోళన అని తెలియజేస్తున్నాను.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, మొదట వారు ఇంగ్లీషుమీడియంను వ్యతిరేకించారనేది రాష్ట్రంలో అందరికీ తెలుసు. వీళ్లు వ్యతిరేకించినదానిని ప్రజలు వ్యతిరేకించారని మళ్లీ "యు టర్న్" తీసుకుని ఈరోజు ఇంగ్లీషు మీడియంను మేము వ్యతిరేకించట్లేదని చెబుతున్నారు. ఈరోజు తెలుగు భాషను కాపాడటానికి ఈ ప్రభుత్వం అన్ని స్కూల్స్‌లో తెలుగును తప్పనిసరి సబ్జెక్టుగా చేసిందన్న విషయాన్ని సభకు తెలియజేస్తున్నాను. కేవలం ప్రభుత్వ పాఠశాలల్లోనే కాదు, నారాయణ, చైతన్య వంటి ప్రైవేటు స్కూల్స్‌లో కూడా తెలుగును కంపల్‌సరి సబ్జెక్టుగా జగన్మోహన్‌రెడ్డిగారు చేయడం జరిగింది. అదీ తెలుగు భాషపట్ల మా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారికున్న కమిట్‌మెంట్ అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

గతంలో చంద్రబాబునాయుడుగారు కూడా ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఏనాడైనా తెలుగు సబ్జెక్టును కంపల్‌సరీ చేయాలన్న ఆలోచన ఆయనకు వచ్చిందా అని ఈ సందర్భంగా అడుగుతున్నాను. మునిసిపల్ స్కూల్స్‌లో 2017లో ఇంగ్లీషు మీడియం విద్యను నేనే తెచ్చానని చంద్రబాబునాయుడుగారు చెబుతున్నారు. ఆరోజు వారు ఇంగ్లీషు మీడియం తీసుకొచ్చింది నారాయణ విద్యా సంస్థల మెటీరియల్ కోసం తీసుకొచ్చి వాళ్లకు రూ.17కోట్లు చెల్లించడం జరిగింది.

మ. 3.20

మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఆరోజే అన్ని స్కూల్స్‌లో ఇంగ్లీష్ మీడియాన్ని ఎందుకు తీసుకురాలేదని అడుగుతున్నాం. తెలుగు మీడియం పాఠశాలల కోసం మొసలి కన్నీరు కారుస్తున్న వీళ్లకు (ప్రతిపక్షం) మేము సూటిగా ఒకటి అడుగుతున్నాం. వీరి ప్రభుత్వ హయాంలో దాదాపు నాలుగు వేలకు పైగా తెలుగు మీడియం పాఠశాలల్ని ఎందుకు మూసేశారో సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.

విప్లవాత్మకమైన నిర్ణయాన్ని తీసుకుని మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు పిల్లల భవిష్యత్ కోసం ఇంగ్లీష్ మీడియాన్ని ఈరోజు బోధనలోకి తీసుకొచ్చినందుకు ఆయనకు ధన్యవాదాలు తెలియజేస్తూ, దీని ద్వారా విద్యార్థులకు మంచి బంగారు భవిష్యత్ అందుతుందన్న విశ్వాసాన్ని తెలియజేస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

MR. DEPUTY SPEAKER: Sudhakar Babu, two minutes only.

శ్రీ టి.జె.ఆర్. సుధాకర్ బాబు (SRI T.J.R. SUDHAKAR BABU) (సంతనూతలపాడు): ధన్యవాదాలు అధ్యక్షా, నేను చాలా ప్రిపేర్ అయ్యాను, రెండు నిమిషాలు చాలదనుకుంటాను. ఈనాటి ఈ సభలో మాట్లాడే అవకాశం ఇచ్చిన మీకు, సభా నాయకులు గౌరవ ముఖ్యమంత్రివర్యులకు నా ధన్యవాదాలు తెలుపుతున్నాను.

వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారి పరిపాలన మొదలు పెట్టిన రోజు నుండి సిద్ధాంతపరమైన వైరుధ్యాలు మన రాష్ట్రంలో వచ్చాయి. ఆ సిద్ధాంతపరమైన వైరుధ్యాల మధ్యలో చాలామార్లు తెలుగుదేశం పార్టీ మాజీ ముఖ్యమంత్రి గారు సభలో లేకుండా వెళ్లిపోవడం లేదా అర్థవంతమైన చర్చలు జరిగేటప్పుడు చౌకబారు విషయాలను పోడియం దాకా తీసుకువెళ్లడం, ఏదో ఒకవిధంగా అల్లరి చేసి సభ నుంచి బయటికి వెళ్లిన సందర్భాలను చూసిన నా లాంటి తొలిసారి శాసనసభ్యునిగా ఎన్నిక కాబడిన నాకు కొన్ని వైరుధ్యాలు కనిపించాయి. ఆ వైరుధ్యాలు సిద్ధాంతపరమైనవి, తెలుగుదేశం పార్టీ.. ఇక్కడ ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ గురించి నేను మాట్లాడడం లేదు, చంద్రబాబు నాయుడు గారి హయాం నుంచి మొదలు పెట్టిన తెలుగుదేశం పార్టీ గురించి మాట్లాడుతున్నాను. వారి హయాంలో తీసుకొచ్చిన పాలనా సంస్కరణలు, స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి గారి కుమారుడు వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారి పరిపాలనలో ఈ శకంలో వారు తీసుకొస్తున్న సంస్కరణల మధ్య జరుగుతున్న ఘర్షణల గురించి

మేమందరం ఆలోచిస్తున్నాం. జగన్మోహన్ రెడ్డి గారి ప్రయాణం విలువలతో, విశ్వసనీయతతో, మాట తప్పకపోవడంతో, పోరాటంతో, త్యాగాలతో, సిద్ధాంతాలపై నిలబడి పరిపాలన సాగిస్తున్నారు. ఇంకో పక్క ప్రతిపక్ష నాయకుడు వెన్నుపోటుతో, విశ్వాసఘాతకంతో, మోసంతో, పారిపోవడంతో, అడ్డువచ్చిన వారిని తొలేయడంతో, సిగ్గులేనితనంతో వ్యవహరిస్తున్నారు. ఇద్దరి సిద్ధాంతాల వైరుధ్యాల మధ్య జరుగుతున్న ఈ ఘర్షణలో అనేకమార్లు ఏదో ఆశించి ఈ సభలో వచ్చి, ఏదో తెలుసుకుందాం, కొత్తగా ఏదో నేర్చుకుందాం, ఆంధ్రప్రదేశ్ ఇకనైనా మారుతుందని ఆశించిన మాలాంటి నవ యువకులకు ఈరోజున పరిష్కార మార్గాలు దొరుకుతున్నాయి.

ఇంగ్లీష్ మీడియం, నాడు-నేడు, అమ్మఒడి అనే కార్యక్రమాలపై జరుగుతున్న చర్చల్లో ఈ సభలో మేమందరం ఉండడం చాలా సంతోషంగా ఉంది. అణగారిన వర్గాలు, ఊరికి దూరంగా ఉండి, సమాజంలో ఆర్థిక, సామాజిక అంటరానితనాన్ని అనుభవించిన నాలాంటివాడే ఈ సభలో దీనికి సాక్షాత్కారంగా మాట్లాడితేనే అర్థవంతంగా ఉంటుందని మాట్లాడే సమయాన్ని రెండు నిమిషాల నుంచి ఐదు నిమిషాలకు పెంచమని సవినయంగా కోరుతున్నాను అధ్యక్షా.

ఈ సమాజాన్ని బుద్ధితో కాకుండా మొట్టమొదటిసారిగా హృదయంతో చూసే రాజకీయ నాయకుడు ఈ రాష్ట్రాన్ని పరిపాలించడం మొదలు పెట్టాడు. స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి గారి హయాంలో హృదయంతో పరిపాలించడం మేము చూశాం. మా నాన్న ఒక్క అడుగు ముందుకేస్తే నేను మూడు అడుగులు ముందుకేస్తానని జగన్మోహన్ రెడ్డి గారు అన్నప్పుడు కొంత అతిశయోక్తి అనిపించినా, ఈ ఏడు నెలల కాలంలో ముఖ్యమంత్రి గారు తీసుకొచ్చిన సంస్కరణల పరంపర చూస్తూ, వాటిని అనుభవిస్తున్న మాకు ఆనందంగా ఉంది.

ఇంగ్లీష్ మీడియం ఎందుకు కావలసివచ్చింది, చంద్రబాబు నాయుడు గారు ఈ రాష్ట్రాన్ని సుమారుగా 15 సంవత్సరాలు పరిపాలించినపుడు ఒకటో తరగతి నుంచి ఆరో తరగతి వరకు ప్రాథమిక పాఠశాలల్లో ఇంగ్లీష్ మాధ్యమాన్ని పెట్టాలని ఏరోజు కూడా అనిపించలేదు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కాలనీల్లోని ప్రాథమిక పాఠశాలల్లో ఇంగ్లీష్ మాధ్యమం లేదు. దాని గురించి ఏ ఒక్క నాయకుడు ఆలోచించిన పాపాన పోలేదు. కానీ ఈరోజు ప్రాథమిక పాఠశాలల్లో ప్రాథమిక విద్యను పట్టించుకున్న మొట్టమొదటి ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారని సవినయంగా ఈ సభలో తెలియజేస్తూ ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

ఈ సభలో ఎంతోమంది విజ్ఞులు, ప్రజ్ఞులు, మేధావులు, తత్త్వవేత్తలు ఉన్నారు. ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి వరకు చదువుకున్న నాకు, జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి వరకు చదువుకున్న నాకు, ఇంటర్, బీకాంలో తెలుగు మీడియంలో చదువుకున్న నాకు, ఎంబీఏని ఇంగ్లీష్ మీడియంలో చదువుకున్న నాకు, ఆ ఇంగ్లీష్ అవసరం ఎంత వచ్చిందో, ఆ బాధ ఏమిటో నాకు తెలుసు. ఇంగ్లీష్ రానపుడు, ఎంబీఏ మొదటి సంవత్సరంలో ఉత్తీర్ణుణ్ణి కానపుడు ఆ అవమాన బాధ నా

మనసుకు తాకినపుడు, నాతోటి స్నేహితులందరూ, నా కన్నా తక్కువ చదివేవాడు, వాడు పాసైనపుడు కలిగిన వేదన నాకు తెలుసు. ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయాల్లో, సగౌరవంగా మేము చెబుతున్నాం ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక నవశకం, జగన్ శకం ఆరంభమైందని చెప్పక తప్పదు.

(బెల్)

ఈ రాష్ట్రంలో ఇంగ్లీష్‌ను వ్యతిరేకించే వాళ్లందరూ, ఈ రాష్ట్రంలో ప్రాథమిక విద్యను మాలలు, మాదిగలు, ఎరుకల, యానాది, బీసీ, కమ్మరి, కుమ్మరి కులాల పిల్లలు చదువుకోకూడదని అనుకుంటున్నారా? వారు చదువుకుంటే మీకు (ప్రతిపక్షం) వచ్చిన కష్టం, ఇబ్బంది ఏమిటి? తెలుగు భాషకు ప్రతిపక్ష సభ్యులకు వచ్చిన కష్టమేమిటో చెప్పాలి. ఇప్పుడు మళ్లీ మాట మార్చారు, 'యూ' టర్న్ తీసుకున్నారు. దాడులపై దాడులకు, చెంపదెబ్బ తగిలి, డిప్పపై ముట్టికాయలపై ముట్టికాయలు పడుతుంటే, ప్రజల నుంచి మీపై వ్యతిరేకత వస్తుందని మీకున్న మాధ్యమాల ద్వారా తెలుసుకున్న తరువాత ఈ సభలో కూర్చున్నందుకు చాలా సంతోషం. చాలా జాగ్రత్తగా వినండి, గమనించమని వేడుకుంటున్నాను.

ఒకటో తరగతి నుంచి ఆరో తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం వచ్చేసింది. మాలలు, మాదిగలు, ఎరుకల, యానాది, కమ్మరి, కుమ్మరి కులాల వారి పిల్లలు ఇప్పుడు ఇంగ్లీష్ మీడియంలో చదువుకోవడం మొదలుపెడతారు. అంతకుముందు ఏబీసీడీలు మాత్రమే నేర్పేవారు. కానీ ఈరోజు పాఠాలు ఇంగ్లీష్‌లో నేర్పిస్తారు. మేము ఇదే కోరుకున్నాం. బాబా సాహెబ్ అంబేద్కర్ గారు చెప్పిన సామాజిక న్యాయం, జోతిరావు ఫూలే చెప్పిన విద్య ఆవశ్యకత, అలాగే రాజరామ్మోహన్ రాయ్, బాబు జగ్జీవన్ రాం గార్లు చెప్పిన అనేక సంస్కరణల పరంపర ఒక్క వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు చేస్తుంటే తెలుగుదేశం పార్టీకి చాలా కష్టంగా ఉంది. వాళ్ల సీట్లల్లో ఏదో గుచ్చుకున్నట్లు సభ నుంచి బయటికి వెళ్లిపోతుంటారు.

ఏదిఏమైనప్పటికీ మేము ఈ పరిణామ క్రమాన్ని కోరుకుంటున్నాం. Transformation జరుగుతోందని మా మిత్రుడు చెప్పాడు. అవును, ఈ రాష్ట్రంలో ఒక పరిణామక్రమం జరుగుతోంది. ఈ సమాజానికి పట్టిన పీడలన్నీ అంచెలంచెలుగా తొలగిపోతున్నాయి.

ఈరోజు మీరు (ప్రతిపక్షం) మాపై చూపించేది భాషాపరమైన అంటరానితనం. దీనిని పూర్తిగా మేము ఖండిస్తున్నాం. మా పిల్లలు బాగా చదువుకోవాలి, చక్కని ఇంగ్లీష్ మాట్లాడాలి, వాళ్లు మాకు మమ్మీ, డాడీ అని పిలివాలి, విశ్వవిద్యాలయాల్లో ఇంగ్లీష్ పాఠాలు నేర్చుకోవాలి, పోటీ పరీక్షల్లో నెగ్గాలి, అమెరికాకు, యూరప్‌కు, పాశ్చాత్య దేశాలకు వెళ్లి డాలర్లు సంపాదించాలని మేము ఆకాంక్షించాం, ఆకాంక్షిస్తునే ఉన్నాం. కానీ ఈనాటి ఈ సభలో ఈ బిల్లును ప్రవేశపెట్టి ఇంత శుభపరిణామాన్ని ఆవిష్కరించిన గౌరవ ముఖ్యమంత్రి గారికి మీద్వారా మరొకసారి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

(బెల్)

అలాగే రాష్ట్రంలో ఉన్న బడుగు బలహీనవర్గాల వారు, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలు, బాగు కోరుకునే ఇతర సామాజికవర్గాలు కూడా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఇంగ్లీష్ మాధ్యమాన్ని సమర్థిస్తునే ఉన్నారు. కానీ కొన్ని వర్గాల వారు మాత్రమే వ్యతిరేకిస్తున్నారు. నాడు జ్యోతి, జ్యోతి..నాడు.. ఆ జ్యోతి.. నాడుకు (ఈనాడు, ఆంధ్రజ్యోతి), ఆ సినిమా యాక్టర్ స్వయాన ఇక్కడ లేకపోయినా.. మన రాష్ట్రానికి చెందిన అత్యున్నతమైన స్థాయిలో ఢిల్లీలో ఉన్న ఒక ప్రముఖుడికి మాలలు, మాదిగలు, ఎరుకల, యానాది పిల్లలు ఇంగ్లీష్‌లో చదువుకుంటే, ఇంగ్లీష్ నేర్చుకుంటే వచ్చిన కష్టమేమిటో మాకు అర్థం కాక జుట్టుపీక్కుంటున్నాం.

మ.3.30

జగన్మోహన్‌రెడ్డిగారిని విమర్శించడానికి దారులు వెతుక్కుంటున్నారు. ఆయన ఎందుకు తరుముతారు? ఆయన క్లీన్ మైండ్‌తో, వైట్‌పేపర్‌తో ఈ రాష్ట్రాన్ని పరిపాలించడం కోసం, ఈ రాష్ట్రంలో ఉన్న అట్టడుగువర్గాల కోసం అనేకమైన పాలనా సంస్కరణలు తెచ్చారు. నాడు-నేడు గురించి మాట్లాడదాం. నాడు-నేడు అంటే ఈ రాష్ట్రంలో సుమారు 44,000 ప్రాథమిక పాఠశాలలు ఉంటే దాంట్లో మరుగుదొడ్లు ఉండవు, లైట్లు ఉండవు, ఫ్యాన్లు ఉండవు, మా పిల్లలు కూర్చోడానికి బల్లలు ఉండవు. నేను ఎంతో వేదనతో చెబుతున్నాను. గుండెకోతతో మీద్వారా ఈ నిండు సభకు చెబుతున్నాను. ఈడొచ్చిన 13, 14 సంవత్సరాలు వచ్చిన పిల్లలకు కనీసం మరుగుదొడ్లకు వెళ్లడానికి సౌకర్యాలు కల్పించని గత ప్రభుత్వాలన్నీ సిగ్గుతో సభలో నుంచి పారిపోవడం తప్ప వారికి మరొక మార్గం లేదని ఈ సందర్భంగా చెబుతున్నాను.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

ఆ బాధ ఏంటో, ఆ గుండెకోత ఏంటో, ఆ కడుపులో కలిగే వేదనేంటో మా స్కూల్ దగ్గరికి వచ్చినప్పుడు, మా పల్లెల్లోకి వచ్చినప్పుడు, ఆ ముళ్లపొదల్లో, ముళ్ల కంచెల్లో ఉన్న స్కూల్స్‌ను చూస్తే మీకు ఆ కష్టం అర్థమవుతుందని, మాకు జరుగుతున్న అవమానం ఏంటో మీకు అర్థమవుతుందని, మా బాధేంటో మీకు అర్థం అవుతుందని, ఏసీల్లోనో, బెంజ్ కార్లలోనో కూర్చొని హైదరాబాదు, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌లో ఉండే మీకు అర్థం కాదు. మమ్మల్ని చూసినవాడు, మమ్మల్ని ఎరిగినవాడు, మా గుండెల్లోకి వచ్చినవాడు, మా పల్లెల్లోకి వచ్చినవాడు, మా గుడిసెల్లోకి వచ్చినవాడు, మా చెమటను రాసుకున్నవాడు, మా వాసనను సువాసనగా ఫీలయినవాడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డిగారు కాబట్టి మేము జగన్మోహన్‌రెడ్డి గారి పక్షాన నిలబడ్డామని ఈ సందర్భంగా, సగౌరవంగా చెబుతున్నాం.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

మీరు అనలేదా, మాజీ ముఖ్యమంత్రిగారు అనలేదా? దళితుల్లో పుట్టాలని ఎవరైనా కోరుకుంటారా అని అన్నారా లేదా అని ఈ సభాముఖంగా అడుగుతున్నాను. మాజీ మంత్రి అన్నారు మీకు చదువుకోవడం రాదని చెప్పారు. రాయలసీమకు సంబంధించిన ఒక మంత్రి. మీదగ్గరకు వస్తే వాసన వస్తుందని చెప్పారు. మీకు శుభ్రంగా ఉండటం రాదని ఆయన చెప్పారు. వీళ్లందర్నీ ఏమి చేయాలి? ఇంకొకరు పశ్చిమగోదావరి జిల్లాకు సంబంధించిన మాజీ విప్ అన్నారు మాకు రాజకీయాలు అనవసరం అన్నారు. రాజకీయాలంటే మాకు తెలియదు అన్నారు. గత ప్రభుత్వంలో ఈ దళిత సమాజాన్ని, బలహీన వర్గాలను పదేపదే దాడులతో ధారుణకాష్ట జరిగింది. ఈరోజున మాకోసం ఒక్కరు నిలబడ్డారు. ఆయనకోసం మేమంతా నిలబడ్డాం.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ (MR. DEPUTY SPEAKER): ప్లీజ్ కంక్లూడ్..

శ్రీ టి.జె.ఆర్. సుధాకర్ బాబు (SRI T.J.R. SUDHAKAR BABU): ఇప్పటివరకూ జగన్మోహన్‌రెడ్డిగారి యొక్క ప్రయాణాన్ని జనం నడిపించారు. కానీ 2019 మే 23వ తారీకునాడు జరిగే విజయదుందుభిలో ఇక నుంచి జగన్మోహన్‌రెడ్డిగారు ఆంధ్రరాష్ట్రాన్ని ఒంటిచేత్తో నడిపిస్తాడు. ఈ భూమి మీద ఆయన బతికినంత కాలం ఈ రాష్ట్రానికి ఆయనే ముఖ్యమంత్రిగా ఉంటారని అణగారిన వర్గాలు, ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనారిటీలు కోరుకుంటున్నారని ఈ సందర్భంగా చెబుతూ, చాలా చాలా అంశాలు మాట్లాడాల్సి ఉండినప్పటికీ సమయాభావం వల్ల అమ్మఒడి పథకం గురించి ఒకే ఒక్కసారి ఒక్క నిమిషం చెప్పి ముగిస్తాను.

అమ్మఒడి లాంటి పథకం ఎందుకు వచ్చింది? నిరక్షరాస్యత 33శాతం ఈ రాష్ట్రాన్ని ఇంకా పట్టిపీడిస్తూనే ఉంది. హైటెక్ పరిపాలనతో చూపించే గ్రాఫిక్ మేజిక్‌లతో దోచుకున్న దానిని దోచుకున్నట్టుగా దోచుకున్న గత పాలకుల యొక్క నిరంకుశత్వ వైఖరి నుండి అమ్మఒడి లాంటి పథకం వచ్చింది. అసలు అమ్మఒడి లాంటి పథకం ఆలోచన గత పాలకులకు ఎవరికైనా వచ్చిందా? పోనీ రాకపోతే ఎందుకు రాలేదు? అసలు ఈ అమ్మఒడి లాంటి పథకం యొక్క స్ఫూర్తిని, దానియొక్క మూలాన్ని, దానియొక్క ఆయువుపట్టును మీరు ఆలోచించమని అడుగుతున్నాము. ఏమి చెప్పారు గౌరవ ముఖ్యమంత్రిగారు, మీ పిల్లలను కేవలం మీరు స్కూళ్లకు పంపండి, పంపించిన పిల్లల యొక్క తల్లుల అకౌంట్‌లో సంవత్సరానికి రూ.15,000లు వేస్తామన్నారు. కారణం ఏంటో తెలుసా? నేను తర్కించి దానిని శోధించి వారు చెబుతున్న మాటల్లోంచి ఒక సూక్తిని కనుగొన్నాను. అధ్యక్షా, మా మాలపల్లెల్లో, మాదిగలపల్లెల్లో, ఎరుకుల, యానాది కులాల్లో, బీసీ కులాల్లో, కమ్మరి, కుమర్మి కులాల్లో చేతికి అందొచ్చిన పిల్లలను చేతదీసుకుని, కూలి పనికి, నాలి పనికి, పాచి పనికి తీసుకెళ్లే తల్లుల హృదయాలను చూసిన మొట్టమొదటి ముఖ్యమంత్రి ఆంధ్రప్రదేశ్‌కు దొరికిన ఆణిముత్యం శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డిగారేనని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అధ్యక్షా, మేము చెప్పే భావోద్వేగమైన ఈ ప్రసంగాలు ఏదో సభల కోసమో, చప్పట్ల కోసమో కాదు, మా నాభిల్లోంచి, గుండెల్లోంచి, మా

హృదయాంతరంగంలోనుంచి కలుగుతున్న ఆనందం మా బిడ్డలే చదువుకోబోతున్నారని, మా బిడ్డలకు బల్లలమీద కూర్చునే ఆ అదృష్టం దక్కిందని, మా బిడ్డలు కూడా చదువుకుంటే ఆ బిడ్డలద్వారా మేము ఆశించిన ఆర్థిక ఫలాలకు ప్రత్యామ్నాయంగా రూ.15,000లు ముఖ్యమంత్రిగారు వేయబోతున్నారన్న శుభవర్తమానాన్ని మేము విన్నప్పుడు వీటన్నింటినీ పరిష్కారాలుగా మేము భావిస్తూ, అలాగే విమర్శలకు, కుతంత్ర రాజకీయాలకు వెన్నుచూపేవారు కాదు, ఆయన రాజశేఖరరెడ్డిగారి కుమారుడు. మీరు ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని కుతంత్రాలు చేసినా, మీ ఈనాడు, నేడు, నాడు, జ్యోతి లాంటి పేపర్లు జగన్మోహన్ రెడ్డిగారిపై ఎన్ని దుష్ప్రచారాలు చేసినా ప్రజల యొక్క హృదయాల్లోకి వెళ్లారు. మేము అడుగుతున్నాం. గత ప్రభుత్వంలో, గత హయాంలో "బాబొస్తే జాబొస్తుందని" చెప్పారు. ఒకవేళ జాబు రాకపోతే "నిరుద్యోగ భృతి" ఇస్తామన్నారు. కానీ ఈరోజున ఈ నిండు సభలో సగర్వంగా మేమందరం వైఎస్సార్ కాంగ్రెస్ శాసనసభ్యులమని వైఎస్ జగన్మోహన్‌రెడ్డిగారి యొక్క పరిపాలనలో ఉన్న శాసనసభ్యులుగా ఈరోజు నాలుగు లక్షల ఉద్యోగాలు నాలుగు లక్షల కుటుంబాలకు ఉపాధి దొరికింది, నాలుగు లక్షల కుటుంబాలు x నలుగురు కుటుంబ సభ్యులకు ఉపాధి దొరికిందని చెప్పి ఈ సందర్భంగా చెబుతున్నాను. చేయలేకపోయినతనాన్ని, చేతగానితనాన్ని ఒప్పుకుని లెంపలేసుకుని గౌరవ ముఖ్యమంత్రిగారికి సహకరించమని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను. నమస్కారం.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి (SRI Y.S.JAGANMOHAN REDDY): అధ్యక్షా, దేశంలో మన రాష్ట్రం ఒక్కటే గర్వపడేలా ఇంగ్లీషు మీడియాన్ని తీసుకొచ్చే కార్యక్రమాన్ని చేసింది.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, 5వ తారీఖున మొట్టమొదటిసారిగా జీఓ పాస్ అయింది. ప్రభుత్వ పాఠశాలల్లో 5వ తారీఖు నుంచి ఇంగ్లీషుమీడియం చదువులు చెబుతారని జీఓ వెలువడటం జరిగింది. అధ్యక్షా, జీఓ వచ్చిన వెంటనే చంద్రబాబునాయుడుగారు అంటున్నారు పేపర్ల గురించి కాసేపటి కిందట మాట్లాడుతూ, సాక్షి పేపర్‌లో రాస్తే అది మీ మైండ్‌సెట్ కాదా అని అన్నారు. మరి సాక్షిలో రాస్తే మీ మైండ్‌సెట్ కాదా అని చెప్పి ఆర్గ్యుమెంట్ చేసిన ఈ వ్యక్తి మరి ఈనాడులో 6వ తేదీ నుంచి ఏమి రాశారనేది ఒక్కసారి చదువుతాను. ఈరోజుకి కూడా ఈనాడు పేపరు చంద్రబాబునాయుడుగారిని మోస్తూనే ఉంది. ఇదే ఈనాడు, ఇదే ఆంధ్రజ్యోతి ఇంకా టీవీ ఛానళ్ల గురించి నేను చెప్పాల్సిన పనిలేదు. వీళ్లు ఏరకంగా ముసుగులు వేసుకుని మాకు ఏ పేపరూ లేదు, మాకు ఏ టీవీ లేదు అని అంటూ ఏరకంగా ప్రజల్ని మోసం చేస్తున్నారన్న సంగతి బహుశా ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ప్రజలందరికీ తెలుసు. వీరొక్కరు మాత్రమే "పిల్లి పాలు తాగుతుంటే ఎవ్వరూ చూడటం లేదని" వాళ్లు మాత్రమే అనుకోవలసింది తప్ప వీళ్లని ఎరు కొమ్ము కాస్తున్నారో, వీళ్లను ఎవరు మోస్తున్నారో అన్న విషయాలు రాష్ట్ర ప్రజలందరికీ కూడా తెలుసు.

ఈనాడు వార్తాపత్రికలో తెలుగు చదువులకు చెల్లు చీటు. అదే 7వ తారీఖున (ఈనాడు పత్రిక ప్రతులను సభకు చూపిస్తూ) ఈనాడు పేపర్ ఇంగ్లీషు మీడియం చదువుల మీద ఒకయుద్ధం

ప్రకటించింది. ఈనాడు, చంద్రబాబునాయుడు గారు, ఒక సామాజికవర్గ దాడి అని చెప్పవచ్చు. మామూలుగా దాడి జరగలేదు. 7వ తారీఖున ఈనాడు దిన పత్రికలో "ఆంగ్లప్రదేశ్" అని ప్రచురించారు.

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

(మీరు సామాజికవర్గాన్ని ఇక్కడికి ఎందుకు తీసుకువస్తారని గౌరవ ప్రతిపక్షనాయకుడు అన్నారు.)

(గౌరవ ప్రతిపక్షనాయకుడ్ని కూర్చో కూర్చో అని అధికారపక్ష సభ్యులు అన్నారు)

8వ తారీఖున ఈనాడులో "తెలుగు జాతి మనుగడకే ముప్పట" తెలుగుమాధ్యమం ఎత్తివేత గురించి రాస్తూ అశాస్త్రీయం, అధికార భాష సంఘం ఏమి చేస్తోంది? సర్కారు బడులల్లో ఆంగ్లమాధ్యమం నిర్ణయంపై గళమెత్తిన భాషావేత్తలు. మై గాడ్... (ఈనాడు దిన పత్రిక ప్రతులను సభకు చూపిస్తూ) 9వ తారీఖున "అమ్మభాషకా అంపశయ్య". 11వ తారీఖున ఈనాడు దిన పత్రికలో "మాతృభాషను విస్మరిస్తే అనార్థాలు తప్పవు".

మ.3.40

(ఈనాడు పత్రిక ప్రతులను సభకు చూపిస్తూ)"ప్రాంతీయ భాషలలోనే విద్యాబోధన జరగాలి. ఈ దిశగా ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి పెట్టాలి" అని ఈనాడుకు మళ్లీ వెంకయ్యనాయుడు గారు వత్తాసు. 11వ తారీఖున "తెలంగాణా సి.ఎంను చూసి నేర్చుకోండి. తెలుగు విలువ తెలిస్తే వై.కా.పా నేతలు అలా చెయ్యరు". తెలుగుదేశం పార్టీకి సంబంధించిన ఒక ఆర్టికల్ సపోర్టు. అది ఈనాడులో ప్రముఖంగా రాయడం. 13 వతారీఖున ఈనాడులో "మాధ్యమంపై ఉద్యమం. 35 సంస్థలతో మాతృభాష మాధ్యమం వేదిక". 17న "దీక్ష ఆపై ర్యాలీలు. భాషోద్యమ నేతల నిర్ణయం". ఈనాడే ఒక విప్లవాన్ని నడిపిస్తుంది. ఒక కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నారు. ఇంగ్లీషు మీడియంను అరికట్టడం కోసమని, ఇంగ్లీషు మీడియం గవర్నమెంటు బడులలో రాకుండా ఉండడం కోసమని ఏరకంగా యుద్ధాలు జరుగుతున్నాయో ఒక్కసారి గమనించమని కోరుతున్నాను. 15వ తారీఖు "తెలుగుకి దూరం సరికాదు. మాతృభాషపై పట్టుంటేనే ఏదైనా నేర్చుకోవడం సులువు". ఈనాడు, హాయ్‌బుజ్జి, తెలుగు-వెలుగు రాష్ట్ర స్థాయి పోటీలలో వక్తల వ్యాఖ్య. నవంబరు 17వ తారీఖు "అన్నిచోట్ల అమ్మ భాషే". ఈనాడు పేదవాడికి ఇంగ్లీషు చదువులు రాకూడదని యుద్ధం చేస్తున్నారు. పేదవాడికి ఇంగ్లీషు చదువులు చెప్పించాలని ప్రభుత్వం తాపత్రయం పడుతుంటే పేదవాడికి ఇంగ్లీషు చదువులు రాకుండా ఎలా చెయ్యాలి? ఎలా చూడాలని యుద్ధాలు జరుగుతున్నాయి. 15వ తారీఖున "అన్నిచోట్ల అమ్మభాష, ప్రపంచ వ్యాప్తంగా అందరి బాట ఇదే". "కొన్ని దేశాలలోనే ఆంగ్ల మాధ్యం". బ్యానర్ స్టోరీ. ఈనాడు పేపర్లో 15వ తారీఖున "అన్నిచోట్ల అమ్మభాష". 17వ తారీఖున ఈనాడు మళ్లీ బ్యానర్ స్టోరీ. "తెలుగు ఇక్కడ కాక విదేశాలలో బోధిస్తారా" అని అడుగుతున్నారు. ఇలా ఒకవైపున జరుగుతోంది. మరొకవైపు ఇదే పిరియడ్‌లో ఈ పెద్దమనిషి చంద్రబాబునాయుడుగారి స్టేట్‌మెంట్లు చూపిస్తాను. 16వ తారీఖున

చంద్రబాబునాయుడిగారి స్టేట్‌మెంట్ ఇదే ఈనాడు పేపర్లోనే ప్రముఖంగా ప్రచురించిన ఫ్రంట్ పేజీ స్టోరీ. "తుగ్లక్ చర్యలను తూర్పారపట్టండి". "ఆంగ్లమాధ్యమం, మీడియాపై ఆంక్షలను పార్లమెంటులో ప్రస్తావించండి". చంద్రబాబునాయుడిగారి స్టేట్‌మెంట్. ఈ వ్యక్తి ఏదైతే ఇంగ్లీషు మీడియం గురించి చెబుతున్నాడో, ఇంగ్లీషు మీడియం నేనే పెట్టాను. నేనే కనిపెట్టాను. నేనే సాధించాను. నేనే తెచ్చాను అని అంటున్న ఇదే వ్యక్తి ఇదే మాట "తుగ్లక్ చర్యలని" 16వ తారీఖున ఇదే ఈనాడు మీ పాంప్లెట్ పేపరయ్యా చదువుకోండయ్యా మీరు ఇచ్చిన పేపరేనయ్యా మీరు ఇచ్చిన పేపరే మీ పాంప్లెట్ పేపర్లో మీరు ఇచ్చిన స్టేట్‌మెంట్లే చదువుతున్నాను స్వామి వేరే స్టేట్‌మెంట్లు చదవడంలేదు నాన్న.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు)

(మనది భాషా ప్రయుక్త రాష్ట్రం ఆ విషయం మర్చిపోవద్దని ప్రతిపక్షనాయకులు శ్రీ నారాచంద్రబాబునాయుడు అన్నారు)

"తుగ్లక్ చర్యలను తూర్పారపట్టండి" 16వ తారీఖున చంద్రబాబునాయుడు గారి స్టేట్‌మెంట్.

(అంతరాయం)

అది 9.11.2019న చంద్రబాబునాయుడు గారి స్టేట్‌మెంట్...... అంటే జీవో 5వ తారీఖున ఇచ్చాం కదా అధ్యక్షా. ఈనాడు కథనాలన్నీ ఇంతకుముందు 6వ తారీఖున ఎలా రాసింది. 7వతారీఖున ఎలా రాసింది. 8వతారీఖున ఎలా రాసింది. 9వ తారీఖున ఎలా రాసిందో నేను చెప్పాను మధ్యలో, చంద్రబాబునాయుడు గారు 9వ తారీఖున "భాషను కాపాడుకోకుంటే తెలుగుజాతి ఉనికి కోల్పోతుందని ఆవేదన". గింజికుంటున్నారు.

(అంతరాయం)

ఇక 16వ తారీఖున చంద్రబాబునాయుడుగారు ఏమన్నారో చెప్పాను కదా. "తుగ్లక్ చర్యలను తూర్పార పట్టండి". "ఆంగ్లమాధ్యమం, మీడియాలపై ఆంక్షలను పార్లమెంటులో ప్రస్తావించాలని" చెప్పారు. ఈనాడులో ఆయన కొడుకు లోకేశ్ "తెలుగు మాధ్యమం తప్పనిసరి". ఇది ఆయన సుపుత్రమాలోకం.

(అధికారపక్షసభ్యులు పప్పు అని అనసాగారు)

(నువ్వు కూడా ఒక తండ్రికి కొడుకువేనయ్యా గుర్తు పెట్టుకో అని ప్రతిపక్షనాయకులు శ్రీ నారాచంద్రబాబునాయుడు అన్నారు)

అధ్యక్షా, ఇది మళ్లీ 16వ తారీఖున వాళ్లకు సంబంధించిన ఇంకొక పత్రిక జ్యోతి అని కూడా ఉంది. చంద్రజ్యోతి అని కూడా ప్రధానంగా పిలుస్తారు. ఈ చంద్రజ్యోతి కూడా ఏమంటారంటే "ముందడుగు తెలుగే. ఆ తరవాతే ఇంగ్లీషుకి ప్రాధాన్యం". చంద్రబాబునాయుడి గారి స్టేట్‌మెంట్. చంద్రబాబునాయుడు మొన్న 21వ తారీఖున నవంబరు అదే చంద్రజ్యోతిలో రాసిన ఐటమ్. "ఇది

రద్దుల శకం. తెలుగులో చదివితే ఉద్యోగాలు రావా" అని చంద్రబాబునాయుడు గారు అన్న మాటలు. 22వ తారీఖున ఎప్పుడైతే ఈనాడు, ఆంధ్రజ్యోతి ఈ చంద్రబాబునాయుడు గారు ఆయన పక్కనే ఉన్న యాక్టర్లు వీళ్లంతా కూడా ఎంతగా యుద్ధం చేసినా కూడా ప్రజలలో ఎప్పుడైతే తిరుగుబాటు మొదలయ్యిందో అప్పుడు మళ్లీ యూటర్న్ తీసుకోవడం వీళ్లకి అలవాటే కదా, కాబట్టి యూటర్న్ స్టార్ట్. 22వ తారీఖున యూటర్న్ స్టార్ట్ అయ్యింది. 6వ తారీఖున మేము జీవో ఇచ్చాం. 22వ తారీఖున ప్రజలలో ఉద్యమం తీవ్రమయ్యింది. చంద్రబాబునాయుడిగారికి వెన్నెముకలో భయం మొదలయ్యింది.

(ఇదే ప్రజలు ఛీ కొడతారు చూడండి అని ప్రతిపక్షసభ్యులు శ్రీ కె. అచ్చెన్నాయుడు అన్నారు)

వెంటనే 22వ తారీఖున యూటర్న్. అంతవరకు ఏమన్నారు "తుగ్లక్ పరిపాలన". అంతవరకూ "తుగ్లక్ చర్యలు తూర్పారపట్టండి" అన్న పెద్దమనిషి చంద్రబాబునాయుడుగారు 22వ తారీఖున యూటర్న్ తీసుకుని "ఆంగ్లం, తెలుగు రెండూ అవసరమే." 22వ తారీఖున సన్నాయినొక్కులు నొక్కడం మొదలు పెట్టాడు. తెలుగుదేశం పార్టీ ఆంగ్ల మాధ్యమానికి వ్యతిరేకం కాదని అనడం మొదలు పెట్టాడు. ఇదే పెద్దమనిషి 16వ తారీఖున ఏమన్నాడు "తుగ్లక్ చర్యలను తూర్పారపట్టండి" 22 తారీఖున "ఆంగ్లానికి నేను వ్యతిరేకం కాదు". ఆహా ఏవిధంగా యూటర్న్ జరుగుతుందో చూడండి. పోనీ ఆ తరువాత ఆయనకి ప్రజలకి ఇంగ్లీష్ రావాలి, పేదవాడు, బీదవాడి పిల్లలు కూడా ఇంగ్లీష్ మీడియంలో చదవాలి, బాగా ఇంగ్లీష్ మాట్లాడే పరిస్థితిలోకి రావాలనే కనీస చిత్తశుద్ధి ఏకోశానైనా ఈ పెద్దమనిషికి ఉందా అనుకుంటే అదీ లేదు. 22వ తారీఖున "ఇంగ్లీషుకు వ్యతిరేకం కాదని" మాట అన్నాడా 26వ తారీఖున "మాతృభాషపై మాట్లాడనందుకు ప్రధాని తప్పు పడతారేమో". అంటే రేపొద్దున ప్రధాని కూడా మాతృ భాషపై మాట్లాడనందుకు తప్పు పడతారని మళ్లీ చెప్పారు. ఈయనకి చిత్తశుద్ధి ఏ స్థాయిలో ఉందో చెప్పడానికి ఇది నిదర్శనం. అధ్యక్షా వీళ్ల చిత్తశుద్ధి నిజంగా ఏ స్థానంలో ఉంది అంటే వీళ్లు ఐదు సంవత్సరాలు పరిపాలన చేయడానికి అవకాశం ఉంది. 2014 నుంచి 2019 వరకు నిజంగానే ప్రతీ పేదవాడు చదివే స్కూల్ ఏది? పేదవాళ్లు వెళ్లే స్కూల్స్ గవర్నమెంట్ స్కూల్స్. నిజంగా ఈ రోజు పేదవాళ్లు ఎవరైనా ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనారిటీలు, అగ్రకులాల్లో ఉన్న పేదవాళ్లు, ఎవరైనా డబ్బులేని వాళ్లు ఎవరైనా కూడా వెళ్లే స్కూల్ ఏస్కూల్ అంటే గవర్నమెంట్ స్కూల్. ఈ గవర్నమెంట్ స్కూల్స్‌లో ఈపెద్దమనిషి చంద్రబాబునాయుడు గారు ఇంగ్లీషు మీడియం తీసుకువచ్చి నిజంగానే నేను ఇంగ్లీష్ మీడియం వ్యతిరేకిని కాదు ఇంగ్లీష్ మీడియం నేనే తీసుకువచ్చాను, నేనే కనిపెట్టాను, నేనే సాధించాను అని చెప్పుకుంటున్న ఇదే పెద్దమనిషి డబుల్ స్టాండర్డ్స్ ఎలా ఉన్నాయో చెప్పడానికి నిదర్శనం. 2014 నుండి 2019 వరకు ఆయన పరిపాలన చేసిన తీరు అక్షరాలా 44,000 గవర్నమెంట్ స్కూల్స్ ఉంటే ఆ గవర్నమెంట్ స్కూల్స్‌లో 66శాతం స్కూల్స్‌లో తెలుగుమీడియంలో బోధిస్తున్నారు. కేవలం 34శాతం గవర్నమెంటు స్కూల్స్‌లో మాత్రమే ఈరోజు ఇంగ్లీష్ మీడియాన్ని బోధిస్తున్నారంటే నిజంగా ఇంగ్లీష్ మీడియం ప్రతీ పేదవాడి దగ్గరికి తీసుకుపోవాలని కనీసం సిగ్గు లేకుండా చెప్పుకుంటున్న ఈ వ్యక్తులు

కనీసం వాళ్లు చేసిన ఈ ప్రోగ్రెస్‌నన్నా చూసి కనీసం సిగ్గుతో తలవంచుకోవలసిన పరిస్థితి లేదా అని అడుగుతున్నాను.

మ.3.50

అధ్యక్షా, వారి చిత్తశుద్ధి ఏ స్థాయిలో ఉన్నదంటే వారికి 2014 నుంచి 2019వరకు అయిదు సంవత్సరాలు పరిపాలించేందుకు అవకాశముంది. రాష్ట్రంలోని పేదవారందరూ వెళ్లేది ప్రభుత్వ పాఠశాలలకు మాత్రమే. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, అగ్రవర్ణాలలోని పేదవారు, డబ్బులులేనివారు వెళ్లేది ప్రభుత్వ పాఠశాలలకే. ఇంగ్లీష్ మీడియం నేనే తీసుకొచ్చాను, నేనే కనిపెట్టానని, నేనే సాధించానని, నేనే చేశానని చెప్పుకొనే చంద్రబాబు నాయుడు గారికి డబుల్ స్టాండర్డ్స్ ఎలా ఉన్నాయో అని చెప్పడానికి వారే ఉదాహరణ. రాష్ట్రంలో సుమారు 44,000 ప్రభుత్వ పాఠశాలలుంటే వారు అధికారంలో ఉన్న 2014 నుంచి 2019 వరకు ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమం తీసుకొచ్చినట్లయితే వాటిలో 66శాతం పాఠశాలల్లో తెలుగు మీడియమే బోధించేవారు కాదు. కేవలం 34 శాతం ప్రభుత్వపాఠశాలలు మాత్రమే ఆంగ్ల మాధ్యమంలో ఉన్నాయంటే ఆంగ్ల మాధ్యమాన్ని ప్రతి పేదవారి పిల్లలకు అందించాలని చెప్పుకుంటున్న వ్యక్తులు ఈ ప్రోగ్రెస్‌ను చూసి అయినా సిగ్గుతో తలదించుకోవాల్సిన పరిస్థితి లేదా అని అడుగుతున్నాను. కేవలం 34శాతం ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే ఆంగ్ల మాధ్యమం ఉండి 66శాతం ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమం లేదంటే పరిస్థితి ఎంత ధారుణంగా ఉందో ఒక్కసారి ఆలోచించాలి. ప్రైవేట్ పాఠశాలల్లో 95శాతం పాఠశాలలు కేవలం ఆంగ్ల మాధ్యమమే చెబుతున్నాయంటే పరిస్థితి ఎలా ఉందో ఒకసారి గమనించమని కోరుతున్నాను.

వారి హయాంలో ఒకటో తరగతి నుంచి ఆరో తరగతి వరకు చూసినా కేవలం 28శాతం పాఠశాలలు మాత్రమే ఆంగ్ల మాధ్యమం అయ్యాయి. గొప్పగొప్ప నాయకులు ఎవరైతే డబుల్‌గేమ్‌లు ఆడుతున్నారో వారు ప్రజలు తిరగబడినపుడు యూటర్న్ తీసుకుంటారు, అది వారికి మామూలే. ఇంతకు ముందు కూడా ప్రత్యేక హోదా సమయంలో కూడా మనం చూశాం. ప్రజలు తిరగబడినపుడు యూటర్న్ చాలా కన్వీనియంట్‌గా తీసుకోవడం వారికి బాగా అలవాటైన పని. ఇదే చట్టసభలలో 2015, 2016లోవారి మాటలు విన్నప్పుడు ఆయన ప్రత్యేక హోదా ఏమైనా సంజీవనా, ప్రత్యేక హోదా వచ్చిన రాష్ట్రాలు ఏమి బాగుపడ్డాయి అన్న ఈ వ్యక్తి చివరకు ఏరకంగా యూటర్న్ తీసుకున్నారో మనమంతా చూశాం. అదే మాదిరిగా ఇంగ్లీష్ మీడియం చదువుల గురించి ఈ పెద్ద మనిషి చంద్రబాబు నాయుడుగారి ద్వంద్వవైఖరి ఏ స్థాయిలోఉన్నదంటే ఈరోజు తప్పనిసరి పరిస్థితుల్లో ఇంగ్లీష్ మీడియంకు సంబంధించి అడుగులు ముందుకు వేసే కార్యక్రమంలో దీనికి మద్దతిస్తామని కనీసం చెప్పినందుకు మేం సంతోషిస్తున్నాం. వారి నోటిలోనుంచి కనీసం ఆ మాటలైనా వచ్చాయి.

చంద్రబాబు నాయుడుగారి కొడుకు లోకేశ్ చదివిన బడులు తెలుగు మీడియమా? ఆయన మనవడిని చదివిస్తున్నది తెలుగు మీడియమా? వారి పక్కనే అచ్చెన్నాయుడుగారున్నారు. ఆయన

కొడుకు ఏ మీడియంలో చదివారని వారిని కూడా అడుగుతున్నాను. ఈనాడు, ఆంధ్రజ్యోతి పేపర్లలో ఈ మీడియం గురించి రాస్తున్న యాజమాన్యాలను గుండెలమీద చేతులు వేసుకొని చెప్పమని అడుగుతున్నాను. ఈనాడు, ఆంధ్రజ్యోతి పత్రికలు తెలుగులో నడుపుతున్నా వారి పిల్లలు, మనవళ్లు, మనవరాళ్లు మాత్రం తెలుగు మీడియంలో చదవరు, వారు మాత్రం ఆంగ్ల మాధ్యమంలో చదువుతున్నారు. పత్రికలు నడిపే యాజమాన్యాల పిల్లలే ఆంగ్ల మాధ్యమంలో చదువుతున్నారు. ఈనాడు యాజమాన్యం నడుపుతున్న పాఠశాల కూడా ఆంగ్ల మాధ్యమంలోనే ఉంది. పేదవారి పిల్లలు వెళ్లే ప్రభుత్వ బడులను ఒక పద్ధతి ప్రకారం నిర్వీర్యం చేశారు, దగ్గరుండి ఆ పాఠశాలలను మూసివేసే కార్యక్రమం చేశార. రేషనలైజేషన్ పేరుతో దాదాపు 6,000 పాఠశాలలను మూసివేసినా అంతటితో ఆగలేదు. 2014 నుంచి 2019 వరకు చంద్రబాబు నాయుడుగారి హయాంలో పాఠశాలల్లో బాత్‌రూంలు ఉండవు, నీరు ఉండదు, భవనాలు సరిగా ఉండవు, కరెంటు ఉండదు, ఫ్యాన్లు ఉండవు. పాఠశాల భవనాలు పడిపోయే పరిస్థితులున్నాయి.

వాటిలో చదివే పిల్లలు జూన్‌లో చేరినా అక్టోబర్, నవంబర్ మాసాల వరకు కూడా పాఠ్యపుస్తకాలు అందించలేని అధ్వాన్నమైన పరిస్థితి ఉంది. ఆ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనానికి సరుకుల బిల్లులు కూడా ఆరు నెలలైనా ఇచ్చే పరిస్థితి లేకుండా ఇబ్బంది పెట్టిన పరిస్థితి ఉంది. మధ్యాహ్న భోజనం తయారుచేసే ఆయాలకు ఇచ్చే గౌరవ వేతనం వెయ్యి రూపాయలు కూడా ఎనిమిది నెలలు పెండింగ్ పెట్టిన పరిస్థితి ఈ పెద్ద మనిషి చంద్రబాబు నాయుడుగారి సర్కారులో ఉంది. పిల్లలు ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లకూడదని ఒక పద్ధతి ప్రకారం ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేశారు. గత్యంతరం లేని పరిస్థితుల్లో వారు నారాయణ, చైతన్యలాంటి ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లాలి. ఈవిధంగా వ్యవస్థలను నాశనం చేసిన వ్యక్తి, పేదవారి గురించి ఏమాత్రం ఆలోచించని వ్యక్తి చంద్రబాబు నాయుడుగారు. మేం చేస్తున్నది రెవల్యూషనరీ కార్యక్రమం. ఇవాళ ఆంధ్ర రాష్ట్రంలో రైట్ టు ఎడ్యుకేషన్ కాదు, రైట్ టు ఇంగ్లీష్ ఎడ్యుకేషన్ అని గర్వంగా చెప్పగలుగుతున్నాం. మేం చేస్తున్న కార్యక్రమాలు రెవల్యూషనరీగా ఇంతకు ముందు ఎపుడూ కనీవినీ ఎరుగని రీతలో చేస్తున్నాం.

చంద్రబాబు నాయుడుగారి హయాంలో పాఠశాలల మరమ్మతులకు సంబంధించి ఎంత ఖర్చు చేశారని లెక్కలు తీస్తే 2014 నుంచి 2019వరకు సంవత్సరానికి రూ.50కోట్లు కూడా ఖర్చు చేయలేదని లెక్కలు తేలుస్తున్నాయి. (అధికారపక్ష సభ్యులు షేమ్, షేమ్ అన్నారు) ఈ పెద్దమనిషి పాఠశాలల గురించి ఏమాత్రం పట్టించుకోని పరిస్థితుల్లో, పాఠశాలలు అధ్వాన్నమైన పరిస్థితులలో ఉన్న నేపథ్యంలో మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత రాష్ట్రంలోని మొత్తం పాఠశాలలు 45,000 కాగా మొదటిదశలో 15,715 పాఠశాలల్లో నాడు–నేడు అనే కార్యక్రమం తీసుకుని ఫోటోలు తీశాం, ఈరోజు పాఠశాలల పరిస్థితి చూసి ఆ పాఠశాలల ముందటే పెట్టమని చెప్పాం. జూన్ 1వతేదీనాటికి ఆ 15,715 పాఠశాలలకు రూ.3600కోట్లు కేటాయించి ఆ పాఠశాలల్లో కనీస వసతులైన మరుగుదొడ్లు, తాగునీరు, కాంపౌండ్ వాల్స్, ఫర్నిచర్, ఫ్యాన్లు, లైట్లు, ఇంగ్లీష్‌ల్యాబ్స్, బ్లాక్‌బోర్డులు పూర్తిగా అందించబోతున్నాం.

సా.4.00

అధ్యక్షా, ప్రతీ స్కూలులో కనీస సౌకర్యాలు ఉండేటట్లుగా కార్యాచరణను రూపొందించాము. మండలానికి ఒక హైస్కూలును జూనియర్ కాలేజీగా మార్చేందుకు క్లాస్‌రూములు కూడా పెంచే కార్యక్రమం దీంట్లో యాడ్ చేశాము. నాడు, నేడు అనే కార్యక్రమంతో స్కూళ్లల్లో ఇంగ్లీషు మీడియమ్ తీసుకు వచ్చే ప్రోగ్రామ్ ఆ తరువాత అమ్మఒడి అని జనవరి, 9వ తేదీ నుంచి మొదలుపెట్టబోయే ప్రోగ్రామ్‌తో ఒక రెవల్యూషన్ క్రియట్ అవుతుందని నేను గర్వంగా ఈ వేదిక నుంచి చెప్పగలుగుతాను. మన రాష్ట్రంలో చదువు రాని వారి సంఖ్య ఏమిటని చూస్తే 2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రంలో 33 శాతం మంది జనాభాకు చదువు రాని పరిస్థితి. చదువు రాని పరిస్థితి ఎందుకంటే చదివించాలనే తపన లేక కాదు. చదువులకు డబ్బులు లేక, చదివించలేని పరిస్థితుల్లో 33 శాతం మంది జనాభా ఉన్నారు. దేశ యావరేజి 27 శాతం కాగా దేశం యావరేజీ కన్నా మనం తక్కువ స్థాయిలో ఉన్నామని చెప్పే పరిస్థితులు ఈ రోజు మన రాష్ట్రంలో ఉన్నాయి. నాడు, నేడు అనే ప్రోగ్రామ్, ఇంగ్లీషు మీడియమ్ చదువులు, అమ్మఒడి ఈ మూడింటితో పూర్తిగా రెవల్యూషన్ క్రియేట్ అయి ప్రతీ పేదవాడు ఇంగ్లీషు బడులకు పోగలుగుతాడు, అందులో తెలుగు అన్న సబ్జెక్టు కంపల్సరీగా ఉంటుంది. తెలుగు సబ్జెక్టు మీద కూడా తాను కమాండ్ తీసుకోగలుగుతాడు. తెలుగు సబ్జెక్టును ఒక వైపు నేర్చుకుంటూ ఇంగ్లీషు మీడియమ్ చదువులతో ఆ పేదవాడు తన పిల్లలను గొప్పగా చదివించే కార్యక్రమం జరుగుతుంది. ఇవాళ మన పిల్లలు ఇంగ్లీషు మాట్లాడలేని పరిస్థితిలో ఉంటే మన పిల్లలు భావి ప్రపంచంతో పోటీలో నిలబడలేని పరిస్థితి ఏర్పడుతుంది. కారణం ఏమిటంటే ఒకసారి అందరూ ఆలోచన చేయండి. ఇంతకు ముందు సభ్యులు హఫీజ్ ఖాన్‌గారు మాట్లాడుతూ అన్నారు. బయట దేశాలకు వెళ్లినప్పుడు, వారితో మనం ఇంగ్లీషు మాట్లాడలేని పరిస్థితిలో ఉన్నప్పుడు వాళ్లు మనకు ఇచ్చే విలువ ఏమిటి అనేది ఒక ఉదాహరణను హఫీజ్ ఖాన్‌గారు చెప్పారు. నిజంగా మన దగ్గర పనిచేసే డ్రైవర్ ఉన్నాడు. మన దగ్గర పనిచేసే డ్రైవర్ ఇంగ్లీషులో మాట్లాడటం మొదలు పెట్టాడంటే ఆ డ్రైవర్‌కు మనం ఇచ్చే విలువ ఎట్లా ఉంటుంది? అదే ఏ తెలుగు మాట్లాడేవాళ్లు ఉంటే వాళ్లను మనం ఏ రకంగా చూస్తాము? అధ్యక్షా, జీతాలు పెరగాలన్నా మనుషులు ఒక స్థాయి దాటి రెండవ స్థాయిలోకి పోవాలన్నా, వాళ్లు దేశ, విదేశాలతో పోటీపడే పరిస్థితిలోకి రావాలన్నా వీళ్లంతా ఇంగ్లీషు అనే కమ్యూనికేషన్ స్కిల్స్ ఇంప్రూవ్ అయితేనే, ఇంగ్లీషులో వాళ్లకు కమాండ్ ఏర్పడితేనే వాళ్ల జీవితాలు మారతాయని గట్టిగా నమ్మాను కాబట్టే వాళ్ల జీవితాలు మార్చడానికి నిర్ణయం తీసుకున్నానని గర్వంగా ఈ వేదిక నుంచి చెబుతున్నాను.

అధ్యక్షా, ఇంగ్లీషు మీడియమ్‌ను తీసుకు వచ్చే కార్యక్రమంలో ఛాలెంజెస్ ఉంటాయి. కాదని ఎవరూ అనడం లేదు. మేము ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినప్పుడు, మేము అధికారులందర్నీ పిలిచి మాట్లాడినప్పుడు ఛాలెంజెస్ ఉంటాయన్న సంగతి మాకు తెలియక కాదు. కానీ **there should be some starting point somewhere**. ఒకటవ తరగతి నుంచి ఆరవ తరగతి వరకు **we are coming up with English Medium now**. తదుపరి సంవత్సరం ఏడవ తరగతి, తరువాత ఎనిమిదవ తరగతి, ఆ తరువాత సంవత్సరం తొమ్మిదవ తరగతి, ఆ తరువాత సంవత్సరం పదవ తరగతి బోర్డు

పరీక్షలు రాసే సమయానికి కనీసం నాలుగు సంవత్సరాలు ఆ పిల్లాడికి సమయం ఉంటుంది. కాబట్టి ఒక సంవత్సరం కష్టపడతాడు, రెండు సంవత్సరాలు కష్టపడతాడు, మూడో సంవత్సరం అలవాటు పడతాడు, నాలుగో సంవత్సరానికి ఇంగ్లీషు మీడియం బోర్డు ఎగ్జామ్స్ రాసే పరిస్థితికి మన పిల్లాడు రాగలుగుతాడని కచ్చితంగా నేను చెబుతున్నాను.

అధ్యక్షా, కచ్చితంగా ఛాలెంజెస్ ఉంటాయి. టీచర్ల ట్రైనింగ్‌లో ఛాలెంజెస్ వస్తాయి. టీచర్ల ట్రైనింగ్ కోసం, టీచర్లకు ఏ రకంగా ఇంగ్లీషు మీడియంలో ప్రావీణ్యత కొరకు ట్రైనింగ్ ఇవ్వాలి అనే విషయంలో ఒక కరికులమ్ కూడా evolve చేశాము. పిల్లలకు కూడా ఇటువంటి ఇబ్బందులుంటాయి. వెంటనే ఇక్కడి నుంచి షిఫ్ట్ కావాలంటే ఇబ్బంది. కాబట్టి పిల్లలకు కూడా బ్రిడ్జ్ కోర్సులుంటాయి. కరిక్యులమ్‌ను పూర్తిగా మార్పులు చేస్తున్నాము. ప్రస్తుతం ఉన్న కరికులమ్ రేపొద్దున ఇంగ్లీషు మీడియమ్ చేసిన తరువాత ఇవ్వబోయే కరిక్యులమ్‌లో విప్లవాత్మక మార్పులు తీసుకు వచ్చే దిశగా అడుగులు వేస్తున్నాము. కరిక్యులమ్‌లో మార్పులు తీసుకు వచ్చేందుకు we are engaging best of the people from all over the World.

అధ్యక్షా, టీచర్ల ట్రైనింగ్‌కు సంబంధించి కూడా there is some proper procedure laid out. 30 కీ-రిసోర్స్ పర్సన్స్‌ను ఐడెంటిఫై చేశాము, trained in module designed by experts like EFLU, Ambedkar University already complete చేశాము. 260 టీచర్లను జిల్లాకు 20 టీచర్ల చొప్పున సెలక్ట్ చేయడం జరిగింది. We recruited them based on computer test in English language proficiency in October. వాళ్లకు ట్రైనింగ్ ఇచ్చే కార్యక్రమం కూడా చేశారు. మండలానికి నలుగురు టీచర్లను ఐడెంటిఫై చేసి 2,704 డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్స్ కింద వాళ్లకు కూడా ట్రైనింగ్ ఇప్పించే కార్యక్రమాలు చేస్తున్నాము. వాళ్లకు కూడా కేంబ్రిడ్జి ప్రొఫిషియన్సీ టెస్టును కండక్ట్ చేసి వాళ్ల స్కిల్స్‌ను ఎలివేట్ చేసే కార్యక్రమం చేస్తున్నాము. ఈ రకంగా ఫస్ట్ లెవల్ ట్రైనింగ్, సెకండ్ లెవల్ ట్రైనింగ్ అని టీచర్లకు సంబంధించిన కరిక్యులమ్ కోర్సెస్ ట్రైనింగ్ ఇప్పటికే ఇనీషియేట్ చేయడం జరిగింది. పిల్లలను కూడా కోపప్ చేసే దాని కోసం బ్రిడ్జి కోర్సులు కూడా మొదలు పెట్టాము. మొదటి, రెండు తరగతుల పిల్లల బ్రిడ్జి కోర్సుకు సంబంధించి ఈ జూన్, 2020, ఆగష్టు, 2020 లో పది వారాలపాటు బ్రిడ్జి కోర్సులు కండక్ట్ చేస్తున్నాము. Classes III and IV పిల్లలకు 8 వారాలపాటు బ్రిడ్జి కోర్సులు కండక్ట్ చేసేందుకు జూన్, 2020 మరియు జూలై, 2020లో కండక్ట్ చేయబోతున్నాము. Intensive Bridge Courses for Classes V and VI ఆరున్నర లక్షల మంది పిల్లలకు రెండు నెలలపాటు ఏప్రిల్ మరియు మే, 2020 లో కండక్ట్ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాం. ఇవన్నీ కూడా ప్రాసెస్‌లో ఉన్నాయి. టీచర్లకు ట్రైనింగ్ ఇవ్వడం, పిల్లలకు బ్రిడ్జి కోర్సులు ఇవ్వడం, కరిక్యులమ్‌లో మార్పులు చేయడం ఇవన్నీ కూడా చిత్తశుద్ధితో whatever needs to be done, we are fully geared up and wanting to bring about a change in the system. నాతో పాటు దేవుడి దయతో మంచి అధికారులు కూడా నాకు తోడుగా ఉన్నారు. వాళ్లందరూ బాగా డెలివర్ చేస్తారు. దళిత సామాజిక

వర్గానికి సంబంధించిన మంచి మంత్రి ఉన్నారు. దళిత సామాజిక వర్గమని ఎందుకు చెప్పాల్సి వస్తుందంటే ఆ empathy అనేది ఉంటుంది. వీళ్లకు కచ్చితంగా మేలు చేయాలనే ఫీలింగ్ అనేది ఒకటుంటుంది. Moreover, he is an IRS officer. He is a Civil Servant also. ఒక లెవల్లోకి వెళ్లిన వ్యక్తి కాబట్టి మంచి జరుగుతుంది. మంచి మనసుతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాము. దేవుడు ఆశీర్వదిస్తాడు. ప్రజలు దీవిస్తారు. మంచి జరుగుతుందన్న నమ్మకంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాము. కనీసం ప్రతిపక్ష సభ్యులు అప్రిషియేట్ చేయలేకపోయినా అడ్డగోలుగా సత్యదూరమైన మాటలు చెబుతూ అడ్డుకోకుండా ఉండే కార్యక్రమాలు చేస్తే సంతోషపడతాము. థాంక్యూ.

(జై జగన్ అని అధికార పక్ష సభ్యులు నినాదాలు చేశారు)

MR.SPEAKER: The House is adjourned to meet again at 9.00 A.M. tomorrow.

(The House then adjourned at 4.09 P.M. to meet again at 9.00 A.M. on Friday, the 13th December, 2019)

“Published under Rule 347 of the Rules Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the AP Legislative Assembly Press, Velagapudi, Amaravati.”